WORLD TOP ASTROLOGER


పాశుపత హోమక్రతు బ్రహ్మ, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

శ్రీ విళంబినామ సంవత్సర

శుభతిథి

గంటల పంచాంగము

2018  **2019**

ములుగు రామలింగేశ్వర వర ప్రసాదు

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

సహకారం : **ములుగు శివజ్యోతి**

ప్రతులకు :

8-2-608/27, మస్తాన్ మాన్షన్, గఫర్‌ఖాన్ కాలనీ,

రోడ్ నెం : 10, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500 034

ఫోన్: 8466932223/4/5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489

Website : www.mulugu.com, Email : info@mulugu.com

ప్రియమైన పాఠకులకు,   శంభోమహాదేవ

ములుగు రామలింగేశ్వర వరప్రసాదు నమస్కారములు

మీ అందరి నిజమైన ప్రేమాభిమానాలతో జ్యోతిషశాస్త్రంలో నేను చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ శాస్త్రం మీద నమ్మకం లేని వాళ్ళు కూడా నమ్మలేని విషయాలు నిజం అయ్యాయి. ఫలించిన జోస్యాల ఘనత ఈ శాస్త్రాన్ని మనకు అందించిన మహర్షులది. ఫలించని జోస్యాలకు నా పరిజ్ఞాన లోపమే కారణము. **పట్టణాలలో పడవ ప్రయాణం. శ్రీమతి నిర్మలా సీతారామన్‌కు మరింత మంచి రోజులు, నవాజ్ షరీఫ్ జాతకం బాగాలేదు, గ్రహగతులు వ్యతిరేకంగా ఉన్నాయి (నవాజ్ షరీఫ్ కుటుంబానికి కష్టాలు తప్పవు). ఎ.సి.బి.కి చిక్కనున్న టౌన్‌ప్లానింగ్ అధికారి (సంచలనం). డ్రగ్స్ దిగుమతి పెరుగుతుంది-వక్రమార్గంలో భారత యువత. పిచ్చోడి చేతిలో రాయి ఎటు కాలుస్తాడో భగవంతుడా (అమెరికా). ఇస్రో ఘనవిజయాల పరంపర కొనసాగుతుంది (చిన్న అపశృతి చోటుచేసుకుంటుంది) వంటి సంఘటనల గురించి శుభతిథి గంటల పంచాంగంలో స్పష్టంగా వ్రాసాను.** ఈ వ్యాసం వ్రాస్తున్న సమయానికి నూటికి 95% జ్యోతిష్య శాస్త్ర ఫలితాలు నిజమయ్యాయి. ఈ ఘనత శ్రీ పార్వతీపరమేశ్వరుల సంపూర్ణ కటాక్షం మాత్రమే. నేను నిమిత్తమాత్రుడను. తప్పిన జోస్యాలు కూడా ఉన్నాయి. వీలైనంత వరకు ప్రతి సంవత్సరం మీకు ఉపయోగపడే అంశాలు, వ్యాసాలు, నివారణోపాయాలు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు తెలియజేస్తున్నాను. అందరి సమస్యలు పరిష్కరించగల సామర్థ్యం, అందరికీ సలహాలు చెప్పగల పరిజ్ఞానము, మహిమ గల వస్తువులు నా దగ్గర లేవు. అనువంశిక పరిజ్ఞానముతో నాకు తోచిన పరిధిలో, భగవంతుడు అనుగ్రహించిన మేరకు నా పరిజ్ఞానము సహకరించిన మేరకు నిజాయితీగా శాస్త్రకారునిగా నా సేవలు అందించగలను. **యజ్ఞయాగాది క్రతువులు వాటి ఫలితాలు పరమేశ్వరుని ఆధీనం ఈ విషయంలో మేము నిమిత్తమాత్రులము.** నేను చెప్పిన ఫలితాలు మీ ముందున్నాయి. కొన్ని సంవత్సరాలుగా నేను వ్రాసినవి, చెప్పినవి ఏ మేరకు ఫలించాయో మీకు తెలుసు. ముఖస్తుతి జ్యోతిష ఫలితాలు చెప్పడం మొదటి నుండీ నా విధానానికి వ్యతిరేకం. ఇతరులకు నచ్చినా నచ్చకపోయినా స్పష్టంగా చెప్పడం నా విధానం. అదే విధానంలో ఈ సంవత్సరం పంచాంగంలో కొన్ని విషయాలు వివరించాను. ఈ శ్రీ విళంబినామ సంవత్సరం మీకు అన్ని విధాలా బాగుండాలని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను. మీ అందరి ఉపయోగార్థం రాహు-కేతువులు సమస్త ప్రభావాలు, అంగారకుడు, శుక్రుడు పుస్తకాలు విడుదల చేశాను. నా రచనలను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

అస్మత్ గురు పితామహులు, పితామహి **కీ.శే. తాతగారు శివశ్రీ ములుగు నాగ లింగయ్య** గారు, వారి ధర్మపత్ని మా బామ్మగారు **భ్రమరాంబ** గార్ల మరియు కీర్తిశేషులు **మా తండ్రిగారైన ములుగు విశ్వనాథం** గారి దయావిశేషములతో సంప్రాప్తించిన పరిజ్ఞానంతో జ్యోతిష్య శాస్త్ర సేవ చేసుకుంటున్నానని ఈ సందర్భంగా మీ అందరి సమక్షంలో నా పూర్వీకుల పేర్లు పునశ్చరణ చేయుచున్నాను.

ముఖ్య గమనిక : - సిజేరియన్ ముహూర్తాలు, కోడిపందాలకు, గుర్రపు పందాలకు, లాటరీలకు, బెట్టింగులకు, పేకాట, పులిజూదం వంటి విషయాలకు జ్యోతిష్య శాస్త్ర సలహాలు చెప్పలేను దయ ఉంచి అడగవద్దు.

ఈ శ్రీ విళంబినామ సంవత్సర పంచాంగాన్ని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దివ్య పాదారవిందములకు సమర్పిస్తున్నాను.

జన విధేయుడు

ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి.

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

ఇందులో........

నవగ్రహ స్తోత్రములు

అందరూ పఠించదగినది - మంచి జరుగుతుంది.
ప్రయత్నించండి. సంఖ్యను శక్తి మేరకు నిర్ణయించుకోండి.

నవగ్రహములు శ్లో॥ ఆదిత్యాయ చ సోమాయ, మంగళాయ బుధాయ చ ।
గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః ॥

శ్రీ సూర్యగ్రహము శ్లో॥ జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిమ్ ।
తమో ¯రిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥

శ్రీ చంద్రగ్రహము శ్లో॥ దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సముద్భవమ్ ।
నమామి శశినం సోమం శంభోర్మ కుట భూషణమ్ ॥

శ్రీ అంగారకగ్రహము శ్లో॥ ధరణీ గర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్ ।
కుమారం శక్తి హస్తం తం మంగళం ప్రణమామ్యహమ్ ॥

శ్రీ బుధగ్రహము శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం రూపేణా ప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సత్వ గుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్ ॥


శ్రీ గురుగ్రహము శ్లో॥ దేవానాంచ ఋషీణాంచ గురుం కాంచన సన్నిభమ్ ।
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిమ్ ॥

శ్రీ శుక్రగ్రహము శ్లో॥ హిమకుంద మృణాళాభం దైత్యానం పరమం గురుమ్ ॥
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహమ్ ॥

శ్రీ శనిగ్రహము శ్లో॥ నీలాంజన సమాభాసం రవి పుత్రం యమాగ్రజమ్ ।
ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్ ॥

శ్రీ రాహుగ్రహము శ్లో॥ అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్ధనమ్ ।
సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహమ్ ॥

శ్రీ కేతుగ్రహము శ్లో॥ ఫలాస పుష్ప సంకాశం తారకా గ్రహమస్తకం ।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్ ॥



సర్వదేవతా ప్రార్థన

శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభుజం ॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్ ।
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ॥

శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

1) కమలాకుచచూచుక కుంకమతో
నియతారుణితాతుల నీలతనో ।
కమలాయతలోచన లోకపతే
విజయీభవ వేంకటశైలపతే ॥

2) సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖే
ప్రముఖా ఖిలదైవత మౌళిమణే ।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే ॥

3) అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపరాధశతైః ।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ॥

4) అధివేంకటశైల ముదారమతే
ర్జనతాభిమతాధిక దాన రతాత్ ।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితాన్నపరం కలయే ॥

5) కలవేణురవావశగోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్ ।
ప్రతివల్లవికాభిమతాతెస్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥

6) అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామరమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥


7) అవనీతనయా కమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్ ।
రజనీచర రాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥

8) సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుకాయమ మోఘశరమ్।
అపహాయ రఘూద్వయమన్యమహం
నకథంచన కంచన జాతు భజే ॥

9) వినా వేంకటేశం న నాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి ।
హరే ! వేంకటేశ ! ప్రసీద ప్రసీద !
ప్రియం వేంకటేశ ! ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

10) అహం దూరదస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయా¯¯గత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో ! వేంకటేశ ॥

11) అజ్ఞానినా మయా దోషాన శేషాన్వి
హితాన్ హరే!
క్షమస్వ త్వం క్షమస్వ త్వం - శేషశైల
శిఖామణే ॥



శ్రీ సరస్వతీ దేవి ప్రార్థన

శ్లో॥ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ।
పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ
నిత్యం పద్మాలయాం దేవీ సా మాం పాతు
సరస్వతీ భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా ॥

శ్రీ సరస్వతీ స్తోత్రం

యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రావృతా ।
యా వీణా వరదండ మండితకరా యాశ్వేతపద్మసనా ।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా ।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణినిభై రక్షమాలాందధానా ।
హస్తేనైకేన పద్మం సితమపిచ శుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణి నిభా భాసమానా సమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥

సురాసురైస్సేవిత పాదపంకజాకరే విరాజత్కమనీయ పుస్తకా ।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యతు వాచిమేసదా ॥

సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీ సితకమలాసనప్రియా ।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ ॥

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥

సరస్వతి నమస్తుభ్యం సర్వదేవి నమో నమః ।
శాంతరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః ॥

శుద్ధస్ఫటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వ సిద్ధ్యై నమో నమః ॥

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥

మనోన్మని మహాభోగే వాగీశ్వరీ నమో నమః ।
వాగ్మై్యవరద హస్తాయై వరదాయై నమో నమః ॥

వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్త్యై నమో నమః ॥

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞేతే నమో నమః ॥

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥

అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥

జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥

పద్మజా పద్మవంశా చ పద్మరూపే నమో నమః ।
పరమేష్ఠ్యై పరమూర్త్యై నమస్తే పాపనాశినీ ॥

మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః ।
బ్రహ్మ విష్ణు శివాయై చ బ్రహ్మ నార్యై నమో నమః ॥

కమలాకర పుష్పా చ కామరూపే నమో నమః ।
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః ॥

సాయం ప్రాతః పఠేన్నిత్యం షణ్మాసాత్సిద్ధిరుచ్యతే ।
చోరవ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వతామపి ॥

ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్యముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నృణాం సర్వపాప ప్రణాశనమ్ ॥

శ్రీ వీరభద్రస్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతారం - హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిరభస జ్వాలమాలావృష్టాంగమ్ ॥
భద్రకాళీ ప్రియాయ శ్రీ వీరభద్రం నమామి ॥
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర

పండుగలకు, పర్వదినములకు శుభతిథులతో పనిలేదు. పుణ్యక్షేత్రములందు, ఇంటి ఇలవేల్పు కార్యక్రమములకు శుభతిథులను పరిశీలించనక్కరలేదు. దీపారాధన దైవకార్యాలలో, శుభకార్యాలలో ముఖ్యమైనది. దీపారాధన ఆరంభానికి సూచన. దీపారాధన సత్‌కర్మకు సాక్షి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట మంచిది. విశేష శుభఫలము.

అన్ని దీక్షలకూ మూలమైనది శివదీక్ష. శివదీక్ష స్వీకరించి తరించండి.



శ్రీ రుద్ర కవచమ్

దూర్వాస ఉవాచః

ప్రణమ్యశిరసాదేవం స్వయంభుం పరమేశ్వరమ్ ।
ఏకం సర్వగతం దేవం సర్వదేవమయం విభుమ్ ॥ 1
రుద్రవర్మ ప్రవక్ష్యామి అంగ ప్రాణస్య రక్షయే ।
అహోరాత్రమయం దేవం రక్షార్థం నిర్మితం పురా ॥ 2
రుద్రోమే చాగ్రతః పాతు పాశాన్ హరస్తథాం ।
శిరోమే ఈశ్వరః పాతు లలాటం నీలలోహితః ॥ 3
నేత్రయోస్త్ర్యంబకః పాతు ముఖంపాతు మహేశ్వరః ।
కర్ణయోః పాతుమే శంభుఃనాసికాయాం సదాశివః ॥ 4
వాగీశః పాతుమే జిహ్వామె ఓష్ఠౌ పాత్వంబికాపతిః ।
శ్రీకంఠం పాతుమే గ్రీవాం బాహూంశ్చైవ పినాకధృత్ ॥ 5
హృదయంమే మహాదేవ ఈశ్వరోవ్యాత్ స్సనాన్తరమ్ ।
నాభిం కటిం చవక్షశ్చ పాతు సర్వమ్ ఉమాపతిః ॥ 6
బాహుమధ్యాన్తరమ్ చైవ సూక్ష్మరూపస్సదాశివః ।
సర్వం రక్షతు మేశ్వరో గాత్రాణిచ యథాక్రమమ్ ॥ 7

వజ్రమేచశక్తిధరమ్ చైవ పాశాంకుశధరమ్ తథా ।
గండశూల ధరం నిత్యం రక్షతు త్రిదశేశ్వరః ॥ 8
ప్రస్థానేషు పదే చైవ వృక్షమూలే నదీతటే!
సంధ్యాయాం రాజభవనే విరూపాక్షస్తు పాతుమామ్ ॥ 9
శీతోష్ణా దథకాలేషు తుహిన ద్రుమకంటకే ।
నిర్మాఋష్యే సమేమార్గే త్రాహిమాం వృషభధ్వజ ॥ 10

ఫలశృతిః

ఇత్యేత ద్రుద్రకవచం పవిత్రం పాపనాశనమ్ ।
మహాదేవ ప్రసాదేన దూర్వాస ముని కల్పితమ్ ।
మమాఖ్యాతం సమాసేన నభయం తేనవిద్యత్ ।
ప్రాప్నోతి పరమారోగ్యం పుణ్యమాయుష్యవర్ధనమ్ ।
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ ।
కన్యార్థీ లభతే కన్యాం న భయం విందతిక్వచిత్ ।
అపుత్రోలభతే పుత్రం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్ ।
త్రాహిత్రాహి మహాదేవ త్రాహిత్రాహి త్రయీమయ ।
త్రాహిమాం పార్వతీనాథ త్రాహిమాం త్రిపురాంతక ।
పాశం ఖట్వాంగదివ్యాస్త్రమ్ త్రిశూలం రుద్రమేవచ ।
నమస్కరోమి దేవేశ త్రాహిమాం జగదీశ్వర ।
శతృమధ్యే సభామధ్యే గ్రామమధ్యే గృహాంతరే ।
గమనేగమనే చైవ త్రాహిమాం భక్తవత్సల ।
త్వం చిత్వమాదితశ్చైత్వమ్ బుద్ధిస్త్వం పరాయణమ్ ।
కర్మణా మనసాచైవ త్వం బుద్ధిశ్చ యథాసదా ।
సర్వ జ్వర భయం ఛిన్ది సర్వ శత్రూన్నివక్త్యాయ ।
సర్వ వ్యాధి నివారణమ్ రుద్రలోకమ్ సగచ్ఛతి ।
రుద్రలోకమ్సగచ్ఛత్యోన్నమః ॥

॥ ఇతి స్కందపురాణే దూర్వాస స్త్రోత్రం రుద్రకవచమ్ సంపూర్ణమ్ ॥

సర్వమనోభీష్టములు సిద్ధింప చేయగల ఈ రుద్రకవచం నిత్యము పారాయణ చేసి వర్ధిల్లెదరుగాక. ఇది లోకకళ్యాణార్థం దూర్వాస మహాముని రచించినది.
దూర్వాస మహాముని పేరు తలచి వస్త్రదానం చేయండి – మంచిది.
కోపాన్ని అదుపులో ఉంచుకోండి శక్తి పెరుగుతుంది.
- ములుగు సిద్ధాంతి

శ్రీ శివ తాండవ స్తుతి



1. జటాటవీ గల జ్జల ప్రవాహ పావితస్థలే।
గలేవలంబ్య లంబితాం భుజంగతుంగ మాలికామ్।
ఢమడ్డమ డ్డమడ్డమ న్నినాదవడ్డమర్వయం
చకార చండతాండవం తనోతు న శ్శివ శ్శివమ్॥

2. జటాకటాహ సంభ్రమ భ్రమన్నిలింప నిర్ఝరీ
విలోల వీచివల్లరీ విరాజమాన మూర్ధని।
దగద్ధగద్ధగజ్జ్వల ల్లలాట పట్టపావకే
కిశోర చంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ॥

3. ధరాధరేంద్ర నందినీ విలాసబంధుబంధుర
స్ఫురద్దిగంత సంతతి ప్రమోద మాన మానసే।
కృపా కటాక్షధోరణీ నిరుద్ధ దుర్ధరాపది
క్వచిద్దిగంబరే మనో వినోదమేతు వస్తుని॥

4. జటాభుజంగ పింగళ స్ఫురత్ఫణామణిప్రభా
కదంబ కుంకుమద్రవ ప్రలిప్త దిగ్వధూముఖే।
మదాంధసింధుర స్ఫురత్త్వగుత్తరీయ మేదురే
మనో వినోద మద్భుతం బిభర్తు భూతభర్తరి॥

5. సహస్రలోచన ప్రభృత్య శేషలేఖశేఖర
ప్రసూనధూళి ధోరణి విధూసరాంఘ్రి పీఠభూః।
భుజంగ రాజమాలయా నిబద్ధజాటజూటక
శ్రియై చిరాయ జాయతాం చకోరబంధు శేఖరః॥

6. లలాటచత్వర జ్వలద్ధనంజయ స్ఫులింగ భా
నిపీత పంచసాయకం నమన్నిలింపనాయకం।
సుధామయూఖలేఖయా విరాజమాన శేఖరం
మహాకపాలి సంపదే శిరోజటాల మస్తు నః॥

7. కరాలఫాల పట్టికా ధగద్ధగద్ధగజ్జ్వల
ద్ధనుంజయా ధరీకృత ప్రచండ పంచసాయకే।
ధరాధరేంద్ర నందినీ కుచాగ్ర చిత్రపత్రక
ప్రకల్పనైక శిల్పిని త్రిలోచనే మతిర్మమ॥

8. నవీనమేఘమండలీ నిరుద్ధ దుర్ధర స్ఫుర
త్కుహూ నిశీధినీ తమః ప్రబంధ బంధుకంధరః ।
కళానిదాన బంధుర శ్రియం జగద్ధురంధరః
నిలింప నిర్ఝరీ ధరస్త నోతు కృత్తి సింధురః ॥
9. ప్రఫుల్ల నీలపంకజ ప్రపంచకాలిమప్రభా
విలంబి కంఠకంధలీరుచి ప్రబద్ధకంధరం ।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే ॥
10. అగర్వ సర్వ మంగళా కళాకదంబ మంజరీ
రసప్రవాహ మాధురీ విజృంభణా మధువ్రతమ్ ।
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమంత కాంతకం భజే ॥
11. జయత్వదభ్రవిభ్రమ భ్రమద్భుజంగమశ్వస
ద్వినిర్గమత్క్రమస్ఫురత్కరాలఫాల హవ్యవాట్ ।
ధిమిద్ధిమి ద్ధిమిధ్వన న్మృదంగ తుంగ మంగళ
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండ తాండవ శ్శివః ॥
12. దృషద్విచిత్ర తల్పయో ర్భుజంగ మౌక్తిక స్రజో
ర్గరిష్టరత్నలోష్ఠయో స్సుహృద్విపక్షపక్షయోః ।
తృణారవింత చక్షుషోః ప్రజామహీ మహేంద్రయోః
స్సమం ప్రవర్త యన్మనః కదా సదాశివం భజే ॥
13. కదానిలింప నిర్ఝరీ నికుంజకోటరే వస
న్విముక్త దుర్మతి స్సదా శిరఃస్థమంజలిం వహా ।
న్విముక్త లోల లోచనో లలాటఫాల లగ్నకః
శ్శివేతి మంత్ర ముచ్చర స్సదా సుఖీ భవా మ్యహమ్ ॥
14. ఇమం హి నిత్యమేవముక్తముత్త మోత్తమం స్తవం
పఠ స్స్మరన్ బ్రువన్నరో విశుద్ధిమేతి సంతతమ్ ।
హరే గురౌ సుభక్తి మాశుయాతి నాన్యథాగతిం
విమోహనం హిదేహినాం సుశంకరస్య చింతనమ్ ॥
15. పూజావసాన సమయే దశవక్త్ర గీతం
యశ్శంభు పూజనపరం పఠతి ప్రదోషే ।
తస్య స్థిరాం రథ గజేంద్రతురంగ యుక్తాం
లక్ష్మీం సదైవసుముఖీం ప్రదదాతి శంభుః ॥

ఇతి రావణాకృత శివతాండవ స్తోత్రం సంపూర్ణం

వీరభద్రస్వామి అష్టోత్తర శత నామావళి

ఓం సత్యాత్మనేన్నమః
ఓం శివభక్తరంజితాయ నమః
ఓం సర్వాభీష్టఫలప్రదాయ నమః
ఓం శీఘ్ర ప్రతిస్పందన గణయుక్తాయ నమః
ఓం భవబంధ హరాయ నమః
ఓం సద్భక్త శరణాయ నమః
ఓం శాంభవ విభవాయ నమః
ఓం యోగనాయకాయ నమః
ఓం భోగదాయకాయ నమః
ఓం కరాళ హస్తాయ నమః
ఓం కార్తికేయానుజాయ నమః
ఓం శంభు పుత్రాయ నమః
ఓం రుద్రాంశ సంభూతాయ నమః
ఓం పరమేశ్వర జటాధరోద్భవాయ నమః
ఓం మహేశ్వర ప్రియాయ నమః
ఓం మహాకాళీవృతాయ నమః
ఓం మహామణి గణాలంకృతాయ నమః
ఓం దుష్ట సంహారిణే నమః
ఓం మహాధీరాయ నమః
ఓం దైత్యాంతకాయ నమః
ఓం పట్టిసాయుధాయ నమః
ఓం శూలకరాలంకృతాయ నమః
ఓం మహావీర ఖడ్గధారిణే నమః
ఓం శివద్వేష భంజనాయ నమః
ఓం సర్వలోకైక వీరాయ నమః
ఓం సంపూర్ణ కామాయ నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం అచలాయ నమః
ఓం చరాచరాయ నమః
ఓం జటినే నమః
ఓం ఢంఢంఢం ఢమరుధ్వని ఘోషితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం దక్షయజ్ఞ ధ్వంసకాయ నమః
ఓం నిరీశ్వర యాగ భంగాయ నమః
ఓం భద్రకాళీశ్వరాయ నమః
ఓం వరదాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం భవోద్భవాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం శ్రేష్ఠాయ నమః
ఓం భూతప్రేతాధినాథాయ నమః
ఓం వీర రసాయ నమః
ఓం భీమబలాయ నమః
ఓం ధక్షాధ్వరహరాయ నమః
ఓం వీర శిఖామణినే నమః
ఓం మహాబలాయ నమః
ఓం విజయాయ నమః
ఓం కాలజ్ఞాన పురుషాయ నమః
ఓం పిశాచగ్రహపీడా పరిహారాయ నమః
ఓం క్షుద్రపీడా పరిహారాయ నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం తక్షణ ఫలిత ప్రసాదితాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
ఓం భూతనాథాయ నమః
ఓం రక్తవర్ణనేత్రాయ నమః
ఓం భక్తసులభాయ నమః
ఓం ఫాలాక్షప్రియాయ నమః
ఓం మహా భీషణాయ నమః
ఓం ఆగ్రహానుగ్రహ సంపన్నాయ నమః

ఓం దధీచి వర ప్రదాయ నమః
ఓం వ్యోమగాయ నమః
ఓం భద్రకాళీప్రియాయ నమః
ఓం పరమ కృపాజలనిధే నమః
ఓం శిష్టరక్షకాయ నమః
ఓం దుష్టశిక్షణాయ నమః
ఓం భద్రకృతే నమః
ఓం భారహృతే నమః
ఓం పశుపతయే నమః
ఓం శత్రుకృత అపచార నిర్మూలనే నమః
ఓం భద్రకాళేశ్వరాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాయినే నమః
ఓం కామఫల ప్రదాత్రే నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం అభయ ప్రదాయ నమః
ఓం శరభాయ నమః
ఓం దశ్శరభాయ నమః
ఓం అద్భుతతాండవాయ నమః
ఓం సర్పదోష నివృత్తయే నమః
ఓం మహాతేజాయ నమః
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం భాను వరప్రదాయ నమః
ఓం ఊర్ధ్వకేశాయ నమః
ఓం రుద్రావతారాయ నమః
ఓం విశ్వానాథయే నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం అకాలమృత్యు సంహర్తయే నమః
ఓం కాలమృత్యు భయంకారాయ నమః
ఓం సకలాగమ శోభితాయ నమః
ఓం యజ్ఞ పురుషాయ నమః
ఓం దీర్ఘ ఆయురారోగ్యదాయకాయ నమః
ఓం సౌభాగ్యదాయకాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం భద్రకాళీ మనోహరాయ నమః
ఓం సభాశిఖామణియే నమః
ఓం కుమారాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం రవ్యాది గ్రహపీడా నివృత్తాయ నమః
ఓం సకల సౌఖ్యకరాయ నమః
ఓం సాధ్యాసాధ్యసమర్థాయై నమః
ఓం సకలాభీష్ట ప్రదాయ నమః

శరభ శరభ దశ్శరభశ్శరభ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామినే నమః
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన
రక్ష రక్ష వీరభద్రా రక్ష రక్ష భద్రకాళీ
శ్రీ వీరభద్ర స్వామి అష్టోత్తర శతనామావళి సమాప్తమ్

మహా మృత్యుంజయ స్తోత్రమ్

ఓం అస్య శ్రీమహామృత్యుంజయ స్తోత్రమహామంత్రస్య శ్రీ మార్కండేయ ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీమృత్యుంజయో దేవతా, గౌరీ శక్తిః మమ సర్వారిష్టసమస్త మృత్యుశాంత్యర్థే జపే వినియోగః

ధ్యానమ్

చంద్రార్కాగ్ని విలోచనం స్మితముఖం – పద్మద్వయాంతః స్థితం।
ముద్రాపాశమృగాక్షస్రక్రవిలస – త్పాణిం హిమాంశుప్రభమ్।
కోటీందుప్రభలవత్సుధాప్లుతతనుం – హారాదిభూషోజ్జ్వలమ్।
కాంతం విశ్వవిమోహనం పశుపతిం – మృత్యుంజయం భావయే. 1

ఓం రుద్రం పశుపతిం స్థాణుం – నీలకంఠ ముమాపతిమ్।
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 2
నీలకంఠం కలమూర్తిం – కాలజ్ఞం కాలనాశనమ్,
నీలకంఠం విరూపాక్షం – నిర్మలం నిలయప్రదమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 3
వామదేవం మహాదేవం – లోకనాథం జగద్గురుం,
దేవదేవం జగన్నాథం – దేవేశం వృషభధ్వజమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 4
గంగాధరం మహాదేవం – సర్వాభరణ భూషితమ్,
అనాథపరమానందం – కైవల్యపదగామినం,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 5
స్వర్గాపవర్గ దాతారం – సృష్టిస్థితివినాశనమ్,
ఉత్పత్తిస్థితిసంహార – కర్తారం గురుమీశ్వరమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 6
మార్కండేయకృతం స్తోత్రం – యః పఠే చ్ఛివసంనిధౌ
తస్య మృత్యుభయం నాస్తి – నాగ్నిచోరభయం క్వచిత్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 7
శతావర్తం ప్రవర్తవ్యం – సంకటే కష్టనాశనమ్
శుచిర్భూత్వా పఠేత్ స్తోత్రం – సర్వసిద్ధి ప్రదాయకమ్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 8
మృత్యుంజయ మహాదేవ – త్రాహి మాం శరణాగతం
జన్మమృత్యుజరారోగైః – పీడితం కర్మబంధనైః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 9
తావత స్త్వద్గత ప్రాణః – త్వచ్చిత్తో¯హం సదామృడ,
ఇతి విజ్ఞాప్య దేవేశం – త్ర్యంబకాఖ్యం మనుం జపేత్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 10
నమశ్శివాయ సాంబాయ – హరయే పరమాత్మనే
ప్రణతక్లేశనాశాయ – యోగినాం పతయే నమః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 11

ఇతి మృత్యుంజయ స్తోత్రమ్.

గమనిక : ఈ పంచాంగం ప్రారంభంలో ఉన్నటువంటి దైవప్రార్థనలు, స్తోత్రాలు, కవచములు, మహర్షులు, మహానుభావులు లిఖించినవి. నేను వ్రాసినవి కావు. మీ సౌకర్యార్థం పొందుపర్చాను. కొందరు అమాయకులు నేను లిఖించినవని పొరపడుతున్నారు. కనుక ఈ వివరణ ఇవ్వడం జరిగింది.

తెల్లజిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టువ్యవహారాలు, వివాదాస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు మనస్పర్థలు పోతాయి. పోటీపరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా, వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

లక్ష్మీతామర వత్తులు

ప్రధానంగా ధనాకర్షణ, అదృష్ట ప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వపరమైన పనులు అనుకూలించడానికి నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

శ్వేతార్క గణపతి

తెల్లజిల్లేడు వేరుతో చేసిన గణపతినే శ్వేతార్క గణపతి అని అంటారు. ఈ శ్వేతార్క గణపతికి పసుపు పూసి గంధం బొట్టుపెట్టి కుంకుమ పెట్టవలెను. ప్రతినిత్యం శ్రీ గణపతి అష్టోత్తరం చదివి–గరిక, బెల్లం ముక్క నివేదన పెట్టవలెను. లేని యెడల పచ్చిపాలు పంచదార కలిపి కూడా నివేదన పెట్టవచ్చును. ఈ శ్వేతార్క గణపతిని పూజ గదిలో ఉంచడం వలన వాస్తుదోషం, గ్రహదోషం, పిల్లల చదువులు అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. అవకాశం ఉన్నవాళ్ళు బియ్యం పిండి, బెల్లం, పచ్చిపాలు కలిపి చిన్నచిన్న ఉండ్రాళ్ళు చేసి నివేదన పెట్టినా చాలా మేలు కలుగుతుంది.

ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

2017 సం॥లో ములుగు సిద్ధాంతిగారి ఫలించిన జ్యోస్యాలు
(కొన్ని మాత్రమే పొందుపరుచుచున్నాము)

- ❖ ఇస్రో ఘనవిజయాల పరంపర కొనసాగుతుంది (చిన్న అపశృతి చోటు చేసుకుంటుంది) (ఒక రాకెట్ ప్రయోగం విఫలమైంది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 170)
- ❖ పంజాబ్ ఎన్నికల్లో బిజెపి ఘోరపరాజయం. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 172)
- ❖ ఇన్ఫోసిస్ వంటి బడా కంపెనీలకు ప్రతికూల కాలం. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ టాటామోటార్స్‌కి గడ్డుకాలం. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ ఎ.సి.బి. కి చిక్కనున్న టౌన్‌ప్లానింగ్ అధికారి (సంచలనం) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)
- ❖ దొంగబాబాల వికృతచేష్టలు పెరుగుతాయి, పట్టుబడతారు. (డేరా బాబా పట్టుబడ్డాడు) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)
- ❖ ఉత్తర భారతదేశంలో భూకంపాలు (సంభవించింది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 170)
- ❖ భారత్ – అమెరికా సంబంధాలు బలపడతాయి. (65,000 హెచ్ 1 బి ఉద్యోగాలకు ట్రంప్ ఆమోదం) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 170)
- ❖ ఉత్తర కొరియా అధ్యక్షుడి వల్ల ప్రపంచ శాంతికి విఘాతం. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ పి.వి. సింధూ విజయయాత్ర కొనసాగుతుంది (గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పులేదు) శుభతిథి పంచాంగం పేజీ నెం. 170
- ❖ అమెరికాను, ఇతర దేశాల అభిప్రాయాలను లెక్కచేయని షీ జిన్‌పింగ్. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ పొగాకు పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడుతుంది. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 172)
- ❖ మత్తెక్కిపోయిన యువత – దేశభద్రతకు గొడ్డలివేటు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 172)
- ❖ ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ వెనుకంజ, వెన్నుపోట్లు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 172)
- ❖ చైనాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయి. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 172)

❖ రైతులకు పంట చేతికి వచ్చినా నోటికి అందదు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ తెలంగాణలో వ్యవసాయం బాగుంటుంది. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ శ్రీమతి నిర్మలాసీతారామన్‌కు మరింత మంచి రోజులు. రక్షణమంత్రి అయ్యారు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ తెలంగాణ ప్రభుత్వ పథకాలు నూటికి 80% ఆదరణకు నోచుకుంటాయి. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ ఉగ్రవాదానికి చైనా పూర్తి సహాయసహకారాలు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ క్రికెట్ క్రీడాకారులు అశ్విన్, కులదీప్‌యాదవ్, రవీంద్ర జడేజాలు బాగా రాణిస్తారు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)

❖ పిచ్చోడి చేతిలో రాయి – ఎటు కాలుస్తాడో భగవంతుడా (అమెరికా) (ఉన్మాది 58 మందిని కాల్చివేశాడు) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 173)

❖ ప్రతి పట్టణంలో డ్రగ్స్ ముఠా డెంగ్యూ వ్యాధిలా వ్యాపిస్తుంది. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)

❖ కోర్టు ఉత్తర్వులను లెక్కచేయని అధికారులు (జరిగింది). (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)

❖ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లలో కూడా విరాట్‌పర్వం కొనసాగుతుంది. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)

❖ పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ జాతకం బాగాలేదు, గ్రహగతులు వ్యతిరేకంగా ఉన్నాయి. (సుప్రీంకోర్టు తీర్పుతో పదవి పోయింది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 174)

❖ శరపరంపరగా ఉత్తర కొరియా అణుపరీక్షలు, అమెరికా ఆందోళన. (జరుగుతున్న చరిత్ర) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 175)

❖ అమెరికాలోని ప్రధాన నగరాలలో విచ్చలవిడి గన్‌కల్చర్ – పేలుళ్ళు. (నేటి అమెరికా పరిస్థితి ఇదే) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 175)

❖ ఆకలి కేకలతో వెనిజులా దద్దరిల్లుతుంది, ఆదుకునే నాథుడే లేడు. (జరిగింది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 175)

❖ తాగుబోతు మైనర్ల డ్రైవింగ్‌లు – విషాదాలు ఈ సంవత్సరం మరింత అధికం. (ఘోరాలు జరిగాయి) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 175)

❖ ప్రమాదాలు జరిగితే ఆసుపత్రి – ఆసుపత్రిలోనే ప్రమాదాలు అదే విచిత్రం. (గోరక్‌పూర్, యు.పి., అనంతపురం, ఎ.పి) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 176)

- ❖ మాజీమంత్రి చిదంబరం మొత్తం ఫ్యామిలీకి సిబిఐ వల్ల తప్పని చిక్కులు. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 178)
- ❖ అన్నా డి.ఎం.కెలో అంతర్గత రాజకీయాలు కొంపదీస్తాయి. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 179)
- ❖ పన్నీరు సెల్వం అధికార స్వీకరణ ముహూర్తం బాగాలేదు – అధికార వియోగం. (అనవసరంగా రాజీనామా చేశాడు) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 179)
- ❖ తమిళనాడులో రాజకీయ అనిశ్చత స్థితి. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 179)
- ❖ శ్రీమతి సోనియాగాంధి గ్రహగతులు బాగాలేవు.

  (శుభతిథి పంచాంగం పేజీ నెం.179)
- ❖ దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థలు చిన్నాభిన్నమవుతాయి. బ్యాంకింగ్ వ్యవస్థ దెబ్బతింటుంది. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 179)
- ❖ డ్రగ్స్ దిగుమతి పెరుగుతుంది. వక్రమార్గంలో భారత యువశక్తి. (శుభతిథి పంచాంగం పేజీ నెం. 169)
- ❖ తెలుగు చలనచిత్రసీమలో చిన్నసినిమాలు ఆదరణకు నోచుకుంటాయి. (జరిగింది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 169)
- ❖ బిసిసిఐకి గడ్డుకాలమని గతసంవత్సరంలో చెప్పిన ఫలితంలో మార్పు లేదు. (సుప్రీం కోర్టు తీర్పులు వెన్ను విరిచాయి) (శుభతిథి పంచాంగం పేజీ నెం.173)
- ❖ కంబోడియా, లావోస్, థాయ్‌లాండ్, మొజాంబిక్, న్యూజిలాండ్, జింబాబ్వే, ఆస్ట్రేలియా, ఫోర్ట్‌మెక్ ముర్రె (కెనడా ప్రాంతం) బ్రెజిల్, ఆఫ్రికా ఖండానికి తీవ్ర అరిష్టకాలం (ఇదే నడుస్తుంది). (శుభతిథి పంచాంగం పేజీ నెం. 170)
- ❖ ఉల్లిధర తగ్గిందని సంతోషపడకండి – మీ సంతోషం ఎక్కువ కాలం ఉండదు. (వేచి చూద్దాం) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ ప్రమాదం జరిగితే ఆసుపత్రి – హాస్పటల్‌లోనే ప్రమాదం జరిగితే ? (చెప్పడం జరిగింది) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ చైనా అధినేత జంపింగ్ వక్ర వ్యాఖ్యలు – వివాదస్పద వ్యాఖ్యలు – పాకిస్థాన్‌పై అమిత ప్రేమ. (జిన్‌పింగ్ పరమనీచుడని వ్రాయడం జరిగింది.) (శుభతిథి పంచాంగం పేజీ నెం. 171)
- ❖ రోహిత్‌శర్మ అద్భుతంగా రాణిస్తాడని చెప్పడం జరిగింది (జరిగింది).
- ❖ నిర్జన ప్రదేశాలలో, పట్టణాలలో అధిక వర్షపాతం, (చెన్నై, హైదరాబాద్, విశాఖపట్టణం, ముంబయిలలో, కోల్‌కతా, బెంగళూరులలో భారీవర్షం సంభవించి జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది) (నవనాయక ఫలాలు పేజీ నెం. 160)

శంభో మహాదేవ

జాతకాలు - జీవితాలు

శుక్ర, కుజ అర్ధప్రహార ఉపగ్రహాల ఫలితాల వలన ఇలాంటివి జరుగుతాయి

అది 1995వ సంవత్సరం. రామచంద్రమూర్తి అనే పోలీస్ ఆఫీసర్ నా దగ్గరకు రావడం జరిగింది. వాళ్ళమ్మాయి గీతాంజలి జాతకం చూపించాడు. దాంతో పాటు మధుబాబు అనే అబ్బాయి జాతకం కూడా చూపించాడు. వీళ్ళిద్దరికి పెళ్ళిచేయాలని అనుకుంటున్నాము, మీరు ముహూర్తం పెట్టాలి, మా వాళ్ళందరికి మీరంటే బాగా నమ్మకం అన్నాడు. నేను జాతకాలు పరిశీలించి ఒకటే చెప్పాను. ఇద్దరి జాతకాలు కలువలేదు. అమ్మాయి జాతకంలో గురు మహర్దశ నడుస్తోంది, గురువు రాహువుతో కలిసి ఉన్నాడు, పైగా శత్రుక్షేత్రంలో ఉన్నాడు. దీనినే గురుచండాల యోగం అంటారు. అమ్మాయికి వివాహపరంగా దోషం ఉంది. అబ్బాయి జాతకంలో సర్పదోషం ఉంది. ప్రతికూలమైన కేతు మహర్దశ నడుస్తుంది, ఆయుర్భావం కూడా అంత గట్టిగా లేదు. మీ అమ్మాయిని ఇతనికిచ్చి పెళ్ళి చేసి, అమ్మాయి జీవితం నాశనం చేయకండి. ఒక్క సంవత్సరం ఆరు నెలలు ఓపిక పట్టండి. అప్పుడు అమ్మాయికి మంచి దశ వస్తుంది. ఈలోపు శాంతిక్రతువులు కూడా పూర్తి చేయవచ్చు అని చెప్పాను. ఇప్పటికే మేము మాట ఇచ్చియున్నాము. ఇద్దరికీ నిశ్చితార్థం కూడా జరిగిపోయింది. పెళ్ళి ఆపడానికి అవకాశం లేదు. మీరేదైనా ముహూర్తం పెడితే సంతోషిస్తాను అని అన్నాడు. అయ్యా ముహూర్తాలు కూడా నేనే పెడితే మిగతా వాళ్ళు బ్రతికేదెట్ల ? స్థానిక పండితులే ముహూర్తాలు పెట్టాలి. నేనెవరికీ ముహూర్తాలు పెట్టలేదు, మీకు కూడా ముహూర్తం ఇవ్వలేను. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు తప్ప ఇతరత్ర విషయాలకు నేను ముహూర్తాలు పెట్టను అన్నాను. గీతాంజలికి, మధుబాబుకి పెళ్ళి ఘనంగా చేశారు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా ఉంటున్నారు. అమ్మాయి బాగోగులు కూడా మధుబాబు జాగ్రత్తగా చూసుకునేవాడు. డబ్బులకు ఏమీ కొదవలేదు. మధుబాబు మంచి ఉద్యోగంలో ఉన్నాడు. ఒక సంవత్సరం గడిచింది. తరువాత రెండవ సంవత్సరం కూడా గడిచింది. పెళ్ళి చేసుకుని రెండేళ్ళైనా పిల్లలు పుట్టలేదు. పెద్దవాళ్ళు ఆలోచించారు, వాళ్ళిద్దరూ కూడా కొన్నాళ్ళపాటు పిల్లలు వద్దనుకున్నారేమో అని భావించారు. పిల్లలు కలగాల్సిందే అని పెద్దవాళ్ళు ఒత్తిడి తెచ్చారు. మాకు కూడా ముచ్చట్లు ఉంటాయి కదా మనవడినో, మనవరాలినో ఎత్తుకోవాలని, ఆడించాలని మేము అనుకుంటాము కదా, రెండేళ్ళైనా ఇంకా పిల్లలు కలుగకపోవడమేమిటి ? అని భార్యాభర్తలిద్దరికీ చెప్పారు పెద్దవాళ్ళు. గీతాంజలి వాళ్ళ అమ్మ అనసూయమ్మ గారు ప్రతిరోజు పిల్లలకోసం ఒత్తిడిపెట్టేది. డాక్టర్‌ని కూడా సంప్రదించి, అమ్మాయిలో ఏమైనా లోపం ఉందేమోనని అనుకున్నారు. అమ్మాయికి సంబంధించి అన్ని విధాలుగా బాగుంది, సంతానం కలుగకుండా ఉండడానికి ఎలాంటి ఇబ్బందులు లేవు, ఈమె ఆరోగ్యం అన్ని విధాలుగా బాగుంది. అబ్బాయి ఆరోగ్యంలో ఏమైనా ఇబ్బందులున్నాయేమో ? అని డాక్టర్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. గీతాంజలి వాళ్ళ అమ్మ అనసూయమ్మగారు అమ్మాయిని బ్రతిమిలాడి పిల్లలు పుట్టకపోవడానికి కారణం ఏమిటమ్మా ? నువ్వు నాకు గాక మరెవరికి చెప్పుకుంటావు ? నిజం చెప్పు అని అన్యోన్యంగా

అడిగింది. గీతాంజలి ఒక్కసారిగా బోరుమని ఏడ్చింది, వాళ్ళమ్మను కౌగిలించుకుని చాలాసేపు ఏడ్చింది. బాధపడకమ్మా ఇప్పటికైనా నిజం చెప్పు అని గీతాంజలిని సముదాయించింది వాళ్ళ అమ్మగారు. గీతాంజలి చెప్పింది ఆయన పిల్లలు పుట్టే విధంగా సంసారం చేయడం లేదు. నాతో దూరం దూరంగా ఉంటున్నాడు. కారణం ఏమిటో నాకు తెలియదు అని ఉన్న విషయం చెప్పింది. అనసూయమ్మగారు తన భర్త రామచంద్రమూర్తికి విషయమంతా చెప్పింది. ఎంతైనా పోలీస్ ఆఫీసర్ కదా బాగా ఆలోచించాడు. అమ్మాయికి వైద్యపరీక్షలు చేసిన విధంగానే అబ్బాయికి కూడా (అల్లుడికి) వైద్య పరీక్షలు చేయించాలి అని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయం వాళ్ళ అమ్మానాన్నకు కూడా చెప్పాడు. వైద్య పరీక్షలంటే రానంటే రానన్నాడు మధుబాబు. రామచంద్రమూర్తి గారికి అనుమానం మరింత ఎక్కువైంది. ఓ రోజు బలవంతంగా నలుగురి డి.ఎస్.పి.లు, పదిమంది సి.ఐ.లు, పోలీసుల మందీమార్భలంతో మధుబాబుని బలవంతంగా హాస్పటల్‌కి తీసుకెళ్ళి వైద్యపరీక్షలు చేయించారు. ఆ వైద్యపరీక్షల్లో ఇతనికి 'ఎయిడ్స్' ఉందని తేలింది. రామచంద్రమూర్తి గారు అల్లుడిని చావచితకతన్నారు. మ్యూచ్‌వల్ డైవర్స్ కోసం అప్లై చేశారు. నష్టపరిహారం కింద కోటిరూపాయలు తీసుకున్నారు. పెళ్ళి ఖర్చులు పెట్టినందుకు మరో 15 లక్షలు తీసుకున్నారు. విడాకులు వచ్చేశాయి. ఈ అమ్మాయికి మంచి సంబంధం కుదిరింది. అలా పెళ్ళి చేసుకున్న గీతాంజలి అమెరికా వెళ్ళిపోయింది. మధుబాబు సుమారు ఆరు నెలల తరువాత మరణించాడు. ఏదిఏమైనా ప్రతివిషయంలోనూ గ్రహగతులు పరిశీలించి, నిష్ణాతులైన సిద్ధాంతుల దగ్గర జ్యోతిష్యశాస్త్ర సలహాలు తీసుకుంటే మేలు జరిగే అవకాశం ఉంది.

చంద్ర, శుక్రుడు జాతకంలో అనుకూలంగా ఉంటే ఇలాంటి సంఘటనలు జరుగుతాయి.

అది 1985వ సంవత్సరం. నేను కాశీ వెళ్ళాను. అక్కడ నాగేంద్ర చతుర్వేది అనే అబ్బాయి పరిచయమయ్యాడు. అతను చాలా పేద బ్రాహ్మణుడు. అతని చిన్నప్పుడే తల్లిదండ్రులు ఇద్దరూ పోయారు, అనాథ. వాళ్ళ బాబాయి వాళ్ళ ఇంట్లో ఓ చిన్నగదిలో ఉండేవాడు. వాళ్ళ బాబాయి వాళ్ళు చెప్పారు మేము భోజనాలు పెట్టం, ఆర్థిక సాయం చేయలేము. తల్లిదండ్రి లేని అనాథవు కనుక ఉండటానికి గది ఇస్తున్నాము. నాగేంద్ర చతుర్వేది చిన్నచిన్న పూజలు, జపాలు చేసేవాడు. శుక్రవారం షాపుల్లో లక్ష్మీదేవి పూజ చేసి కడుపునింపుకుంటూ ఉండేవాడు. మధ్యమధ్యలో శవాలు మోయడం కూడా చేసేవాడు. ఉన్నరోజున తినేవాడు, లేనిరోజున పస్తులుండేవాడు. నాతో కాస్త చనువు ఏర్పడ్డాక తన జాతకం చూపించి, తన బాధలన్నీ చెప్పాడు. నేను జాతకం పరిశీలించి చెప్పాను. జీవితంలో మంచి ఉన్నతస్థాయికి ఎదుగుతావు, నీ భార్య జాతకం వల్ల నువ్వు అదృష్టాన్ని పొందగలుగుతావు. ఎందుకంటే నీ జాతకంలో కళత్రకారకుడైన శుక్రుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. సప్తమాధిపతి అంటే వివాహసంబంధిత స్థానాధిపతి శుభగ్రహ దృష్టి కలిగి ఉన్నాడు. కాబట్టి వివాహం అయ్యే వరకు కాస్త ఓపిక పట్టు అని చెప్పాను. నాకే తిండికి లేక అడుక్కు తింటుంటే నాకు పెళ్ళేమిటి ? పిల్లనెవరు ఇస్తారు? అన్నాడు నిరాశగా. నేను విని ఊరుకున్నాను ఏమీ మాట్లాడలేదు. నీకేదైనా పని పడితే నాకు ఫోన్ చెయ్యి అని నా విజిటింగ్ కార్డ్ ఇచ్చి వచ్చాను. ఆ ఊళ్ళోనే శకుంతలమ్మ అనే ఆవిడ

వంటలు చేసుకుంటూ జీవనం కొనసాగించేది. ఆమెకు ఒకే ఒక కుమార్తె, పేరు లత. తల్లి వంటలకు వెళ్ళినప్పుడు లత కూడా సాయంగా వెళ్ళేది. వాళ్ళకి మగదిక్కు లేదు. ఓ రోజు ఎవరిదో పెళ్ళి జరుగుతుంటే అక్కడ ఇద్దరూ కలిశారు. శకుంతలమ్మ వంటలు చేయడానికి, నాగేంద్ర చతుర్వేది పెళ్ళి చేయడానికి ఆ విధంగా వాళ్ళు అక్కడ కలవడం జరిగింది. ఆ మాట ఈ మాట మాట్లాడుకున్నారు. మాటల సందర్భంలో తను అనాథనని చెప్పి తన జీవనం గురించి కూడా చెప్పాడు. దాంతో శకుంతలమ్మ మా అమ్మాయి లతను పెళ్ళి చేసుకో ముగ్గురం కలిసి కష్టపడితే పొట్ట గడుస్తుంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కనీసం లతను చూడకుండా చేసుకుంటానని చెప్పేశాడు శకుంతలమ్మకు. గుళ్ళో దండలు మార్చుకున్నారు, తాళిబొట్టు కట్టాడు, కాశీవిశ్వేశ్వరున్ని, అన్నపూర్ణదేవిని దర్శనం చేసుకున్నారు. ఇలా కొంతకాలం గడిచింది. మూఢమి వల్ల పెళ్ళిళ్ళు, శుభకార్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. నాగేంద్ర చతుర్వేదికి ఒక ఆలోచన వచ్చింది. భార్యకు చెప్పాడు. భార్య కూడా సరే అన్నది. ఇదే విషయాన్ని శకుంతలమ్మకు చెప్పారు. అందరూ ఒక నిర్ణయానికి వచ్చి అప్పడాలు, వడియాలు ఇంట్లో తయారుచేయటం, వాటిని షాపులకి పంపించడం, ఇంటి ముందు ఓ బల్ల, కుర్చీ వేసుకుని అప్పడాలు, వడియాలు అమ్ముతున్నారు. ఒక నెల పదిహేను రోజుల్లో అప్పడాలు, వడియాలు బ్రహ్మాండంగా ఉన్నాయని ప్రజలు ఆకర్షితులయ్యారు. వీళ్ళు కూడా ఇంటి పక్కనే ఉన్న ఓ చిన్న పోర్షన్‌ని అద్దెకు తీసుకుని ఈ అప్పడాలు, వడియాలు చుట్టు ప్రక్కల పట్టణాలకు సప్లై చేసేవాళ్ళు. దివారాత్రులు కష్టపడి అప్పడాలు వడియాలు మంచి రుచిగా ఉండే విధంగా ఎక్కడా రాజీపడకుండా చేసేవాళ్ళు. రోజురోజుకి వ్యాపారం పెరుగుతుంది. ఎవరైనా ఏదైనా గిఫ్ట్ ఇవ్వాలంటే ఈ అప్పడాల, వడియాల ప్యాకెట్లు గిఫ్టుగా ఇచ్చేవారు. జీవనం జరిగిపోతుంది, డబ్బులు కూడా బాగా కూడబెట్టారు. ఈ విషయమంతా టెలిఫోన్‌లో నాకు చెప్పాడు. నాగేంద్ర చతుర్వేదికి మరొక ఆలోచన వచ్చింది. భార్య లతకు చెప్పాడు. నీ పేరు మీద వ్యాపారం చేయబోతున్నాను అని. ఏమిటా వ్యాపారం ? అంది లత. స్వీట్స్ వ్యాపారం. లడ్లు, మైసూర్ పాక్‌లు, పప్పుండలు, జిలేబి, అరిసెలు, పీచుమిఠాయి, పాలకోవా, కజ్జికాయలు, పచ్చళ్ళు, కారప్పూస, జీడిపప్పు పాకం ఇవన్నీ తయారు చేసి అమ్మితే బాగుంటుంది, భార్య, అత్తగారు సరే అన్నారు. స్వీట్ల వ్యాపారం మూడు నెలల తరువాత బ్రహ్మాండంగా పుంజుకుంది. చుట్టు ప్రక్కల పట్టణాలు, ఇతర రాష్ట్రంలో ఉన్న షాపులు అందరూ ఈ స్వీట్స్‌ని మెచ్చుకున్నారు. లత స్వీట్స్‌కి ఎదురులేకుండా పోయింది. ఎంత సప్లై చేసినా సరిపోవడం లేదు. అక్కడ ఓ ఇల్లు కొనుక్కొని ఇరువై మంది పనివాళ్ళను పెట్టి స్వీట్స్, అప్పడాలు, వడియాల వ్యాపారం నడుపుతున్నారు. ఆ స్వీట్స్, పచ్చళ్ళకి విదేశాల నుండి కూడా ఆర్డర్స్ వచ్చేవి. విదేశాలకు వెళ్ళేవాళ్ళు ఇక్కడ అన్నీ కొనుక్కొని, అక్కడి వాళ్ళకు ఇచ్చేవాళ్ళు. వ్యాపారం అనూహ్యంగా పెరిగిపోయింది. లత స్వీట్స్ అంటే ఒక గొప్ప బ్రాండ్‌నేమ్‌గా ప్రజలలో ముద్రపడింది. వ్యాపారం కోట్లు దాటిపోయింది. నా దగ్గరకు వచ్చి విషయమంతా చెప్పాడు. వాళ్ళ స్వీట్స్ కూడా ఇచ్చాడు. నా జీవితం ఇలా మారిపోవటం చాలా సంతోషంగా ఉంది. మీరు చెప్పినట్లుగానే పెళ్ళైన తరువాత ఈ పరిస్థితి వచ్చింది అన్నాడు. నేను ఒకటే మాట అన్నాను గ్రహాలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు. నీ విషయంలోనూ అదే జరిగింది.

గురుగ్రహ ప్రభావం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతాయి

జాతకంలో దైవానుగ్రహం ఉన్నదీ, లేనిది గ్రహగతులను అనుసరించి తెలుస్తుంది. ముఖ్యంగా గురుగ్రహ స్థితిని బట్టి ఈ భగవత్ అనుగ్రహప్రాప్తి తెలుస్తుంది. జాతకంలో గురువు అనుకూలంగా ఉంటే బలవన్ బ్రాహ్మణ ఆశీర్వాదం, వైష్ణవ దేవత అనుగ్రహం కలుగుతుంది. గురుగ్రహ పరిస్థితి బాగాలేనప్పుడు బలవన్ బ్రాహ్మణ స్పర్ధ, వైష్ణవ దేవత ఆగ్రహం సంభవంతు నిస్సంశయ:. వెంకటలక్ష్మి మంచి గాయని. శాస్త్రీయ సంగీతాన్ని కష్టపడి నేర్చుకుంది. వెంకటలక్ష్మి శ్రీవేంకటేశ్వర స్వామి భక్తురాలు. ఆమె భక్తి వర్ణణాతీతం. వాళ్ళ నాన్నగారు సదాశివ శాస్త్రి గారు. ఆయన ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీ అన్నమాచార్య సంగీత కళాశాల స్థాపించి అందరికీ ఉచితంగా సంగీత పాఠాలు చెప్పేవారు. గాయనిగా వెంకటలక్ష్మికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. వెంకటలక్ష్మి కచేరి అంటే జనం తండోపతండాలుగా వచ్చేవారు. ఎన్నో సత్కారాలు, సన్మానాలు, అవార్డులు, బిరుదులు ఈమెను వరించాయి. సినిమాలో పాటలు పాడటానికి ఎన్నో అవకాశాలు వచ్చినా సంగీతానికి పూర్తి న్యాయం చేయలేనని సినిమా అవకాశాలు త్రోసిపెట్టింది. నా సంగీతం, గాత్రం, శరీరం, శక్తి, నా ప్రాణం అంతా శ్రీవేంకటేశ్వరస్వామి. వారికే అర్పితం అని భావించింది. ఆమె చాలా నిగర్వి. ఆమెకు గురుమహర్దశ నడుస్తోంది. నేషనల్ సంగీత అకాడమి ఆధ్వర్యంలో అన్నమాచార్య పాటల పోటీలు ప్రకటించారు. సెలక్షన్ కమిటీ దేశవ్యాప్తంగా పదిమంది గాయనీ గాయకులను ఎంపిక చేసింది. వాళ్ళలో వెంకటలక్ష్మి కూడా ఎంపిక అయ్యింది. వెంకటలక్ష్మి నా దగ్గరకు వచ్చి అన్నా! జాతీయస్థాయిలో పోటీలు, నాకు ఫస్ట్ ప్రైజ్ వస్తుందా ? రాదా ? అని అడిగింది. నీకు కాకపోతే ఇంకెవరికి వస్తుంది, నీకే వస్తుంది అని అన్నాను. అలా కాదన్నయ్య నువ్వు జాతకం చూసి చెప్తే నాకు సంతృప్తిగా ఉంటుంది. వెంటనే జాతకం పరిశీలించాను. గురుమహర్దశలో శని అంతర్దశ నడుస్తోంది. గురువు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. శని యోగకారక స్థితిలో ఉన్నాడు. నీకేం దిగులు లేదమ్మా, దైవానుగ్రహం నీకు సంపూర్ణంగా ఉంది, విజయం నీదే, ధైర్యంగా ఉండు అన్నాను. ఫైనల్ పోటీల తేది ఖరారైంది. న్యూఢిల్లీలో కర్ణాటక భవన్ ఆడిటోరియంలో పోటీలు జరుగుతాయని ప్రకటించారు. పోటీలు వారం రోజులలో ఉన్నాయి అనగా వెంకటలక్ష్మికి జ్వరం-త్రోట్ ఇన్ఫెక్షన్ వచ్చింది. మందులు వాడారు, జ్వరం తగ్గింది. త్రోట్ ఇన్ఫెక్షన్ తగ్గలేదు. ప్రాక్టీస్ చేయడానికి కూడా గొంతు సహకరించడం లేదు. ఢిల్లీ వెళ్ళను అంది. అన్నింటికీ స్వామియే ఉన్నాడమ్మా, పోదాం పద అని తండ్రి సదాశివ శాస్త్రి ఢిల్లీ తీసుకుని వెళ్లాడు. పోటీలు బ్రహ్మాండంగా ప్రారంభమయ్యాయి. ముందు వరుసలో ముఖ్య అతిథి - రాష్ట్రపతి, ప్రధానమంత్రి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని రాష్ట్రాల గవర్నర్‌లు ఆశీనులై ఉన్నారు. సెలక్ట్ అయిన 10 మంది గాయనీ గాయకుల్లో ఈమెది 7వ స్థానం. వేదిక మీదకు పిలిచారు. దుఃఖాన్ని దిగమింగుకుని వేదికమీదకు వెళ్ళింది వెంకటలక్ష్మి - అందరికీ నమస్కరించి పాట ప్రారంభించింది. విపరీతమైన గొంతు నొప్పి - అయినా పాడుతూనే ఉంది. తనగొంతు, పాడుతున్న తీరు వెంకటలక్ష్మికి అస్సలు నచ్చలేదు. పక్కన ఉన్న వాయిద్యకారులు - ఇంత ఘోరంగా పాడుతుందేమిటి ? ఈమె గురించి చాలా గొప్పగా విన్నామే ? అని ఆశ్చర్యపోయారు. శృతి లేదు, లయ లేదు, అపస్వరాలు, బొంగురు గొంతుతో ఏమి పాడుతుందో వాళ్ళకు అర్థం కాలేదు. వెంకటలక్ష్మి పాడిన పాట వేదిక మీద ఘోరంగా

ఉంది. కానీ ఎదురుగా ఉన్న ప్రేక్షకులకు సమ్మోహనాస్త్రంలా ఉంది. గంధర్వ గానంలా ఉంది. ఈ కార్యక్రమానికి కో–ఆర్డినేటర్, కల్చర్ ఎఫైర్స్ సెక్రెటరీ, హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటి సెక్రెటరీ, ఛటోపాధ్యాయ వేదిక మీద ఈ పాటను విని తలబాదుకున్నాడు. తరువాత పాడవలసిన క్యాండిడేట్ మోహన్‌చంద్రను రెడీ చేయడానికి స్టేజీ దిగి జనంలోకి వచ్చాడు. ఆయనకు మతిపోయినంత పనైంది. వెంకటలక్ష్మి గాత్రం అద్భుతంగా వినవస్తుంది, ఆమె పాడుతున్న అన్నమాచార్య కీర్తన ఆడిటోరియం దశదిశలా సంగీత మాధుర్యాన్ని వెదజల్లుతుంది– ఛటోపాధ్యాయకు ఎందుకో సందేహం వచ్చి వేదిక మీదకు వెళ్లాడు. కర్ణకఠోరంగా పాడుతుంది వెంకటలక్ష్మి. మళ్ళీ స్టేజీ దిగి జనంలో నిలబడి పాట విన్నాడు, అపర సరస్వతీదేవి పాడుతున్నట్లు అనిపించింది. ప్రేక్షకులు సమ్మోహితులైనారు. రాష్ట్రపతితో సహా అందరూ లేచి నిలబడి చప్పట్లు కొడుతున్నారు. అలా పదినిమిషాలపాటు చప్పట్లు ఆడిటోరియంలో మారుమ్రోగుతూనే ఉన్నాయి.

నిర్వాహకులు అందరి పాటలు రికార్డు చేశారు. జడ్జీలు “విన్నర్‌ని ప్రకటించడానికి ముందు రికార్డు చేసిన అందరి పాటలు విని అంతిమ నిర్ణయానికి వస్తారు. ఆ క్రమంలోనే రికార్డైన వెంకటలక్ష్మి పాట ఎలా ఉందోనని కల్చరల్ సెక్రెటరీ ఛటోపాధ్యాయ జడ్జీల దగ్గరకు వెళ్ళి వెంకటలక్ష్మి పాట వినిపించమని అడిగాడు. పాట కోకిల కంఠంలా ఉంది. చెవిలో తేనె పోసినట్లు అనిపించింది. ఫస్ట్ ప్రైజ్ విన్నర్ వెంకటలక్ష్మి అని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. రాష్ట్రపతి చేతులమీదుగా ప్రథమ బహుమతి అందుకుంది వెంకటలక్ష్మి. ఛటోపాధ్యాయ, వాయిద్యకారులు అంటే వాళ్ళేమి సామాన్యమైన వారు కాదు దేశవ్యాప్తంగా పేరుగాంచిన వాళ్ళు. వాళ్ళు దిగ్భ్రాంతికి గురయ్యారు. అసలు వాళ్ళకు ఏం జరుగుతుందో అర్థంకాలేదు – అర్థంకాదు కూడా ! అంతా మాయగా అనిపించింది. జగమంతా విష్ణుమాయలోనే ఉంది. ఈ మాయ ఆయనకు చాలా చిన్నపని !! ఓం నమోవేంకటేశాయ !! నీవు అఘటనా ఘటన సముద్రుడవని ఊరికే మహర్షులు ప్రశంసించలేదు స్వామి, నీవు దేనికైనా సమర్థుడవు, నీ పాదారవిందాలకు శతకోటి నమస్కారాలు స్వామి.

చంద్రగ్రహం - పరివేష్ అను ఉపగ్రహం ఇచ్చే ఫలితాలు

స్మశానం దగ్గరగా నివాసం ఉండకూడదని కొంతమంది శాస్త్రకారుల అభిప్రాయం. చంద్రగ్రహం, పరివేష్ అను ఉపగ్రహం జాతకంలో బాగాలేకపోవడం వల్ల గాలి, ధూళి, నరదృష్టి, ఆత్మలు ఆవహించడం జరుగుతుంది. ఆత్మలు ఉన్నాయని కొందరు, లేవని కొందరు అంటుంటారు. వాటి గురించి నేను ఎలాంటి వ్యాఖ్యానాలు చేయను. జ్యోతిష్యశాస్త్రపరంగానే నా విశ్లేషణను తెలియజేస్తున్నాను. ఇప్పుడు చెప్తున్నది ఒక యథార్థ సంఘటన.

రామసుబ్బారావు – గాయత్రి దంపతులకు శ్యామలాదేవి అనే కూతురు ఉండేది. ఆమెకు శని మహర్దశ నడుస్తోంది. ఇది చాలాకాలం క్రితం జరిగిన సంఘటన. ఉన్నట్టుండి శ్యామలాదేవి ప్రవర్తనలో మార్పువచ్చింది. తల్లి, తండ్రి, చుట్టుప్రక్కలవాళ్ళను చావగొట్టేది. ప్రముఖ మానసిక వైద్యుడు డా॥ శంకర్‌రావు కొత్తపేట, గుంటూరు. ఆయన శ్యామలాదేవికి ట్రీట్‌మెంట్ చేశారు, మందులు ఇచ్చారు, అందువల్ల ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. చివరకు దెయ్యం పట్టిందని అందరూ నిర్ణయించారు. శ్యామలాదేవి నలుగురు మనుషులు తినే అన్నం తినేది. అర్ధరాత్రి బావిదగ్గర స్నానం చేసి, పెరట్లో తులసి కోట దగ్గర కూర్చొని

మంత్రాలు చదువుతూ, తెల్లవారు జామున మూడు గంటలకు పూజ పూర్తి చేసి పడిపోయేది. ఇంట్లోవాళ్ళు మోసుకొని వెళ్ళి మంచంమీద పడేసేవాళ్ళు. ఎంతోమంది డాక్టర్లకు, భూతవైద్యులకు చూపించారు. ఎన్నో రకాల పూజలు చేసారు, ప్రయోజనం లేకుండా పోయింది. సినిమాలకు వెళ్ళడం, రాత్రిపూట స్మశానంలో పడుకొని పొద్దున్నే ఇంటికి రావటం దినచర్యగా ఉండేది. భూతవైద్యుడు వచ్చినా, మంత్రాలు వేసేవాళ్ళు వచ్చినా నానా రభస చేసి, అందరినీ తన్నేది. నా దగ్గర మంత్రాలు, తంత్రాలా ? అంటూ వినండిరా సన్నాసుల్లారా అంటూ అన్నిరకాల దేవతా ప్రార్ధనలు, మంత్రాలు చదివేది. మంత్రశాస్త్రంలో ఉద్ధండపండితులైన వారు కూడా ఆ మంత్రాలు చెప్పలేరు. అందరికీ చాలా ఆశ్చర్యంగానూ, అయోమయంగానూ, భయంగానూ ఉండేది. ఇంతలో బి.ఎ. ఫైనల్ ఇయర్ పరీక్షలు వచ్చాయి. ఈ అమ్మాయి సాధారణమైన స్టూడెంట్. బి.ఎ. ఫైనల్ ఇయర్ పరీక్షలు బ్రహ్మాండంగా వ్రాసి, కాలేజీ ఫస్ట్ వచ్చింది, పిచ్చి చేష్టలు, పూజలు, స్మశానంలో పడుకోవడం మాత్రం మానలేదు. ఓ రోజు రామసుబ్బారావు గారు మా గురువుగారి దగ్గరకు వచ్చి విషయం మొత్తం చెప్పారు. ఓ రోజు మా గురువుగారు వాళ్ళింటికి వెళ్ళారు. నట్టింట్లో ముగ్గు, కుంకుమ, సుమంగళి పసుపుతో ఓ బండిచక్రం లాంటి ముగ్గు వేశారు. కొన్ని మంత్రాలు చదివి, ఆ అమ్మాయిని ముగ్గులో కూర్చోబెట్టమన్నారు. బలవంతాన పదిమంది లాక్కుని వచ్చి ముగ్గు మధ్యలో కూర్చోబెట్టారు. నువ్వు ఎవరివి, ఎందుకొచ్చావు ? నీకు ఏం కావాలి ? అని గురువు గారు అడిగారు. నా పేరు పద్మజ, ఈ స్థలం నాది. నా సమాధి మీద ఇల్లు కట్టారు. నా స్థలం వదిలేసి వెళ్ళాలి, ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతే నువ్వు అమ్మాయిని వదిలేస్తావా ? అని అడిగారు గురువుగారు. లేదు. ఇల్లు పడగొట్టాలి అప్పుడే నేను వెళ్ళిపోతాను. అప్పుడు గురువుగారు అన్నారు, భేతాళుడి మీద ఒట్టా ! నిజంగా పోతావా!, భేతాళుడి మీద ఒట్టు వెళ్ళిపోతాను అంది. మా గురువుగారి సలహా మేరకు ఇల్లు పడగొట్టి వెళ్ళిపోయారు. ఇల్లు పడగొట్టడం ప్రారంభం కాగానే శ్యామల తీరు మారింది. ఏమీ తెలియనట్లు ఇల్లు ఎందుకు పడగొడుతున్నారమ్మా అని అడిగింది. అదంతా తర్వాత చెప్తాను, ముందు వెళ్దాం పద అని శ్యామలను తీసుకుని వాళ్ళ అమ్మానాన్న వేరే ఇంటికి వెళ్ళిపోయారు. అప్పటినుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్యామల జీవితం హాయిగా కొనసాగింది.

పరిహాసాలు - పలుకష్టాలు

రవిగ్రహం మాంది అనే ఉపగ్రహంతో కలిస్తే చెడ్డ ఫలితాలు వస్తాయి. మానవాతీత శక్తుల వల్ల ఇబ్బందులు కలుగుతాయి.

కొంతమంది దేవుడు లేడు, దయ్యం లేదు, ఆత్మలు లేవు, అన్నీ పుక్కిటి పురాణాలు. జ్యోతిష్యం శాస్త్రమే కాదు. గుళ్ళకు వెళ్ళడం దండగ. ఈ పూజలు పునస్కారాలు అన్నీ కొబ్బరికాయలు అమ్ముకున్నవాళ్ళకి లాభం తప్ప మనకేమీ ఉపయోగం లేదు అని వితండవాదనలు చేస్తూ ఉంటారు. ఎవరి నమ్మకాలు వాళ్ళవి, మతస్వేచ్ఛని రాజ్యాంగం ప్రసాదించింది, ఎవరి విశ్వాసాలు వాళ్ళవి, ఎదుటివాళ్ళని హేళన చేయటం, చులకనగా మాట్లాడటం సభ్యసమాజంలో స్వాగతించదగినది కాదు. ప్రకాశం జిల్లా ఒంగోలులో రామారావు, చంద్రశేఖర్, శివప్రసాద్, సుబ్రహ్మణ్యం నలుగురు స్నేహితులున్నారు. వీళ్ళు బాగా కలిసిమెలిసి తిరుగుతుంటారు. రామారావు, చంద్రశేఖర్ రవి మహర్దశలో ఉన్నారు, శివప్రసాద్‌కి రాహువు

మహర్దశలో రవి అంతర్దశ నడుస్తోంది, సుబ్రహ్మణ్యంకి శని మహర్దశలో రవి అంతర్దశ నడుస్తోంది. వీళ్ళు ప్రతివాళ్ళని హేళన చేసేవాళ్ళు. దేవుడు లేడని, దయ్యాలు లేవని వీళ్ళ నమ్మకం. వీళ్ళకి వాసుదేవరావు అనే మిత్రుడు ఉండేవాడు. అతనికో హోటలు ఉంది. ఆ హోటల్ పేరు సత్యనారాయణ విలాస్. ఓ రోజు మాటల సందర్భంలో దయ్యాల గురించి టాపిక్ వస్తే, వీళ్ళు నలుగురు దయ్యాలు లేవని అన్నారు. వాసుదేవరావు దయ్యాలు ఉన్నాయని గట్టిగా వాదించాడు. సరే ! దయ్యాలు లేవని నేను కూడా ఒప్పుకుంటాను. అయితే మీరు ఓ పని చేయాలి. స్మశానంలో సమాధుల మీద కూర్చొని రోజూ మీరు ఆడుకునే పేకాటనే అక్కడ ఆడుకుని పొద్దున్నే మీరు క్షేమంగా తిరిగివస్తే, భయపడకుండా ఉంటే అందరికీ తలా వందరూపాయలు ఇస్తానన్నాడు. వీళ్ళు సరేనన్నారు. నలుగురూ సైకిళ్ళు వేసుకుని రాత్రి ఏడున్నరకల్లా స్మశాన వాటికకు చేరుకున్నారు. వాసుదేవరావు అక్కడికి వచ్చి పదిగంటల నుండి మీరు పేకాట ప్రారంభించండి అని చెప్పి వెళ్ళిపోయాడు. వీళ్ళకు అసలు దయ్యాలు మీద నమ్మకం లేదు, భయపడేవాళ్ళు కాదు, పైగా ఒక్కొక్కరికి వందరూపాయలు వస్తున్నాయంటే అది చిన్న విషయం కాదు. చక్కగా ఫూల్‌గేమ్ ఆడుకుందామని నిశ్చయించుకున్నారు. చంద్రశేఖర్, శివప్రసాద్ ఒక సమాధి మీద కూర్చున్నారు. రామారావు, సుబ్రహ్మణ్యం ప్రక్కనున్న మరో సమాధి మీద కూర్చున్నారు. చొక్కాలిప్పుకున్నారు, చేతికి ఉన్న వాచీలు కూడా తీసి ప్రక్కన పెట్టారు. ఫూల్‌గేమ్‌లో ఎవరు గెలిచినా ఆ డబ్బులు తీసుకోకూడదు, ఎవరివి వాళ్ళకు ఇచ్చేయాలి అని ఒప్పందం చేసుకున్నారు. సైకిళ్ళు స్మశానం లోపలే పార్క్ చేశారు. కొవ్వొత్తి వెలిగించి నలుగురూ పేకాట ఆడుతున్నారు. గాలి లేకపోవడం వల్ల కొవ్వొత్తి నిలకడగా వెలుగుతుంది. వీళ్ళతోపాటు తెచ్చుకున్న ఫ్లాస్కులో ఉన్న టీ తలా ఒక కప్పు తాగారు. ఫూల్‌గేమ్ ఒక రౌండ్ పూర్తి అయ్యింది. రెండవ రౌండ్ ప్రారంభించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గంటలు కొట్టారు. మొత్తం 12 గంటలు. వీళ్ళు పేకాట కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. 12 గంటల 15 నిమిషాలకు వెనుక నుండి ఓ పొడవాటి నల్లని ఆకారం కనిపించింది. మనిషి కనబడటం లేదు. నోట్లో ఉన్న గంజాయి సిగరెట్టు, ఎర్రగా కాలుతూ కనబడింది. గంజాయి పొగ ఆ నల్లని ఆకారం చుట్టూ తిరుగుతుంది. ఎవడ్రా అక్కడ ? అని పెద్ద కేక వినిపించింది. వీళ్ళు నలుగురూ వెనక్కి తిరిగి చూసే సరికి ఎర్రగా కాలుతున్న ఆ గంజాయి సిగరెట్టు, పొగ, ఎర్రటి మిడిగుడ్డు కనబడ్డాయి. మనిషి ఆకారం మాత్రం కనబడలేదు. ఒక్కసారిగా భయభ్రాంతులయ్యారు. ఆ ఆకారం ఒక అడుగు ముందుకేసింది ఇక అంతే నలుగురూ కలిసి పరుగెత్తారు బయటకి, శక్తినంతా కూడదీసుకుని పరుగెత్తుతున్నారు. సైకిళ్ళు వదిలేసారు, ఫ్లాస్కు వదిలేసారు, వాచీలు, చొక్కాలు వదిలేసారు, పేకముక్కలు, డబ్బులు వదిలేసారు, ప్రాణం దక్కటమే ప్రధానమని శక్తికొద్ది పరుగెత్తుతున్నారు. వీళ్ళ పరుగులు చూసి చుట్టుప్రక్కల వాళ్ళు దొంగ దొంగ అని కేకలు పెట్టారు. దాంతో వీళ్ళకు పూర్తిగా ప్యాంటు తడిసిపోయింది. ఇంకా వేగంగా పరుగెత్తుతున్నారు. అలా పరుగెత్తి పరుగెత్తి ఆ చీకట్లో ఏమీ కనబడక ఒంగోలు మున్సిపాలిటి వాళ్ళు తవ్విన గొయ్యిలో పడ్డారు. దాంతో ఒళ్ళు హూనం అయ్యింది. గుండె దడ ఇంకా ఎక్కువైంది. అటుగా వస్తున్న బీట్ కానిస్టేబుల్స్ వీళ్ళని గోతిలో నుండి బయటకు

లాగారు. ఏమిట్రా అబ్బాయిలు ఏంటి సంగతి అని అడిగారు. వాళ్ళు రొప్పుతూ చెప్పలేక చెప్పలేక ఈ స్మశానంలో పేకాడే పందెం గురించి చెప్పారు.

ఎక్కడా చోటు లేనట్లు స్మశానంలో పేకాట ఆడుతార్రా ? అని లాఠీలతో నలుగురిని చితకబాదారు. వన్‌టౌన్ పోలీస్ లాకప్‌లో పెట్టారు. విషయం తెలుసుకున్న వాసుదేవరావు ఉదయాన్నే వచ్చి ఎస్.ఐ. గారితో మాట్లాడి పోలీస్ స్టేషన్ మర్యాదలు పూర్తి చేసి, వీళ్ళ నలుగురిని బయటకు తీసుకువచ్చాడు. నలుగురి ముఖంలోనూ నెత్తుటి చుక్క లేదు. నెలరోజులపాటు జ్వరం వచ్చినవాడు ఎలా ఉంటాడో అలా ఉన్నారు. ఒంటినిండా గాయాలు, వాసుదేవరావు వాళ్ళని సముదాయించి, పోదాము పదండి అని అన్నాడు. మా వాచీలు, సైకిళ్ళు స్మశానంలో ఉన్నాయని అని అన్నారు ఈ నలుగురు. అన్నీ నేను ఇంటికి చేర్పించాను పదండి పోదాము అన్నాడు. ఓ పదిరోజుల తరువాత అందరూ మామూలు మనుషులు అయ్యారు. ఎదుటివాళ్ళని అపహాస్యం చేసే పద్ధతులు మానుకున్నారు.

అసలు విషయం :

ఆ స్మశానంలో ఓ భైరాగి ఉన్నాడు. అతను స్నానం చేసి కొన్ని సంవత్సరాలు అయ్యింది. జడలు కట్టిన జుట్టు, ఒంటిమీద చినిగిపోయిన గుడ్డలు, గోళ్ళు ఒక్కోటి అరమీటరు వరకు పెరిగి ఉంటాయి. ఎర్రటి మిడిగుడ్లు, స్మశానంలో తింటాడు, స్మశానంలోనే పడుకుంటాడు. ఆ భైరాగి ప్రతిరోజూ ఉదయం అడుక్కునేవాడు, ఆ డబ్బులతో గంజాయి కొనుక్కొని తాగుతుండేవాడు. ఈ భైరాగికి అందరూ డబ్బులు ఇచ్చేవాళ్ళు. ఏదైనా బజారుకు అడుక్కోవడానికి వెళ్తే కాసిన్ని బియ్యం, ఒక రూపాయి ఇయ్యమ్మా, ఇవ్వాళ భేతాళుడికి స్మశానంలో పూజ చేయాలి, చితిమంటల్లో హోమం చేయాలి. కాస్త సాయం చెయ్యి తల్లి, పూజలో నీ పేరు కూడా చెప్తాలే, దాంతో వాళ్ళు కంగారుపడి పూజలో మా పేరు చెప్పద్దు బాబు, ఇదిగో నువ్వు అడిగిన బియ్యం, నువ్వు రూపాయి అడిగావు కదా రెండు రూపాయలు ఇస్తున్నాము, తీసుకుని వెళ్ళు బాబు అన్నారు. అతడు వెళ్ళిన వెంటనే తలుపులు వేసుకునేవారు. ఆ భైరాగి అవతారం చూస్తేనే అందరికీ వణుకు పుట్టేది. ఈ విధంగా రోజుకో బజారు వెళ్ళేవాడు. సాయంత్రానికి స్మశానానికి వచ్చి చితిమంటల మీద వంటచేసుకుని తినేవాడు. తరువాత గంజాయి సిగరెట్లు కాలుస్తూ పడుకునేవాడు. ఇతడిని చూసి చాలామంది పిల్లలకు దడుపు జ్వరాలు వచ్చాయి. కొంతమంది పోలీసు కంప్లైంట్ కూడా ఇచ్చారు. పోలీసులు భయపడి పెళ్ళాము బిడ్డలుగలవాళ్లము, వీడినెక్కడ అరెస్టు చేస్తాము ? మావల్ల కాదని తెగేసి చెప్పారు. స్మశానంలో ఈ నలుగురికీ కనబడిన ఆకారం ఈ భైరాగే. దయ్యాలు ఉన్నాయా ? లేవా ? అనే విషయం పక్కనపెడితే ఇది యథార్థంగా జరిగింది కాబట్టి మీ ముందుకు తీసుకువచ్చాను. ఏ మత విశ్వాసాలను కించపరచకూడదు, ఆధ్యాత్మికభావాలు కలిగిన వాళ్ళని ఎగతాళి చేయకూడదు. ఎవరి విశ్వాసాలు వాళ్ళవి. ఎవరి నమ్మకాలు వాళ్ళవి. **కొసమెరుపు ఏమిటంటే వీళ్ళు స్మశానంలో పేకాట పందెం పెట్టుకున్న రోజుకి పదిరోజుల ముందే ఆ భైరాగి చనిపోయాడు. అతడిని అదే స్మశానంలో సమాధి చేసారు.**

శంభో మహాదేవ

సర్పదోషాలు

నళిని, శ్రీకాంత్ ఒకే కళాశాలలో చదువుకుంటున్నారు. ప్రేమించుకున్నారు. ఇలా చాలాకాలంగా ఇద్దరు కలిసి తిరుగుతున్నారు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఓ రోజు కాలేజీ క్యాంపస్‌లో శ్రీకాంత్ అనురాధ అనే అమ్మాయితో మాట్లాడుతున్నాడు. విషయం ఏమిటో తెలియదు గానీ శ్రీకాంత్ అనూరాధ పగలబడి నవ్వుతున్నారు. ఆ రోజు సాయంత్రం ఇద్దరూ హాస్టల్‌కి వెళ్తూ మాట్లాడుకుంటున్నారు. నళిని శ్రీకాంత్‌ను అడిగింది. అనూరాధతో అంత చనువుగా పగలబడి నవ్వుతున్నారు – అదేదో నాకు చెప్తే నేను నవ్వుతాను కదా – అన్నది నళిని. నళినిని ఆటపట్టించాలనే ఉద్దేశ్యంతో సరదాగా శ్రీకాంత్ చెప్పాడు. అనూరాధ నన్ను పెళ్ళికి ప్రపోజ్ చేసింది, నేను కూడా సరేనన్నాను, అదీ విషయం. నళిని హాస్టల్‌కి వెళ్ళి ఉరివేసుకుని చనిపోయింది. సూసైడ్ నోట్‌లో మరుజన్మలోనైనా నిన్ను పెళ్ళి చేసుకుంటాను శ్రీకాంత్ అని వ్రాసింది. ఇది ప్రచండ సర్పదోష ప్రభావం.

ప్రభాకర్ ఎం.బి.బి.ఎస్. పూర్తి చేశాడు. తరువాత ఐ.ఎ.ఎస్. ప్రిలిమినరీ పాస్ అయ్యాడు. టాప్ ఇంటలిజెంట్. ఎలాంటి చెడు అలవాట్లు లేవు. ఐ.ఎ.ఎస్. కోచింగ్ సెంటర్‌లో మోహిని అనే అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి ఇతడిని ప్రేమించదు. ఇతను ఆ అమ్మాయి వెంటపడ్డాడు. రకరకాలుగా వేడుకున్నాడు ప్రేమించుమని. నువ్వు లేనిదే నేను బ్రతకలేనని చాలాసార్లు చెప్పాడు. రక్తంతో ప్రేమలేఖలు వ్రాశాడు. ఆ అమ్మాయి ఎంత ఛీత్కరించినా ఇతని పద్ధతిలో మార్పు లేదు. ఆ అమ్మాయి అన్నదమ్ములు తన్నారు, బంధువులు కూడా కొట్టారు. పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. పోలీసులు చావబాది లాకప్‌లో పడేశారు. అయినప్పటికీ అతని పద్ధతిలో మార్పు రాలేదు. సిగరెట్లు, మద్యం అలవాటయ్యింది. వన్‌సైడ్ లవ్ పనికిరాదని స్నేహితులు ఎంతగానో చెప్పారు. ఒక్కరోజు చదివితే నువ్వు ఐ.ఎ.ఎస్. పాస్ అవుతావురా, నీలాంటి టాప్ ఇంటలిజెంట్ నూటికో, కోటికో ఒకళ్ళుంటారు, మోహినిని మర్చిపో, నీ జీవితం బాగుంటుంది, నువ్వు కలెక్టర్ అయ్యావంటే ఇంతకంటే గొప్ప అందగత్తెలు నిన్ను పెళ్ళి చేసుకోవడానికి క్యూలో నిలబడతారు. ఇలాంటి మాటలు కూడా ప్రభాకర్ మీద పనిచేయలేదు. వాస్తవాలు మరిచిపోయి ఊహాలోకంలో ఉండిపోయాడు. జీవితం నాశనం అయ్యింది. ఇరువై ఐదు సంవత్సరాలు గడిచాయి. అయినా మోహిని మోహిని అంటూ కలవరిస్తున్నాడు. బంధువులు, ఇంట్లోవాళ్ళు అందరూ వదిలేశారు. ఇప్పటికీ స్మశానంలో కూర్చోని ఆ అమ్మాయిని వశపరుచుకోవడానికి క్షుద్రమంత్రాలు జపం చేస్తున్నాడు. స్మశానంలోనే తిరగటం, పడుకోవడం, జపాలు చేయడం వన్‌సైడ్ లవ్ వల్ల అతని జీవితం నాశనమై పోయింది. ఇది ప్రచండ కాలసర్పదోషం.

ఎ) భర్త మీద కోపంతో భార్య పిల్లలను చంపి, తాను చనిపోవడం.

బి) హైస్కూల్ క్లాస్ రూమ్‌లో నోట్స్ వ్రాసుకుంటు కూర్చున్నాడు ఓ కుర్రాడు. అతని పేరు శ్రీనివాస్, శ్రీకాకుళం జిల్లా. క్లాస్‌రూమ్‌లోకి పెద్దపాము వచ్చింది. ఇతనిని కాటేసింది తరువాత వెళ్ళిపోయింది. పాముకోసం ఎంత వెతికినా ఎవరికి కనబడలేదు.

సి) రవిబాబు ఈతలు కొట్టడంలో ఛాంపియన్. మారథాన్ స్విమింగ్‌లో ఆరితేరినవాడు. దేశవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు, అవార్డులు, రివార్డులు అందుకున్నవాడు. ఓ రోజు అందరితో ఈతకు వెళ్ళి నీళ్ళలో దూకాడు ఈదటానికి. నీళ్ళలో ఉన్న రాయి తలకి తగిలి అక్కడికక్కడే మరణించాడు. నీళ్ళ వలనే అతనికి పేరు వచ్చింది. చివరికి నీళ్ళ వల్లనే మరణం సంప్రాప్తించింది.

డి) జాతకంలో సర్పదోషం ఉన్నవాళ్ళకి పెళ్ళిళ్ళు కాకపోవడం, వివాహం అయిన తరువాత విడిపోవడం, అబార్షన్స్ కావడం, అంగవైకల్యం కలిగిన పిల్లలు పుట్టడం, సంతానానికి ఊబకాయం, మెదడు ఎదగకపోవడం, అంటే 15 సం॥రాల పిల్లవాడికి ఐదు సంవత్సరాల పిల్లలకు ఉండే మైండ్ మాత్రమే ఉంటుంది. కళ్ళు లేకుండా పుట్టడం, చెవులు వినపడకపోవడం, మాట్లాడలేకపోవడం, ఎప్పుడూ నిరుత్సాహంగా ఉండటం, చురుకుదనం ఉండదు. ఇతరుల పిల్లలలాగా ఆడుకోరు, గర్భసంచికి ఇన్ఫెక్షన్స్ సోకడం, పిల్లలు తల్లిదండ్రుల మాట వినకపోవడం, కోపంతో ఊగిపోవడం, సరిగ్గా చదువుకోరు, అన్నీ బ్యాక్‌లాగ్స్ ఉంటాయి, ఆడపిల్లలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుని వెళ్ళిపోవడం, పిల్లలు చెడు స్నేహాలు పట్టి టూ వీలర్ కొనమని ప్రాణం తీయడం, అంతేగాక సర్పదోష తీవ్రతను బట్టి చేతికి వచ్చిన కొడుకు కానీ, కూతురు కానీ యుక్తవయస్సులో (చిన్న వయస్సులో) యాక్సిడెంటల్‌గా మరణించడం, ఆజన్మాంతం గర్భశోకంతో బాధపడటం, అనువంశికంగా రావల్సిన ఆస్తులు దక్కకపోవడం, భూములు, స్థలాలు చౌకగా అమ్ముకోవటం లేకపోతే వేరేవాళ్ళు ఆక్రమించుకోవడం, కబ్జా చేయడం, బహిష్టుకాక పోవడం, చర్మరోగాలు, చర్మం పెళుసుగా మారడం, సోరియాసిస్, హిస్టీరియా, చక్కగా చదువుకుంటున్నవాళ్ళు మంచి తెలివితేటలు కలిగినవాళ్ళు పరీక్షల్లో స్టేట్ ర్యాంక్ వస్తుందని నమ్మకం కలిగిన వాళ్ళు అనూహ్యంగా పరీక్ష తప్పటం జరుగుతుంది. చిన్నతనంలోనే తల్లిని కానీ తండ్రిని కానీ కోల్పోవడం ఇలాంటివి ఎన్నో చెడ్డఫలితాలు ప్రచండ సర్పదోషం వల్ల కలుగుతాయి.

వృషభరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. అష్టమంలో శనిగ్రహ సంచారం, షష్టమ, సప్తమంలో గురుగ్రహ సంచారం, తొమ్మిదింట కేతుగ్రహ సంచారం, మూడింట రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. పోటీపరీక్షలు, గ్రూప్స్‌కి, సివిల్ సర్వీస్‌లకు ప్రయత్నం చేసేవారికి ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో మెరుగైన ఫలితాలు వస్తాయి. టీచింగ్ ప్రొఫెషన్‌లో ఉన్నవారికి నూతన అవకాశాలు కలసివస్తాయి. ట్యూషన్లు చెప్పేవారికి డిమాండ్ పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు అర్హతలకు తగిన ప్రభుత్వ లేదా దానికి సమానమైన ఉద్యోగం లభిస్తుంది. ధనం సంపాదించడం కోసం అహర్నిశలు కష్టపడతారు. ఎప్పుడూ పడనంత శ్రమపడతారు, శ్రమకు తగిన ఫలితం మూడొంతులు చేతికి వస్తుంది. ముఖ్యమైన విషయాలు ఎన్నో ఈ సంవత్సరము పరిష్కారం అవుతాయి. విదేశాలలో ఉన్నవారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. విద్యాసంబంధమైన విషయాలు అన్ని రంగాలకు సంబంధించి బాగున్నాయి. పి.హెచ్.డి. చేస్తారు. విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి అవకాశాలు కలిసివస్తాయి (ఉత్సాహవంతులైన వారికి) సాంకేతికవిద్యలో అత్యున్నత స్థానం అధిరోహిస్తారు. ఉద్యోగపరంగా గొప్ప అవకాశం కలిసివస్తుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేసేవారికి, డాక్టర్స్‌కి, లాయర్స్‌కి, చార్టెడ్ అకౌంట్స్ చేసేవారికి, ఎగుమతి-దిగుమతి వ్యాపారస్థులకు, మందుల వ్యాపారస్థులకు కాలం అనుకూలంగా ఉంది. సినిమా, టీ.వీ రంగంలోని వారికి, ట్రావెల్స్ నడిపే వారికి, ఆటోమోబైల్స్ వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది. నూతన భాగస్వాములతో చేసే నూతన వ్యాపారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా కొన్ని మంచి ఆర్డర్స్ పొందగలుగుతారు. కాంట్రాక్టులు, సబ్-కాంట్రాక్టులు, లీజులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన బ్రాంచీలు నెలకొల్పుతారు. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు మంచి పేరుప్రఖ్యాతలు లభిస్తాయి. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. జీవితాశయం సాధించాలన్న దిశగా అడుగులు ముందుకు వేస్తారు. చీకటిని చీల్చి రవికిరణం ప్రకాశించినట్లుగా ఎంతో శ్రమించగా వచ్చిన ఫలితాలు

ఆనందంలో మిమ్మల్ని మైమరిపిస్తాయి. అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. చెప్పుడు మాటలు విని నిర్ణయాలు తీసుకోకుండా వాస్తవాలను ప్రత్యక్షంగా గ్రహించి నిర్ణయం తీసుకోండి. పి.ఎఫ్‌లు, ఫిక్స్ డిపాజిట్‌ల వల్ల లబ్ధి పొందుతారు. రహస్యంగా బ్యాంక్ అకౌంట్స్ ప్రారంభిస్తారు. విద్యాసంబంధమైన లోన్స్, నిర్మాణసంబంధమైన లోన్స్ లభిస్తాయి. పౌల్ట్రీ వ్యాపారులకు అనుకూలంగా వుంది. ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు అనుకూలంగా ఉంది. పాల ఉత్పత్తులకు సంబంధించి లాభాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఇంటర్‌నెట్ సెంటర్, వైద్యపరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉన్నాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే నా ఆత్మీయుడు, నా రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులకు స్వల్పకాలం ఏకాగ్రత లోపించడం జరుగుతుంది. "మేధాదక్షిణామూర్తి రూపు" మెడలో ధరించాలి. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలలో అవకతవకలు చోటు చేసుకుంటాయి. మీ స్నేహితుల సహకారంతో వాటిని ఓ గాడిలో పెట్టగలుగుతారు. వ్యాపారస్థులకు నూతన జి.ఎస్.టి ప్రభుత్వ నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. సామాజిక సేవాకార్యక్రమాలలో, అనాథాశ్రమాలకు సంబంధించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు, సేవ చేస్తారు. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. సంప్రదాయ వంటకాలు మంచివని గ్రహించండి. ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. కీళ్ళ నొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యలు ఇబ్బంది పెడతాయి. మీ శరీరతత్వానికి ఆయుర్వేద వైద్యం ఉపయోగపడుతుంది. యోగాసనాలు, మెడిటేషన్ వల్ల లబ్ధి పొందుతారు. తెలిసీ తెలియని వైద్యాలు చేయించుకోవద్దు. ఇందువల్ల తప్పనిసరిగా ఇబ్బందులు ఎదురవుతాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పాత ఋణాలు తీరుస్తారు. ఆర్థికంగా బలపడతారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు చెప్పదగిన సహాయం చేస్తారు. ఆత్మవిశ్వాసంతో మీరు ప్రారంభించిన వ్యాపారం బాగుంటుంది. ప్రతి విషయాన్ని కొత్త కోణంలో ఆలోచిస్తారు. ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి, ప్రజల అభిరుచి తెలుసుకోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తారు. భాగస్వాములను కలుపుకొని వ్యాపార విస్తరణ చేస్తారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని ఎప్పటికప్పుడు మార్చుకుంటారు. ఇందువల్ల వ్యాపారంలోనే కాక దినసరి జీవితంలో మంచి ఫలితాలు సాధిస్తారు. కొంతమంది జ్ఞాపకాలు మనోవేదనకు కారణం అవుతాయి. కఠినమైన భగవత్ నిర్ణయానికి విచారించి ప్రయోజనం లేదని మిన్నకుంటారు. ఏదో ఒక సందర్భంలో ఈ జ్ఞాపికలు మనస్సును బాధిస్తాయి. సామాజిక సేవాసంస్థలకు, అన్నదానానికి, గోసంరక్షణకు విరివిగా విరాళాలు ఇస్తారు. ఉద్యోగపరంగా మీ స్థాయి పెరుగుతుంది. అదేవిధంగా మీ అధికారాలు, సౌకర్యాలు, బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగపరంగా లభించిన అధికారాల వల్ల కొంతమందికి ఉపాధి కల్పిస్తారు. అన్యాయానికి గురైన ఒక సామాజికవర్గానికి న్యాయం

చేస్తారు. మీరు ఇచ్చిన ఉత్తర్వులను వివాదస్పదం చేయాలని కొంతమంది చూస్తారు. కానీ న్యాయస్థానంలో ఇవన్నీ తొలగిపోతాయి. స్త్రీల అండదండలు లభిస్తాయి, చాలా విషయాలలో వాళ్ళు మీకు చేయూతను ఇస్తారు. నియమనిబంధనలకు వ్యతిరేకంగా మీ సాటివాళ్ళు మీకన్నా అధిక లాభాలు పొందుతారు. ఈ విషయం మిమ్మల్ని తాత్కాలికంగా బాధించినా కొంతకాలం తరువాత మీకు అదేవిధంగా ప్రయోజనాలు చేకూరుతాయి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. కార్యాలయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. స్త్రీల ఆరోగ్య విషయమై శ్రద్ధ వహించాల్సి వస్తుంది. నిజమైన మిత్రులు ఎవరో, కానివారు ఎవరో కంటికి స్పష్టంగా తెలుస్తుంది. లెక్కల్లో మోసాలు, చెల్లించిన ధనం చెల్లించలేదని, తీసుకోని ధనం తీసుకున్నారని మొదలైన అపనిందలు అసౌకర్యానికి గురిచేస్తాయి. నష్టము, బాధలు ఏ స్థాయిలో జరిగినా అలాంటివి అల్పం అని గ్రహించండి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. మీరు చేసే వివాహయత్నాలు విజయవంతం అవుతాయి. వివాహాది శుభకార్యాల విషయంలో అందరి సలహాలు స్వీకరిస్తారు. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చేసి సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. చిరకాల వాంఛలు చాలా నెరవేరుతాయి, గృహయోగం కూడా నెరవేరుతుంది. ప్రభుత్వ సంబంధమైన మినహాయింపులు, రాయితీలు, ఋణాలు మొదలైన వాటికి పలుకుబడి ఉపయోగించి కార్యం సఫలం చేసుకుంటారు. కోర్టువ్యవహారాన్ని మధ్యవర్తుల ద్వారా బయట పరిష్కరించుకుంటారు. సహోదరసహోదరీ వర్గంతో, భాగస్వాములతో భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా స్థిరచరాస్తుల విషయమై స్పష్టంగా మాట్లాడతారు. సంతానం కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తారు. పిల్లలు పోటీపరీక్షలలో అఖండంగా రాణిస్తారు. కుటుంబంలో ఐకమత్యం నెలకొంటుంది. అందువల్ల బయట కార్యక్రమాలు సులువుగా, ఉత్సాహంగా చేయగలుగుతారు. కొంతమందికి పిల్లనిచ్చిన చోట అల్లుడితో సమస్యలు, కొడుకుకి పెళ్ళి చేసి పిల్లను ఇంటికి తెచ్చుకుంటే కోడలితో సమస్యలు గోడపెట్టు, చెంపపెట్టుగా తయారవుతారు. క్లిష్టమైన ఈ సమస్య నుండి బయటపడటానికి పరిపరివిధాల శ్రమించవలసి వస్తుంది. చాలా విషయాలలో మౌనంగా సంప్రదాయాలకు పాతరవేసి ఆధునిక కృత్రిమ జీవితానికి అలవాటుపడి సంసారవిహీనంగా ప్రవర్తిస్తున్న వారిని, వీరిని ప్రోత్సహిస్తున్న వారిని ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అత్యంత సన్నిహితమైన వివాహ జీవితాలు, అత్యంత బలహీనమైన వివాహబంధాలు అని సరిపెట్టుకుంటారు. రెండవ వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ఈ సంవత్సరం బాగుంది. మిమ్మల్ని అభిమానించే స్త్రీ ఆకస్మికంగా మనస్సు మార్చుకుంటుంది. ఇది మీకు మింగుడు పడని అంశంగా మారుతుంది. అనారోగ్య కారణాల వల్ల ఒక ముఖ్యమైన ఇంటర్వ్యూలో మీ ప్రతిభాపాటవాలు ప్రదర్శించలేరు. జ్వరంతో ఉండి పోటీపరీక్షలు వ్రాస్తారు, కీలకమైన ఘట్టాలలో ఈ విధమైన అనారోగ్యం ఇబ్బంది పెడుతుంది. అయినా ఫలితాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. ఇలాంటివి సంభవించకుండా నిత్యం "నాగసింధూరం" ధరించండి, నరదిష్టి తగలకుండా కాపాడుతుంది. రాజకీయ జీవితం బాగుంటుంది. నీచ రాజకీయాలను వంటబట్టించుకున్న వాళ్ళు పోటీదారులు అవుతారు. అలాంటి వ్యక్తులతో తలపడటం ఇష్టం లేకపోయినా తప్పని స్థితి. ప్రతి పనికి రెండవయత్నంలో గాని సంపూర్ణ

ఫలితం లభించదు. మీరు ఆదరించి, మనిషిని చేసి సింహాసనం ఎవరికైతే కట్టబెట్టారో వాళ్ళు మీకు సహాయం చేయకపోగా మీకు గిట్టని వ్యక్తులకు, ఒకప్పుడు మీకు శత్రువులయిన వారికి అండగా ఉండి సహాయసహకారాలు అందిస్తారు. ఆవేశాన్ని, నమ్మకద్రోహాన్ని మనసులోనే ఉంచుకొని తగిన ప్రతివ్యూహం పన్నుతారు. అనుకున్నది సాధిస్తారు. ఏ విధంగానైనా, ఎక్కడున్నా మీదే పైచేయి అని నిరూపించుకుంటారు. వ్యాపారంలో గుడ్‌విల్ పెరుగుతుంది. విద్య వల్ల కీర్తి, పోటీపరీక్షలలో విజయం వల్ల స్థిరత్వం సాధిస్తారు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాలలో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. మీరు ఒకచోట బలహీనపడినా మరొక చోట బలపడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశపడవద్దు, మీ శక్తి, కీర్తిప్రతిష్టలు, నైతికధర్మం చాలావిషయాలలో అండగా నిలుస్తాయి. టీ, కాఫీ, హోటల్ వ్యాపారులకు, చిల్లర సరుకులు అమ్మేవారికి, కమీషన్ ఏజెంట్లకు, ట్రావెల్ ఏజెన్సీలకు, బ్యూటీ పార్లర్లకు, చెప్పుల షాపులవారికి, కోడిగుడ్ల వ్యాపారులకు, పైరసీ సీడీలు అమ్మేవారికి, గాజుల ఉత్పత్తిదారులకు, గిల్టు నగలు అమ్మేవారికి, పిండిమరలు నడిపేవారికి, ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మేవారికి అనుకూలంగా ఉంది. ఆర్థికపరమైన అభివృద్ధి సాధించడానికి సరికొత్త వ్యూహాలు రచిస్తారు. కొన్ని సందర్భాలలో తాత్కాలికంగా ఇతరుల సొమ్ము వాడుకోవలసి వస్తుంది. నిత్య జీవితంలో సంసార సంబంధమైన ఖర్చులు, పిల్లల ఖర్చులు, మీ వ్యక్తిగత ఖర్చులు అంచనాలను దాటిపోతాయి. ఈ ఖర్చుల్లో కోత విధించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. అభివృద్ధి కోసం, సమాజం కోసం ఈ మాత్రం ఖర్చు పెట్టాలి. ఏ విధంగా ధనం సంపాదించారన్నది గోప్యంగా ఉంచుతారు. ప్రతి చోటా పోటీ, అనారోగ్యకర వాతావరణం, సహాయ నిరాకరణ, అవినీతి మొదలైన బాధలను అధిగమించి మీ అంతరాత్మ సాక్షికి, మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. దైవానుగ్రహం వల్ల, పెద్దల ఆశీస్సుల వల్ల ఆర్థికంగా బలపడతారు. తల్లిదండ్రులపట్ల మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు. కోర్టుపరమైన వ్యవహారాల గురించి వినూత్నమైన చర్చలు కొనసాగిస్తారు. శాంతి, సహనం, ఓర్పు వహించి చర్చలను ఫలవంతం చేసుకుంటారు. మీ ప్రయోజనాలను పరీక్షించుకుంటారు. మీరు అందరిలోనూ ప్రత్యేకతను కలిగి ఉండడం కొందరి అసూయకు కారణం అవుతుంది. బద్ధకం, అతినిద్ర, నీరసం, అలసట, మతిమరుపు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. పోలీసు డిపార్ట్‌మెంట్‌లోని వారికి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయి. ముఖ్యమైన నేరస్థులను పట్టుకోగలుగుతారు. పరపతి కలిగిన వారితో పరిచయాలు బలపడతాయి. పాత స్నేహాలు, కొత్త స్నేహాలతో ముడిపడి ఉంటాయి. స్నేహాలకు అతీతంగా మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తారు. దైవికం అనే పొడితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశంలోను ధూపం వేయండి, ఇది దుష్టశక్తులపాలిట తిరుగులేనిది. ఇతరులను ఆదర్శంగా తీసుకొని వినూత్న ప్రయోగాలు చేసి నామమాత్రపు ప్రయోజనాలు పొందుతారు. అపరిమితమైన విజ్ఞానాన్ని చేజిక్కించు కుంటారు. పరువు నష్టానికి సంబంధించిన దావాలు కోర్టులో వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా ప్రతిస్పందించడం మంచిదికాదు అని గ్రహించండి.

స్త్రీలతో విరోధం, స్త్రీల సహాయ నిరాకరణ, వాళ్ళతో అభిప్రాయభేదాలు ఏర్పడి కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి చేయలేరు. అనుకూలమైన కార్యక్రమాలు సాధించాలని ఈ సంవత్సరము అత్యంత అభివృద్ధి సాధించాలని కష్టపడతారు. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. జీవితాశయం నెరవేరుతుంది. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానం చేయటం వలన సర్పదోషాలు మరియు గ్రహాల బాధలు తొలగిపోతాయి (తలస్నానం చేయరాదు). సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. ఎన్నో విషయాలలో మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో మీ స్థాయిని స్థానాన్ని వృద్ధి చేసుకోగలుగుతారు. చాలా సందర్భాలలో మానసిక సంతోషం కలుగుతుంది. మీ పేరుమీద జరిగే వ్యాపారవ్యవహారాలు లాభిస్తాయి. విద్యాపరంగా, ఆర్థికపరంగా మంచి ఫలితాలు సాధిస్తారు. వివాదస్పదమైన విషయాలకు, వాదోపవాదాలకు, కోపాతాపాలకు దూరంగా ఉంటారు. ఇతరులు మీతో పోటీ పెట్టుకుని ఏమీ సాధించలేరు. ఆరోగ్య విషయంలో స్వల్ప జాగ్రత్తలు అవసరం. గైనకాలజీ సమస్యలు రాకుండా జాగ్రత్త వహించండి. యోగా, మెడిటేషన్, ఇష్టదేవతార్చన వంటివి మీకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. వాళ్ళ అలవాట్లు, వాళ్ళ స్నేహితులు, విద్యాసంబంధమైన విషయాలు, ఛాటింగ్ మొదలైన విషయాల మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. మీ పేరుమీద జరుగుతున్న వ్యాపారవ్యవహారాలు లాభసాటిగా నడుస్తాయి. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. ఈపాటికే స్వగృహం ఉన్నవారికి పొలంగాని, స్థలంగాని కొనుక్కోగలుగుతారు. ఉన్నంతలో విలువైన ఆభరణాలు ఏర్పర్చుకుంటారు. వివాదస్పదమైన ఆస్తి విషయాలు, కోర్టువ్యవహారాలు మీకు బాగా కలిసి వస్తాయి. పోటీపరీక్షల్లో, ఇంటర్వ్యూలలో మీ సామర్థ్యాన్ని రుజువు చేసుకుని, మంచి ఉద్యోగం సంపాదిస్తారు. చాలామందికి మీకంటే మీరు సంపాదించే ధనం మీదే ప్రేమ ఎక్కువ. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళి సంబంధాల విషయంలో మానసిక వేదన కలుగుతుంది. అన్ని సమస్యలను కాలమే పరిష్కరిస్తుందని ధైర్యంగా ఉంటారు. మీ మీద నిష్కారణమైన పెత్తనం చలాయించే వారికి తగిన విధంగా గుణపాఠం నేర్పుతారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. విదేశాలలో ఉన్న రక్తసంబంధీకులు, బంధువులు అండగా ఉంటారు. ఇంటి విషయాలు పట్టించుకోకుండా వ్యసనాలకు బానిసై ఇంట్లో అశాంతి సృష్టిస్తున్న జీవితభాగస్వామి మీద విసుగు పుడుతుంది. ఎన్నాళ్ళీ అర్థంలేని గొడ్డుచాకిరి, నేనేమైనా కాపురం చేస్తున్నానా, బానిసత్వం చేస్తున్నానా, అడిగిన కట్నము, డబ్బు, బంగారం, రెండు స్థలాలు అన్నీ మా వాళ్ళు ఇచ్చారు. అయినప్పటికీ కించిత్తు గౌరవం లేకుండా ఎంతమాట పడితే అంత మాట మాట్లాడుతున్న ఈ వ్యక్తితో ఎన్నాళ్ళీ జీవితం పంచుకోగలను ? ఎన్నాళ్ళు కాపురం చేయగలను? ఇక నావల్ల కాదు. నేను కలిసి ఉండలేను. ఈ అగ్నిగుండం నుండి బయటపడాల్సిందే అన్న భావనతో కొన్ని కఠినమైన

నిర్ణయాలు తీసుకుంటారు (ఇది కొంతమంది విషయంలో జరుగుతుంది. అందరికీ కాదు). దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. ఆరోగ్యపరమైన సమస్యలు కొంతకాలం చికాకు పెడతాయి. మోకాళ్ళ నొప్పులు, ఇ.ఎన్.టి. ప్రాబ్లమ్స్, జుట్టు రాలిపోవడం వంటివి సంభవిస్తాయి. నిజమైన ప్రేమాభిమానాల కోసం పరితపిస్తారు. ఒక రాజకీయపదవికి మీ పేరు సిఫారసు చేయబడుతుంది. గర్భస్థశిశు సంరక్షణలో చాలా జాగ్రత్తలు అవసరం. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థాయి మరింతగా పెరుగుతుంది. ప్రశాంతమైన వాతావరణంలో సుదీర్ఘంగా ఆలోచన చేసి మీరు తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. తల్లిదండ్రుల్ని, పెద్దల్ని ఎదిరించవలసిన పరిస్థితి రావచ్చు. జాగ్రత్తగా ఉండండి. ఈ ప్రపంచంలో మీ మేలు కోరే వాళ్ళు మీ తల్లిదండ్రులను మించి మరెవరూ లేరనే విషయాన్ని గ్రహించండి. తొందరపాటు నిర్ణయాలతో, తెలిసీతెలియని ఆకర్షణలో పొరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. ఈ రాశిలో జన్మించిన వారు సివిల్ సర్వీస్‌లకి ఎంపికవుతారు. ఐ.ఐ.టి, విదేశాలలో చదువుకోవడానికి అవకాశం లభిస్తాయి. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. మహాతీర్థం పొడితో, సిద్ధగంధంతో, సుమంగళి పసుపు జలాలతో మీ ఇష్టదేవతను పూజించుకోండి. ఇందువల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. దూరప్రాంతాలలో చదువుకోవడానికి అవకాశాలు కలిసి వస్తాయి. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. అవివాహితులైన వారికి వివాహకాలం, సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. వ్యక్తిగత జాతకాన్ని పరిశీలించుకొని తగిన నిర్ణయాలు తీసుకోండి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు రుద్రపాశుపత హోమం, అష్టమంలో శని నడుస్తున్న కారణం చేత అఘోరపాశుపత హోమం చేయాలి.



2018-2019 లో మిథునరాశి ఫలితములు

ఆదాయం - 14	వ్యయం - 2	రాజ - 4	అవ - 3

మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్ఛ, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

మిథునరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరము మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. సప్తమంలో శనిగ్రహ సంచారం, అష్టమంలో కేతుగ్రహ సంచారం, ద్వితీయంలో రాహుగ్రహ సంచారం, పంచమ, షష్టమాలలో గురుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్ధేశిస్తున్నాయి. ఇబ్బందులను అధిగమించి విద్యారంగంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. విదేశీయాన సంబంధిత విషయాలు, శుభకార్య సంబంధమైన విషయాలు ముడిపడతాయి. బంధువులలో ఏర్పడిన వైరాలు సమసిపోతాయి. రాజకీయ, వ్యాపారరంగాలలోనివారికి బాగుంది. ఈ సంవత్సరం తలపెట్టిన కార్యక్రమాలు మూడువంతులు సంపూర్ణం అవుతాయి. కుటుంబపురోగతి బాగుంటుంది. విడిపోయిన వ్యక్తులు తిరిగి కలుస్తారు. విడిపోవాలని భావించిన వ్యక్తులతో సర్దుకుపోతారు. విద్యాసంబంధమైన విషయాలకు అధికంగా ధనాన్ని ఖర్చు చేయవలసి వస్తుంది. పోటీపరీక్షలలో మంచి ర్యాంక్ సాధిస్తారు. నిలకడ కలిగిన ఉద్యోగం లభిస్తుంది. పిల్లల చదువుల కోసం, విదేశాలకు పంపే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంక్ ఋణాలు లభిస్తాయి. ప్రతిష్టాత్మకమైన సంస్థలలో పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ప్రతి విషయంలోనూ, ప్రతి రంగంలోనూ గట్టి పోటీ ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. పనికిమాలిన అదనపు బాధ్యతలు అప్పగించబడతాయి. కొన్నాళ్ళు ఉద్యోగంలో అసంతృప్తికర వాతావరణం నెలకొంటుంది. కార్యాలయంలో మీ పనితీరు చాలామందికి నచ్చదు. ఉద్యోగం చేయడం కత్తిమీద సాములాగా తయారవుతుంది. మీరు కష్టపడి సాధించుకున్న ఉన్నతపదవి ఎందుకూ పనికిరాకుండా పోతుంది. సర్వీసులో వివాదాస్పద వ్యక్తిగా మిగులుతారు. సహోదరసహోదరీ వర్గంతో సంబంధబాంధవ్యాలు బలపడతాయి. ఆహారధాన్యాల వ్యాపారం లాభిస్తుంది. వ్యవసాయ సంబంధమైన విషయాలు సంతృప్తికరంగా ఉండవు. స్త్రీలతో వివాదస్పద అంశాలు సర్దుబాటుకు మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో పొరపాటు నిర్ణయాలు తీసుకొని తీవ్రంగా నష్టపోయిన వాళ్ళకు మీ అధికారాన్ని ఉపయోగించి సహాయం చేస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత

అనారోగ్యాలు కొద్దికాలం ఇబ్బందిపెడతాయి. మధ్యమధ్యలో వైరల్ జ్వరాలు బాధిస్తాయి. రాజకీయంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలక సమయంలో బంధువర్గం సహాయసహకారాలు లభిస్తాయి. ప్రింటింగ్, ప్రచార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. సంవత్సర మధ్యకాలంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. రెండు, మూడు నెలలు గృహంలో ఐకమత్యత లోపిస్తుంది. భేదాభిప్రాయాలు, చిల్లర తగాదాలు ఎక్కువ అవుతాయి. చేతివృత్తి పనివారికి, హోల్‌సేల్ వ్యాపారాలు చేసేవారికి, నిర్మాణరంగ పనులు చేసేవారికి అనుకూలంగా ఉంది. నూతన బ్యాంక్ అకౌంట్స్ తెరుస్తారు. అధికశ్రమ చేసి కొంతధనాన్ని దాచుకోవాలని నిర్ణయించుకుంటారు. ఇతరులు మీకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవకుండా జాగ్రత్త వహించండి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. మీరు చేయాలనుకున్న కార్యక్రమాలు వెంటనే చేయక రహస్య చర్చలు, సంభాషణలు కాలయాపన చేయడం ద్వారా మానసిక ఆందోళన ఎక్కువై ప్రశాంతత తగ్గుతుంది. కాంట్రాక్టు పనులు లాభిస్తాయి. మీరు అందలము ఎక్కించిన రాజకీయనాయకులు, ఉద్యోగమునకు సిఫార్సు చేసి నియమించిన వారి వలననే కొన్ని ప్రతికూల ఫలితాలు మీకు కలుగుతాయి, జాగ్రత్త వహించండి. అవసరమైన సమాచారము కోసం ధనాన్ని, పాత పరిచయాలను ఉపయోగిస్తారు. ఒప్పందాలు, ఒడంబడికలు సత్వరమే నిర్వహించుట చాలా మంచిది. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్త వహించండి. రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, లైసెన్సుల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు పరిమళగంధాన్ని ఉపయోగించండి, ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మీ దేవి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింపచేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించవచ్చు. అక్షింతలలో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము. కొన్ని దురలవాట్లను వదిలించుకుంటారు. అందువల్ల ఇంట్లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. గతంలో మీ జీవితభాగస్వామి పేరుమీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరే చోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. విద్యార్థినీవిద్యార్థులకు ప్రొఫెసర్ల వల్ల అన్యాయం జరుగుతుంది. రివాల్యుయేషన్, రికౌంటింగ్ లాభిస్తాయి. వీసా స్టాంపింగ్‌కి వెళ్ళే వారికి అనుకూల కాలం. సమాజంలో పేరుప్రతిష్టలు కలిగిన రాజకీయనాయకులతో సంబంధబాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్ల కాని, మతం వల్ల కాని, వర్గం వల్ల కాని, ప్రాంతీయతత్వ భావాల వల్ల కానీ మీరు లబ్ధి పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన నష్టాన్ని పూడ్చుకో గలుగుతారు. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తారు. ప్రతికూల గ్రహస్థితి కారణంగా శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తుంది. వారిలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది, మీపై దుష్ప్రచారం చేసినవారికి రావలసిన రాజకీయపదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వారందరికీ తెలిసివస్తుంది.

నిష్కారణమైన వైరానికి, ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదని తగిన మందు వేస్తారు. కీళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఎటువంటి శుభకార్యాలోనైనా, పూజలలోనైనా సుమంగళి పసుపును వాడండి, ఇది స్వచ్ఛమైన పసుపు. దీనిని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు, నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. (దీనిని ఆహారపదార్థాలలో ఉపయోగించరాదు). మీ వాక్చాతుర్యం, శక్తిసామర్థ్యాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి మంచి రోజులు వస్తాయి. ధనం ఎంత వచ్చినా చేతిలో నిలవడం లేదన్న దిగులు తీరుతుంది. నిలవ ధనం ఏర్పడుతుంది. పగలు, ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. నిత్యం "నాగసింధూరం"లో కొన్ని నీళ్ళు కలుపుకుని నుదుటన ధరించండి, ఈ నాగసింధూరం ధరించడం వల్ల నరదృష్టి తగలకుండా ఉంటుంది. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి కొన్ని గడ్డుసమస్యలు పరిష్కరిస్తారు. సంతానం ద్వారా చిన్న చిన్న సమస్యలు ఏర్పడతాయి. జీవితభాగస్వామి ఆరోగ్యం విషయంలో మానసికమైన వత్తిడి తరుచూ విసుగు కలిగిస్తుంది. కొనుగోలులలో లాభపడే అవకాశాలు ఉన్నాయి. నిపుణులను సంప్రదించి కొనుగోళ్ళు చేస్తారు. ఇతరుల మాయమాటల ప్రభావం చాలా కాలం మీ మీద పనిచేస్తుంది. మీకంటూ సొంతశైలి అవసరమని ఆలస్యంగా గ్రహిస్తారు. సాంకేతిక, న్యాయ, వైద్యరంగాలలో రాణిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. నూతన భాషలు అభ్యసిస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్, ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. ఎ.పి.పి.ఎస్.సి., టి.పి.పి.ఎస్.సి పరీక్షలలో కూడా సానుకూల ఫలితాలు సాధిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విదేశాలకు వెళ్ళడానికి అవకాశాలు వస్తాయి. పార్ట్ టైం జాబ్‌లు పర్మినెంట్ అవుతాయి. ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల వృత్తిపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి, అయినా వాటిని ఎదుర్కొని నిలబడతారు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. స్థిరాస్తులు కలిసివస్తాయి. స్థిరాస్తుల వల్ల వచ్చే ఆదాయం అంత సంతృప్తికరంగా ఉండదు. ఆర్థికపరమైన సర్దుబాట్లు తెలివితేటలతో చేయగలుగుతారు. అధికారుల వల్ల, రాజకీయనాయకుల వల్ల కావలసిన పనులను చేయించుకోగలుగుతారు. మనోధైర్యం పెరుగుతుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ప్రతి విషయంలోనూ తల్లిదండ్రులు, పెద్దలు కొండంత అండగా నిలుస్తారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి మీ వంతు కృషిగా తెలివితేటలను ఉపయోగించాలి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవించవచ్చు. ఉద్యోగపరంగా ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతారు. నూతన బాధ్యతలు అప్పగించబడతాయి. మీ సామర్థ్యంతో వాటిని సక్రమంగా నిర్వహించగలుగుతారు. పాత ఋణాలు తీర్చివేస్తారు. మీకు రావలసిన ధనం మధ్యవర్తుల పరిష్కారంతో పొందగలుగుతారు. కొన్ని సందర్భాలలో ఆశించిన లాభాలు రాకపోయినా నష్టం రాకుండా బయటపడగలుగుతారు. వ్యాపార విషయంలో ప్రధాన నిర్ణయాలు సెంటిమెంట్ ప్రకారం చేస్తారు. దూరప్రాంతంలో ఉన్నవారితో సంబంధబాంధవ్యాలు వ్యాపారానికి ఉపయోగపడే

విధంగా చేసుకుంటారు. ఉన్నతస్థానంలో ఉన్న పెద్దవాళ్ళ వల్ల కొన్ని విషయాలలో మీకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అయితే అది తాత్కాలికమే అవుతుంది. రాజకీయ సంబంధమైన విషయంలో పురోగతి బాగుంటుంది. ఒక పదవికి ఎంపిక అవుతారు. మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థికపరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని మార్చుకుంటారు. సాధ్యమైనంతవరకు తగాదాలకు, వివాదాలకు దూరంగా వుండండి. ఇతరులు నిందారోపణలు వేసినంతమాత్రాన మీ జీవితానికి వచ్చే నష్టం ఏమీ లేదు. వాళ్ళతో వాగ్వివాదాలు పెట్టుకోవడం వల్ల స్థాయిలేని వారికి మీరే ఒక స్థానం కల్పించినట్లు అవుతుంది. విమర్శలు, నిందారోపణలు లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోండి. దైవానుగ్రహం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, మ్యారేజ్ బ్యూరోలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికంగా బలపడతారు. సమాజంలో ఉన్న అనుబంధాలు అన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నవే అయినా, మానవీయ కోణంలో ఆలోచించే వ్యక్తులు కూడా ఉన్నారని గ్రహిస్తారు. అలాంటి వాళ్ళ వల్ల మీకు లాభం చేకూరుతుంది. పోగొట్టుకున్న డాక్యుమెంట్స్, సర్టిఫికెట్లు మీకు తిరిగి లభిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహిస్తారు. వాళ్ళకు ఏ లోటు లేకుండా చూసుకుంటారు. ప్రతి వారికీ ఏదో ఒక మేలు చేసి అందరికీ సన్నిహితం అవుతారు. అది సందర్భం వచ్చినప్పుడు మీకు ఉపయోగపడుతుంది. సంతానంలో ఒకరి పురోగతి మందగమనంలో ఉంటుంది. ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. ప్రతి విషయాన్ని చూసి నిర్ధారించుకోవడం మంచిది, రెండు వైపులా వాస్తవాలు పరిశీలించండి. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దు. వ్యాపారంలో మీరు ఊహించిన విధంగా భాగస్వాములు లాభాలలో కొంత భాగాన్ని తమ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటారు. మీ లాభాలు మాత్రం పెట్టుబడుల రూపంలో సర్క్యులేషన్‌లో ఉంటాయి. తెగించి నిర్ణయాలు చేయలేని పరిస్థితి ఇబ్బంది కలిగిస్తుంది. లైసెన్సులు, లీజులు పునరుద్ధరించబడతాయి. వ్యాపార ప్రదేశం గురించి కొంత వివాదం తాత్కాలికంగా నెలకొంటుంది. విందులు,వినోదాలు, పిక్నిక్‌లు అధికం అవుతాయి. ఉత్సాహంగా పాల్గొంటారు. చలనచిత్రరంగంలోని వారికి, టీ.వీ రంగంలోని వారికి అనుకూల కాలం. నూనె, లోహపు వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, రత్న వ్యాపారులకు, రవాణా వ్యాపారులకు అనుకూల కాలం మంచి లాభాలు వస్తాయి. దీర్ఘకాలిక వివాదాలు పరిష్కారం అవుతాయి. న్యాయసంబంధమైన విషయాలు మీకు అనుకూలిస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరము. భార్యవైపు బంధువులతో విరోధం పెంచుకోవద్దు. మీ వినయ విధేయతలు, ప్రవర్తన, సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు, స్నేహితులను, భాగస్వాములను బాగా ఆకట్టుకుంటాయి. విచారణలు, సంప్రదింపులు, సందర్శనలు, సంభాషణలు మొదలైనవి అనుకూలిస్తాయి. మీ పరిశీలనలో కొన్ని ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు. అవి వృత్తిఉద్యోగాలపరంగా ఎంతగానో ఉపయోగపడతాయి. జాయింట్ ఖాతాల విషయంలో జాగ్రత్త వహించండి. కాఫీలు, టీలు, సిగరెట్లు తగ్గిస్తారు. ఇతరత్ర దురలవాట్లకు దూరంగా ఉంటారు. రియల్ ఎస్టేట్స్ సంస్థలు, పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, గృహ, సహకార సొసైటీల కార్యకలాపాలలో పాల్గొనవద్దు, జీవితాన్ని కష్టాలపాలు చేసుకోవద్దు. ఉద్యోగపరంగా ఇతరులపైన వచ్చిన నిందలు, ఆరోపణలు ఎంతవరకు నిజమో విచారించి నివేదిక ఇవ్వవలసిన బాధ్యత మీపై పడుతుంది. సున్నితమైన ఈ అంశంలో

వాస్తవాలకన్నా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయాలు చేస్తారు. కొన్ని కార్యక్రమాలకు ఒంటరిగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నతస్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు మీ వైరివర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. ఈ సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. సంవత్సర ప్రథమార్ధం కంటే ద్వితీయార్ధం మరింత బాగుంటుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. స్త్రీల వల్ల మేలు పొందుతారు. అధికార స్థానాలలో ఉన్న స్త్రీల వల్ల కొన్ని ప్రభుత్వ ఆర్డర్లు పొందుతారు. సహోదరసహోదరీ వర్గం అండగా ఉంటారు. యోగా, మెడిటేషన్ వంటివి అనుకూలమైన ఫలితాలనిస్తాయి. ప్రకృతి చికిత్సల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఏదైనా పని చేసే సమయంలో సన్నిహితులను, నిపుణులను సంప్రదించండి. కార్యాలయంలో పని ఒత్తిడి పెరుగుతుంది. శాడిస్టు మనస్తత్వం కలిగిన అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తారు. మీ సంతానాన్ని పక్కదోవ పట్టిస్తున్న వారి స్నేహితుల గురించి ఆలోచిస్తారు. మీ అంతరంగిక వర్గం, సన్నిహిత వర్గం ప్రాధాన్యత లేని విషయాలకు ప్రాముఖ్యతనిచ్చి అనవసరంగా భయపడి భ్రాంతి చెంది మిమ్మల్ని మానసిక ఒత్తిడికి గురిచేస్తారు. మీ ఆత్మీయుల మీద పడినటువంటి నిందలను మీపై వేసుకుంటారు. బరువు, బాధ్యతలు, ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. వాళ్ళను రక్షించుకోవడానికి మరో మార్గం లేక మీరు ఈ విధంగా చేయాల్సి వస్తుంది. ఇది అర్థంలేని త్యాగం అని కుటుంబసభ్యులు విమర్శిస్తారు. మీరు మాత్రం ఇటువంటివి పట్టించుకోకుండా సమస్యలు పరిష్కారం అయ్యే మార్గం వెదుకుతారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ మార్కులు వస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు ప్రతిరోజు “సరస్వతీ తిలకం” ధరించడం, అన్నివిధాలా మంచిది. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్లలోని లోపాలు కొంత ఇబ్బంది పెడతాయి, దాయాదుల వల్ల నష్టపోతారు. సువర్ణాభరణాల భద్రత అవసరం. పోలీస్ స్టేషన్ స్థాయి పరిష్కారాలు ఇష్టంలేకపోయినా, స్నేహితులను విడిపించడానికి వాటిని తప్పక ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. స్త్రీల సహాయసహకారాల నిరాకరణ వల్ల వాళ్ళలో ఏర్పడిన విభేదాల వల్ల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తిచేయడానికి ఆటంకాలు ఎదురవుతాయి. వైఫల్యాల నుండి నేర్చుకున్న పాఠాలు విజయవంతమైన దిశకు నడిపిస్తాయి. కొన్ని కీలకమైన విషయాలు విజయవంతం అవుతాయి. దాని తాలూకు ఫలితాలు చేతికి అందడానికి సాంకేతిక కారణాలు అడ్డువస్తాయి. శక్తికి మించి శ్రమిస్తారు. అందరూ కూడి వచ్చి సహాయం చేస్తాం అని మాట ఇస్తారు. సమస్యలు మొదలుకాగానే మొహం చాటేస్తారు. వైద్యరంగంలో ఉన్నవారికి సాధారణ కాలం. హోమియోపతి, ఆయుర్వేద వైద్యులకు మంచికాలం, పురోగతి ఉంటుంది. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. సంతాన పురోగతి బాగున్నప్పటికీ వారిలో ఒకరి ప్రవర్తన ఇబ్బందికరంగా మారుతుంది. అతి గారాబం చేటు

తెచ్చిందని గ్రహిస్తారు, జాగ్రత్తలు తీసుకుంటారు. సహోదరసహోదరీ వర్గానికి చెందవలసిన ఆస్తులను వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయిస్తారు. కొన్ని గిఫ్ట్స్, డి.డి.లు మీ పేరు మీద రిజిస్టర్ అవుతాయి. విదేశాలలో మీ ఆత్మీయవర్గం స్వదేశానికి రాబోతున్నారన్న సమాచారం అందుతుంది. వాళ్ళకు మీరు ఇవ్వాల్సిన ధనాన్ని సిద్ధం చేయాల్సిన పరిస్థితి పరోక్షంగా సూచిస్తుంది. మొత్తంమీద నూటికి 90% అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. ప్రతి విషయాన్నీ కొత్త కోణంలో ఆలోచించి నూతనమైన విషయాలు కనిపెట్టాలని యోచిస్తారు. పెయింటింగ్, ఆర్ట్ డిజైనింగ్‌లో మంచి పేరుప్రఖ్యాతులు వస్తాయి. పొదుపు చేసిన ధనాన్ని సక్రమమైన వాటిల్లో పెట్టుబడిగా పెడతారు. దుబారా ఖర్చులు తగ్గిస్తారు. వీలైనంత పొదుపుగా కాలం గడుపుతారు. అయితే స్వసుఖాలను త్యాగం చేయరు. ఇతరులకు పెట్టే విషయంలో లోటు చేయరు. ఎప్పుడో కొనుగోలు చేసిన భూములకు, పొలాలకు మంచి ధర వస్తుంది. అమ్మాలనే ఉద్దేశ్యంతో కొనుగోలు చేసిన ఓ ఫ్లాటును అమ్మి ఆ ధనాన్ని వ్యాపారంలో పెట్టుబడిగా పెడతారు. బంధువుల మధ్య అనైక్యత తగాదాలు చికాకు కలిగిస్తాయి. ప్రతి విషయంలోనూ జీవితభాగస్వామికి వివరణ, సంజాయిషీ ఇవ్వవలసి రావటం మనోవేదనకి కారణం అవుతుంది. జీవితభాగస్వాములను నమ్మికలోకి తీసుకోకపోవటం బాధ కలిగిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా మీ బాధ్యతలని మీరు సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. సమాజంలో మీకున్న పేరుప్రఖ్యాతులను గుడ్‌విల్‌ని నిలబెట్టుకోగలుగుతారు. కష్టపడి పనిచేసి ఫలితాలను ఆశిస్తారు. కష్టపడకుండా ఎలాంటి ఫలితాలను ఆశించరు. వ్యాపారంలో లాభాలు పంచుకునే విషయంలో పనిచేయని వ్యక్తులకు, సోమరిపోతులకు భాగాలు ఇవ్వాల్సి వస్తుంది. ఇలాంటి అనివార్యమైన పరిస్థితి మీ మనోవేదనకు కారణం అవుతుంది, దొంగకు, దొరకు ఒకే న్యాయం – మీరు జీర్ణించుకోలేకపోతారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. వివాహాది శుభకార్యాల విషయంలో కుటుంబపరంగా సమిష్టి నిర్ణయం తీసుకుంటారు. ఎక్కువ ఆలస్యం చేయకుండా శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. చిన్నా, చితకా వ్యాపారాలు, చేతివృత్తులు, ఆధ్యాత్మిక సంబంధమైన వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీరు నమ్ముకున్న రాజకీయనాయకుల వల్ల ఆశించిన ప్రయోజనాలు లభించవు. పోటీపరీక్షలలో రెండవసారి ప్రయత్నాలు ఎక్కువగా లాభిస్తాయి. మీరు ఊహాలోకాలకు తెరదించాల్సిన పరిస్థితి తప్పదు. వాస్తవాలు గ్రహించి నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి తప్పనిసరిగా ఏర్పడుతుంది. ముఖ్యమైన ఒక సందర్భంలో మిమ్మల్ని ఆదుకుంటానని మాట ఇచ్చిన ఓ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది. దీనివల్ల ఎంతో నిరాశకు లోనవుతారు. మీ వ్యూహాలు మార్చుకుంటారు, మీ జీవితాశయం సాధించడానికి ప్రయత్నం చేస్తారు. సమాజంలో గుడ్‌విల్‌ను నిరూపించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్నాళ్ళు కష్టపడి సేవ చేసినా నిరూపించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్నాళ్ళు కష్టపడి సేవ చేసినా ప్రయోజనాలు పొందలేకపోయాం అనే భావన చాలా సందర్భాలలో కలుగుతుంది.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ మిథునరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా అనుకూలంగా

వుంది. విద్యా, కళా, సాహిత్యరంగాలలో రాణిస్తారు. ఏ రంగంలోనైనా మీ టాలెంట్‌కు తగినటువంటి అవకాశాలు కలిసివస్తాయి. సమాజంలో మీరొక సెలబ్రిటి అవుతారు. విదేశాలలో ఉన్నతమైన విద్యని అభ్యసిస్తారు. మెడికల్ సీటుకు సంబంధించి మీరు చేసిన కృషి వల్ల ఫ్రీ సీటు సంపాదిస్తారు. మీ తెలివితేటలు, జ్ఞాపకశక్తి చాలా విషయాలలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుతాయి. కష్టపడి ఫలితాన్ని ఆశిస్తారు కానీ కష్టపడకుండా ఎలాంటి ఫలితాన్ని మీరు ఆశించరు. సమాజంలో నెలకొన్న కుల, మత, వర్గ, ప్రాంతీయ వైషమ్యాలు మీకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ నష్టం కలిగిస్తాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా వుంది. పోటీపరీక్షలలో విజయం సాధించి, మీ జీవితాశయం అయిన గొప్ప ఉద్యోగాన్ని పొందగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి సంవత్సర ద్వితీయార్థంలో బాగుంటుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. మీ పేరుమీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. దాంతో పాటు మీ విలువ పెరుగుతుంది. మీ వ్యక్తిగత మైనటువంటి సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్, సెల్‌ఫోన్, కంప్యూటర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. నూతనమైన వస్త్రాలు ఎక్కువగా ధరిస్తారు. సనాతన సాంప్రదాయాలపట్ల మొగ్గు చూపిస్తారు. పొదుపు చేసిన ధనంతో ఏదైనా స్థలం కానీ, ఫ్లాట్ కానీ తీసుకోవాలని అనుకుంటారు. మీమీద ఆధారపడిన వాళ్ళకి తగిన విధంగా సహాయసహకారాలు అన్నివిధాలుగా అందజేస్తారు. మనసులోకి ఎవరినీ రానీయకూడదు, ఎవరికీ చోటు ఇవ్వకూడదు అని గట్టిగా నిర్ణయించుకుంటారు. కానీ మన ఇష్టప్రకారం కాలచక్రం తిరుగదు కదా. మీరు మనసులో స్థానమిచ్చి, జీవితాన్ని పంచుకుందామని భావించిన ఓ వ్యక్తి మాట తప్పడం, మిమ్మల్ని మోసం చేయడం, మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. (ఇది కొంతమంది విషయంలోనే వర్తిస్తుంది. అందరికీ కాదు). వ్యాపార సంబంధమైన విషయంలో లాభాలు బాగుంటాయి. వ్యాపారాన్ని నాలుగైదు బ్రాంచీలుగా చేయగలుగుతారు. రాజకీయనాయకులు, ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. మీవల్ల కాదని అందరూ హేళన చేసిన ఓ గొప్ప కార్యక్రమాన్ని మీరు విజయవంతంగా పూర్తిచేస్తారు. అందరి ప్రశంసలు అందుకుంటారు. తెలివిగా ఆలోచించండి, చిరునవ్వుల వెనుక ఉన్న విష, వైషమ్యాన్ని జాగ్రత్తగా గమనించండి. పొగిడిన వాళ్ళంతా మీ అభిమానులు కారు. వెన్నుదట్టిన వాళ్ళందరూ మీ హితులు కారు. కాలం మీకు అనుకూలంగా ఉన్నంత వరకే, మీకు ఎలాంటి ఆర్థికఇబ్బందులు రానంతవరకే వాళ్ళ ప్రేమాభిమానాలు పరిమితమవుతాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో మీకున్న ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. దీనివల్ల ఆర్థికంగా ఉపయోగం లేకపోయినా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఆధ్యాత్మిక చింతనలో, ధ్యానంలో, కొన్ని సందర్భాలలో మిమ్మల్ని మీరే మరిచిపోతారు. భగవంతుడిని నమ్మండి, ఆరాధించండి. ఆధ్యాత్మిక గురువులందరినీ నమ్మవద్దు. కాషాయ వస్త్రాలు ధరించిన ప్రతి ఒక్కరిని నెత్తిన పెట్టుకోవద్దు. దీనివల్ల తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది జాగ్రత్త. సంతానం వల్ల నూతనమైనటువంటి సమస్యలు ఏర్పడుతాయి. వాళ్ళను ఓ దారిలో పెట్టడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది, ధనాన్ని వెచ్చించాల్సి


వస్తుంది. ప్రతిరోజు, ప్రతినిత్యం నాగసింధూరం ధరించండి. సుమంగళి పసుపుని పూజా కార్యక్రమాలలో, దైనందిన కార్యక్రమాలలో ఉపయోగించండి. మహాతీర్థం పొడితో, సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుడికి, దేవతకి అభిషేకం చేసుకోండి చాలా బాగుంటుంది. సుగంధ సిద్ధ గంధాక్షింతలతో ఏ దేవతనైనా, దేవుడినైనా పూజించండి శుభం కలుగుతుంది. చార్టెడ్ అకౌంటెంట్స్‌కు, సివిల్ ఇంజనీర్లకు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, విద్యాసంస్థలు నడిపేవారికి కాలం చాలా అనుకూలంగా వుంది. గతంలో చేసిన పొరపాట్లు తిరిగి జరగకుండా జాగ్రత్త పడతారు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. పుత్ర సంతానం కోసం ఎదురుచూసే వారికి పుత్ర సంతానం కలుగుతుంది. ఒకానొక సందర్భంలో మిమ్మల్ని అర్థం చేసుకునే మనుషులే కరువవుతారు. చివరికి పెద్దలు, తల్లిదండ్రులు కూడా మిమ్మల్ని అర్థం చేసుకోలేరు. కేంద్రప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. రాజకీయ వాతావరణంలో మీ శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు ప్రదర్శించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మిమ్మల్ని మీరు నిరూపించుకోవలసిన పరిస్థితి చాలా సందర్భాలలో ఏర్పడుతుంది. అగ్నిపరీక్షలు ఎదురైనా మీకున్న నైతిక ధర్మం బలంతో వాటిని అవలీలగా అధిగమిస్తారు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అమృత మహాపాశుపత హోమం చేయాలి.

హనుమాన్ సింధూర్

హనుమాన్ సింధూర్ ధరించుట శుభప్రదం. దీనినే గంగా సింధూరం అంటారు. ఈ సింధూరంతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజ చేయించి ధరించడం మంచిది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే హనుమాన్ సింధూర్ ధరించడం వల్ల గాలి, ధూళి దోషాలు పోతాయి. భూత, ప్రేత, పిశాచాల బాధ ఉండదు. శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్న వాళ్ళు ఈ సింధూరం ఉపయోగించడం వలన మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.

సర్వరక్షా చూర్ణం

నవగ్రహముల మూలికలు సమిధలను చూర్ణం చేసి తయారుచేసినది సర్వరక్షా చూర్ణం. అన్ని గ్రహముల బాధలు (కుజగ్రహ సంబంధిత బాధలు కూడా) తొలగిపోయి మంచి జరుగుతుంది.



2018-2019 లో కర్కాటకరాశి ఫలితములు

ఆదాయం - 8	వ్యయం - 2	రాజ - 7	అవ - 3

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

కర్కాటకరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. షష్ఠమంలో శనిగ్రహ సంచారం, చతుర్థ పంచమాలలో గురుగ్రహ సంచారం, లగ్నంలో రాహుగ్రహ సంచారం, సప్తమంలో కేతుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. కఠినమైన కొన్ని సమస్యల పరిష్కారానికి దారి దొరుకుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. విద్యాసంబంధమైన విషయాలు కలిసి వస్తాయి. వృత్తిఉద్యోగాలపరంగా బాధ్యతలు పెరుగుతాయి. కళా, క్రీడా, సాహిత్యరంగాలపరంగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది. మీ సంతానం విషయంలో ముఖ్యంగా వారి చదువుల నిమిత్తం కొన్ని స్పష్టమైన నిర్ణయాలు చేయవలసి వస్తుంది. అధిక ధనం చెల్లించవలసిన పరిస్థితి రావచ్చు. పిల్లల విద్యా విషయమై వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలనే ఆలోచనలు వస్తాయి. పెండింగ్‌లో ఉన్న బిల్లులు సమయానికి చేతికి అందుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీకంటే పెద్దస్థాయి కలిగిన వారిలో అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై ఒప్పందం కుదురుతుంది. ఆరోగ్యపరమైన విషయాలలో కొన్ని జాగ్రత్తలు అవసరం. పార్శ్వపు నొప్పి బాధించవచ్చు. ఇ.ఎన్.టి. సమస్యలు రావచ్చు. గతంలో పాల్గొన్న క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అప్పటి పరిచయాలు, సర్టిఫికెట్లు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. వివాదస్పద వ్యవహారాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. అయినప్పటికీ వివాదస్పద వ్యవహారాలు మమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. అయితే మీకున్న మంచి పేరు వల్ల సమస్యలను అధిగమించగలుగుతారు. శారీరక రుగ్మతల కన్నా మానసిక రుగ్మతలు చాలా ప్రమాదకరమని గ్రహిస్తారు. అసూయాద్వేషాలకు దూరంగా ఉంటారు. మంచి జరిగినా, చెడు జరిగినా ఏమాత్రం ప్రతిస్పందన ఉండదు. ఇది మీకు మీరుగా తెచ్చిపెట్టుకున్న మార్పు. విదేశాలలో ఉన్న మీ బంధువర్గానికి, మిత్రులకు ఇక్కడి ఆస్తులు కొనుగోలు చేయడంలో సహకరిస్తారు. బాధ్యత అంతా మీరే తీసుకుని ఆస్తులు కొంటారు. ఆస్తుల విలువ రెట్టింపు అవుతుంది. బంధుమిత్రుల సంతోషానికి అవధులు ఉండవు.

సన్నిహితులు ఇచ్చిన బహుమతులు స్వీకరించరు. అలాగే మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సేవాసంస్థలకు, సాంస్కృతిక సేవాసంస్థలకు మంచి కీర్తిప్రతిష్టలు లభిస్తాయి. కష్టపడటంలో ఉన్న ఆనందాన్ని గుర్తిస్తారు. టీ.వీ, సినీకళాకారులకు, యాంకర్లకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వచ్చిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటారు. దురభ్యాసాలకు, విందువినోదాలకు దూరంగా ఉంటారు. సంగీత, సాహిత్యాది, లలితకళల పట్ల ఆసక్తి కనబరుస్తారు. సంతానం వల్ల సమాజంలో వాళ్ళు చేస్తున్న కార్యక్రమాల వల్ల మీ పరపతి, గౌరవం పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలిక ఉద్యోగం, పార్ట్ టైం ఉద్యోగాలు లభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయి. రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. రాజకీయపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. ముఖ్యమైన సభలకు, సమావేశాలకు ఆహ్వానాలు అందుతాయి, బహిరంగసభల్లో ప్రసంగిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. నయవంచకుల సలహాలను పక్కన పెడతారు. దొంగస్వామీజీల మోసకారి మాటలు నమ్మి నష్టపోయే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. బదిలీ కోరుకురనే వారికి ఉద్యోగంలో బదిలీ లభిస్తుంది. విదేశీ ఉద్యేగం, విదేశీ విద్యాయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. సాంకేతికపరమైన విద్యలో చక్కగా రాణిస్తారు. వ్యాపార సంబంధమైన విషయాలు కూడా లాభిస్తాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల కొన్ని చికాకులు సంభవిస్తాయి. ఇన్సూరెన్సుల విషయంలో జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి ఉందని గ్రహించండి. పూర్వీకులు రాసిన డాక్యుమెంట్లు, వీలునామాల్లోని లోపాలు కీలక సమయంలో ఇబ్బంది పెడతాయి. స్పష్టతలేని పెద్దల అభిప్రాయాలు సంకటానికి గురిచేస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సహోద్యోగులు మీపై పుట్టిస్తున్న పుకార్లు ఉత్తవేనని నిరూపించుకుంటారు. ఉన్నతాధికారులు మీ శ్రమని గుర్తిస్తారు. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. ఫ్యాన్సీ షాపులవారికి, ఎలక్ట్రానిక్స్ వస్తువుల విక్రేతలకు, స్టేషనరీ వ్యాపారస్థులకు, బ్యూటీపార్లర్ల వారికి, చేతివృత్తుల పనివారికి, సుగంధద్రవ్య వ్యాపారులకు, ఎగ్జిబిషన్ కౌంటర్స్ వారికి, హోల్‌సేల్ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. ట్రావెల్స్, ఆటోమొబైల్స్ వ్యాపారం బాగుంటుంది. ఇతరుల పేర్లమీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి. విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. భాగాల పంపిణీల విషయంలో విభేదాలు పొడచూపుతాయి, వివాదాలకు దూరంగా ఉండాలని మీ లాభాలు తగ్గించుకుంటారు. ఇతరుల

పేరు మీద వ్యాపారాలు చేయకూడదని నిర్ణయించుకుంటారు. చెక్కుబౌన్సులు అవడం చికాకు కలిగించే వ్యవహారంగా మారుతుంది. శుభకార్యాల నిమిత్తం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. మీ వ్యక్తిగత పరపతి పెరగటంతో పాటు శత్రువులు కూడా పెరుగుతారు. సమాజంలో ఓ స్థాయి కలిగిన వారు కూడా మీపై నిష్కారణంగా అసూయా, ద్వేషం పెంచుకుంటారు. నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తగలకుండా ఉంటుంది. కోర్టులలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. అయినప్పటికీ అంతం లేని ఆలోచనలతో మీ మనస్సు ఆందోళనకు గురి అవుతుంది. కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, సబ్ కాంట్రాక్టులు మొదలైనవి లాభిస్తాయి. వ్యాపారవిస్తరణకు ప్రారంభంలో ఆటంకాలు ఎదురైనా వ్యాపారం వృద్ధి చెందుతుంది. సామాజికంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల సంతాన విషయమై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తారు. అధికంగా ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ రకమైన ఖర్చులు భవిష్యత్తులో మీకు ఉపయోగపడతాయి. సంతానానికి బంగారుబాటలు అవుతాయి. పూలు, పండ్ల, వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారాలు, పసుపు, మిర్చి, పత్తి, అపరాలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. ఒరిగిపోయిన ఒక జీవి జ్ఞాపకాలు పదేపదే వేధిస్తాయి. భగవంతుని నిర్ణయాన్ని మీరు జీర్ణం చేసుకోలేరు. ఆధ్యాత్మిక భావాలు మీ ఆవేదనకు అడ్డుకట్ట వేయలేవు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంబంధమైన సంస్థలు మంచి ప్రఖ్యాతి వహిస్తాయి. సామాజిక కారణాల వల్ల విద్యాసంస్థలకు కొన్ని సందర్భాలలో మంచి, కొన్ని సందర్భాలలో చెడు జరుగుతుంది. అయితే సంస్థల గుడ్‌విల్స్ యథాతథంగా ఉంటాయి. జలసంబంధమైన, నూనె సంబంధమైన, ఖనిజ సంబంధమైన వ్యాపార విషయవ్యవహారాలు లాభిస్తాయి. మీకు వచ్చిన లాభాలలో కొంత శాతం సామాజిక, ఆధ్యాత్మిక విషయాల కోసం ఖర్చు పెడతారు. సంవత్సర ద్వితీయార్థంలో వ్యాపారసంబంధమైన విషయాలలో లాభనష్టాల సమతుల్యత జాగ్రత్తగా పాటించవలసి వస్తుంది. వచ్చే లాభాలకి, ఖర్చులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండదు. ఆ సమయంలో మరొక సంపాదన కోసం కష్టపడవలసి వస్తుంది, ఫలితం ఉంటుంది. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. విద్య, ఉద్యోగసంబంధమైన విషయాలు, విదేశీయానం, గ్రీన్‌కార్డు, వివాహ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు ఈ సంవత్సరం ఫలిస్తాయి. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది. నిత్యం ఇంట్లో "అష్టమూలికా గుగ్గిలం"తో ధూపం వేయటం శుభకరం. ఆడపిల్లల విషయంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సమాజం కోసం, దర్పం కోసం ధనం ఖర్చు చేస్తారు. ఇది అనవసరమైన ఖర్చు అని తెలిసికూడా చేస్తారు. రవాణా సంబంధమైన విషయాలు, ప్రింటింగ్, డాక్యుమెంట్స్, అప్లికేషన్స్, ఇంటర్వ్యూ కార్డులు మొదలైన విషయాలు అతి జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. నమ్మిక విషయంలో, రొటీన్ సంతకాల విషయంలో వ్యక్తిగత అభిమానాలకు, బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించాలి. అనుబంధాలను లక్ష్యపెట్టకూడదు. ఇంత జాగ్రత్తగా ఉన్నా అసౌకర్యము, ఇబ్బందులు తప్పుతాయన్న గ్యారెంటీ లేదు. మీవైపు తప్పు లేదని మాత్రం రుజువు చేసుకోగలుగుతారు. ప్రతిరోజు సర్పదోష నివారణ చూర్ణముతో,

సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయటం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలుగుతాయి. ఎలర్జీ, అజీర్తి, కీళ్ళనొప్పుల వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండుట చెప్పదగిన సూచన. సహోదరసహోదరీ వర్గం సహకారం లభిస్తుంది. రాజకీయ పలుకుబడి మీకు లాభిస్తుంది. చిట్స్, చిల్లర బాకీలకు చెల్లించవలసిన ధనాన్ని అతికష్టం మీద చెల్లించగలుగుతారు. చెల్లించవలసిన ధనం కన్నా దానికి సంబంధించిన మనోభీతి ఎక్కువగా బాధిస్తుంది. నెగిటివ్ ఆలోచనలు, ప్రతి చిన్నదానికీ ఆందోళన పడటం అలవాటుగా మారుతుంది. ప్రభుత్వసంబంధమైన రాయితీలు, మినహాయింపులు, బిల్స్‌కు సంబంధించిన రాయితీలు మొదలగువాటిని, చట్టసంబంధమైన నియమనిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి చిన్న ఆధారాన్ని పెట్టుకుని సానుకూల ఫలితాలు సాధిస్తారు. స్త్రీల ఆరోగ్యం విషయమై శ్రద్ధ వహించవలసి వస్తుంది. కుటుంబ విషయాలపై శ్రద్ధ పట్టు తగ్గుతున్నట్లుగా అనిపిస్తుంది. మీరు పట్టించుకోకపోయినప్పటికీ కుటుంబ పురోగతి బాగుంటుంది. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మారుతుంది. కొన్ని బాధ్యతలు విస్మరించినందుకు వృత్తిఉద్యోగాలకు పరిమితమైనందుకు బాధపడతారు. మీవైపు దొర్లిన లోపాలను మీవాళ్ళు విమర్శించకుండా సమర్థిస్తారు. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం "మహాపాశుపత హోమం" చేయుట చెప్పదగిన సూచన.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ కర్కాటక రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. విద్యా, కళా, సాహిత్య రంగాలలో బాగా రాణిస్తారు. క్రీడారంగంలో కూడా మీ ప్రతిభాపాటవాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రతి విషయంలోనూ ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఎదుటివాళ్ళు, అయినవాళ్ళు మీరు ప్రతి విషయంలో బాగా ఆలస్యం చేస్తారని, సోమరిగా ప్రవర్తిస్తారని ఏదైనా పనిచేయటానికి చాలా సమయం తీసుకుంటారని విమర్శిస్తారు. కానీ మీ ఆలోచనా విధానం వేరు. అందరి కళ్ళు మనవైపే ఉన్నాయి, ప్రజలు మనం చేసే పనులను గమనిస్తున్నారని ప్రతి విషయంలో మీరు జాగ్రత్తగా వ్యవహరిస్తారు. మీ ఆంతర్యం పక్కవాళ్ళకు తెలియదు. వైద్యవిద్యను అభ్యసించడానికి అవకాశం కలిసి వస్తుంది. విదేశాలలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. ప్రతి విషయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎవరైనా ఏదైనా చిన్న మాట అన్నా దానిని మనసులో పెట్టుకుని సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్పాలని భావిస్తారు. మీ జ్ఞాపకశక్తి మీకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. అదేవిధంగా మనసు కష్టపడటానికి ఈ జ్ఞాపకశక్తే కారణమవుతుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. కష్టపడి చదివి ఇంటర్వ్యూలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలని మీ సౌఖ్యాన్ని, సౌకర్యాలని తగ్గించుకుంటారు. విద్యాసంబంధమైన విషయాలలో మెరిట్ మార్కులు సంపాదిస్తారు. ఇంట్లో వాళ్ళు చూసిన పెళ్ళి సంబంధం మీకు నచ్చుతుంది. తల్లిదండ్రుల నిర్ణయాలకే మీ జీవితాన్ని వదిలేస్తారు. పునర్వివాహ సంబంధమైన విషయాల్లో భగవంతుడు

సహకరిస్తాడు, మంచి సంబంధం కుదురుతుంది. రాహుగ్రహ దుష్ప్రభావం వలన జుట్టురాలిపోయే సమస్యతో బాధపడతారు. అధికార స్థానంలో ఉన్న స్త్రీలకి మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరు వస్తుంది. మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల చాలా మందికి ఉద్యోగపరంగా ప్రయోజనం కలుగుతుంది. రాజకీయరంగంలో రాణిస్తారు. అందరూ మనవాళ్ళే అన్న భావనతో అందరితో అన్ని విషయాలు పంచుకుంటారు. అంతరంగిక విషయాలు బయటకు తెలియడం వల్ల కొన్ని చిక్కులు ఏర్పడతాయి. ఎంతటి ఆత్మీయుల దగ్గరనైనా గుట్టు గోప్యం చాలా అవసరమని గ్రహిస్తారు. సంతాన సంబంధమైన విషయాలు బాగున్నప్పటికీ వాళ్ళు చేస్తున్న పనుల మీద దృష్టి పెట్టడం, శ్రద్ధ తీసుకోవడం చెప్పదగిన సూచన. అనుబంధాలు పెంచుకోవడం చాలా కష్టమైన పని తెంచుకోవడం చాలా తేలికైన పని. ఈ విషయాన్ని గ్రహించి చాలా ఓర్పుతో ప్రవర్తిస్తారు. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మహాతీర్థం పొడితో, లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో, పరిమళ గంధంతో అమ్మవారిని పూజించండి. ఏదైనా ఇబ్బందికరమైన విషయాలు ఎదురైనప్పుడు మహాతీర్థం పొడితో, సుమంగళి పసుపు జలాలతో అభిషేకం చేయండి. మంచి జరిగే అవకాశం ఉంది. ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిపెట్టిన ధనం కంపెనీ దివాళ తీయటం వలన గతంలో నష్టపోయారు. అందులో ఎంతోకొంత సొమ్ము తిరిగి వస్తుందని చట్టం, న్యాయం వల్ల మేలు జరుగుతుందని భావిస్తారు. కానీ ఆచరణలో ఒక్క రూపాయి కూడా లభించదు. దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు అవుతుంది. జి.ఎస్.టి. ప్రభావం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఏది ఏమైనా వ్యాపారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారు. కష్టపడి మీకంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటారు. ఇంట్లో మనశ్శాంతి లేకపోవటం, జీవితభాగస్వామితో విభేదాలు, కలవనటువంటి అభిప్రాయాలు చాలా ఇబ్బందికరంగా మారుతాయి. అవమానాలు, పడరాని మాటలు మీ మనస్సుని తీవ్రంగా బాధిస్తాయి. దీనికి ఏదో ఒక పరిష్కారం చూసుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంటారు. (ఇది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది, అందరికి కాదు). నా ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు బతికి ఉంటే నాకు ఈ గతి పట్టేది కాదు కదా, పాత జ్ఞాపకాలు అన్ని గుర్తుకు వస్తాయి. మనసులో వేదన, రోదనలు కలుగుతాయి. సామాజిక సేవారంగంలో మంచి పేరు వస్తుంది. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకి గుడ్‌విల్ పెరుగుతుంది. స్థిరచరాస్థులు ఏర్పర్చుకో గలుగుతారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. మీరు చేసే సమాజసేవ అందరికీ ఆదర్శప్రాయం అవుతుంది. కలిసి వచ్చిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. సాంకేతిక విద్యారంగంలో ప్రభుత్వపరమైన పోటీపరీక్షలలో మీ సామర్థ్యం మంచి ఫలితాలనిస్తుంది. సి.ఎ. పూర్తవుతుంది. ఐ.ఐ.టికి ఎంపికవుతారు. బ్యాంక్ ఉద్యోగాలకు ప్రయత్నాలు చేసే వారికి, కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకి ప్రయత్నాలు చేసే వారికి మంచి ఫలితాలు లభిస్తాయి. అన్నిటికీ మూల కారణం మీరు నమ్మిన దైవమేనని భావిస్తారు. మీ ద్వారా ప్రయోజనం పొంది, ఒక ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి కీలకమైన సమయంలో మీకు సహాయం చేయడు. ఇది అన్యాయానికి పరాకాష్టగా మీరు భావిస్తారు. ఫైనాన్స్ వ్యాపారాలు ఎట్టి పరిస్థితిలో చేయవద్దు. మీ జీవితంలోకి వద్దామని, మీతో కలిసి అడుగులు వేద్దామని ప్రేమ సామ్రాజ్యాన్ని నిర్మిద్దామని కలలు కన్న ఓ ప్రేమికుడికి మీ నిర్ణయాల వల్ల అసంతృప్తి మిగులుతుంది. బలహీనమైన క్షణాలను

బలవత్తరమైనటువంటి కఠిన హృదయంతో అధిగమించగలుగుతారు. ప్రేమపెళ్ళిళ్ళ పట్ల మీకున్న అపనమ్మకం చాలా సందర్భాలలో మీతో ఇలాగే చేయిస్తుంది. ప్రతిరోజు లక్ష్మీతామర వత్తులతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి, హనుమాన్ వత్తులు, ఎరుపు వత్తులు, పసుపు వత్తులు, నవగ్రహ వత్తులు, నలుపు వత్తులు సందర్భాన్ని బట్టి ఉపయోగించుకోండి. మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. మీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఇవి మీకు ఉపకరిస్తాయి. సూర్యగ్రహణం, చంద్రగ్రహణం వచ్చినప్పుడు తగిన గ్రహణదోష పరిహార శాంతి చేయించండి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు మహాపాశుపత హోమం చేయాలి.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.


ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489

నాగబంధం

నరదృష్టి, నరఘోష పోవడానికి, నాగభయం, అర్థంకాని రోగాలు, సమస్త దుష్టశక్తుల నివారణకు, గండాలు పోవడానికి ఉపయోగించదగినది. ఈగలు, కుక్కలు, పిల్లులు రాకుండా తలుపులు వేస్తాము, వాటిని నివారించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తాము అదేవిధంగా ఎలాంటి దుష్టశక్తులు దరిచేరకుండ ఉండటానికి నాగబంధం కూడా అలా ఉపయోగపడుతుంది. చేతబడి, బాణామతి నుండి రక్షిస్తుంది. ఇది అత్యంత శక్తివంతమైనది

ఐశ్వర్యనాగిని

ఈ ఐశ్వర్యనాగిని దేవతా వృక్షముల నుండి, సర్పదేవతా వృక్షాల నుండి తయారుచేయబడినది. కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో – మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతంలో ఇలాంటి వృక్షాలు ఉన్నాయి. ఈ ఐశ్వర్య నాగిని పొడిగా ఉంటుంది. మూడు చెంచాల పొడిని రాత్రిపూట నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసి కోటలో గాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో గాని పోయాలి. ప్రతిరోజు ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజాల దగ్గర, ప్రతిగదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతిరుమాలులో ఈ పొడిని వేసి పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. రెండు రోజులకు ఒకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. ప్రతిరోజు స్నానం చేసే నీళ్ళలో రెండు చెంచాలు ఐశ్వర్యనాగిని పొడిని వేసుకుని స్నానం చేయాలి. **ఇది చాలా ముఖ్యమైనది.** (తలస్నానం చేయరాదు). ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.



2018-2019 లో సింహరాశి ఫలితములు

ఆదాయం - 11	వ్యయం - 11	రాజ - 3	అవ - 6

మఘ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

సింహరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం బాగుంది. పంచమంలో శనిగ్రహ సంచారం, తృతీయం, చతుర్థ స్థానాలలో గురుగ్రహ సంచారం, షష్టమంలో కేతుగ్రహ సంచారం, వ్యయంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర, మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్ధేశిస్తున్నాయి. ఆర్థిక విషయాలలో పురోగతిని సాధిస్తారు. రావలసిన డబ్బు, స్థిరాస్తులు చేతికి అందుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థాయి, మీ స్థానం పెరుగుతుంది. సివిల్ సర్వీసు వంటి ఉన్నతవిద్యలకు ఎంపిక అవుతారు. వివాహాది శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఎలాగైనా సరే జీవితాశయం సాధించాలనే పట్టుదలతో కృషి చేస్తారు. విద్యారంగంలో మెరిట్ మార్కులు సాధిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగానికి సంబంధించిన పోస్టింగ్ వస్తుంది. దగ్గరి దాకా వచ్చి వెళ్ళిపోతున్న అవకాశాలను ఈసారి చేజిక్కించుకుంటారు. సన్నిహితులతో బంధుత్వం కలుపుకోవాలని మీరు ప్రయత్నాలు చేస్తారు. స్నేహం, బంధుత్వంగా మారే అవకాశం ఉంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, డిస్ట్రిబ్యూషన్ వంటి వ్యాపారాలు అనుకూలంగా ఉన్నాయి. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులు, ఆహారధాన్యాల, అపరాల వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. టెండర్లు అనుకూలిస్తాయి. లైసెన్సులు, లీజులు పొడిగింపబడతాయి. వ్యాపార విస్తరణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఈ విషయమై చేసే ప్రయత్నాలలో ఒకింత పురోభివృద్ధిని కూడా సాధించగలుగుతారు. సంభాషణలు, చర్చలు సాగించే సమయంలో సహనం కోల్పోకుండా సంయమనం పాటించండి. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో నేర్పుగా వ్యవహరించండి, తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూడండి. అప్పుడే మీకు విజయం లభిస్తుంది. కొన్ని సందర్భాలలో మీకన్నా మీ సహోద్యోగులు, సహచరులు అధికంగా లాభపడటం మీ అసంతృప్తికి కారణం అవుతుంది. సంతానం విషయంలో అతిస్వల్పమైన విషయాలకు కూడా ఆందోళన చెందుతారు. మీ సంతానం మీ కనుసన్నల్లో మెలగడం మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. జీవితం సంతృప్తికరంగా ఉన్నట్లు తోస్తుంది. తరతమ భేదం లేకుండా అందరినీ కలుపుకొని లాభపడతారు. కార్యాలయంలో

సమర్థవంతంగా పనిచేస్తున్న మీరు మంచికోసం కొన్ని సంస్కరణలు, మార్పులు చేస్తారు. సోమరిపోతులైన వారికి మీ ఉత్తర్వులు నచ్చవు. మీ ఉత్తర్వుల్ని వివాదాస్పదం చేస్తారు. సమాజంలో ఉన్నటువంటి అనారోగ్య పరిస్థితులు, కుల, మత, వర్గ, ప్రాంతీయ ద్వేషాలు, అగ్నిజ్వాలలుగా సమాజాన్ని ఆవహించడం మీరు భరించలేని అంశంగా మారుతుంది. కృషికి, సామర్థ్యానికి, ధర్మానికి విలువలు లేని కాలం దాపురించిందని విచారిస్తారు. చాలా సందర్భాలలో సమస్యల నుంచి తప్పించుకోవడానికి అవకాశం ఉన్నా ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. నైతికధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. అందరినీ ఒకేమార్గంలో నడిపించడానికి సన్నాహాలు సాగిస్తారు. అందరూ ఒకేమార్గంలో ఉంటేనే విజయాలు సాధిస్తామని అందరికీ నచ్చచెపుతారు. ఈ వ్యూహం వల్ల మంచి అవకాశాలు ఎక్కువగా మీ వర్గమే దక్కించుకుంటుంది. ప్రతిష్టాత్మకమైన, ఒక ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకోగలుగుతారు. దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్ళను కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. సహోదరసహోదరీ వర్గంతో సత్సంబంధాలు ఏర్పడి ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడంలో కృతకృత్యులు అవుతారు. అందరూ కలిసి ఐక్యంగా ఉండాలన్న మీ భావనకు తూట్లు పొడిచే వాళ్ళు తయారవుతారు. వాళ్ళ ఎత్తులు పారవు. అయితే మీ మంచి మనస్తత్వానికి మంచి గుర్తింపే లభిస్తుంది. ఇంట్లోవాళ్ళకి, బయటవాళ్ళకి సహాయం చేయడంలో మీరే ముందుంటారు. కుటుంబ ప్రతిష్ట కోసం మానసికంగా, శారీరకంగా శ్రమిస్తారు. మిమ్మల్ని ఇష్టపడి మీ జీవితంలో ప్రవేశించాలనుకున్న ఒకరికి మీ నుండి నిరాశపూరిత సమాధానం వెలువడుతుంది. ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అనే విధంగా ఆలోచనలు మందకొడిగా సాగుతాయి. ఈ క్రమంలో ఇతరుల నుండి సలహాలు, సూచనలను ఎక్కువగా తీసుకుంటారు. వేటిని ఆచరించాలో, ఏ సూచనని పరిగణలోకి తీసుకోవాలో తెలియని అయోమయం ఆవరిస్తుంది, చివరికి మనస్సాక్షి ప్రామాణికంగా నిర్ణయాలు అమలు చేస్తారు. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. చేతివృత్తి పనులవారికి, క్యాటరింగ్, గృహసంబంధమైన తినుబండారాల తయారీ వారికి, అలంకార సంబంధమైన వృత్తుల వారికి అనుకూల కాలం. విద్యారంగంలోని వారికి పెనుసవాళ్ళు ఎదురవుతాయి. వాటిని అధిగమించి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. జీతం ఎక్కువగా వస్తుందనే ఆశతో మంచి కంపెనీలో ఉద్యోగాన్ని వదులుకొని, వేరొక కంపెనీలో చేరుతారు. ఇది పొరపాటు నిర్ణయమని కాలక్రమేణా రుజువు అవుతుంది. ప్రతిరోజు "అష్టమూలికా తైలంతో" దీపారాధన చేయండి, నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తొలిగి, జనాకర్షణ ఏర్పడుతుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి, వాళ్ళ మనోభావాలు దెబ్బతినకుండా ప్రవర్తించి వారి ఆశీస్సులు అందుకుంటారు. మీరు చేస్తున్న ఈ కార్యక్రమానికి కొంతమంది బాధపడుతున్నారని తెలిసినా మీ వైఖరిలో మార్పు రాదు. సంతాన పురోగతి సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం చాలా బాగుంది.

రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. ప్రతిష్టాత్మకమైన పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. గృహంలో అదనంగా ఒకరి సంపాదన పెరుగుతుంది. కొన్ని స్థిరాస్తులు విలువ సాధారణంగా పెరుగుతుంది. మీరు ఊహించినట్లుగా అసాధారణంగా పెరిగే అవకాశాలు లేవు. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి, పూర్వపు పరిచయాలు పునరుద్ధరణ చేసుకోవడానికి ఎంతగానో శ్రమిస్తారు. తద్వారా జన సమీకరణ ద్వారా, బల సమీకరణ చేసి మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్నేహితులలో వచ్చే కొన్ని మార్పులు మీకు ఇబ్బందికరంగా మారుతాయి. బాధ్యతలని విస్మరించి మొండిగా వ్యవహరిస్తారు. సందర్భోచితంగా తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. ఇతరులకు సంబంధించిన స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి, ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు. ఉత్తర-ప్రత్యుత్తరాలను నిర్లక్ష్యం చేస్తారు. ఇందువల్ల నష్టపోయే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. క్రమశిక్షణలేని వ్యక్తులకు, వ్యసనాలు కలిగిన వ్యక్తులకు కొన్ని పనులు అప్పగించి నష్టపోతారు. బాధ్యతలని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన సామర్థ్యం ఎవరిలో ఉందో వాళ్ళని ప్రక్కనపెట్టి స్నేహానికి ప్రాముఖ్యతనిచ్చి తప్పిదాలు చేస్తారు. ఈ పద్ధతి మార్చుకోవడం చెప్పదగిన సూచన. అవివాహితులకు వివాహకాలం, పునర్వివాహాల ప్రయత్నాలు కూడా ఫలిస్తాయి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులు ప్రతినిత్యం సరస్వతీ తిలకం నుదుటన ధరించాలి. మొత్తం మీద ఈ సంవత్సరం కొన్ని గడ్డు సమస్యలు అధిగమిస్తారు. మీ శక్తిసామర్థ్యాలు బేరీజు వేసుకొని ఇతరులకు సహాయం చేస్తానని మాట ఇవ్వండి. లేకుంటే ఇవ్వవద్దు. మాటమీద నిలబడిన వ్యక్తిగా మీ గుడ్‌విల్ నిలబెట్టుకోవడానికి మరింత కృషి చేయమని చెప్పేవారిని, ఇతరుల లోపాలు చెప్పే వ్యక్తులను దూరంగా ఉంచండి. విదేశాలలో నివసించే వారికి ఉద్యోగపరంగా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. దారిద్ర్య ఉద్వాసనకు "నలుపువత్తులతో" దీపారాధన చేయండి. విదేశాలలో నివసించే వారికి స్థిరనివాసాలకు సంబంధించిన అనుమతులు మంజూరు అవుతాయి. సంవత్సర ద్వితీయార్థంలో స్త్రీలతో లేక భాగస్వాములతో విభేదాలు గోచరిస్తున్నాయి, వీలైనంత వరకు సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పశువుల పెంపకం, డెయిరీ, ఔషధ సంబంధమైన కొన్ని వ్యాపారాలు, మద్యం వ్యాపారం ఈ సంవత్సరంలో ఈ రాశివారికి లాభాలు తెచ్చిపెడతాయి. లక్కీడ్రాలు, ఫైనాన్స్ స్కీంలకు దూరంగా ఉండండి. మీ మిత్రవర్గాన్ని, బంధువర్గాన్ని కూడా అలాంటి విషయాలకు దూరంగా ఉంచండి. ఆదాయం ఉంటుంది, చేతిలో నిల్వ ధనం మాత్రం ఉండదు. వచ్చింది వచ్చిన విధంగానే ఖర్చు అవుతుంది. అయితే మంచి విషయాల కోసం ఖర్చుపెడతారు. పురోగతి కోసం ఖర్చు పెడతారు. మంచి పెట్టుబడుల కోసం ఖర్చు పెడతారు. సంతానంలో ఒకరిని విదేశాలకు పంపించడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలీకృతులు అవుతారు. ముఖ్యమైన కార్యక్రమాల పురోభివృద్ధికి పెద్ద ఎత్తున రుణాలు చేస్తారు. బ్యాంకు రుణాలు కూడా లాభిస్తాయి. భాగస్వాములుగా చేరతాము అన్న వాళ్ళు మాట నిలబెట్టుకోరు. దాంతో భారం అంతా మీపైనే పడుతుంది. ధైర్యం చేసి కార్యక్రమాలను ఒంటరిగా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేసి అఖండ విజయం సాధిస్తారు. ఉద్యోగ అవకాశాలు వదులుకొని వ్యాపారం వైపే మొగ్గు చూపిస్తారు. తోడబుట్టిన వాళ్ళు, రక్తసంబంధీకులు కొంతమేరు సహాయపడతారు. పిల్లల భవిష్యత్తు

గురించి ఆందోళన కలుగుతుంది. వాళ్ళను ఓ దారిలో పెట్టే క్రమంలో చాలా కష్టపడతారు. అయితే సానుకూల ఫలితాలు ఉంటాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్ వస్తువులు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, హెర్బల్స్ వ్యాపారాలు లాభసాటిగా నడుస్తాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు కూడా లాభసాటిగా నడుస్తాయి. పండ్లు, పూలతోటలకు సంబంధించిన వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. చలనచిత్రపరిశ్రమ సంబంధంగా ఓ అవకాశం వస్తుంది. కొన్ని కారణాల చేత అవకాశం వద్దని నిర్ణయించుకుంటారు. శుభకార్యాలకు సంబంధించిన వ్యవహారాలు అనుకోకుండా కలిసివస్తాయి. బరువుబాధ్యతలను దించుకుంటారు. అంతేగాక ఈ రాశిలో జన్మించినవారికి ఈ సంవత్సరం వివాహకాలము. సంవత్సర ద్వితీయార్ధంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది. వాహనం మార్పు చేస్తారు. విలాసవంతమైన జీవితానికి దూరంగా వుంటారు. ఊహలు, అపోహలు వీడి నిజజీవితంలో వాస్తవాలు తెలుసుకోవడమే చెప్పదగిన సూచన. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఈ సంవత్సరం చాలా బాగుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. కాల్ లెటర్స్ ద్వారా ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉద్యోగపరంగా తృప్తి ఉండదు. బంగారం, వెండి, జాతిరత్నాలు, రాళ్ళు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. లిటిగేషన్ వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. దీంతో దీర్ఘకాలిక సమస్యలు కొన్నింటికి తెరపడుతుంది. పాత స్నేహాలు, కొత్త స్నేహాలు ఉపకరించే విధంగా ఉంటాయి. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడడం మానసిక బాధకు కారణం అవుతుంది. వారికి రహస్యంగా, పరోక్షంగా సహాయపడతారు. ఇతరులు తీసుకునే రుణాలకు మధ్యవర్తి సంతకం చేయవలసి వస్తుంది. గతంలో కొనుగోలు చేసిన పొలాలను అమ్మాలని మీపైన ఒత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అమ్మకూడదని నిర్ణయించుకుంటారు. ఇతర భాషలలో ప్రావీణ్యం సంపాదించడానికి షార్ట్ టర్మ్ కోర్సులలో చేరతారు. విలువైన వస్తువులు లేదా ఆస్తులను వాయిదా పద్ధతులలో కొనుగోలు చేస్తారు. చోరభయం పొంచి ఉంది, జాగ్రత్త వహించండి. పిల్లల విషయమై అధిక జాగ్రత్తలు అవసరం అవుతాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో కొన్ని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇలాంటి పరిస్థితి వస్తుంది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. ఎంతమంది సహాయం ఉన్నప్పటికీ మీ కష్టం మీకు తప్పదు.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ సింహరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సయవత్సరం చాలా బాగుంది. విద్యాసంబంధమైన విషయాలు, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి, వృత్తిఉద్యోగాలలో పురోగతి బాగుంటుంది. కళాసాహిత్య రంగంలోని వారికి మంచి గుర్తింపు, ప్రఖ్యాతి లభిస్తుంది. మీ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంటారు, మంచి ఫలితాలు సాధిస్తారు. ఎవరికీ లొంగి ఉండవలసిన అవసరం లేదని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని భావిస్తారు. మిమ్మల్ని ఆకర్షించి గుప్పిట్లో పెట్టుకోవాలనుకునే వారికి నిరాశ తప్పదు. విలువైన స్థిరాస్థులు కొనుగోలు చేసే అవకాశం

ఉంది. సంతానపరమైన విషయంలో కొంత ఇబ్బంది వున్నా, ద్వితీయార్ధంలో సంతానం పరిస్థితి బాగుంటుంది. విద్యారంగంలో పిల్లలు మంచి విజయాలు సాధిస్తారు. తల్లివైపు బంధువులకు కొంతకాలం అండగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ ఆత్మీయవర్గం విదేశాలలో స్థిరపడతారు. మీకు అన్నివిధాలా అందుబాటులో ఉంటారు. చేతివృత్తులు, అలంకార కేంద్రాలు, బ్యూటీపార్లర్లు, డిజైనింగ్, వస్త్ర వ్యాపారం మొదలైనవి సానుకూలమైనటువంటి ఫలితాలను ఇస్తాయి. ఫైనాన్స్ మరియు చిట్టీల వ్యాపారం పెడితే దివాళా తీస్తారు, జాగ్రత్త ! క్రీడారంగంలో మంచి ప్రతిభాపాటవాలు చూపించినా కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాల వల్ల మీకు లభించవలసిన ఖ్యాతి, అవార్డులు, రివార్డులు లభించవు. ప్రతి రంగంలోనూ మీకు కులమే శాపమవుతుంది. చలనచిత్రరంగంలో, టీవీరంగంలో అవకాశాలు కలిసి వస్తాయి. పెళ్ళి చేసుకోమని వేధిస్తున్న ఒక వ్యక్తి విషయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కీలక సమయంలో మీ శక్తిసామర్థ్యాలు నిరూపించుకుంటారు. మీ శత్రువర్గానికి తగిన విధంగా గట్టి గుణపాఠం చెబుతారు. అవార్డులు, రివార్డులు, ప్రైజ్‌మనీ, మీ దగ్గరికి వెతుక్కుంటూ వస్తాయి. ఏ మాత్రం సామర్థ్యం లేని వారు కుల, మత, వర్గ వైఖరి వల్ల మంచి ప్రయోజనాలు సాధించడం మీ మానసిక వేధనకు కారణమవుతుంది. అవివాహితులైన స్త్రీలకి మంచి సంబంధం కుదురుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మీరు చేసే వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో కష్టపడి వ్యాపారాన్ని ఒకదారిలోకి తీసుకువస్తారు. టీం స్పిరిట్‌తో మంచి ఫలితాలు సాధిస్తారు. టీం వర్క్ చాలా బాగుంటుంది. మీ వ్యక్తిగత భావాలను విమర్శించే వారిపట్ల శతృత్వం పెంచుకుంటారు. కోపాన్ని అదుపులో పెట్టుకోలేరు. సౌందర్య సాధక చిట్కాలు, యోగాభ్యాసాలు, మెడిటేషన్ మొదలైన అలవాట్ల వల్ల ఆరోగ్యం కాపాడుకుంటారు. ఉన్నంతలో అందంగా కనిపించాలని, శ్రమించాలని, మీరు భావిస్తారు. మిమ్మల్ని ఎదురుగుండా పొగిడి చాలా మంది మంచిపనులు సాధించుకోగలుగుతారు. ఆ పొగడ్తల వెనుక ఉన్న వాస్తవాలను మీరు గ్రహించలేరు. డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. సహేతుకమైన దానధర్మాలు చేస్తారు. పెళ్ళి ముందా ? చదువు ముందా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ విషయంలో పెద్దల మాట వినరు. చదువు పూర్తయ్యాకే పెళ్ళి చేసుకుందామని నిశ్చయించుకుంటారు. వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న వాళ్ళకి పెళ్ళిచూపులలో అందరికీ మీరు నచ్చుతారు. మీకు మాత్రం ఎవరూ నచ్చరు. ఇదొక అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. ఇ.ఎన్.టి సమస్యలు బాధించే అవకాశం ఉంది. ఒళ్ళు బరువు తగ్గించుకుని నాజుకుగా కనిపిస్తారు. తల్లిదండ్రుల సలహాలు లేనిదే ఏ పనీ చేయరు. మీ శత్రువర్గం ఏ విషయంలోనూ మిమ్మల్ని అధిగమించలేక గర్విష్టి, అహంకారిగా నిందలు వేస్తారు. మానసిక ఉల్లాసం కలిగించే ప్రదేశాలను సందర్శిస్తారు. సుగంధ సిద్ధగంధాక్షింతలతో ప్రతి రోజు మీ ఇష్టదేవతలను పూజించండి, మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశాలు ఉన్నాయి. డ్రైవింగ్ – స్విమ్మింగ్ నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలేని అభిలాష కలుగుతుంది. ఐపిఎస్ పాసై పోలీస్ ఆఫీసర్ కావాలని కృషి చేస్తారు. మంచి ఫలితాలు ఉంటాయి. కీలకమైన పోటీలలో మీరు రాణించినా, మీ కీర్తిప్రతిష్ఠలు నాలుగు గోడల వరకే పరిమితమవుతాయి. కారణం మీరు జన్మించిన కులం. శక్తిసామర్థ్యాల కన్నా కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలే ప్రధాన పాత్ర

వహిస్తాయని మీరు కొత్తగా తెలుసుకుంటారు. ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. మీకంటూ ఒక నివాసం ఏర్పర్చుకుంటారు. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. వృత్తిఉద్యోగ బాధ్యతల వల్ల న్యాయాన్ని, ధర్మాన్ని అనుసరించి ఇతరులకు మీరు ఇచ్చినటువంటి వాగ్ధానాన్ని నిలుపుకోలేరు. మీరు మాట కన్నా వృత్తిఉద్యోగాల పట్ల నిబద్ధతకే కట్టుబడి ఉంటారు. ఎంత అధికారం చేతుల్లో ఉన్నా సహాయం చేయటానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. కర్కశ, ధర్మ, శృంఖలా బద్ధములైన మీ చేతులకు స్వేచ్ఛ లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే సహాయం చేసే మీ చేతులు బంగారపు సంకెళ్ళతో బంధించబడిన విధంగా ఉంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మానసికంగా సంతోషంగా ఉంటారు. పెద్దవాళ్ళని ప్రేమగా చూస్తారు. సహోదరసహోదరీ వర్గాన్ని కూడా ఆదరిస్తారు. మీమీద ఉన్న బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తారు. మనకెందుకులే మనం తప్పించుకుపోదాం, డబ్బులెందుకు ఖర్చు పెట్టాలి ? సేవలు ఎందుకు చేయాలి ? నా తోడబుట్టిన వాళ్ళందరికి లేని బాధ్యత నాకు మాత్రం ఎందుకు ? ఈ విధంగా మీరు ఆలోచించరు. ఇటువంటి ఆలోచన మీ కలలోకి కూడా రాదు. ధర్మాన్ని వదిలేస్తే భగవంతుడు మనల్ని వదిలేస్తాడని మీ ప్రగాఢ నమ్మకం. ఇదే రకమైన బుద్ధి అందరికీ ఉంటే ఈ దేశం ఎంత బాగుండేదో కదా. ఏది ఏమైనా మీ అభివృద్ధిని మీ పరపతిని, మీ ఐశ్వర్యాన్ని, మీ గొప్పతనాన్ని సమాజంలో పెరిగిన మీ స్థాయిని చూసి సంతోషించే నిజమైన నా ఆత్మీయుడు శాశ్వతంగా దూరం కావటం మీ మనోవేధనకు కారణం అవుతుంది. ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో, జిల్లెడు వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు పొందుతారు. మీ ఇంట్లో కానీ, వ్యాపార ప్రదేశాలలో కానీ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. మీ ఇష్టదేవతలను ఆరావళి కుంకుమతో పూజించండి. మంచి ఫలితాలు వస్తాయి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అంగారక పాశుపత హోమం చేయాలి.

దైవికమ్

దుష్టశక్తుల పాలిట తిరుగులేని ధూపం. మీ పిల్లలకు సర్వదా రక్షాకవచం. గాలి, ధూళి, ఒళ్ళునొప్పులు, నరదృష్టి, పిల్లలు నిద్రలో ఉలిక్కిపడి లేచుట, ఎదుగుదల లేకపోవుట మొదలగు లక్షణాలు మంచివి కావు. ఈ రకమైన లక్షణాలు దుష్టశక్తుల వల్ల, కంటిచూపు వల్ల వస్తాయి. మంచి దృష్టి లేనివాళ్ళవల్ల, శత్రు దృష్టి వల్ల రకరకాల ఇబ్బందులు వస్తాయి. వీటన్నింటి నుండి మీ పిల్లల రక్షణకు "దైవికమ్" వాడండి. దీని ధూపం వల్ల మీ పిల్లలకు అన్ని రకాల దుష్టశక్తుల నుండి రక్షణ కలుగుతుంది.



2018-2019 లో కన్యారాశి ఫలితములు

ఆదాయం - 14	వ్యయం - 2	రాజ - 6	అవ - 6

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

కన్యారాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. చతుర్థంలో శనిగ్రహ సంచారం, ద్వితీయ, తృతీయాలలో గురుగ్రహ సంచారం, పంచమంలో కేతుగ్రహ సంచారం, ఏకాదశంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. ఎక్కువగా సర్దుబాటు చేయాల్సి వస్తుంది. వ్యాపారపరంగా కృషి చేసి చిన్నచిన్న ఆర్డర్లు సంపాదించగలుగుతారు. ఎవరికైతే ప్రజలలో పేరుప్రఖ్యాతులు, టాలెంట్ ఉన్నాయో వాళ్ళను అనుసరించిపోతారు. చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే యత్నాలు చేయరు. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నష్టాలకు కారణం అవుతాయి. ప్రతి పనిలోనూ జాప్యం, సమయానికి పూర్తి చేయలేకపోవడం జరుగుతుంది. స్త్రీలతో సంబంధబాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళ వల్ల ప్రయోజనం పొందుతారు. వాటర్ ఫౌంటేషన్ బిజినెస్ బాగుంటుంది. మద్యం దుకాణాల వారికి, డాక్టర్లకు, విద్యాసంస్థలకు, ఆయుర్వేద వైద్యులకు, సంతాన సాఫల్య కేంద్రాలకు, చార్టెడ్ అకౌంటెంట్స్‌కు కాలం అనుకూలంగా ఉంది. వివాహాది శుభకార్యాల విషయంలో మీ అంచనాలు నెరవేరుతాయి. శుభకార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేయగలుగుతారు. మీ ఆధ్వర్యంలో నడిచే సామాజిక సేవాసంస్థలలో లోటుపాట్లు, పొరపాట్లు దొర్లుతాయి. విదేశాల నుండి అందవలసిన సహాయానికి ఆటంకం కలుగుతుంది. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. అభిమానించి నెత్తికెక్కించుకున్న వాళ్ళు పెత్తనం చలాయిస్తారు. ఆత్మస్థైర్యంతో చేయవలసిన పనులలో ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. "కొంతమంది" డబ్బు ఉండి కూడా పిసినారితనం వదులుకోలేరు. పిల్లికి భిక్షం పెట్టరు. సంపాదనంతా కూడబెట్టి, సంపదను మేటవేసి ఎవరికి పెట్టాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ధనం, సంపాదన రక్తసంబంధీకులకు కూడా దక్కదు. డబ్బు విషయంలో అంత కఠినంగా వ్యవహరిస్తారు. ఇలాంటి వారికి మంచిమాటలు చెప్పి వాళ్ళలో మార్పు తీసుకువస్తారు. పద్ధతులలో, మనస్తత్వంలో మార్పు తెచ్చుకుంటే మంచివాళ్ళుగా మిగిలిపోతారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. సంతాన విద్యా విషయమై అధికంగా ఖర్చు

చేస్తారు, వాళ్ళ భవిష్యత్తుకు ఏ లోటూ రాకుండా చేస్తారు. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. కమీషన్ ఏజెంట్లకు అనుకూలమైన కాలం. ప్రజాసంబంధాలు, పలుకుబడి పెంచుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తారు. వివాదాలు, తగాదాలు, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. స్త్రీలతో విభేదాలు అశాంతికి దారితీస్తాయి. ఇతరుల మధ్య ఐకమత్యం కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు చాలా ఓర్పు వహించవలసి వస్తుంది. మధ్యవర్తిత్వాలకు, రాజీయత్నాలకు ముఖ్యంగా మీకు సంబంధం లేని వాటికి దూరంగా వుండండి. మూర్ఖులు మారని మనసు గురించి ఆలోచన చేసి ప్రాకులాడి మీ సమయాన్ని వృథాచేసుకోవద్దు. మంచి స్థానంలో ఉన్నవాళ్ళు కూడా ప్రతిసారీ మీ అభివృద్ధిని చూసి ఏడుస్తూ ఉంటారు. అర్థంలేని ఇతరుల ఏడుపులు పట్టించుకోకండి. ఏకాగ్రతగా మీ పని మీరు చేసుకుపోండి. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి అయ్యాక వారి వివరములు తెలియజేయండి. పని పూర్తికాకుండా ఎవరికీ, మీ వ్యూహం చెప్పవద్దు, అందువల్ల నష్టం ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్థంలో సంతాన పురోగతి మీరు ఆశించినంత సంతృప్తి కలిగించదు (ఇది కొంతమందికే వర్తిస్తుంది). సంతానం కోసం అనేక రకాల ఆలోచనలు, అంతర్గత భావాలు కోపాన్ని అదుపు చేసుకుని మనస్సులో ఒక విధంగా, పైకి ఒక విధంగా ఉంటారు. మనస్సు విప్పి మాట్లాడడం వల్ల సమస్యలు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. ఇతరుల మధ్య ఐకమత్యం కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందుకుగాను మీరు చాలా ఓర్పు వహించవలసి వస్తుంది. సువర్ణాభరణాల విషయంలో జాగ్రత్త వహించాలి, చోరభయం పొంచి వుంది. మీరు దూరంగా ఉండాలన్న వ్యక్తులతో మీ కుటుంబసభ్యులు సన్నిహితంగా మెలగడం పెనుసమస్యగా మారుతుంది. వాస్తవాలు మీ వాళ్ళకు తెలియవు, ఎంత చెప్పినా బోధపడవు. ఉద్యోగంలోనూ, వృత్తిఉద్యోగాలలోనూ ప్రమాదకరమైన వ్యవహారాలను విజయవంతంగా ఎదుర్కొంటారు. ఉద్యోగంలో మార్పు, పదోన్నతి, బదిలీ వంటివి సంభవిస్తాయి. కార్యాలయంలో మీ స్థాయి, మీ స్థానం పదిలంగా ఉంటాయి. మీరు పనిచేస్తున్న విధానం మీ పైఅధికారులకు నచ్చదు. నూతన వ్యాపారాలు, ఉద్యోగాలు మీ అంచనాలకు మించి బాగుంటాయి. ఉద్యోగ సమస్యలకు సంబంధించిన విషయాలలో, యూనియన్‌కు సంబంధించిన కార్యక్రమాలలో ఇంతవరకూ మీ అవసరం లేదన్నట్లుగా వ్యవహరించిన వర్గం విచక్షణలు ప్రాధాన్యత సంతరించుకుంటాయి. మీ అంతరంగిక వర్గంగా చెలామణి అవుతున్నవారు శత్రువర్గానికి సమాచారం చేరవేస్తారు, జాగ్రత్త వహించండి. విద్యాసంస్థలకు సంబంధించిన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. ఉన్నతవిద్యా కోర్సులు అభ్యసిస్తారు. స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ నిలబెడతారు. పెద్దల సంతోషానికి మీరే కారణం అవుతారు. కొన్ని ముఖ్యమైన బరువుబాధ్యతలను కుటుంబసభ్యులతో ఐకమత్యంగా నిర్వహిస్తారు. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యంపట్ల మక్కువ చూపిస్తారు. టీచింగ్ వృత్తిలో విద్యాసంస్థల నిర్వహణలోను మీకు మంచి పేరుప్రఖ్యాతులు, ధనం లభిస్తాయి. భూమి సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ అంచనాలు సరితూగుతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ప్రకృతి, సుగంధ సంబంధిత, ఔషధ సంబంధిత మొక్కల పెంపకం మొదలైన ఆధునిక వ్యవసాయ విధానాలు చర్చలలో ప్రధానాంశం అవుతాయి. వ్యవసాయ, జల సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. సంవత్సరం మొత్తం మీద ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. విలువైన

ఆస్తులు కొనుగోలు చేస్తారు. ఎగుమతి–దిగుమతి వ్యాపారాలు, కొనుగోలు–అమ్మకాలకు సంబంధించిన అంశాలు, రాజీయత్నాలు, పంచాయితీలు, మధ్యవర్తిత్వాలు ఇవి మధ్యస్థంగా లాభిస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి అండగా నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు అనుకున్నది సాధించడానికి ఏటికి ఎదురీదవలసి వస్తుంది. కొంతమేర అనుకూల ఫలితాలు సాధించగలుగుతారు. ఉపశమనం లభిస్తుంది. ఆత్మీయులు వక్రమార్గాన వెడుతుంటే అడ్డుకుని మంచి సలహాలు చెబుతారు. మీ సలహా విని వారు బాగుపడతారు. ఆ తర్వాత మీకు విరోధులు అవుతారు. ఎంతకీ మారని వ్యక్తులను మార్చడానికి ప్రయత్నించవద్దు. మీ మాటలు వారి చెవికి ఎక్కవు. వారి జీవన గమనంలో మార్పురాదు. మీ సొంత విషయాలలో, సున్నితమైన వ్యాపార సంబంధిత, ప్రజాసంబంధిత విషయాలలో మీ పరోక్షంలో ముఖ్యమైన నిర్ణయాలు మీతో సంప్రదించకుండా మీ వాళ్ళు ప్రకటిస్తారు. మీరు ఇచ్చిన స్వేచ్ఛ మీరు చూపిన ఆదరణ ఈ విధంగా దుర్వినియోగం అవుతుంది. ప్రింటింగ్, ప్రచార సంబంధ విషయాలు, లీజులు, సబ్ లీజులు అనుకూలిస్తాయి, లాభాలు వస్తాయి. వ్యతిరేక ప్రచారాన్ని పట్టించుకోకపోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. విలువైన ఆస్తులు కొనుగోలు చేస్తారు. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. న్యాయరంగంలోని వారు కఠినమైన సవాళ్ళు ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అయినవాళ్ళు, రక్తసంబంధీకులు, మీకు కావలసిన పెద్దలు, మీరు గౌరవించే పెద్దలు కీలక సమయంలో దూరంగా ఉంటారు. మీ సంపాదన పట్ల ఉన్న శ్రద్ధ మీ సమస్యల మీద వారికి ఉండదు. కఠినమైన ఈ నిజాన్ని జీర్ణించుకోండి. సన్నిహితులైన ఆత్మీయులతో కూడా విభేదాలు వస్తాయి. దూరప్రాంతాలలో ఉన్న మిత్రుల సహాయంతో వ్యాపారాలు ప్రారంభిస్తారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీ తెలివితేటలతో వందరూపాయలు, వెయ్యి రూపాయలు చేసి బాగుపడి, ఇతరులు కూడా బాగుపడేలా చేస్తారు. నిద్రాహారాలు లెక్కచేయకుండా శ్రమిస్తారు. తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగంలో పర్మినెంట్ అవుతుంది. ఇక వివాహం కాదు, నాకు వివాహయోగం లేదు అని నిర్ధారించుకున్న వారికి ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో వివాహం అవుతుంది. నిత్యం "సర్వరక్షాచూర్ణముతో" స్నానం చేయండి. స్త్రీలతో నిష్కారణమైన విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. మీకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఒక స్త్రీ మీరు మోసం చేశారన్న నిష్కారణమైన ఆరోపణలు మీపై చేస్తుంది. తప్పు చేయనంతవరకు ఎవ్వరికీ భయపడకూడదని నిర్ణయించుకుంటారు. దానికి తగ్గట్టుగానే మీ ప్రవర్తన ఉంటుంది, ధీటుగా సమాధానం చెబుతారు. విద్యార్థినీవిద్యార్థులు నిత్యం "సరస్వతి తిలకం" ధరించాలి. కొన్ని చిక్కు సమస్యల నుండి బయటపడతారు. చాలాకాలంగా వేధిస్తున్న సమస్యలకు, వ్యక్తులకు దూరం అవుతారు. రుణాలు తీరుస్తారు, కొత్త రుణాలు చేస్తారు. వృత్తిపరంగా నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తిని వదులుకోలేక వీళ్ళ పోరు భరించలేక ఇబ్బందికరమైన వాతావరణం ఎదుర్కొనవలసి వస్తుంది. విద్యాసంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు, విదేశీయాన, ఉద్యోగ, విద్యావిషయాలు ఫలిస్తాయి. స్త్రీ సంతానం అండగా నిలుస్తారు, మీమీద ఎలాంటి విమర్శలు రాకుండా వాళ్ళు అడ్డుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంది. నిత్యం నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించండి. మొండికి పడ్డ ఓ అధికారి

మీ మీద నిష్కారణ ద్వేషం వహించి ఎంతమంది ప్రముఖులు చెప్పినా మీకు అనుకూలంగా నిర్ణయం తీసుకోడు. ప్రతి విషయంలోనూ మీ పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్న ఆ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది. ఇది మీకు ఎంతో ఊరట కలిగించే అంశంగా మారుతుంది. జీవిత స్థిరత్వం ఏర్పడుతుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి కూడా శక్తిసామర్థ్యాలకు తగిన మంచి ఉద్యోగం లభిస్తుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. విదేశాలలో ఉద్యోగాలు చేయడానికి అవకాశాలు లభిస్తాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. విలువైన భూమిని కొనుగోలు చేస్తారు. కమర్షియల్ ఏరియాలో ఒక అపార్ట్‌మెంట్ కూడా కొనుగోలు చేస్తారు. మీ కొనుగోళ్ళు అన్నీ గోప్యంగా ఉంటాయి. ఆర్థికసంస్థలను నడిపేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి విషయంలో అచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. శత్రువర్గంలో ఉన్న వ్యక్తులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. ఇది మిమ్మల్ని ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది, వారిని ఆదరిస్తారు. చర్చలు, ఇష్టాగోష్టులు, విందువినోదాలు, సమావేశాలు మొదలైన వాటితో క్షణం తీరిక లేకుండా గడుపుతారు. మీరు చేసే ప్రతి పనిలో ఆర్థికప్రయోజనాలు చూసుకుంటారు. వ్యాపారలావాదేవీలలో నిర్మొహమాటంగా వ్యవహరించడం ఉత్తమం. విమర్శలు ఎదురైనా మీ పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం లేదు. చాలా కాలంగా పరిష్కారం కానీ ఓ ఆర్థికసమస్య ఈ సంవత్సరం ద్వితీయార్థంలో సానుకూలపడుతుంది. ధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. వ్యాపారసంబంధమైన నూతన ఒప్పందాలలో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణంగా అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. ప్రత్యర్థి వర్గంలోని గ్రూప్ రాజకీయాలను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. ఇలాంటి విషయాలు కుటుంబసభ్యుల సహాయసహకారాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయి. నిష్కారణంగా ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను, సన్నిహితులను అనుమానించి మానసికంగా దూరం చేసుకోకండి. మీ వల్ల శుభకార్యాలు వాయిదాపడ్డాయి అనే నిందలు రాకుండా జాగ్రత్త వహించండి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు, గ్రీన్‌కార్డ్ యత్నాలు ఫలిస్తాయి. ఐ.ఐ.టి వంటి సాంకేతికవిద్యలకు ఎంపిక అవుతారు. మంచి యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. సివిల్ సర్వీసులకు ఎంపిక అవుతారు. మీ కష్టం వృథా పోదు, మీ కష్టానికి తగిన గుర్తింపు వస్తుంది. భగవంతుడి అనుగ్రహం ఉంది. తల్లిదండ్రులకు, పెద్దలకు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. వాళ్ళకి చెప్పనిదే ఏ పనీ చేయరు. అరిష్ట ఉద్వాసకు "నల్లవత్తులతో" దీపారాధన చేయండి. ప్రభుత్వపరమైన కాంట్రాక్టులు, లీజులను తక్కువ ధరకే దక్కించుకుంటారు. వ్యాపార విస్తరణ చేయడానికి నూతన భాగస్వాములను కలుపుకుంటారు. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు

ఎదురవుతాయి. బ్యాంకులావాదేవీలు చికాకుపరుస్తాయి. ముఖ్యమైన విషయాలలో భాగస్వాములతో లేక కుటుంబసభ్యులతో అభిప్రాయభేదాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగస్తులు మధ్యవర్తిత్వం ద్వారా లబ్ధి పొందుతారు. కార్యాలయంలో సమస్యలు సమసిపోతాయి. చాలా విషయాలలో గతంలో కంటే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. విడిపోవాలని నిర్ణయించుకున్న వారితో విడిపోతారు. ఉన్నవాళ్ళతోనే సుఖంగా ఉండగలుగుతారు. జ్యేష్ఠ కుమారుడిని మీరు అతి గారాబం చేయడం వల్ల ఇంట్లోనే విమర్శలు వస్తాయి. ఎవ్వరు ఎన్ని మాట్లాడుకున్నా పెద్దకొడుకు పట్ల మీ ప్రేమాస్పద వైఖరి మారదు. ఈ విషయంలో మీ తల్లిదండ్రులు కూడా మిమ్మల్ని సమర్థిస్తారు. సంవత్సర ద్వితీయార్ధంలో ట్యాక్సులు వసూలు చేసే అధికారుల ద్వారా మీ ప్రత్యర్థులు వ్యూహ, ప్రతివ్యూహాలు చేసి కొంతమేరకు నష్టాన్ని కలిగిస్తారు. రాజకీయ పరపతిని ఉపయోగించి చాలా వరకు నష్టాన్ని నివారించుకోగలుగుతారు. ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. ఫిక్స్ డిపాజిట్‌ల గురించి కుటుంబంలో అంతర్గత రాజకీయాలు బయటపడతాయి. బంధువర్గం వారి స్వప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉపయోగించుకొంటారు. వారికి మీరు సహాయ నిరాకరణ చేస్తే, మీ ఇంట్లోని వారి ద్వారా మీపై ఒత్తిడి పెంచుతారు. ఎంతమంది పక్కన ఉన్నా, ఎన్ని విధాలుగా కలిసి వచ్చినా ఒంటరిగా ఉన్నామన్న భావన మీ మనస్సులో ప్రబలంగా నాటుకుంటుంది. వ్యక్తులకు, వ్యక్తులకు మధ్య ఉన్నవి కేవలం వాణిజ్య సంబంధాలే తప్ప మరొకటి లేదు అన్న భావన మిమ్మల్ని వైరాగ్యం వైపు నడిపిస్తుంది. ప్రచార సంబంధిత విషయాలు, లీజులు, సబ్‌లీజులు మీకు అనుకూలంగా ఉంటాయి. మీ ప్రయోజనాలు స్థిరంగా కాపాడుకోగలుగుతారు. డాక్యుమెంట్లు, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించాలి. ధాన్యం వ్యాపారులకు, అలంకార సామాగ్రి వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, ఆహార సంబంధమైన వ్యాపారాలు కలిసి వస్తాయి, లాభసాటిగా ఉంటాయి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. జీవితభాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించడం మంచిది. సమస్యలను పొడిగించకుండా వెనువెంటనే నిర్ణయాలు తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాలలో లాభపడతారు, కొన్ని సందర్భాలలో నష్టపోతారు. ఏది ఏమైనా ఆచితూచి వ్యవహరించడం, నిపుణుల సలహాలు తీసుకోవడం చెప్పదగిన సూచన. ఒక నెలరోజుల పాటు కారణం లేని, నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నిద్రలేమి, పీడకలల వల్ల, అజీర్తి వల్ల, ఎలర్జీ వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో మానసికమైన ఒత్తిడి, కండరాల నొప్పులు, తరుచూ విసుగు కలిగించే అనారోగ్యం ఏర్పడవచ్చు, జాగ్రత్త వహించండి. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారాలయందు అప్రమత్తంగా ఉండాలి. కొనుగోలులో మోసపోయే అవకాశం ఉంది, అప్రమత్తతో మెలగండి. పదేపదే స్నేహితులకు సహాయసహకారాలు అందించడం చిరాగ్గా మారుతుంది. మీ రక్తసంబంధీకులకు, ఇతరులకు మీరు చేసే సహాయం ఎలా ఉన్నా గృహంలో మాత్రం అశాంతి పెరుగుతుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సంతానం లేని వారికి

సంతానం కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. జీవితభాగస్వామి సలహాలు, సూచనలు పాటిస్తారు. ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. అన్ని విషయాలలోనూ గోప్యంగా వ్యవహరిస్తారు, ఉపయుక్తం లేని విషయాలను పట్టించుకోరు. మొత్తం మీద ఈ సంవత్సరం గడిచిన రెండు సంవత్సరాల కంటే అనుకూలంగా ఉంటుంది.


స్త్రీలకు ప్రత్యేకం :

ఈ కన్యారాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మంచి సంబంధం కుదురుతుంది. మీ మనస్సుకు నచ్చిన వివాహం చేసుకోగలుగుతారు. సమాజంలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుకోవడానికి దివారాత్రాలు విశేషంగా కృషి చేస్తారు. చాలా మంది అసూయపరులు మీరు అభివృద్ధి చెందకూడదని వాళ్ళ చేతుల్లో ఉన్న రాళ్ళు వాళ్ళు వేస్తారు. స్త్రీకి స్త్రీయే శత్రువు అనే నానుడి మీ విషయంలో నిజమవుతుంది. అన్నింటిలోనూ మెరిట్ మార్కులు సంపాదిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగానికి ఎంపికవుతారు. కుటుంబానికి అండగా ఉండటానికి భగవంతుడు ఈ అవకాశం కల్పించాడని మీరు భావిస్తారు. ఎక్కడ ఎవరి విషయంలోనూ జోక్యం చేసుకోరు. స్వంతవాళ్ళను ఇతరులు అవమానిస్తే వాళ్ళకు తగిన విధంగా బుద్ధి చెబుతారు. సంతానపురోగతి బాగుంటుంది. విద్యారంగంలో చక్కగా రాణిస్తారు. వాళ్ళను చదివించడానికి అవసరమైన ధనం మీ వద్ద లేకపోవడం వల్ల ఇతరుల సహాయం మీద ఆధారపడటం, అప్పులు చేయాల్సిన పరిస్థితి రావడం సంభవిస్తుంది. పేదరికం వల్ల మనం చదువుకోలేని చదువులు కనీసం పిల్లలైనా చదువుకోవాలని ఆశిస్తారు. ఆ దిశగా ఎంతగానో కష్టపడతారు. భగవంతుడి మీద భారం వేస్తారు. దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. పిల్లల ప్రవర్తన, క్రమశిక్షణ, అలవాట్లు, స్నేహితులు మొదలైన విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దేశకాలమాన పరిస్థితులను బట్టి మీ ప్రత్యక్ష పర్యవేక్షణ చాలా అవసరం. మెరిట్ మార్కులు సాధించినా, ఇతరాత్ర రంగాలలో మీకు మెరిట్ సర్టిఫికెట్లు ఉన్నా ఏ విద్యాసంస్థలోనూ ఫీజులో కన్సెషన్ లభించదు. డబ్బులు లేని వారికి చదువులెందుకు ? మీరు బయటకు పొండి, పనిపాట చేసుకుని బ్రతకండి. ఇలాంటి మాటలే వినబడతాయి. విద్యా దానం గొప్పదని విన్నాం, దాన్నెప్పుడూ చూడలేదు. ఈ రోజు విద్యా వ్యాపారాన్ని చూస్తున్నాము. ధర్మదేవత ఒంటి కాలు మీద నడవటం స్పష్టంగా కనబడుతుంది. క్రీడారంగంలో, కీలకమైన పోటీలలో మెడల్స్ సాధించినా ఆధరణ ఉండదు. దీనికి కూడా కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలే శక్తిసామర్థ్యాలను శాసిస్తాయి, అదృష్ట, దురదృష్టాలను నిర్ణయిస్తాయి. కష్టపడి జీవితాన్ని నిర్మించుకుంటారు. ధనాన్ని సంపాదిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అధికారం కలిగిన స్థానంలో ఉంటారు. అఖండమైన పేరుప్రఖ్యాతులు కలిగి ఉంటారు. మీ మాటకు ఎదురులేని పరిస్థితి, మీ నిర్ణయానికి తిరుగులేని పరిస్థితి ఏర్పడుతుంది. కానీ భగవంతుడు అన్నీ ఇవ్వడు కదా. కష్టాలలో నాతో పాలుపంచుకున్న నా ఆత్మీయుడు, రక్తబంధువు తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోవటం తీవ్రమైన మానసిక వేధనకు కారణమవుతుంది. వ్యాపారప్రదేశాలలో, ఇంట్లో వారానికి రెండుసార్లు దైవికం అనే పొడితో ధూపం వేయటం వలన దుష్టశక్తులు నశిస్తాయి. ప్రతిరోజు నాగసింధూరం నుదుటన ధరించండి, నరదిష్టి తగలకుండా ఉంటుంది. అష్టమూలికా తైలంతో అరటినార వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు

లభించే అవకాశం ఉంది. మీ పేరు మీద జరిగే వ్యాపారవ్యవహారాలు సక్రమంగా నడుస్తాయి. వ్యాపారంలో లాభాల కన్నా గుడ్‌విల్‌కు, నాణ్యతకు, క్వాలిటీకి ప్రాధాన్యతను ఇస్తారు. ఉద్యోగులను క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో నడిపిస్తారు. అందరిని కన్నబిడ్డల్లాగా చూసుకుంటారు. ఎవరైనా తప్పు చేస్తే మీరు క్షమించడం అనే ప్రశ్నే ఉండదు. చాలా కఠినంగా ప్రవర్తిస్తారు. విదేశాలు వెళ్ళాలన్న కోరిక నెరవేరుతుంది. ఈ రాశిలో జన్మించిన వారికి విదేశాలలో ఉద్యోగం లభిస్తుంది, గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. కీళ్ళకు సంబంధించిన ఆరోగ్య విషయంలోనూ, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన విషయాలలోనూ, జుట్టు కాపాడుకునే విషయంలోనూ జాగ్రత్తలు వహించాలి. "సైట్" పెరిగే అవకాశం ఉంది. సివిల్ సర్వీస్‌లకుగాని, గ్రూప్-1 సర్వీస్‌లకు గాని, మెడికల్ సీటుకుగాని, ఐఐటి సీటుకిగాని ఎంపికయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏదో ఒక ఉద్యోగం మీరు సాధించగలుగుతారు. కాకతాళీయంగా మీ జీవితంలోకి ఒక వ్యక్తి ప్రవేశించడం జరుగుతుంది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని భావిస్తారు. ఆ వ్యక్తితో కొంతకాలం కలిసి నడుస్తారు. అతనికోసం ఈ ప్రపంచాన్నైనా ఎదురించాలని భావిస్తారు. అతనికి డబ్బు లేకపోయినా, నా డబ్బు ఉంది కదా, అతనికి చదువు లేకపోయినా కొండంత సంస్కారం ఉంది కదా, అన్నింటికి మించి నన్ను ప్రేమించే విశాల హృదయం ఉంది కదా, ఇంతకంటే అర్హతలు ఏమి కావాలి ? చదువు, ఉద్యోగం లేని వాళ్ళు మంచి వాళ్ళు కాదా ? వాళ్ళకు పెళ్ళిళ్ళు అక్కర్లేదా ? వాళ్ళు ప్రేమించడానికి అనర్హులా? ఈ రకమైన విప్లవాత్మకమైన పద్ధతిలో మీరు కొంతకాలం నడుస్తారు. మీ పూర్వజన్మ పుణ్యఫలం వల్ల భగవంతుడు కరుణించి మీకు మేలు చేస్తాడు. మీరు జీవితంలోకి ఆహ్వానించాలనుకున్న వ్యక్తికి ఇది వరకే రెండు పెళ్ళిళ్ళు అయ్యాయన్న విషయం మీరు తెలుసుకోగలుగుతారు, దృఢపరుచుకుంటారు. పాతాళంలోకి పడిపోయినట్లుగా అనిపిస్తుంది. మనస్సు నివ్వెరపోతుంది. నవనాడులూ కృంగిపోతాయి. మీ మనస్సు, మీ కళ్ళు రెండూ మోసం చేశాయని గ్రహిస్తారు. నేను చాలా తెలివిగల దానిని అనే అహంభావం ఉన్న మీకు, మీరెంత తెలివితక్కువ వాళ్ళో సాక్షిభూతంగా రుజువవుతుంది (ఇది కొంతమంది విషయంలో మాత్రమే జరుగుతుంది. అందరికీ కాదు). పెళ్ళికి సంబంధించి తల్లిదండ్రుల మాటలు వినాలని నిర్ణయించుకుంటారు. యోగ, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు చాలా అవసరం. విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన మానసిక సంతోషానికి కారణమవుతాయి. సహోదరసహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వాళ్ళని వెనకేసుకు వస్తారు. సంతాన విషయంలో ఏమి దిగులు లేదు. గర్భస్థశిశు రక్షణ చాలా ముఖ్యమని గ్రహించండి. పునర్వివాహ సంబంధమైన ప్రయత్నాలు చేస్తున్నవారికి సంవత్సర ద్వితీయార్ధంలో సానుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణముతో స్నానమాచరించండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీ దేవి పూజ చేయండి. అన్నివిధాలుగా మంచి జరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు భృగుపాశుపత హోమం చేయాలి.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.

ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489



2018-2019 లో తులారాశి ఫలితములు

ఆదాయం - 11	వ్యయం - 5	రాజ - 2	అవ - 2

చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

తులారాశి : తులారాశివారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. తృతీయంలో శనిగ్రహ సంచారం, లగ్న, ద్వితీయాలలో గురుగ్రహ సంచారం, చతుర్థంలో కేతుగ్రహ సంచారం, దశమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వృత్తిఉద్యోగాలపరంగా ఒడిదుడుకులు ఎదురవుతాయి. ప్రతి విషయాన్ని ఎంతో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నిరకాల ఆటంకాలు వచ్చినా శుభకార్యాలు మాత్రం పూర్తవుతాయి. సామాజిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యూనియన్‌కి సంబంధించిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. విదేశీయాన సంబంధమైన విషయాలు రెండవ ప్రయత్నంలో సఫలీకృతమవుతాయి. విదేశాలలో ఉన్నవారికి కాస్త ఊరట కలిగించే ఉద్యోగం లభిస్తుంది. చదువులో మీ ఊహలకు, అంచనాలకు తగినంత ఫలితం రాదు. మొత్తం మీద మంచి స్థానంలో అయితే నిలబడతారు. విదేశాలలో ఉన్న మీ మిత్రులు, బంధువర్గం పెట్టిన పెట్టుబడికి తగిన లాభాలుచూపిస్తారు. కీళ్ళ నొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఎలర్జీ సమస్యలు బాధిస్తాయి. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించాలి. చిన్నచిన్న తరహా వ్యాపారం చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. ఇతరుల పేరు మీద మీరు చేసే వ్యాపారాలు బాగుంటాయి. కొద్దిపాటి వైఫల్యాలు ఏర్పడినా దానిని భూతద్దంలో చూపించేవాళ్ళు అధికం అవుతారు. ప్రమోషన్ పరీక్షలలో విజయం సాధిస్తారు. అందివచ్చిన అవకాశాలు చేజార్చుకోకుండా ఉపయోగించు కోగలిగితే మంచి ఫలితాలు సాధిస్తారు. ప్రమోషన్ లభిస్తుంది. లభించిన ప్రమోషన్ ద్వారా మీ సహచరులకు కూడా మీరు న్యాయం చేస్తారు. టీం వర్క్ అంటే మీరు, మీరు అంటే టీం వర్క్ అన్న విధంగా కార్యాలయంలో ప్రతి పనికి మిమ్మల్ని బాధ్యుల్ని చేస్తారు. వ్యక్తిగత సామర్థ్యం వలన ఇటువంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. కష్టపడినందుకు ప్రతిఫలం దక్కుతుంది. ఆదాయానికి మించిన ఖర్చులు తప్పవు. మిమ్మల్ని మీరు ప్రశాంతంగా ఉంచుకోవడానికిగాను సాధ్యమైనంత వరకు వివాదాలకు దూరంగా ఉంటారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి

రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్య విషయమై అధిక శ్రద్ధ అవసరం అవుతుంది. వ్రాత పూర్వకంగా ఒప్పందాలు జరగవలసిన చోట మౌకిక ఒప్పందాలతో సరిపెట్టుకోవాల్సి ఉంటుంది. నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వల్ల నరదిష్టి తగలకుండా ఉంటుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. కుటుంబ వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. మొత్తం మీద ఈ విషయం సానుకూల పడుతుంది. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. నేల విడిచి సాము చేయరు. చాలా సందర్భాలలో ఉన్నదానితో తృప్తి పడతారు. సంతానం యోగక్షేమాలపైన అధిక శ్రద్ధను కనబరుస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభం అని గుర్తిస్తారు. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూలపడతాయి. నిపుణుల సలహాలను అమలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్రం అవుతుంది. మీది ప్రధాన పాత్ర అవుతుంది. రాయితీలు పొందడానికిగాను కావలసిన ప్రాథమిక వనరులను సమకూర్చు కుంటారు. ముఖ్యమైన వ్యక్తులతోటి పరిచయాలు ఉన్నా అంతగా ఉపయోగపడవు. మౌనాన్ని, సహనాన్ని అధికంగా కనబరుస్తారు. ఆత్మసాక్షికి విలువనిచ్చి కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాజకీయనాయకుల ద్వారా మీ అధికార స్వేచ్ఛకు ఇబ్బందులు కలుగుతాయి. మీ విధి నిర్వహణలో ఆటంకాలు ఏర్పడతాయి. ఉన్నతస్థానంలో ఉన్నాం అన్న సంతృప్తి మిగలదు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. జ్యేష్ఠ సంతాన విషయమై జాగ్రత్తలు అవసరం అవుతాయి. సోదరసహోదరీ వర్గంతో భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రతికూలమైన కాలానికి ఎదురీది అనుకూల ఫలితాలు సాధించడానికి ఎంతగానో శ్రమిస్తారు. దైవానుగ్రహం లేనట్లుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. మిత్రుల సహాయసహకారాల వల్ల మానసిక ప్రశాంతతను కొంతమేర పొందగలుగుతారు. సహాయం చేస్తామని మీకు మాట ఇచ్చిన వారు సకాలంలో అందుబాటులో లేని కారణంగా తాత్కాలికంగా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది, కుటుంబ వ్యవహారాలు మీ కనుసన్నల్లో సాగుతాయి, ప్రయాణాలు, బంధుమిత్రుల రాకపోకలు అధిక ధనవ్యయానికి, ఆనందోత్సాహలకు కారణం అవుతాయి. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి ప్రభుత్వ నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. ఏకాంతపు ఆలోచనలు కూడా తప్పవు. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోతాయి (తలస్నానం చేయరాదు). మీ పరపతి మీకు తెలియకుండా దుర్వినియోగం అవుతుంది. డాక్యుమెంట్స్‌లో ఉన్న లోపాలు గుర్తించి నష్టపోకుండా జాగ్రత్తపడతారు. అయితే మీ సలహాల వల్ల ఇతరులు కొన్ని విషయాలలో నష్టపోయే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన నైతిక బాధ్యతను మీరు స్వీకరిస్తారు. సంవత్సర ద్వితీయార్ధంలో కోర్టుకేసులకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి. మీ

సన్నిహిత వర్గం, అనుచర బంధువర్గం చేసిన తెలివితక్కువ పనులకు ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. రాజకీయరంగంలో మీకు ముఖ్యమైన వారు మీ ద్వారా సహాయం పొందిన వారు కీలక సమయంలో తప్పుకుంటారు, అండగా ఉండరు. ఇది దీర్ఘకాలిక విరోధాలకు దారితీస్తుంది. క్రమశిక్షణతో కూడిన కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులపై అతిగా ఆధారపడకూడదని నిర్ణయం తీసుకుంటారు. మొత్తం మీద ఈ సంవత్సరం ఆటుపోట్లను తట్టుకుని ఆర్థికంగా నష్టపోకుండా నిలబడతారు. పనులు పూర్తి అయ్యేవరకు, ఒక కొలిక్కి వచ్చేవరకు మీ మనసులో మాట బయటపెట్టవద్దు. నిత్యం "అష్టమూలికా గుగ్గిలంతో" గృహంలోనూ, వ్యాపారప్రదేశంలోనూ ధూపం వేయండి. ఆత్మీయులు, స్నేహవర్గం, బంధువర్గం దగ్గరవుతారు. అయితే వాళ్ళ చిరునవ్వుల వెనుక దాగిన విషమనస్తత్వాన్ని గ్రహించలేరు. సమాజం పోకడ ఎలా ఉన్నా ఎవరినో ఒకరిని నమ్మక తప్పదు కదా అని సరిపెట్టుకుంటారు. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవిస్తుంది. మీ సహోద్యోగులు అడ్డదారిలో ప్రయోజనాలు, సౌకర్యాలు పొందుతారు. ఇది మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ ఎంతమాత్రం పనికిరాదు. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. పేర్లు, అడ్రస్‌ల లోపాల వల్ల, ఫోన్ నెంబర్ పొరపాటు వల్ల మీకు అందవలసిన ముఖ్య సమాచారం ఆలస్యం అవుతుంది. కొంతమంది సన్నిహితులతో కలిసి వ్యాపార వ్యవహారాలు ప్రారంభిస్తారు. మొదట్లో లాభాలు బాగుంటాయి. లాభాలలో మీకు వాటా ఇవ్వాల్సి వస్తుందని స్నేహితులు నమ్మకద్రోహం చేస్తారు. లిటిగేషన్‌లో ఉన్న భూమి అని తెలియక కొని అవస్థపడతారు. మీ బాటలోనే నడిచి కొంతమంది నష్టపోతారు. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. రాజకీయ పదవి లభిస్తుంది. సంతాన పురోగతి కోసం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. సంతాన సంబంధమైన విషయాలు పురోగతిలో ఉన్నప్పటికీ మధ్యమధ్యలో వాళ్ళకి హితబోధ చేయాల్సి ఉంటుంది. కొంతకాలం ఏకాంత జీవితం గడపాల్సి వస్తుంది. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్త వహించాలి. ఇ.ఎన్.టి, ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. ఎంతమంది అండగా ఉన్నా మీ కష్టం మీకు తప్పదు. ఇతరులు సొంత ప్రయోజనాల కోసం అడ్డదారులు త్రొక్కుతున్నారని ప్రచారం చేస్తారు. అపనిందలు వేస్తారు. వీటిని లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోతారు. మీ మనస్తత్వం, పనితీరు చాలామందికి ఆశ్చర్యం, భయం కలిగిస్తాయి. మనస్సు సున్నితంగా ఉంటే సమస్యల బరువు మోయలేమని గ్రహిస్తారు. కుటుంబరాజకీయాలు ఒకరు అంటే ఒకరికి గిట్టని స్థితి మీకు చికాకు కలిగిస్తాయి. సొంతవాళ్ళతో సంబంధాలు తెంచుకోలేని స్థితి, అలాగని వాళ్ళను సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. రహస్య ప్రయాణాలు, రహస్య చర్చలు ఫలిస్తాయి, లాభిస్తాయి. ప్రేమవివాహాలు, స్త్రీలతో వివాదస్పద అంశాలు సర్దుబాటు మీకు అనుకూలంగా ఉండవు. జల సంబంధిత, నూనె సంబంధిత, గ్రానైట్స్‌కు సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. లీజుల పొడిగింపు వంటి విషయాలు ప్రభుత్వపరంగా స్థాయిని ధృవీకరించే

ఆధారాలు మీకు అనుకూలంగా ఉంటాయి, మీ నిర్లక్ష్యం వలన చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించవలసి వస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారులతో వాగ్వివాదాలు, ట్రిబ్యునల్స్‌ను ఆశ్రయించే పరిస్థితి గోచరిస్తుంది, మీరు చేస్తున్న సేవింగ్స్ భద్రత గురించి ఆలోచించండి. కొంతమంది అధికారులు మీకు అనుకూలంగా నోటిమాటగా ఉత్తర్వులు జారీచేస్తారు. వాటిని అమలు చేయవలసిన వారు నిర్లక్ష్యం చేస్తారు. మీ ద్వారా ప్రయోజనం పొంది వాగ్దానాలు చేసిన వ్యక్తులు వాగ్దానాలను మరిచిపోయి మీకు శాశ్వత శత్రువులు అవుతారు. మీరు దెబ్బతీయడానికి సమయం కొరకు వేచి ఉన్నారని ఎదుటివాళ్ళు గ్రహిస్తారు. ఆర్థిక ప్రయోజనాలను, వ్యక్తుల ప్రవర్తనను వేరువేరుగా చూస్తారు. ఇది మీ సిద్ధాంతంగా రుజువు అవుతుంది. దీనివల్ల ఆర్థికంగా నష్టం ఏర్పడుతుంది. ప్రతి విషయం ధనంతోటే ముడిపడి ఉందని కాస్త ఆలస్యంగా గ్రహిస్తారు. వ్యక్తిగతంగా మీకు ఇష్టం లేకపోయినా అయిన వాళ్ళకు లాభాలు ఇచ్చి మీ పేరు తెలియకుండా మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. ప్రతీకారం, ద్వేషం బహిరంగపరచక సర్దుకుపోవడమే వివేకం అని గ్రహిస్తారు. అనంత కాలచక్రంలో ఏర్పడిన సంఘటనలకు చలించక దృఢంగా నిలబడతారు. కుటుంబస్థితిని వృద్ధి చేస్తారు. సరైన సలహాదారులు, నమ్మకస్తులైన సేవకాజనం లోపించడం తీరని సమస్యలలో ఒకటిగా మారుతుంది. ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తారు, మనం ఆశించే అంశాలు వేరు – దైవిక సంకల్పం వేరు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదస్పదమవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశపడవద్దు. ఆర్థికస్థితి ద్వితీయార్ధంలో మెరుగుపడుతుంది. ఇంట్లో మరొకరి సంపాదన మొదలవుతుంది. శుభకార్యాలు ముడిపడతాయి. శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గించుకుంటారు. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలను స్పష్టం చేయాల్సి వస్తుంది. తీర్పులు చెప్పి బలమైన వర్గానికి దూరం అవుతారు. సీజనల్ వ్యాపారాలు, ఎగుమతి–దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. జీవితభాగస్వామితో సఖ్యత చాలా విషయాలలో ప్రభావితం చేస్తుంది. ఇది కీలకమైన అంశంగా భావించండి. స్త్రీల భాగస్వామ్యం, సహాయసహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తాయి. ఏకపక్ష నిర్ణయాలు, ఏకపక్ష వాదనల ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. అన్ని వైపుల నుండి వాస్తవాలు గ్రహించండి. ఏమి చేయాలో మార్గం మీకే బోధపడుతుంది. రహస్య పెట్టుబడి పెట్టిన వ్యవహారాలు న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. మీ మనోధైర్యం, తెలివితేటలు సొంత విషయాలు చక్కదిద్దుకోవడానికి కాక మీ వర్గం కొరకు, సమాజం కొరకు ఉపయోగపడటం వల్ల మేలు జరుగుతుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం "మహాపాశుపత హోమం" చేయటం మంచిది. మనస్సాక్షికి విరుద్ధంగా ఉద్యోగం చేయాల్సి వస్తుంది. ఉద్యోగపరంగా మీరిచ్చే ఉత్తర్వులు కొన్ని సందర్భాలలో బేఖాతరు చేయబడతాయి. ఎదురు లేదనుకున్న ఉద్యోగంలో ఎదురుదెబ్బలు తగులుతాయి. ఒక ప్రాంతాన్ని అభివృద్ధిపరచవలసిన బాధ్యత మీపై పడుతుంది. సరైన నిధులు లేక ఎలా అభివృద్ధి చేయాలో మీకు అర్థం కాదు. నిధులు లేని విధులు నిర్వహించడం బహుభారమవుతుంది. నిధుల విషయమై ప్రజలలో అపోహలు చోటు చేసుకుంటాయి. ఆర్థికపరిస్థితి మెరుగుపరుచుకోవడానికి ఎన్నో మార్గాల ద్వారా ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. ఫలితాలు గొప్పగా ఉండకపోయినా నిరుత్సాహంగా


మాత్రం ఉండవు. ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసిరావు. నలుగురితో కలిసి చర్చించి నిపుణుల సలహాలు తీసుకుని మీ ఆలోచనలు అమలు చేయండి. దినసరి జీవితంలో ఖర్చులు అధికం అవుతాయి. కుటుంబ వ్యవహారాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారు. అంతరంగిక విషయాలలో ఇతరుల జోక్యాన్ని నిరోధిస్తారు. సంతాన విషయమై కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని సరిదిద్ది వాళ్ళని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఒక నెల సమయం పడుతుంది. ఫాస్ట్‌ఫుడ్స్, బేకరీల వ్యాపారాలు, హాస్టళ్ళ నిర్వహణ మొదలైనవి మధ్యస్థంగా ఉంటాయి. హోల్‌సేల్ వ్యాపారాలు, సుగంధద్రవ్య వ్యాపారాలు బాగుంటాయి. అగ్రిమెంట్లు, లైసెన్సులు కూడా మీకే అనుకూలిస్తాయి. ఆకస్మిక ధనం చేతికి రావటం వల్ల కొన్ని మొండి బకాయిలు తీర్చగలుగుతారు. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు సూచిస్తున్నాయి. సహనాన్ని కోల్పోక మనస్సును దృఢం చేసుకోవాలి. ఈ అవమానానికి సన్నిహితులు, బంధువులే కారణం అవుతారు. మనస్సు కష్టపెట్టుకోకుండా మనోధైర్యంతో మెలగండి. మీ ద్వారా లబ్ధి పొంది, ఉన్నత స్థానంలో కూర్చున్న వ్యక్తులు మరియు మీ ఆలనా, పాలనాలో పెరుగుతున్న మీకన్నా చిన్నవాళ్ళు మీ మాటను ధిక్కరిస్తారు. వ్యసనాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యసనాలు మానివేసి, కఠినమైన క్రమశిక్షణతో కాలం గడుపుతున్నా హేళన భావంతోనే చూస్తారు. మీ ముందు పొగడడం, మీ చాటున తిట్టడం కొందరికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి, సాక్ష్యాలను చూపించి కొన్ని వివాదస్పద అంశాలను శాశ్వతంగా పరిష్కరించుకోగలుగుతారు. పూలతోటలు, ద్రాక్ష తోటలు మధ్యస్థంగా లాభిస్తాయి. వైద్య, న్యాయరంగాలలోనివారు కఠిన సవాళ్ళను ఎదుర్కొనవలసి వస్తుంది. మీ వృత్తిమీద దుష్ప్రచారం అనే మరకలు ఏర్పడే అవకాశం ఉంది. చేసే ప్రతి పనినీ జాగ్రత్తగా ఆలోచించి చేయాల్సి ఉంటుంది. విద్యార్థినీవిద్యార్థులు కొంత మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ విజయాన్ని సాధిస్తారు. నిత్యం "సరస్వతీ తిలకం" ధరించటం, చెప్పదగిన సూచన. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కానీ వెళ్ళాలా ? వద్దా ? అనే సందిగ్ధంలో ఉంటారు. ప్రస్తుతం ఉన్నచోట ఉద్యోగం లభిస్తుంది. విదేశాలలో ఉన్న మిత్రులతో కలిసి ఇక్కడ చేస్తున్న వ్యాపారాలు లాభిస్తాయి. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఎవరికి రావలసిన వాటాలను వారికి పంపకం చేస్తారు. మీరు సంపాదించిన ఒక పెద్దమొత్తాన్ని అంతరంగిక మిత్రుల వద్ద దాచిపెడతారు. మిత్రత్వాన్ని వదులుకొమ్మని కుటుంబసభ్యుల నుండి ఎంత ఒత్తిడి వచ్చినా కుటుంబసభ్యులను వదులుకోవడానికి సిద్ధపడతారే కానీ, స్నేహాన్ని వదులుకోవడానికి సిద్ధపడరు. కుటుంబానికి ఇబ్బంది లేనటువంటి పరిస్థితి ఉంటుంది. కుటుంబ వ్యవహారాలలో బంధువుల ప్రమేయం వల్ల కొన్ని వివాదాలు చోటు చేసుకుంటాయి, పరిష్కరించుకోవడానికి వీలు లేనటువంటి లేనిపోని అపోహలు కలిగిస్తారు. మీ బంధువర్గంలో పదేపదే మీ నుండి ఆర్థికసాయం ఆశిస్తున్న వాళ్ళు విసిగించడం మొదలుపెడతారు. వాళ్ళను వదిలించుకోవడం కష్టతరం అవుతుంది. గృహంలోగానీ, వ్యాపార ప్రదేశంలోగానీ అష్టమూలికా గుగ్గిలం పొగ వేయడం ఒకమంచి సాంప్రదాయం. మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు కప్పు సాంబ్రాణిని తయారు చేశారు. ఆవు పేడతో, అత్యున్నతమైన పూజాద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలాన్ని తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళలు వెదజల్లుతుంది. సంతకాలు చేసిన ఖాళీ చెక్కులను ఇంట్లో ఉంచే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి. ఫైనాన్స్ స్కీంలు, లక్కీడ్రాలు,

షేర్లు, కోడిపందాలకు, గుర్రపుపందాలకు దూరంగా ఉండడం ఎంతైనా శ్రేయస్కరం. అసూయకు, అవధులు, భవబంధాలు లేవని గ్రహిస్తారు. మచ్చలేని మనిషిగా వ్యక్తిత్వం నిలుపుకోవడానికి మీ ప్రయత్నం మీరు చేస్తారు. మీ కీర్తిప్రతిష్టలకు ఎటువంటి మచ్చా రాకుండా జాగ్రత్త వహించండి. వ్యూహ, ప్రతివ్యూహాలను రచించడంలో ఎంతో జాగ్రత్త తీసుకుంటారు. మీ వైరివర్గాన్ని బోల్తా కొట్టించడానికి మీరు పన్నిన వ్యూహం ఫలిస్తుంది. సొంత విషయాలకు, సొంత మనుషులకు సంబంధించి అధికంగా ఖర్చు పెడతారని మీమీద వచ్చిన ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుంది. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. కృతఘ్నుతను మీరు భరించలేరు. మీ సంఘటనలు పదేపదే గుర్తుకు వచ్చి మనస్సును బాధిస్తాయి. కొన్ని సమస్యలను ఒంటరిగానే ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మొండిధైర్యంతో సమస్యలను దాటుకొని అనుకూల ఫలితాలను సాధిస్తారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో లీగీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, వైషమ్యం, నిరుత్సాహం అవరిస్తాయి. ఆహార, లోహపు వ్యాపారులకు, రెడీమెడ్ దుస్తుల వ్యాపారులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, ఫైనాన్స్ వ్యాపారులకు, హోటల్ వ్యాపారులకు, మత్స్య వ్యాపారులకు, పాల వ్యాపారులకు, మందుల షాపుల వారికి, పాదరక్షల వ్యాపారులకు అనుకూలమైన కాలం. ఆయుర్వేద వైద్యానికి మహర్దశ, ఆయుర్వేద వైద్యుల పరిస్థితి బాగుంటుంది. హోమియోపతి వైద్యులకు కాలం అనుకూలంగా ఉంది. పాత రికార్డులతో పని పడుతుంది. కొన్ని సందర్భాలలో అర్హతలు ఎక్కువ కావడం వల్ల అవకాశాలు జారిపోవడం జరుగుతుంది. కొన్ని అవకాశాలకు మీ అర్హతలు తక్కువ అవుతాయి. ఇది కొద్దికాలం మాత్రమే జరుగుతుంది. మీ మనస్సు సంతృప్తి కలిగే పని, ఉద్యోగం ఎట్టకేలకు లభిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం బాగుంది. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటారు. కఠినమైన సమస్యలు ఎదుర్కొనడానికి మానసికంగా సిద్ధపడతారు. మీలో వచ్చిన ఈ మార్పు చాలామంది సంతోషానికి కారణం అవుతుంది. ప్రతి శుక్రవారం "ఆరావళి కుంకుమ"తో, "లక్ష్మీచందనం"తో శ్రీ మహాలక్ష్మీ దేవి పూజ చేయడం వలన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. విద్య, సాంకేతిక, క్రీడారంగాలలో విశేషంగా రాణిస్తారు. మీ శక్తిసామర్థ్యాలకుగాను ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా గౌరవ పురస్కారాలు లభిస్తాయి. పోటీపరీక్షలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎలాగైనా విజయం సాధించాలనే మీ మొండితత్వం మంచి ఫలితాలను ఇస్తుంది. ప్రేమవివాహాలకు సంబంధించిన కీలకమైన నిర్ణయాలు తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సాంకేతిక విద్యాపరంగా చక్కగా రాణిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి. తల్లిదండ్రులతో పెనవేసుకున్నటువంటి అనుబంధాలు ఏమవుతాయోనని సందిగ్ధ వాతావరణం ఏర్పడుతుంది. కార్యాలయంలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. సంవత్సర

ద్వితీయార్ధంలో నూతన అవకాశాలు కలిసివస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. వైవాహిక జీవితంలో చిన్న చిన్న ఒడిదుడుకులు ఏర్పడే పరిస్థితులు గోచరిస్తున్నాయి. మీ పిల్లలపై ఇతరులు చూపే మమకారం మీకు కృత్రిమంగా తోస్తుంది, మీ పిల్లలపై ఇతరుల పెత్తనం మీకు నచ్చని విషయంగా అవుతుంది. ఒకప్పుడు మీరు అత్యంత గౌరవించిన వ్యక్తులే మీకు బద్ధశత్రువులు అవుతారు. మీ దైనందిన జీవితానికి భిన్నంగా నూతన రంగాలలో ప్రవేశించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే అందులో రాణింపు, గుర్తింపు లభిస్తాయి. పిల్లలను మందలించేటప్పుడు పరుష పదజాలాలను ఉపయోగించవద్దు. పూజాకార్యక్రమాలలో పరిమళ జువ్వాది, పరిమళ గంధాన్ని ఉపయోగించండి. దివాళా తీసిన ఫైనాన్స్ కంపెనీ నుండి కొద్దో గొప్పో డబ్బులు వస్తాయని ఆశపెట్టుకుంటారు. మీ ఆశ నిరాశ అవుతుంది. కీలకమైన విషయాలలో తల్లిదండ్రుల సలహాలు కోరతారు. మీ బాధను, మీకు జరుగుతున్న అన్యాయాన్ని, మీ ఆక్రోశాన్ని వెల్లడి చేసుకుంటారు. బంధువుల, స్నేహితుల మధ్య మంచి వాతావరణం సమకూర్చడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు కోరుకున్న ఉద్యోగం లభించడం మీ మానసిక ఆనందానికి కారణం అవుతుంది. వైద్యవిద్యలో రాణిస్తారు. వ్యాపారపరమైన విషయాలు, వ్యాపారంలో రొటేషన్‌లు బాగుంటాయి. లీజులు, లైసెన్స్‌లు రెన్యువల్స్ మీకు అనుకూలంగా మారతాయి. జాలి, దయ లేని అధికారుల వల్ల కొంతకాలం ఇబ్బంది పడతారు. వంశపారంపర్యంగా రావలసిన ఆస్తిలో మీ వాటా మీకు దక్కుతుంది. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి వస్తుంది. మొండివాళ్ళను సరి అయిన దారిలో పెట్టవలసిన బాధ్యత మీపై పడుతుంది. ఆవేశంలో మీరు మాట్లాడిన మాటలకి బాధపడి, చింతించవలసి ఉంటుంది. గ్రహ ప్రభావం వల్ల జీవితభాగస్వామి, తత్సమానమైన వారితో విభేదాలు ఏర్పడి విడిపోవడం సంభవిస్తుంది. పునర్వివాహం చేసుకునే ఉద్దేశ్యం ఉన్న వారికి పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన జీవితాన్ని ఉత్సాహంగా ప్రారంభించగలుగుతారు. మీపై ఇతరుల పెత్తనం ఉండకూడదని తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతి తిలకం ధరించడం చెప్పదగిన సూచన. విద్యాపరంగా కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకుని నూతన కోర్సులను పూర్తిచేసి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. సరదాగా మీరు అభ్యసించినటువంటి కోర్సు ఇప్పుడు మీకు అక్కరకు వస్తుంది. దూరదృష్టితో మీరు చేసే ప్రతి పనీ మీకు కలిసివస్తుంది. మీ చెడు కోరుకునే వారు మీకు అత్యంత సమీపంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తించి, అత్యంత జాగ్రత్తలు తీసుకోండి. స్వగృహయోగం కలుగుతుంది. ఉద్యోగపరంగా ప్రమోషన్ లభిస్తుంది. స్థానచలనానికి అవకాశం ఉంది. ప్రతిరోజూ, ప్రతినిత్యం సర్వదోష నివారణ చూర్ణంతో స్నానం చేయండి, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించండి. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది.



2018-2019 లో వృశ్చికరాశి ఫలితములు

ఆదాయం - 2	వ్యయం - 14	రాజ - 5	అవ - 2

విశాఖ 4వ పాదము, అనూరాధ, 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ఠ 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.

2018-2019 సంవత్సర ఫలితములు

వృశ్చికరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ద్వితీయంలో శనిగ్రహ సంచారం, వ్యయంలో, రాశిలో గురుగ్రహ సంచారం, తృతీయంలో కేతుగ్రహ సంచారం, తొమ్మిదవ ఇంట రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సామాజికంగా, రాజకీయంగా వచ్చే మార్పులు మీమీద ప్రత్యక్షంగా, పరోక్షంగా మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. విద్యా, వైజ్ఞానికరంగాలలో అనుకున్నది సాధిస్తారు. పి. హెచ్.డి. వంటివి పూర్తిచేస్తారు. సివిల్ సర్వీసులు, ఇతర పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశీయాన ఖర్చులకు, విద్యాసంబంధమైన విషయానికి, పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ మొత్తంలో ధనం ఖర్చు చేస్తారు. మీరు చేస్తున్నది మంచికో, చెడుకో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కార్యాలయ సంబంధమైన సమస్యలను అధిగమించడానికి ఈ ప్రమోషన్ ఉపయోగపడుతుంది. విదేశాలలో కెరీర్, అక్కడి వాతావరణం మీకు అంతగా నచ్చవు, ఎక్కువ కాలం ఉండాలనిపించదు. మాటపట్టింపు, మొండి వైఖరి వల్ల కొన్నింటికి దూరంగా ఉంటారు. పరిస్థితుల ప్రభావం వల్ల జీవనమార్గం సక్రమంగానే దొర్లుతుంది. అనువంశికంగా రావలసిన ఆస్తులు ఎట్టకేలకు సానుకూలపడతాయి. దీర్ఘకాలికంగా వివాదంలో ఉన్న ఆస్థి గొడవలు ఒక కొలిక్కి వస్తాయి. రూపాయి ఖర్చు అయ్యే చోట వందరూపాయలు ఖర్చు అవుతాయి. మాటనిలకడ, మనసులో మంచితనం లేని వ్యక్తులకు సహాయం చేస్తే చిక్కులు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. విదేశీ ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. కుళ్ళురాజకీయాలు, కులరాజకీయాలు, ప్రాంతీయ విభేదాల వల్ల ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగాకానీ ఇబ్బంది పడతారు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న అధికారులను న్యాయస్థానం ద్వారా ఎదుర్కొంటారు. సమష్టి న్యాయంలో భాగంగా మీకు కూడా న్యాయం జరుగుతుంది. కంటికి సంబంధించిన ఆరోగ్యసమస్యలు వస్తాయి. సైట్ పెరుగుతుంది. కీళ్ళ బాధ పెరుగుతుంది. 'నెగిటివ్ థింకింగ్' మాని ప్రతి విషయాన్నీ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తారు. మీలో చోటు చేసుకున్న ఈ మార్పు సంవత్సర ద్వితీయార్థంలో ఎంతగానో ఉపకరిస్తుంది. బ్యాంక్ రుణాలు సింగిల్ సెటిల్‌మెంట్ ద్వారా పూర్తవుతాయి. ఇది ఎంతో

ఊరట కలిగిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వలన ప్రయోజనం లేదని, వాటిని మరో రూపంలో పెట్టాలనే యోచన చేస్తారు. నిపుణుల సలహాలు తీసుకుంటారు. ఫైనాన్స్ స్కీమ్‌కు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. టెలివిజన్ రంగంలో ముఖ్యంగా సాంకేతిక సిబ్బందికి చాలా అనుకూలం. వైద్య, వైజ్ఞానిక, సాంకేతిక, సాంస్కృతికరంగాలలో మీకు ప్రతిష్టాత్మక సర్టిఫికెట్లు, సన్మానాలు, ప్రఖ్యాతి లభిస్తాయి. సంతానం, కుటుంబసభ్యుల కోరిక కాదనలేక ఆర్థికభారం మోస్తారు. ఆరోగ్యవృద్ధికి కూడా ధనం ఖర్చు అవుతుంది. వీటన్నింటినీ భరించడానికి కావలసిన ధనం ఎప్పటికప్పుడు సర్దుబాటు కావడం విశేషం. సంతానం భవిష్యత్తు కోసం విచ్చలవిడిగా ధనాన్ని ఖర్చు చేస్తారు. వారి పేరుమీద స్థిరాస్తులు కొంటారు. బంగారం, వెండి వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్త చాలా అవసరం, క్రెడిట్ కార్డులు, ఎ.టి.యం. కార్డుల విషయంలో అప్రమత్తంగా ఉండండి. యూనియన్ పోరాటాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. న్యాయం కోసం చేసే పోరాటంలో ముందుంటారు. న్యాయస్థానాల వరకు పోరాటం పోవచ్చు. రాజకీయ జీవితం బాగుంటుంది. సినిమా, డిస్ట్రిబ్యూటర్లకు అగ్నిపరీక్షా కాలం. టెండర్ల విషయంలో కొంత అయోమయం ఏర్పడుతుంది. మీ వ్యక్తిగత, ఆఫీసు రహస్యాలను మీ శత్రువర్గానికి చేరవేస్తున్న నమ్మకద్రోహులను గమనించి తగు చర్య తీసుకుంటారు. వైరివర్గానికి సంబంధించిన ముఖ్య సమాచారం మీకు అందుతుంది. వారిని ఇబ్బంది పెట్టడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. అయితే మీరు హుందాగా వ్యవహరిస్తారు, ఇలాంటి వాటితో శత్రువర్గాన్ని దెబ్బతీయరాదన్న మానవీయ కోణంలోనే మీ ఆలోచనలు ఉంటాయి. ప్రతి చిన్న విషయానికి మీ మీదే ఆధారపడుతున్న బంధువర్గాన్ని దూరంగా ఉంచుతారు. మీ సహనం నశిస్తుంది, కోపం వస్తుంది. నిర్మొహమాటంగా ప్రవర్తిస్తారు. శాశ్వత అన్నదాన పథకాలకు విరాళం ఇస్తారు. నిత్యం సర్వదోష నివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయటం వలన సర్వదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలుగుతాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు లాభిస్తాయి. సుగంధద్రవ్య వ్యాపారులకు అధికలాభాలు సంభవం. అగ్రిమెంట్స్ కుదుర్చుకునే సమయంలో జాగ్రత్త వహించండి. టైలర్లకు, కోళ్ళఫారాలు నడిపేవారికి బాగుంది. ఎన్నో వివాహ సంబంధాలు చూసి విసిగిపోతారు. మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా వివాహం కుదురుతుంది. మానసిక సంతోషం కలుగుతుంది. విదేశాలలో ఉండి నిరుద్యోగం అనుభవిస్తున్న వారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. తిరుగు ప్రయాణం ఆగిపోతుంది. తిండిపెట్టి ఆదరించి కష్టకాలంలో ధైర్యం చెప్పి, విద్య నేర్పిన మీ మంచితనం ఎందుకూ కొరగాకుండా పోతుంది. మీ ద్వారా జీవితాన్ని నిలబెట్టుకున్న వారే మీ గురించి వ్యతిరేకంగా ప్రచారం చేస్తారు. వృత్తి రహస్యాలు, వ్యక్తిగత బలహీనతలు ఎక్కడా బయటపెట్టరాదన్న సూత్రాన్ని తెలుసుకుంటారు, జాగ్రత్తపడతారు. వ్యాపారంలో మీ భాగస్వాములు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వలన కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎందుకూ పనికిరాని భజనపరులు, సామర్థ్యంలేని వాళ్ళు దొడ్డిదారిలో పరపతి ఉపయోగించి అర్హతలేని వారిని అందలం ఎక్కిస్తారు, ప్రయోజనాలు పొందుతారు. ఇది మీకు అత్యంత కష్టం కలిగించే అంశంగా మారుతుంది. దొడ్డిదారి రాజకీయాలు, లంచాలు, కులమతాలు, ప్రాంతీయ వివక్ష ఇవన్నీ అభివృద్ధికి సోపానాలని స్పష్టంగా తెలుసుకుంటారు. దొంగలు, అసమర్థులతో కలిసి ఉన్నత శిఖరాలు

అధిరోహించే కన్నా చెప్పులు లేని కాళ్ళతో నడిచి వెళ్ళడం ఉత్తమమని భావిస్తారు. అంతర్మాత సాక్షిగా మీరు నమ్ముకున్న సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వరు. భవిష్యత్తు ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే శ్రమిస్తారు. మీరు చాలా మందికి అర్థం కాని మనిషి అవుతారు. చాలా విషయాలకు మీ నుండి ఇతరులకు అవసరమైన వివరణ లభించదు. మనుషుల మీద నమ్మకం పోతుంది. నమ్మకద్రోహం విసుగు కలిగిస్తాయి. మౌనంగా మీ పని మీరు చేసుకుపోతారు. బాధలు, భావాలు, నైతిక బాధ్యతలు, వృత్తిఉద్యోగాలలో ఒడిదుడుకులు సమన్యాయం అమలు కాకపోవడం ఇలా ఎన్నో విషయాలు అంతరంగంలో దాచుకొని పైకి నిండుగా, నిదానంగా ప్రవహిస్తున్న గంగాప్రవాహం వలె కనిపిస్తారు. బాధ్యతలు, వైరాగ్యం అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని గ్రహిస్తారు. వివాహం చేసుకున్న కొద్దిరోజులకే విడిపోవాలని నిర్ణయించుకున్న దంపతులను చూసి బాధపడతారు. (ఇది కొంతమందికి మాత్రమే పరిమితం, అందరికీ కాదు). నైరాశ్యం కలుగుతుంది. వారిని కలిపే ప్రయత్నాలు ఫలించవు. ఈ రకమైన దృష్టి సమాజంలో ఉన్మాదంగా మారడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలు మార్చుకుంటారు. ప్రేమవివాహాలను ప్రోత్సహించ కూడదని నిర్ణయించుకుంటారు. వాయిదా పద్ధతిలో ఒక స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. డబుల్ రిజిస్ట్రేషన్ పట్ల జాగ్రత్త వహించండి. గత అనుభవాలే దీనికి కారణం. యోగాభ్యాసం, ప్రకృతివైద్యం, మూలికా వైద్యం మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. వైద్య సంబంధ రంగానికి చెందిన ఫ్యాక్టరీలకు లాభాలు బాగుంటాయి. సందర్భానుసారంగా విందువినోదాలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొంటారు. సన్నిహితవర్గం అడగకపోయినా సలహాలు, సూచనలు ఇచ్చి వారిని మంచి దారిలో పెడతారు. రాజకీయ జీవితం బాగుంటుంది. ప్రతి విషయంలోనూ విజయం నాదేనన్న అహంభావం, మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సర్వసంగపరిత్యాగులైన నిజమైన స్వామీజీలు మీకు సన్నిహితం అవుతారు. వారి బోధనలు మీకు మంచి మార్గం చూపుతాయి, మనశ్శాంతిని కలిగిస్తాయి. దీవెనలు, మన కోరికలు, ఆశలు జరిగేది మాత్రం దైవసంకల్పమే. పునర్వివాహ విషయంలో మీరు చేస్తున్న కృషికి ఆటంకాలు ఏర్పడతాయి. మొదటి వివాహం చేసుకున్న వారికన్నా ఎక్కువగా మీ వాళ్ళ గొంతెమ్మ కోరికలు ఉండటం మీకు ఆశ్చర్యం, కోపం తెప్పిస్తాయి. జీవితంలో సర్దుకుపోలేని వ్యక్తుల విషయంలో మనం ఏమీ చేయలేమని, వారి మూర్ఖత్వానికి వారి జీవితం వదిలి వేస్తారు. నిజమైన ప్రేమాభిమానాలు, అనుబంధాలు ఉన్నాయా ? లేవా? అనే అనుమానం కలుగుతుంది. ప్రతి విషయానికి అతిగా స్పందించడం వల్ల ఈ రకమైన మానసిక ఆందోళన కలుగుతుంది. మీరు అనుకున్న పనులు సమయానికి కాస్త అటుఇటుగా పూర్తవుతాయి. భగవంతుడు అన్నీ ఇచ్చినా మిగతావి మనం చేసుకోవలసిన ముఖ్య కార్యాలు ఉన్నాయన్న భావంతో అవిశ్రాంతిగా కృషి చేస్తారు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు లాభిస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుకున్నంత వెసులుబాటు ఉండకపోవచ్చు, వ్యాపార వాతావరణంలో ఇమడలేరు. పోటీపరీక్షల ద్వారా మంచి ఉద్యోగాన్ని సంపాదించగలుగుతారు. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. సమాజంలో కీర్తిప్రతిష్టలు లభిస్తాయి. మీ అభివృద్ధికి సనాతన సంప్రదాయాలు కూడా కారణం అవుతాయి. గ్రీన్ కార్డ్ లభిస్తుంది. రాజకీయపదవి లభిస్తుంది. జీవితభాగస్వామి పేరుమీద నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

లాభాలు బాగుంటాయి. ఇన్‌కం ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ఇతరుల ధనాన్ని, డాక్యుమెంట్లని మీ దగ్గర భద్రపరచడం వల్ల లేనిపోని చిక్కులు వస్తాయి. ఇలాంటి వాటికి దూరంగా ఉండడం మంచిది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సహోదర సహోదరీ వర్గంతో స్వల్పమైన భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. భేషజానికి పోకుండా వివాదాలు సర్దుబాటు చేసుకుంటారు. సంతాన విషయంలో పురోగతి బాగుంటుంది. అయినప్పటికీ ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటారు. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరము. ఎట్టకేలకు సంతానాన్ని ఒక దారిలో పెట్టగలుగుతారు. విద్యాపరంగా వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఉద్యోగంలో ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదో విధంగా అధిగమిస్తారు. ఉద్యోగంలో స్థానచలనం చివరి క్షణంలో ఆగిపోతుంది. పరపతి కలిగిన రాజకీయనాయకులు, స్నేహితులు అండగా ఉంటారు. సంవత్సర మధ్యకాలంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. టి.వి., సినీరంగాలలోనివారికి అనుకూల కాలం. ఈ రాశివారు ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, 11 మంగళవారాల పాటు ఆంజనేయ స్వామివారికి ఆకుపూజ చేయించి, వడమాల సమర్పించండి. ఈ రాశివారు అఘోరపాశుపత హోమం చేయించండి. స్టేజీ అర్టిస్టులకు, లాయర్లకు, స్టేషనరీ వ్యాపారస్తులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, కమీషన్ వ్యాపారస్తులకు అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. హోమియోపతి, ఆయుర్వేదం డాక్టర్లు విశేషంగా రాణిస్తారు. రెండు నెలలు ఇంట్లో ఐకమత్యత లోపిస్తుంది. పాత శత్రువులే నూతన కోణంలో తారసపడతారు. వైరివర్గంతో కానీ, స్త్రీలతో కానీ, రాజకీయనాయకులతో కానీ వైరానికి ముందుకు దూకవద్దు. సాధ్యమైనంతవరకు చర్చలు వాయిదా వేయడం, తప్పుకోవడం చాలా మంచిది. మీ ప్రయాణాలకు సంబంధించిన విషయాలు, వివరాలు, మీ రోజువారీ సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచండి, లేని పక్షంలో నష్టపోయే ప్రమాదం ఉంది. సంవత్సర ద్వితీయార్ధం కన్నా ప్రథమార్ధం బాగుంది. ప్రథమార్ధంలో ఉన్నటువంటి ఉత్సాహాన్ని ద్వితీయార్ధంలో కొనసాగించగలిగితే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకులావాదేవీలు చికాకుపరుస్తాయి. కొన్ని ముఖ్యమైన బరువుబాధ్యతలను కుటుంబసభ్యులంతా ఐకమత్యంగా ఉండి, ఆ బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వహిస్తారు. సంఘంలో పలుకుబడి కలిగినవారి అండ, ఆశీస్సులు లభిస్తాయి. విదేశాలకు వెళతారు, ఉద్యోగాలు చేస్తారు, చదువుకుంటారు. దారిద్ర్యానికి దూరంగా కుటుంబాన్ని ఉంచాలనే ఉద్దేశ్యంతో దివారాత్రులు కష్టపడి ధనాన్ని కూడబెడతారు. వ్యాపారంలో రొటేషన్ బాగున్నా భాగస్వాముల అసమర్థత వల్ల సంస్థకు ఆశించిన లాభాలు రావు. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరుమీద మీరు వ్యాపారం ప్రారంభిస్తారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఇది మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఆర్థికభారం తేలిక అవుతుంది. కొన్ని

అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఈ అవమానానికి కారకులు బంధువులు, సన్నిహితులు అవుతారు. మనస్సు కష్టపెట్టుకోక మనోధైర్యంతో మెలగండి. ఫాస్ట్‌ఫుడ్స్ వ్యాపారాలు, బేకరీలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. హోల్‌సేల్ వ్యాపారాలు బాగుంటాయి. లీజులు పొడిగించబడతాయి. లైసెన్సులు మీకు అనుకూలంగా ఉంటాయి. విద్యార్థినీవిద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ మంచి ఫలితాలు సాధించగలుగుతారు. సరస్వతీ తిలకం నుదుటన ధరించండి. గతించిపోయిన వారి జ్ఞాపకార్థం చెప్పుకోదగిన కొన్ని మంచి కార్యాలు చేస్తారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. ఈ సంవత్సరం చాలా కీలకం అయినది. ఆత్మీయులతో విడిపోవడం మరికొంతమంది వ్యక్తులతో కలవడం జరుగుతుంది. వివాదాస్పద విషయాలలో తలదూర్చి ఓ వర్గానికి దూరం అవుతారు. వృత్తిఉద్యోగాలకు సంబంధించిన విషయాలు సంవత్సర ప్రథమార్ధంలో కన్నా ద్వితీయార్ధంలో బాగుంటాయి. మొత్తం మీద ఈ సంవత్సరం నూటికి 90% బాగుంది. అనువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. ప్రతిరోజూ "అష్టమూలికా తైలంతో" తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.

స్త్రీలకు ప్రత్యేకం :


ఈ వృశ్చిక రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. అభివృద్ధి కార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యాపారాలు లాభిస్తాయి. ఎప్పటినుంచో చేస్తున్న వ్యాపారం లేక ఎప్పటినుంచో నడుపుతున్న ఫ్యాక్టరీ వీటి విషయంలో కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఉన్నదాన్ని అభివృద్ధి చేయడానికి డబ్బులు పెట్టుబడి పెట్టడమా ? లేక వీటిని అమ్మివేయడమా ? ఎటూ తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్ధంలో వ్యయంలో ఉన్న గురుగ్రహ కారణం చేత, ద్వితీయంలో సంచరిస్తున్న శనిగ్రహ కారణం చేత ఆర్థికపరమైన ఒత్తిడిలు, శారీరక, మానసిక ఒత్తిడి, పిల్లలు మాట వినకపోవడం, ధిక్కరించి మాట్లాడి ప్రధానమైన విషయాల్లో స్వతంత్ర్య నిర్ణయాలు తీసుకోవటం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. పరిస్థితులు చక్కబడటానికి అఘోరపాశుపత హోమం చేయటం చెప్పదగిన సూచన. విద్యారంగంలో, వైద్యరంగంలో రాణిస్తారు. ఐఐటి, మెడిసిన్ మొదలైన వాటిల్లో రూపాయి ఖర్చు లేకుండా సీటు దొరుకుతుంది. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా కష్టపడి చదివి, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, తల్లిదండ్రుల బాధ్యతల్లో భాగం పంచుకోవాలని నిర్ణయించుకొంటారు. మానసికంగా మీ దృఢమైన వైఖరి వల్ల కష్టించిన ప్రతి రంగంలోనూ మంచి ఫలితాలను సాధించగలుగుతారు. మీ సామర్థ్యం, మీరు సాధించిన స్థితి ఇతరులకు అసూయ కలిగించే విధంగా ఉంటుంది. ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు వహించాలి. చిన్న అనారోగ్యమే కదా అని నిర్లక్ష్యం చేయవద్దు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్, మార్షల్ ఆర్ట్స్ వైపు మీ దృష్టి మళ్ళుతుంది. వాటిని నేర్చుకోవాలని ఎంతగానో ఉబలాట పడతారు. కొంతమేర మంచి ఫలితాలు సాధిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనస్ఫూర్తిగా నిర్వర్తించగలుగుతారు. మీరు నమ్ముకున్న దైవం మీకు మేలు చేస్తాడు. విదేశాలకు వెళ్ళి చదువుకోవాలనే మీ ఆశయం సంవత్సర ద్వితీయార్ధంలో ఫలిస్తుంది. శక్తిసామర్థ్యాలకు తగిన విధంగా ఆర్థికపరమైన అండదండలు, అధికారంలో ఉన్నవాళ్ళ ఆశీస్సులు లభించవు. కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలు ప్రతిచోట మీకు అవరోధంగా మారుతాయి. అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకు వెళ్తారు. సహోదర సహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి. చదువు ముందా ? పెళ్ళి ముందా ? అనే సంశయం ఏర్పడుతుంది. ఎట్టకేలకు చదువు వైపే మొగ్గు చూపిస్తారు. ప్రజాసంబంధాలు బాగా వృద్ధి చెందుతాయి. (కొంతమంది విషయంలో ఓ వ్యక్తితో ఏర్పడిన పరిచయాన్ని చాలామంది వక్రీకరిస్తారు, అనవసరమైన నిందలు, ఆరోపణలు చేస్తారు, ఇంట్లోవాళ్ళ ఒత్తిడి తట్టుకోలేక వివాహానికి అంగీకరిస్తారు, వైవాహిక జీవితంలో చేదు అనుభవాలు చోటు చేసుకుంటాయి, వైవాహిక జీవితం పెనుసమస్యగా మారుతుంది, వాళ్ళతో చట్టరీత్యా విడిపోవాలని స్పష్టంగా నిర్ణయించుకుంటారు). వృత్తి, ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. దొంగస్వామీజీలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. సహోదర సహోదరీ వర్గానికి సహాయపడతారు. వాళ్ళ కష్టనష్టాలను మీతో చెప్పుకుంటారు. తల్లిదండ్రుల కన్నా మీకే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. మీ సహకారం వల్ల, ఆరాటం వల్ల ఇంట్లో ఒకరి వివాహం పూర్తవుతుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. అధికారం కలిగిన మంచి ఉద్యోగాన్ని పొందుతారు. పిల్లల విద్య విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. అదే కోణంలో వాళ్ళ అలవాట్లపైన కూడా నిఘా ఉంచుతారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. దానిని మీరు అనుసరిస్తారు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేస్తున్న వారికి మంచి సంబంధం కుదురుతుంది. కొంతమంది వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టంలేక ఆర్థిక ప్రయోజనాలు వదులుకుంటారు. కుటుంబ పరువుప్రతిష్ఠలకు భంగం వాటిల్లరాదని మీరు విశ్వప్రయత్నాలు చేస్తారు. దీనికి ఎవరూ సహకరించరు. ఆత్మీయులే యమకింకరులవుతారు. చాలామంది దృష్టి మీ ఆస్తి మీద, మీరు సంపాదించే ధనం మీద ఉందని ఆలస్యంగా గ్రహిస్తారు. నిజమైన ప్రేమాభిమానాలు కలిగిన ఒక జీవుడు మిమ్ములను వదిలి శాశ్వతంగా వెళ్ళిపోవడం మీ మనోవేదనకు కారణమవుతుంది. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. మీ ఇంట్లో, వ్యాపారప్రదేశాలలో దైవికం అనే పొడితో ధూపం వేయడం వలన చీడ, పీడ బాధలు తొలిగి ప్రశాంతత ఏర్పడే అవకాశం ఉంది. సుమంగళి పసుపుతో, మహాతీర్థం పొడితో అమ్మవారికి అభిషేకం చేయండి. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). జీవిత లక్ష్యం సాధించాలని నిర్ణయించుకున్న మీరు ఈ సంవత్సరం అది సాధిస్తారు. మొత్తం మీద సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ అనుకూలంగా ఉన్నాయి. లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి, అన్నివిధాలుగా మంచి జరిగే అవకాశం ఉంది. పెళ్ళికాని ఆడపిల్ల విషయంలో సంబంధాలు కుదరని పరిస్థితి, వృత్తిఉద్యోగాలలో స్థిరపడని మగపిల్లల పరిస్థితి, ఏ విషయం పట్టించుకోని మీ జీవితభాగస్వామి మనస్తత్వం మీకు ఎంతో ఇబ్బందికరంగా మారుతుంది. ఏదైనా మంచి మాట చెబితే కోపంతో

రగిలిపోయే పుత్ర సంతానాన్ని చూసి మీరు ఆశ్చర్యపోతారు. నేను కనిపెంచిన బిడ్డలేనా వీళ్ళు ? ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని ఎంతో మనోవేదనకు గురవుతారు. "అడ్డాలనాడు బిడ్డలు కాని గడ్డాల నాడు కాదు" అనే సామెత గుర్తుకు వస్తుంది. దేవుడిపైన భారం వేసి, స్నేహితుల, బంధువుల సహకారంతో అమ్మాయి పెళ్ళి కుదుర్చుతారు. సంవత్సర ద్వితీయార్థంలో మగపిల్లలకు కూడా ఉద్యోగం దొరకడం, పెళ్ళి సంబంధాలు రావడం జరుగుతుంది. మీరు నమ్ముకున్న దైవం మిమ్మల్ని మోసం చేయలేదని ఈ సంవత్సరం కచ్చితంగా నమ్ముతారు. నిరంతరం యంత్రంలాగా పనిచేస్తున్న మీరు విశ్రాంతిని, ఆరోగ్యాన్ని మరువకండి. ఏ విషయంలోనైనా మన ప్రయత్నాలు మనం చేస్తాం, ఈశ్వరేచ్ఛ జరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఏలిననాటి శని నడుస్తున్నది కావున ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.

ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489



2018-2019 లో ధనుస్సురాశి ఫలితములు

ఆదాయం - 5	వ్యయం - 5	రాజ - 7	అవ - 5

మూల 1, 2, 3, 4 పా॥లు, పూర్వాషాఢ 1, 2, 3, 4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదాల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, ధా, భా, డ, భే" అను అక్షరములను తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.

2018- 2019 సంవత్సర ఫలితములు

ధనుస్సురాశి : ధనుస్సు రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. లగ్నంలో శనిగ్రహ సంచారం, ఏకాదశంలో, వ్యయంలో గురుగ్రహ సంచారం, ద్వితీయంలో కేతుగ్రహ సంచారం, అష్టమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్రగ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ప్రతిపనికి అధికంగా శ్రమించవలసిన పరిస్థితి వస్తుంది. ఆర్థిక పరిస్థితి కూడా మధ్యస్థంగా ఉంటుంది. శుభకార్యాల నిమిత్తం, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రుణాలు చేయవలసిన పరిస్థితి గోచరిస్తుంది. కష్టం మీద శుభకార్యాలు చేయగలుగుతారు. ఆరోగ్యపరమైన విషయాలలో స్వల్ప జాగ్రత్తలు అవసరము. భూసంబంధమైన వ్యవహారాలు వివాదస్పదం అవుతాయి. కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దైవానుగ్రహం వలన కొన్ని విషయాలు సానుకూల పడతాయి. తల్లిదండ్రులతో, పెద్దలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉంటారు. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి చేయవలసిన ప్రయత్నాలు చేసినా అవి ఫలించవు. విద్యాసంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు సానుకూలంగా ఉన్నాయి. స్నేహితులు, సహోదరులు, ఆత్మీయుల తోడ్పాటు లభిస్తుంది. వదిలిపెట్టిన అవకాశాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి కోసం మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. సాధారణ ఫలితాలు మాత్రమే ఉంటాయి. స్త్రీలతో విభేదాల వల్ల కొన్ని ప్రయోజనాలు వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలు, విమర్శలు ఎదురవుతాయి. అనవసరమైన విషయాలను పట్టించుకోవడం మానేస్తారు. అవసరమైన విషయాల మీద దృష్టి సారిస్తారు. ఎక్కడైతే రూపాయి ప్రయోజనం ఉంటుందో దాని చుట్టే పరిభ్రమిస్తారు. డబ్బు చుట్టూ ప్రపంచం తిరుగుతుందని గ్రహిస్తారు. ఇందులోనే నేను కూడా భాగం కావాలని కోరుకుంటారు. అదేవిధంగా చేస్తారు. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి. విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. స్త్రీల కలహాల వలన ఇరుకులో పడే పరిస్థితుల నుంచి బయటపడతారు. నూతన వ్యాపారులకు, నూతన భాగస్వాములను కలుపుకునే ప్రయత్నాలకు కాలం కలిసివస్తుంది. మీ అంతరంగిక సిబ్బందిని మీరు నమ్మరు. ప్రతి విషయాన్నీ గోప్యంగా

ఉంచుతారు. క్రమశిక్షణకు, ఆరోగ్యరక్షణకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణతో కూడిన నిర్ణయాలు అమలుచేస్తారు. స్నేహితులు, సన్నిహితులు నడుపుతున్న వాహనాలలో ప్రయాణం చేయవద్దు. మీ శక్తికి మించిన పనిని చేస్తారు. మరొకరి సలహా తీసుకోవడం కానీ, కలుపుకోవడం కానీ చేయరు. దురలవాట్లకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుంది. మీ వ్యాపార వ్యవహారాలను, వ్యక్తిగత విషయాలను, ఉత్తరోత్తర మీ కార్యక్రమాలను నడిపే (ప్రత్యామ్నాయ) వ్యక్తులను చూసుకుంటారు. స్పష్టమైన విధానాన్ని ఎంచుకుంటారు. ఆదాయపుపన్ను విషయంలో ముందు జాగ్రత్తలు వహించండి. జలసంబంధమైన విషయాలు, అందుకు సంబంధించిన వ్యాపారవ్యవహారాలు బాగుంటాయి. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. డాక్టర్ వృత్తిలో ఉన్నవారికి, న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి కీర్తి, ధనం సూచిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒకచోట లాభాలు రాకపోయినా మరొకచోట లాభాలు వస్తాయి. ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. బంగారం, వెండి వంటి లోహాల వ్యాపారం చేసే వారికి సాధారణ ఫలితాలు సూచిస్తున్నాయి. నరదృష్టి ఎక్కువగా ఉంటుంది కాబట్టి నిత్యం నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించండి. నరదృష్టి మీపై ఉండదు. సహోదరసహోదరీ వర్గం మధ్య ఏర్పడ్డ విభేదాలు సమసిపోతాయి. కీర్తిశేషులైన వారి సంస్మరణార్థం వారి ఆత్మశాంతికై దానధర్మాలు చేస్తారు. మంచిపనులు చేస్తారు. మీరు గతంలో ప్రయత్నించి విఫలం చెందిన సాంకేతిక ఉద్యోగం కోసం తిరిగి ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. గతంలో మీ ప్రతిపాదనలను తిరస్కరించిన అధికారులను మీ అభ్యర్థనను పునఃపరిశీలించమని కోరుతారు. ఇందువల్ల కొంత ఉపయోగం ఉంటుంది. అడ్వకేట్‌కు అప్పగించిన పనులు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు అప్పగించిన పనులు నిర్లక్ష్యానికి గురికాకుండా, వాటి పనితీరుని, పురోగతిని పరిశీలిస్తారు. అవివాహితులైన వారు అనేక సంబంధాలు చూసి విసిగిపోతారు. ఒదిగి ఉంటే సంబంధాలు కుదురుతాయి. జ్యోతిష్యాన్ని, తత్సంబంధమైన శాస్త్రాలను నమ్ముతారు. వాటి ద్వారా ప్రయోజనం పొందగలుగుతారు. కుటుంబ పురోగతిలో కొన్ని ఒడిదుడుకులు ఏర్పడుతాయి. వాటిని పరిష్కరించడానికి ఎక్కువగా శ్రమిస్తారు. వైరివర్గం నైతికధర్మాలకు తిలోదకాలు ఇచ్చి మిమ్ములను అప్రతిష్టపాలు చేయడం ఒక్కటే మార్గంగా ప్రయత్నాలు చేస్తారు. అయితే ముందస్తుగా మీరు తీసుకున్న జాగ్రత్త వల్ల వాటి ప్రభావం ఉండదు. నూతన గృహం ఏర్పడుతుంది లేక అపార్ట్‌మెంట్ అయినా కొనుగోలు చేస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారికి, ప్రభుత్వఉద్యోగం కన్నా మంచి ఉద్యోగం అందివస్తుంది. శక్తిసామర్థ్యాలు ఉండి కూడా సరైన గుర్తింపు రాలేదన్న భావన మీ మనోవేదనకి కారణం అవుతుంది. లంచాలు పోసి గుర్తింపు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. లంచాలు పెట్టనిదే ఏ ఉద్యోగం రాదనీ నిర్ణయించుకుంటారు. గత అనుభవాలను నుండి నేర్చుకున్న పాఠాలు, విషయాలు మీకెంతగానో ఉపయోగపడతాయి. విశ్రాంతిని, సౌకర్యాలను పక్కనబెట్టి విశేషంగా కృషిచేస్తారు. పరిస్థితులు కూడా అలాగే ఉంటాయి. జ్యేష్ఠ సంతానం వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం అవరిస్తాయి.

ఉద్యోగంలో బదిలీలు ఉంటాయి. సహోద్యోగులతో విభేదాలు, వివాదాలు సంభవిస్తాయి. ఉన్నంతలో విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుంటారు. ముద్రణ, ప్రచురణ వ్యాపారాలు లాభిస్తాయి. లీజులు, లైసెన్సులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. మధ్యవర్తిత్వం చేయడం వల్ల లాభం పొందుతారు. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాల మీద దృష్టిని సారించి లాభాలు గడిస్తారు. భూమి కొనుగోలు, అమ్మకాలవల్ల లబ్ధి పొందుతారు. అందుకు సంబంధించిన అంశాలపట్ల గోప్యంగా ప్రవర్తిస్తారు. భాగస్వామ్య వ్యాపారాల్లో నమ్మకద్రోహం ఎదురుకావచ్చు, జాగ్రత్త వహించండి. ఆరోగ్యం సహకరించినా మధ్యమధ్యలో చిన్నచిన్న అవాంతరాలు ఉంటాయి. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. ఫిక్స్డ్ డిపాజిట్స్ మీద వచ్చిన ఆదాయాన్ని ఒక ముఖ్య కార్యం నిమిత్తం పొదుపు చేస్తారు. రిటైల్ మార్కెటింగ్ బాగుంటుంది. సినీపరిశ్రమ, టీవిపరిశ్రమలకు సంబంధించిన అంశాలు కలిసి వస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగస్వాముల మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుతాయి. అగ్రిమెంట్ల విషయంలో విభేదాలు ఏర్పడి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎంత జాగ్రత్త వహించినా నిర్మాణసంబంధమైన పనుల్లో లోపాలు ఏర్పడుతాయి. శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. సంతానం యొక్క ఆదరణ బాగుంటుంది. వాళ్ళ బాధ్యతలను వాళ్ళు సక్రమంగా నిర్వహిస్తారు. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మిగులుతుంది. సంతానం కళా, సాంస్కృతిక, క్రీడారంగాలలో రాణిస్తారు. మీపట్ల జరుగుతున్న అన్యాయాన్ని సహించరు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎదుర్కొంటారు. గతంలో మాదిరి మెతక వైఖరి అవలంభించరు. మౌనంగా ఉండి మీరు అనుకున్న కార్యక్రమాలను అమలు పరుస్తారు. విభేదాలను మనసులో దాచుకుని మీ ఇబ్బందులకు కారణమైన వ్యక్తులకు సరైన గుణపాఠం నేర్పుతారు. ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించడం, చెప్పదగిన సూచన. అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. కాలం కఠినంగా ఉన్నా నిర్భయంగా మీ కార్యక్రమాలను, ఫలితం ఆశించకుండా చేసుకుపోవడం చెప్పదగిన సూచన. జమాఖర్చుల వివరాలు, అందుకు సంబంధించిన పుస్తకాలు భద్రపరచండి. వంశపారంపర్య ఆస్తులు కొంతవరకు కలిసి వస్తాయి. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీంల వల్ల నష్టపోతారు. ప్రభుత్వపరంగా రావలసిన బిల్లులు ఆలస్యంగా చేతికి అందివస్తాయి. అయితే సరైన సమయంలో ఆ ధనం చేతికి రావడం వల్ల ఊరట చెందుతారు. పెద్దలు, వృద్ధులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి మసులుకుంటారు. అవసరాలు తీరాక పెద్దల్ని నిర్లక్ష్యం చేయలేదన్న మంచి పేరుని నిలుపుకుంటారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. అరిష్ట ఉద్వాసనకు అష్టమూలికా తైలంతో “నల్ల వత్తులతో” దీపారాధన చేయండి. నిత్యం సర్వదోష నివారణ చూర్ణముతో స్నానం చేయడం (తలస్నానం చేయరాదు) వలన సర్వదోషాలు తొలగిపోతాయి. అవివాహితులైన వారికి వివాహం జరగడానికి కొద్దిపాటి అవకాశాలు ఉన్నాయి. కొన్ని విషయాలలో రాజీపడనంత కాలం వివాహం కష్టమే. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, లోహపు, హెర్బల్స్ వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు న్యాయపరంగా

చేసే వారికి ఎలాంటి లాభాలు రావు. పండ్లు, పూలతోటలకు సంబంధించిన వ్యాపారాలు బాగుంటాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఈ రాశిలో జన్మించినవారికి ఏలిననాటి శని నడుస్తుంది కావున 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, 11 మంగళవారాల పాటు ఆంజనేయస్వామి వారికి వడమాల సమర్పించి, ప్రసాదం పంచిపెట్టాలి, ప్రతినిత్యం కాలభైరవాష్టకం పారాయణం చేయాలి. ఈ రాశివారు అఘోరపాశుపత హోమం చేయించడం చెప్పదగిన సూచన.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ ధనుస్సు రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. మీకు నచ్చిన వ్యక్తితో వివాహం జరుగుతుంది. చదువుకున్న విద్యకు, మీకున్న సామర్థ్యానికి విరుద్ధంగా ఇతర రంగాలలో ప్రవేశించాలని మీపై కొందరు ఒత్తిడి చేస్తారు. మీకు ప్రవేశంలేని రంగాలలో కాలు పెట్టకూడదని మీరు గట్టిగా నిర్ణయించుకుంటారు. మీరు అనుకున్న విధంగానే మీకు ఇష్టమైన రంగంలో ప్రవేశిస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మీ జీవితాశయం నెరవేర్చుకుంటారు. మీ పేరుమీద స్థిరాస్తుల విలువ చాలా పెరుగుతుంది. వ్యాపారవ్యవహారాలు, విద్యాసంస్థలు, ఫిజియోథెరపి సెంటర్లు, గృహనిర్మాణ సంబంధమైన వస్తువులు, సామాగ్రికి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందగలుగుతారు. అయినవాళ్ళతో, ఆత్మీయులతో విరోధాలు వస్తాయి. అవసరం తీరగానే అందరినీ వదిలేసి, మీ దారి మీరు చూసుకున్నారన్న అపఖ్యాతి, అపనిందలు వస్తాయి. సంతాన సంబంధమైన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వాళ్ళ చదువుకు కన్నా, వాళ్ళు నడుస్తున్న దారి మంచిదా ? కాదా ? అని ఎక్కువగా దృష్టి పెడతారు. కుటుంబంలో అనైక్యత, అనారోగ్యాలు ఇబ్బంది పెడతాయి. ఆదాయం బాగా ఉన్నప్పటికీ పొదుపు చేయటం కష్టమవుతుంది. వివాహాది శుభకార్యాలు కుదురుతాయి. మీ సహకారం వల్ల ఒక పునర్వివాహం జరుగుతుంది. ఎక్కడా తలవంచకుండా రాజీలేని జీవితాన్ని గడుపుతారు. అడ్మినిస్ట్రేషన్ పదవుల్లో ఉన్నవారికి, అధికారంలో ఉన్న వారికి ఇతరులకు సహాయం చేసే అవకాశం లభిస్తుంది. బంధుత్వాలతో సంబంధం లేకుండా నిష్కల్మషమైన అభిమానం ఎక్కడ ఉంటుందో అదే మిమ్మల్ని ఆకర్షిస్తుంది. మీ ఇంట్లోకానీ, వ్యాపారప్రదేశాలలోకానీ దైవికం అనే పొడితో ధూపం వేయటం వలన చీడ, పీడ బాధలు తొలగి ప్రశాంతత ఏర్పడుతుంది. విదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగానికి సంబంధించి అపాయింట్‌మెంట్ ఆర్డర్, అధికార పత్రాలు చేతికి వస్తాయి. ప్రతిరోజూ, ప్రతినిత్యం నాగసింధూరాన్ని ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్పదోష నివారణ చూర్ణముతో స్నానం చేయటం చాలా మంచిది. జీవితభాగస్వామితో చాలావరకు సర్దుకుపోతారు. ఇబ్బందులు, అవమానాలు ఎదురైనా మౌనంగా భరిస్తారు. మీ ఆత్మగౌరవాన్ని, మీ వ్యక్తిత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడడం వల్ల మనసుకు చాలా బాధ

కలుగుతుంది. ఇక కలిసి ఉండడం సాధ్యం కాదని నిర్ణయించుకుంటారు. చట్టపరంగా విడిపోవాలని నిశ్చయించుకుంటారు. (ఇది కొంతమంది విషయంలోనే జరుగుతుంది. అందరికి వర్తించదు.) సంతానప్రాప్తి కోసం 8 మంగళవారాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పాలాభిషేకం చేయించండి, మంచి ఫలితాలు కలుగుతాయి. మీ సంతానానికి కలలో కూడా ఊహించని విశ్వవిద్యాలయంలో సీటు లభిస్తుంది. సాంకేతికవిద్యలో రాణిస్తారు. ఐఐటి, ఎం.బి.బి.ఎస్ లలో ఫ్రీ సీటు లభిస్తుంది. కార్యాలయంలో అధికారుల వేధింపు ఎక్కువవుతుంది. ఇబ్బందులు నాగాస్త్రం వలే మీదకు వస్తాయి. "శ్రీకృష్ణుని దయతో అర్జునుడు బయటపడినట్లు" దైవానుగ్రహంతో మీరు బయటపడతారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి. పూర్వీకుల స్థిరాస్తుల విషయంలో కొత్త సంగతులు వెలుగు చూస్తాయి. అవి మీకు లాభిస్తాయి. క్రీడా, సాంస్కృతికరంగాలలో మంచి ఫలితాలు సాధిస్తారు. తల్లిదండ్రులు పెద్దలు సంతోషించే విధంగా వాళ్ళ మాటను గౌరవిస్తారు. జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగకూడదని గట్టి నిర్ణయం తీసుకుంటారు. విలువైన ఆభరణాలు, విలువైన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. పురుషులతో సమానమైన హక్కులకోసం పోరాడతారు. పురుషాధిక్యతను అంగీకరించరు. దేవాలయాలకు, సామాజిక సేవాకేంద్రాలకు విరాళాలు ఇస్తారు. అమ్మాయి పెళ్ళికి సంబంధించి ఓ మంచి సంబంధం దగ్గరి వరకు వచ్చి చేజారిపోతుంది. పోయిన వాటి గురించి కాకుండా రావలసిన వాటి గురించి ఆలోచిస్తారు. లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. మహాతీర్థం పొడితో సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుళ్ళకు, దేవతలకు అభిషేకం చేయండి, మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. సెల్ఫ్ డ్రైవింగ్ నేర్చుకోవాలనుకున్న మీ కోరిక నెరవేరుతుంది. ఇతర భాషల్లో పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు. జనరల్ నాలెడ్జ్ బుక్స్ చదువుకుంటారు. ప్రతిష్ఠాత్మకమైన జాతీయస్థాయి పోటీపరీక్షలలో నెగ్గి, అధికారం కలిగిన ఓ ఉద్యోగాన్ని సంపాదిస్తారు. నిత్యం సుగంధ సిద్ధ గంధాక్షితలతో అందరి దేవతలకు, అందరి దేవుళ్ళకి, మీ ఇష్టదైవానికి చక్కగా పూజ చేసుకోండి. అమ్మవారికి పూజల్లో పరిమళగంధాన్ని ఉపయోగించండి. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించడానికి కాలం అనుకూలంగా వుంది. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది. కొంతమందికి విదేశాలకు వెళ్ళే అవకాశం కూడా వస్తుంది. విదేశాలలో ఉన్నవారికి గ్రీన్‌కార్డ్ లభించే సూచనలు ఉన్నాయి. పోలీస్ ఆఫీసర్‌గా రాణించాలనుకునే వారి ఆశ నెరవేరుతుంది. స్వగృహ నిర్మాణ అనే కల నెరవేరుతుంది. వ్యాపార వ్యవహారాల్లో ఉన్నవారికి బాగా కలిసి వస్తుంది. ఒకప్పుడు ఎంతో కష్టపడ్డ జీవితం ఈ రోజు చిగురించిన చెట్టులాగా కళకళలాడుతుంది. మీ వైభోగాన్ని చూసి మనస్ఫూర్తిగా సంతోషించే ఒక జీవి శాశ్వతంగా దూరం కావడం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. నిర్వేదం, నిరుత్సాహం ఆవరిస్తుంది. పరమేశ్వర సంకల్పానికి ఎదురీదలేమని మరోసారి గ్రహిస్తారు. ఈ జన్మలో చేసిన పూజలూ, పురస్కారాలు, వ్రతాలు, నోములు, దానాలు, ధర్మాలు ఏమై పోయాయి అనే సందేహం మిమ్మల్ని వెంటాడుతుంది. దీనికి ఎవరి దగ్గరా సరియైన సమాధానం లభించదు. వ్యాపారపరంగా అనేక రకాల అవకాశాలు కలిసివస్తాయి. నూతన బ్రాంచీలు ఏర్పాటుచేస్తారు. అందరినీ మీ కనుసన్నలలో ఉంచుకో గలుగుతారు. పైకి ఎంతో గంభీరంగా కనబడుదుతున్నా, మీ మనసులో ఉన్న బాధ బలహీనత ఎవరికీ కనబడదు. దొంగస్వామీజీలను, దొంగగరువులను నమ్మి మోసపోతారు. లా

చదువుకోవాలనుకున్న మీ కోరిక నెరవేరుతుంది. మొత్తం మీద సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. ఈ ధనుస్సు రాశిలో జన్మించిన వారికి ఏలిననాటి శని నడుస్తుంది. అందువల్ల 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించాలి, అఘోరపాశుపత హోమం చేయించాలి. జన్మరాశిలో సంచరిస్తున్న శని, ద్వితీయంలో సంచరిస్తున్న కేతువు, ఏకాదశంలో సంచరిస్తున్న గురువు, అష్టమ స్థానంలో నడుస్తున్న రాహువు, మధ్యమధ్యలో మారుతున్న గ్రహగతులు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.

ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489

తెల్లజిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టువ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు మనస్పర్థలు పోతాయి. పోటీపరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

లక్ష్మీతామర వత్తులు


ప్రధానంగా ధనాకర్షణ, అదృష్టప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వపరమైన పనులు అనుకూలించడానికి, నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి, ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.



2018-2019 లో మకరరాశి ఫలితములు

ఆదాయం - 8	వ్యయం - 14	రాజ - 4	అవ - 5

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదముల యందు పుట్టినవారు "జో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.

2018- 2019 సంవత్సర ఫలితములు

మకరరాశి : ఈ మకరరాశివారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. వ్యయంలో శనిగ్రహ సంచారం, దశమ, ఏకాదశంలో గురుగ్రహ సంచారం, సప్తమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ప్రతిపనికి ఎంతో కష్టపడితే గానీ ఫలితం లభించదు. జ్యేష్ఠ సంతానం వల్ల చికాకులు ఏర్పడతాయి. ఆర్థికపరిస్థితి సర్దుబాటుతోనే నడుస్తుంది. మీరు అనుకున్న కార్యక్రమాలకు మీరు అనుకున్న బడ్జెట్ దాటిపోతుంది. కుటుంబపరంగా ఆర్థికభారం అధికం అవుతుంది. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుంది. విద్య, పోటీపరీక్షలు, విదేశీయానం, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నం చేసే వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. సంతాన పురోగతి కోసం గట్టిగా ప్రయత్నిస్తారు. వాళ్ళను మంచి మార్గంలో పెట్టడానికి సన్నిహితుల సహాయసహకారాలు తీసుకుంటారు. పిల్లలు అనుకున్న పురోగతి సాధిస్తారు. మీ సంతానంలో ఒకరు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు, మంచి ఉద్యోగం సాధిస్తారు. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అధికం అవుతుంది. జోక్యానికి అడ్డుకట్ట వేస్తే విభేదాలు, తగాదాలు, ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. అందుకే నూటికి 90% మీరే సర్దుకుపోతారు. బలవంతులు, సమర్థులు అని నమ్మి కొంతమందితో కలిసి మీరు చేసే వ్యాపార వ్యవహారాలలో చేదు అనుభవాలు ఎదురవుతాయి. సంస్థ పూర్తిగా దివాళా తీయకముందే తెలివిగా తప్పుకుంటారు. మీరు ఊహించనటువంటి వ్యాపారంలోనే లాభాలు వస్తాయి. ఎంతోకాలంగా అనుకుంటున్న గృహనిర్మాణం ఈ సంవత్సరం ముడిపడుతుంది. ముఖ్యమైన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రజాసంబంధాలు పెంచుకుంటారు. బరువైన బాధ్యతలను దించుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మనోవాంఛ నెరవేరుతుంది. అవివాహితులైనవారికి ఈ సంవత్సరం వివాహకాలం. కొన్ని సంబంధాలు దగ్గర వరకు వచ్చి ఆగిపోయినా చివరకు మంచి సంబంధమే కుదురుతుంది. శుభకార్యాలకు మీరు ఊహించిన

కష్టాలు పడకుండా ఎవరూ ఉత్తములు కాలేరు.

దానికంటే రెట్టింపు ఖర్చు అవుతుంది. చేబదుళ్ళు, ఋణాలు తప్పనిసరి అవుతాయి. నూతన వ్యాపారం నెలకొల్పడానికి బ్యాంక్ ద్వారా భారీ రుణం కోసం ప్రయత్నిస్తారు, రుణాలు మంజూరు అవుతాయి. భాగస్వామ్య వ్యాపారంలో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మకద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. ఇతరుల పేరుమీద చేసే వ్యాపారాలు మీరు చేసే బినామి వ్యాపారాలు లాభిస్తాయి. వ్యాపారసంస్థలను విస్తరింపజేయటమే ధ్యేయంగా దివారాత్రులు కష్టపడతారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో మీ షేర్లు తగ్గించుకుంటారు. కోళ్ళ ఫారాలు, పశువుల పెంపకం, ఫారిన్ కొలాబరేషన్ కంపెనీలతో లావాదేవీలు మొదలగునవి లాభిస్తాయి. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పని చేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ శక్తిసామర్థ్యాలు గుర్తించబడతాయి, ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే ఇదంతా మీ మనస్సుకి నచ్చని విషయం. ఈ పోటీ ప్రపంచంలో నిలద్రొక్కుకోవడానికి, కుటుంబాన్ని పోషించుకోవడానికి ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టిపునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాలని ఫణంగా పెట్టవలసి వస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. నిరుద్యోగులైనవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. లోహపు వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, హోటల్ వ్యాపారం, మద్యం, మాంసం, ఆహారధాన్యాలు, నూనెకు సంబంధించిన వ్యాపారాలు మొదలైనవి కలిసి వస్తాయి. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యాభర్తలు చట్టపరంగా విడిపోవడం జరుగుతుంది. కొంతమంది విషయంలో పెళ్ళి చేదు అనుభవంగా మారుతుంది. ద్వితీయ వివాహయత్నాలు ఫలిస్తాయి. చేజారిపోయిందనుకున్న ఒక ఆస్తి తిరిగి మీ చేతికి వస్తుంది. మీరు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తిస్తారు. ప్రేమానురాగాలతో మీ పట్ల ప్రవరిస్తారు. ఈ రకమైన సంఘటనలు మీ భావోద్వేగానికి, మానసిక ఉల్లాసానికి కారణం అవుతాయి. విహారయాత్రలు, తీర్థయాత్రలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఎక్కువగా ఆకర్షితులవుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం లాభిస్తుంది. సమాజంలో ఉన్నతస్థాయి కలిగి మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం కలిసి పనిచేస్తారు. వాళ్ళకు మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తికరంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమే అని కాలం మరోసారి రుజువు చేస్తుంది. ప్రతిరోజు "నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తగలకుండా ఉంటుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టేటప్పుడు జత చేయవలసిన కాగితాల విషయంలో జాగ్రత్త వహించాలి. విద్యార్థినీవిద్యార్థులు "మేధాదక్షిణామూర్తి" రూపు ధరించాలి. చట్టపరమైన చిక్కుల్లో ఉన్న మీ సన్నిహితులను కాపాడవలసిన బాధ్యత మీపై పడుతుంది. స్నేహితుల కోసం, సన్నిహితుల కోసం, బంధువుల కోసం మీ ధనాన్ని, పరపతిని ఉపయోగించవలసి వస్తుంది. స్థాయి తక్కువ మనుషులతోటి, కర్కోటకులతోటి వ్యవహారాన్ని నడిపించవలసి వస్తుంది. మీరు చెప్పిన జాగ్రత్తలు మొత్తం తుంగలో త్రొక్కినందుకు తగిన ఫలితమే లభించిందని మీ వాళ్ళు బాధపడతారు. లంచాలు ఇవ్వడం మీకు ఇష్టం లేకపోయినా సమాజంలో అదొక భాగం అవుతుంది. మీ వేదనకు కారణం అవుతుంది. మీ క్రియేటివిటీతో రూపొందించిన సీరియల్స్, డాక్యుమెంట్స్ మంచి ఆదరణకు నోచుకుంటాయి. కార్యాలయాల్లో ఇతరుల అసమర్థత మీ

పాలిట వరం అవుతుంది. ముఖ్యమైన బాధ్యతలు, అధికారాలు మీ చేతికి అప్పగించబడతాయి. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఆయుర్వేద వైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగంలో అధిక శ్రమ, అబద్ధాలు చెప్పి పని తప్పించుకునే సిబ్బంది వలన ఇబ్బంది కలుగుతుంది. కొన్ని సందర్భాలలో విశ్రాంతికి సమయం ఉండదు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. సమయానికి ఆహారం, నిద్ర అవసరం అని గ్రహిస్తారు. కానీ ఆచరణలో పెట్టలేరు. అనుకున్న పురోగతి సాధిస్తారు, శుభకార్య చర్చలలో ఫలప్రదమైన ఫలితాలు వస్తాయి, అయితే మంచి అవకాశాలు వచ్చినా సంతృప్తిపడని ఇంట్లో వాళ్ళతో మీకు ఇబ్బందులు వస్తాయి. మీరు తెచ్చిన సంబంధాలు ఇంట్లో వాళ్ళకు నచ్చవు. సొంతవాళ్ళుగా భావించిన వ్యక్తులు మీ దగ్గర రహస్యాలను దాచటం మీ కోపానికి కారణం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో భూమి, వాహన సంబంధమైన విషయాలు కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. గతంలో ఆగిపోయిన ఒక అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. ఆశించిన వాటిపై అంతగా లాభాలు రావు. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. గతంలో మీపై వచ్చిన ఆరోపణల తాలూకు కోర్టుకేసులలో మీకు సానుకూలంగా తీర్పు వస్తాయి. దీనివల్ల మీకు రావలసిన ఒక పెద్ద ప్రయోజనం దక్కుతుంది. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభ సమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం అవరిస్తాయి. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమ చూపుతారు, ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతారు. దీనికి మీ బంధువుల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. వాళ్ళ ఈర్ష్యాద్వేషాలు స్పష్టంగా బయటపడతాయి. అయినవాళ్ళతో సంబంధాలు చేసుకోవాలన్న మీ నిర్ణయాన్ని మార్చుకుంటారు. విందువినోదాలకు కొంతకాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు, క్రమశిక్షణా యుతమైన పద్ధతులలో నడుచుకుంటారు. మీలో వచ్చిన మార్పుకు కుటుంబ సభ్యులలో ఆనందం వెల్లివిరుస్తుంది. వెన్నునొప్పి, కీళ్ళనొప్పులు ఇబ్బంది కలిగించవచ్చు. చిన్నచిన్న కలహాలు ఆత్మీయుల మధ్య విభేదాలు చికాకు కలిగిస్తాయి. మహత్తరమైన కార్యాలు సాధించడానికి మహోన్నతమైన వ్యక్తుల సహకారం అవసరం లేదని సామాన్యులతో కలిసి ఆ కార్యాలను సాధించవచ్చని నిరూపిస్తారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైనా వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. రాజకీయ ఎదుగుదల సంతృప్తికరంగా ఉంటుంది. కుల, మత, వర్గ, వైషమ్యాలు పరోక్షంగా లాభిస్తాయి. అభిమానించి నెత్తిన పెట్టుకున్న పెద్దలు నిష్కారణంగా దూరంగా ఉంచుతారు.

ఎందుకు దూరంగా ఉంచారో ? కారణాలు తెలియక మనోవేదనకు గురి అవుతారు. మీలో పట్టుదల, ప్రతీకారవాంఛ పెరుగుతుంది. ఎవరి సహకారం లేకుండానే పురోగతి సాధించాలని నిర్ణయించుకుంటారు. ఆత్మీయులతో చిన్న చిన్న వ్యక్తులతో కలిసి వ్యాపారకూటమిని ప్రారంభిస్తారు. మీ తెలివితేటలూ, కృషి వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుంది. అందరి కళ్ళూ మీ వైపే ఉన్నాయని గ్రహించండి. ఏ చిన్న పొరపాటు చేసినా పెద్ద స్థాయిలో పరిహారం చెల్లించు కోవాల్సి ఉంటుందని గ్రహించండి. ఉన్నతస్థానంలో ఉన్న స్త్రీల వల్ల లాభపడతారు. సహోదర సహోదరీ భావంతో కొందరు స్త్రీలు మీకు చేసిన మేలు వక్రించబడుతుంది. ప్రైవేటు కంపెనీలో పనిచేసేవారు తరుచూ ఉద్యోగం మారవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిపరంగా స్థిరత్వం ఉండదు. అయితే ఈ నేపథ్యంలో కొన్ని మంచి అవకాశాలు కలిసివస్తాయి. తల్లిదండ్రులు, పెద్దల పట్ల ఎంత విధేయతగా ఉన్నా వాళ్ళు చెప్పిన పనులన్నీ చేసినా వాళ్ళ అభిమానాన్ని సంపూర్ణంగా పొందలేకపోతారు. ఇది మీ మానసిక అసంతృప్తికి కారణం అవుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యాపరంగాను, పోటీపరీక్షలలోను వాళ్ళ పురోగతి బాగుంటుంది. సంతాన పురోగతికి విశేషంగా ధనాన్ని ఖర్చు పెడతారు. దైవం మేలు చేస్తాడు. సంతాన విషయంలో మీ ఆశలు నెరవేరుతాయి. సంతానంలో ఒకరు అక్కరకు వస్తారు, మరొకరి సంపాదన మొదలవుతుంది. కుటుంబంలో బంధువుల అతి జోక్యానికి అడ్డుకట్టవేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉండటానికి అధికంగా శ్రమిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉన్నప్పటికీ లిఖితపూర్వక ఒప్పందాలకు నోచుకోవు. పూర్తి అయ్యాయి అనుకున్న పనుల విషయంలో మళ్ళీ చర్చలు, వివాదాలు, వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. ఆత్మీయవర్గంతో ఘర్షణలు పడకూడదని ఎంతగానో ఓర్పు వహిస్తారు. అయినా మీ సహనానికి పరీక్షలు ఏర్పడతాయి. ఘర్షణలు అనివార్యం అవుతాయి. సహోదరవర్గంలో ఒకరు మీకు అండగా నిలుస్తారు. వ్యాపార సంబంధమైన లావాదేవీలలో మీ భాగస్వాముల తొందరపాటు వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. శక్తిసామర్థ్యాలు ఏమాత్రం లేని, పనికిమాలిన వ్యక్తులు రాజకీయ పరపతి వల్ల అర్హత లేని ప్రయోజనాలు పొంది మీపై పెత్తనం సాగిస్తారు. ఇది మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. ఆత్మీయులు లేక రక్తసంబంధీకులతో విరోధం పెరిగి తెగతెంపులు చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయి. పాదాలు, మోకాళ్ళ నొప్పులు మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు. శ్రమించినవాడికి, దొంగకు ఒకే విధమైన సన్మానం లభించడం మీరు సహించలేరు. మీకు లభించిన కీర్తిని, ప్రయోజనాన్ని త్యాగం చేస్తారు. అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలు అని భావిస్తారు. మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం మీ వల్ల కాని పని అని గ్రహిస్తారు. ఎదుటివాళ్ళ వ్యూహం, మనస్సు గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ పంతం నెగ్గించుకుంటారు. రాజకీయంగా మీ వల్ల నష్టపోయామని భావించిన వ్యక్తులు మిమ్మల్ని కొన్ని ఇబ్బందులకు గురిచేస్తారు. రాజకీయంగా మీ వల్ల లాభం పొందినవారు కొండంత అండగా నిలుస్తారు. ఉద్యోగంలో స్థానచలనం సంభవిస్తుంది. కొత్త ప్రదేశంలో అయినా మీ ఉనికిని, స్థానాన్ని కాపాడుకోగలుగుతారు. పెద్దవాళ్ళతో, సమాజంలో పరపతి కలిగినవాళ్ళతో సత్సంబంధాలు ఏర్పడతాయి. చాలా సందర్భాలలో నిర్మొహమాటమైన మాటలు, చేతలు మిమ్మల్ని రక్షిస్తాయి. రాజకీయ, సామాజిక సేవారంగాలకు సంబంధించిన పదవులు లభిస్తాయి.

ప్రతిష్టాత్మకమైన సదస్సులు, విందులు నిర్వహించి, సమావేశాలు నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. సహకరించని కుటుంబసభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. అమ్మకాలు, కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారాలు ముడిపడతాయి. అనూహ్యమైన మంచి ఫలితాలు వస్తాయి. మిమ్ములను ఇబ్బందిపాలు చేస్తూ శత్రువర్గానికి మీ ఆత్మీయవర్గమే వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఇందువల్ల కొందరితో శాశ్వత విరోధం తప్పదు. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకు పరుస్తాయి. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం చాలా బాగుంది. విదేశాలలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆశించిన లాభాలు, ఫలితాలు మీకు చేతికి అందుతున్న వేళ స్వార్థపరులు మీకు సన్నిహితంగా మెలుగుతారు, చాలా జాగ్రత్త వహించండి. భాగస్వాముల పనితీరుని ఒక కంట కనిపెడుతూనే ఉంటారు. వారిలో లోపం కనపడినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ వ్యవహరించరు. పరిస్థితులు బేరీజు వేసుకుని సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుని లాభపడతారు. ఎక్కువ జీతం ఇచ్చి నమ్మకమైన అనుచరులను నియమించుకుంటారు. బంగారం, వెండి, విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాయిదా పద్ధతిలో అవసరం లేకపోయినా కొన్ని వస్తువులు కొనుగోలు చేస్తారు. ఇతరులు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతాయి. ఇదే సమస్యగా మారుతుంది. డబ్బులు వసూలు చేసుకోలేరు, వారిపై చర్య తీసుకోలేరు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అగ్రిమెంట్స్ పూర్తవుతాయి. నూతన లైసెన్సులు లభిస్తాయి. పాల ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారులకు అనుకూలంగా ఉంది. ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు మధ్యస్థంగా ఉంది. ఇంటర్నెట్ సెంటర్, వైద్య పరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉంది. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని మీ పెద్దరికాన్ని కాపాడుకుంటారు. సహోదరసహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళ అవసరాలకు సహాయపడతారు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. అధిక శ్రమ చేస్తారు. మీరు ఊహించని పరిణామాలు ఏర్పడడం వల్ల ప్రత్యర్థుల వ్యూహం వల్ల అంతగా లాభాలు రావు, అయినప్పటికీ మరో రూపంలో ధనం వస్తుంది, ఆ లోటు పూడుస్తుంది. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. పోస్ట్ పెయిడ్ చెక్కులు వివాదస్పదం కాకుండా జాగ్రత్త వహించండి, ఫైనాన్స్ స్కీంలకు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. “స్వార్థం” అనే రెండు అక్షరాల విషపు మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహమంటే వ్యాపారమని, స్వార్థమని తేల్చి చెబుతుంది. ఈ రకమైన అనుభవాలు మీ మనస్సును బాధిస్తాయి. స్నేహం అంటే భయం కలుగుతుంది. సంవత్సర ప్రథమార్ధంలో కుటుంబ సంబంధిత విషయాలు అసంతృప్తికి దారితీస్తాయి. గతంలో చెడ్డవారికి చేసిన సహాయానికి గాను ప్రస్తుతం బాధపడవలసి వస్తుంది. ఎవరితో సంబంధం లేకుండా మీరు చేసే ఎగుమతి–దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఈ రాశివారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయుట చెప్పదగిన సూచన. అష్టమూలికా గుగ్గిలంతో ప్రతిరోజు ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశంలోను ధూపం వేయండి. నిత్యం సర్వదోష నివారణ చూర్ణముతో

సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు).


స్త్రీలకు ప్రత్యేకం :

ఈ మకరరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. వివాహాది శుభకార్యాలు ప్రారంభంలో విసుగు కలిగించినా మధ్యవర్తుల ప్రమేయంతో నిశ్చయం అవుతాయి. వివాహసంబంధమైన విషయాలలో మొండి పట్టుదల కాకుండా కొన్ని విషయాలలో అయినా సర్దుకుపోయే ధోరణి అవలంభించాలి. సంవత్సర ప్రారంభంలో ఆర్థికపరమైన విషయాలు మధ్యస్తంగా ఉన్నాయి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సంతాన విద్యావిషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సంతాన పురోగతి బాగున్నా మరింత పురోగతి అవసరం అవుతుంది. సమాజసేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాసేవ చేసే అవకాశం దక్కుతుంది. దాచుకున్న ధనం, వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల చిక్కులు ఏర్పడుతాయి. అంతరంగిక రాజకీయాలు ఇబ్బందికి గురిచేస్తాయి. మీ మనోధైర్యం, నిబ్బరం చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తుంది. అందరికి మంచి చేసి చిన్న కారణం వల్ల విరోధం అవుతారు. కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మిక విషయాల పట్లకూడా నైరాశ్యం, నిరాశ, కోపం కలుగుతాయి. వీటిని అదుపులో ఉంచండి, తప్పక దైవానుగ్రహం లభిస్తుంది. ప్రేమవివాహాలు పురిటిలోనే సంధికొడతాయి (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). అవివాహితులకు వివాహకాలం. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతాయి. ప్రేమవివాహాల పట్ల మీకున్న భ్రాంతి తొలగిపోతుంది (కొంత మందికి మాత్రమే). విదేశాలలో ఉన్న వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కుటుంబానికి సహాయపడతారు. మీ సంపాదనలో కొంతభాగం దుబారాగా ఖర్చు అవుతుంది. చిన్న విషయాలను అయిన వాళ్ళు అపార్థం చేసుకోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. కక్ష్య సాధింపు చర్యలు చేపట్టక అందరితో మంచి అనిపించుకుంటారు. వాస్తవాలను నమ్మించడానికి అధికంగా శ్రమించాల్సి వస్తుంది. కార్యాలయంలో క్రమశిక్షణ లోపించడం మీకు ఇబ్బందిగా మారుతుంది. ఉద్యోగాలు మారుతారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగము సంపాదిస్తారు. కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి గోచరిస్తుంది. సంతాన విద్యా విషయమై ఖర్చు అధికంగా సూచిస్తుంది. యోగా, మెడిటేషన్, ప్రకృతివైద్యాల వల్ల అనుకున్న ప్రయోజనాలు సిద్ధించవు. స్వగృహం అనే కల నెరవేరుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు, కొత్త ఋణాలు చేస్తారు. డాక్టర్‌లకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, మ్యారేజ్ బ్యూరోలు నడిపే వారికి కాలం అనుకూలంగా ఉంది. గైనకాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. చీటీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారం వల్ల నష్టపోతారు. స్త్రీల వల్ల కొన్ని సందర్భాలలో నిందలు, ఆరోపణలు రావచ్చు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసంతో, మనోధైర్యంతో చాలా విషయాలు పరిష్కరించుకోగలుగుతారు. దైవానుగ్రహంవల్ల కొన్ని కార్యక్రమాలు వాటికి అవే పూర్తి అవుతాయి. ప్రతి రోజూ ఆరావళి కుంకుమతో, లక్ష్మీ చందనంతో మహాలక్ష్మీ దేవికి పూజ చేయండి. మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి.

అష్టమూలికా గుగ్గిలంతో ఇంట్లో ధూపం వేయండి. అన్నివిధాలా బాగుంటుంది. సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణాన్ని కలిపి స్నానం చేయండి ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. ఐఐటి సీటు, మెడిసిన్ సీటు లభిస్తుంది. పోటీపరీక్షలలో కష్టపడి చదవకపోయినా అనుకూలమైన ఫలితాలు వస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండండి. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీమీద ప్రేమ లేకపోయినా మీ పేరు కలిసి వస్తుందని అన్ని విషయాల్లో మీ పేరుకు ప్రాధాన్యత ఇస్తారు. జీవితంలోకి ఆహ్వానించి, జీవితాంతం కలిసి ఉండాలని మీరు తలంచిన ఓ వ్యక్తి నిజస్వరూపం తెలుసుకుని మానసిక వేదనకు గురవుతారు. ఎవరిని నమ్మాలో ? ఎవరిని నమ్మకూడదో ? ఈ ఒక్క ప్రశ్నకు సమాధానం తెలిస్తే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని భావిస్తారు. అందరినీ నమ్మాల్సిన పరిస్థితి, ఎవరినీ నమ్మలేని పరిస్థితి మిమ్ములను ఇబ్బంది పెడతాయి. ఈ భారం, ఈ బాధ్యత, ఈ ఐశ్వర్యం, ఈ సమస్యలు అవలీలగా ఎదుర్కొని మీకు అండగా ఉండాల్సిన ఒక జీవి శాశ్వతంగా దూరమై తీవ్రమైన మనోవేదనకు కారణమవుతుంది. జ్ఞాపకశక్తి కూడా మనిషికి ఒక శాపమే అని భావిస్తారు. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు చిక్కుల్లో పడతారు. వాళ్ళ సమస్యల పరిష్కారానికి మీరు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దైవానుగ్రహం వల్ల ఈ సమస్య తీరిపోతుంది. ఏది ఏమైనా జానెడు పొట్ట నింపుకోవడానికి ఇన్ని దేశాలు తిరగడం అవసరమా? ఎందుకు వీళ్ళు ఇలా చేస్తున్నారు ? వాస్తవాలను ఎందుకని గ్రహించడం లేదు ? అని పదే పదే బాధపడతారు. మీ బాధను వాళ్ళకు వ్యక్తం చేస్తారు. డాలర్స్ మోజులో ఉన్నవాళ్ళు మీ మాటలు పట్టించుకోరు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఏలిననాటి శని నడుస్తున్న కారణం చేత ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

ఓం నమోనారాయణ వత్తులు

సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి ఆకాశం నుండి జాలువారిని వర్షపు చినుకులు సముద్రంలోనే కలుస్తాయి. ఏ దేవునికి నమస్కరించినా అది శ్రీమన్నారాయణకే చెందుతుంది. ఓం నమోనారాయణ అని ఒక్కసారైన జపించి స్వామికి నమస్కరించి ఓం నమోనారాయణ వత్తులతో దీపారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. విద్య, ఆరోగ్యం, వివాహం, సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. ఈ విషయాన్ని అనేక శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా చెప్పాయి. ఈ వత్తులతో దీపారాధన చేసి వైష్ణవదేవతా అనుగ్రహం పొందండి. వైష్ణవ దేవతలకు ఈ వత్తులతో దీపారాధన చేయటం చాలా మంచిది.



2018-2019 లో కుంభరాశి ఫలితములు

ఆదాయం - 8	వ్యయం - 14	రాజ - 7	అవ - 5

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.

2018- 2019 సంవత్సర ఫలితములు

కుంభరాశి : ఈ రాశివారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. ఏకాదశంలో శనిగ్రహ సంచారం, భాగ్య, దశమ స్థానాలలో గురుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. శని ఏకాదశంలో ఉన్న కారణం చేత ఆరు (6) సంవత్సరాల పాటు మీకు అఖండంగా కలిసివస్తుంది, అఘోరపాశుపత హోమం చేయించండి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థికంగా కూడా బాగుంటుంది. తలపెట్టిన శుభకార్యాలు విజయవంతంగా పూర్తవుతాయి. ఉన్నత ఉద్యోగం లభిస్తుంది. స్థిరచరాస్తులు వృద్ధి చెందుతాయి. సంతానపరంగా చిక్కులు ఏర్పడినా వాటిని అధిరోహించగలుగుతారు. సంతానానికి సంబంధించిన విద్యా విషయాలలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఇందుకు సంబంధించి రుణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అడిగి అడగక్కుండానే అప్పులు లభిస్తాయి. చెప్పుడు మాటలు నమ్మవద్దు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా నిజాలు నిర్ధారించుకోండి, మీకు మేలు జరుగుతుంది. అపార్థాలు, అపోహలకు దూరంగా వాస్తవాలు గ్రహించడానికి ప్రయత్నించండి, మీకు మేలు జరుగుతుంది. ఇసుక నుండి తైలం తీయవచ్చు, ఇష్టంలేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్లకాని పని అని గ్రహిస్తారు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొంతకాలం రక్తసంబంధీకులతో విభేదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యపరమైన సమస్యలు రావచ్చు. మనోనిగ్రహంతో కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని ఓ గాడిలో పెడతారు. సంవత్సర ద్వితీయార్థంలో వెన్ను నొప్పి బాధిస్తుంది. వివాదాలకు, తగాదాలకు దూరంగా ఉండాలని మీరు భావించినా కాలం అందుకు సహకరించదు. మీ మీద వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా త్రిప్పికొడతారు. విదేశీయానసంబంధమైన విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, వ్యాపారాలు, గ్రీన్ కార్డు మొదలైనవి లభిస్తాయి. సానుకూల ఫలితాలు వస్తాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో మంచి పేరు వస్తుంది. మీ మీద ఆధారపడ్డ అనేకమందికి న్యాయం చేస్తారు, ఆదుకుంటారు. మీ పరపతి వల్ల మీ వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్పులు, ప్రభుత్వపరమైన

స్కీమ్‌ల ద్వారా లబ్ధి చేకూరుతుంది. అయినవాళ్ళ విషయంలో అతిజోక్యం చేసుకుంటారు. అందుకు తగిన మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. ఆర్ట్ గ్యాలరీలు, బ్యూటీపార్లర్‌లు, అలంకార సంబంధిత వ్యాపారాలు లాభిస్తాయి. పంతాలకు, పట్టింపులకు పోకుండా చర్చలతో చాలా సమస్యలు పరిష్కరించుకుంటారు. సంవత్సర ద్వితీయార్ధంలో ప్రభుత్వపరంగా చిక్కులు రావచ్చు. పన్నులు వసూలు చేసే అధికారులు వ్యక్తిగత ద్వేషం పెంచుకుంటారు. అయితే మీ పోరాటపటిమ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, బిల్స్ సానుకూల పరుచుకోగలుగుతారు. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరీకి గురి అయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సమాజంలో ఉన్నతస్థానాలలో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. సమాజంలో స్త్రీల వల్ల కొన్ని ఉపయోగాలు ఏర్పడతాయి. చాలామంది మీ పట్ల నమ్మిక కలిగి వాళ్ళ సమస్యలు చెప్పుకుంటారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించి స్త్రీల దగ్గర ఒక నమ్మికను ఏర్పరచుకో గలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో రెండు నెలలు వృత్తిఉద్యోగాలపరంగా సంతృప్తి ఉండదు. సాంకేతికపరమైన విద్యారంగంలో రాణిస్తారు. అత్యున్నత సాంకేతికవిద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి. సంతానపరమైన విషయాలు సజావుగా ఉన్నప్పటికీ కుమార్తె లేక కుమారుడి విషయంలో సమస్యలు ఏర్పడతాయి. వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగానే ఉంటాయి. భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో చిక్కులు వస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆత్మీయులతో విరోధాలు, నమ్మకద్రోహం చేసే మిత్రవర్గం, నిర్ణయాలు చెప్పలేని అధికారులు న్యాయం, ధర్మం మీదాకా వచ్చేటప్పటికి కుంటుపడటం, కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలలో వచ్చే లాభాలు మీకు పూర్తిగా అందకపోవడం, మీ శిష్యులు, అనుచరులు మంచి అవకాశాలు దక్కించుకుని స్థిరపడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటాయి. ప్రింటింగ్, వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ లాభిస్తాయి. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కాలక్రమంలో ఏర్పడుతున్న మార్పులు మీ ఆలోచనా విధానంపైన ప్రభావం చూపుతాయి. అబద్ధాలు చెప్పి ఎదుటివారిని నమ్మించిన వ్యక్తులు వ్యర్థులు అని కాలం నిర్ణయిస్తుంది. ఎక్కడ చెప్పవలసిన మాటలను అక్కడ చెప్పి లౌక్యంగా విధులు నిర్వహించుకోవడమే సమాజం ప్రవృత్తిగా భావిస్తారు. ఈ విధంగా ప్రవర్తించకపోతే పాము పడగనీడలోనైనా సురక్షితంగా ఉండవచ్చు కానీ, ఈ మోసపూరిత సమాజంలో బ్రతకలేమని గ్రహిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే లొంగి ఉండటం మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేయడం మీకు చేతకాదని తేల్చి చెప్పేస్తారు. ఆత్మగౌరవం లేని వ్యక్తుల సాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు, కృషిని నమ్ముకుంటారు. విదేశీయాన ప్రయత్నాలు సమయం కన్నా ముందే అనుకూలిస్తాయి. అయితే వాటిని సరైన సమయంలో ఉపయోగించుకోలేరు. విదేశాల నుండి

వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయం పట్ల సన్నిహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట వినడం బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం అష్టమూలికా తైలంతో 'రాహుకాల దీపం' వెలిగించండి. వృత్తిఉద్యోగాలకు సంబంధించి దొర్లిన ఒక పొరపాటును రహస్యంగా చక్కబెడతారు. మిత్రుల సహకారం, ప్రోత్సాహం వల్ల మీలో నిద్రాణమైన ప్రతిభాపాటవాలు వెలికి వస్తాయి. ఇది మీకు మానసికంగా ఎంతో ఉత్సాహం కలిగించే అంశము. ఎ.టి.ఎం. కార్డులు, క్రెడిట్ కార్డులు మొదలైన ముఖ్యమైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరము. టి.వి.రంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు కలిసివస్తాయి. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. ప్రభుత్వరంగంలో పనిచేసిన వారికి డిప్యుటేషన్ మీద మంచి స్థానం లభిస్తుంది. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణంగా తగాదాలు పెట్టుకుని నోరుజారి పరువు తీసుకొని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణం అవుతాయి. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నవని అందరికీ అర్థం అవుతుంది. గొప్ప కార్యక్రమాలను శ్రమించి ఒంటరిగా అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నతస్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు, మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. శత్రువర్గం బలహీనపడుతుంది. ప్రజాకర్షణ పెరుగుతుంది. రాజకీయమైన పదవులు లభించే అవకాశం ఉంది. నిర్మాణసంబంధమైన కార్యక్రమాలు, కాంట్రాక్టు వ్యవహారాలు మానసిక అసౌకర్యానికి కారణం అవుతుంది, అవి సక్రమంగా సాగవు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. సంతానం పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి వస్తుంది. విదేశాలలో ఉన్నతవిద్యను అభ్యసించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దొంగ స్వామీజీల వల్ల కుతంత్ర భావాలు కలిగిన భాగస్వాముల వల్ల మోసపోతారు. ఎవరిని నమ్మాలో, ఎవరితో నూతన కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవడం కష్టతరం అవుతుంది. నమ్మకం నల్లపూస అవుతుంది. కొంత అయోమయం, అస్పష్టత, అనుమానాలకు దారి తీస్తుంది. స్వల్పకాల పరిచితులే అపరిమిత సహాయం చేస్తారు. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారాలయందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలు ఉన్నాయి, జాగ్రత్త వహించండి. మీకు ఏమాత్రం సంబంధం లేని వివాదాలకు మీరే కారణం అని ప్రచారం జరుగుతుంది. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా, వ్యాపారాలపరంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలక సమయంలో ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. జీవితభాగస్వామి, ఆత్మీయులతో విభేదాలు కొద్దికాలం చిరాకు కలిగిస్తాయి. పెద్దల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. మోకాళ్ళు, పాదాలకు సంబంధించిన నొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యల వల్ల ఇబ్బంది పడే అవకాశం ఉంది. వృత్తిఉద్యోగాలపరంగా సంవత్సర ప్రథమార్థంలో

పురోగతి బాగుంటుంది. ద్వితీయార్ధంలో కూడా మంచి అభివృద్ధి కనబడుతుంది. మీరు ఎవరిపైన ఆశలు పెంచుకున్నారో వాళ్ళే మీకు కష్టాలు తెచ్చిపెడతారు. మీ మాటలు వినకుండా పొరపాటు నిర్ణయాలు చేస్తారు. మొండిగా వ్యవహరిస్తారు. కాలం కఠినమైనదని గ్రహిస్తారు. నూతన భాగస్వాముల కూటమిని ఏర్పరుస్తారు. వినూత్నమైన వ్యాపారం ప్రారంభిస్తారు, అనుకూలమైన ఫలితాన్ని సాధిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోండి. మధ్యవర్తిత్వం చేయకండి. గతంలో మీరు డాక్యుమెంట్లపై చేసిన సంతకాలు వివాదాస్పదం అవుతాయి. సాహసోపేతమైన నిర్ణయాలు, సాహసకృత్యాలు అన్నివేళలా సక్రమమైన ఫలితాలను ఇవ్వవు. ఈ విషయం గ్రహించి, సందర్భాన్ని బట్టి నిర్ణయాలు తీసుకోండి. సంవత్సర ద్వితీయార్ధంలో విలువైన ఒక భూమి కానీ లేక మీ అభిరుచికి తగిన ఒక గృహాన్ని కానీ ఏర్పరచుకోగలుగుతారు. కాలం కఠినమైనది, ధర్మం నిష్ఠూరమైనది, న్యాయం సమదృష్టి కలిగినటువంటిది. కాలగమనంలో భాగంగా ఈ మూడింటినీ మీరు ఎదుర్కొనవలసి వస్తుంది. నీతి, నిజాయితీలతో విధినిర్వహణ చేస్తున్న మీకు కొంతమంది అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు వస్తాయి, మీ ఉద్దేశ్యంలో అవినీతితో సమాజం మైలు పడినప్పటికీ నిజాయితీగా పనిచేస్తున్నటువంటి మీలాంటి వాళ్ళకు ప్రశంసలు వస్తాయని భావిస్తారు. అయితే ప్రశంసలు రాకపోగా అవినీతిపరుల నుండి అడ్డంకులు వస్తాయి. యథార్థమైన ఈ సత్యాన్ని గ్రహించడానికి ఎంతగానో బాధపడతారు. వాస్తవాలు మింగుడు పడవు. కొన్ని సమస్యలు దైవానికే వదిలివేయడం ఉత్తమం అని భావిస్తారు. మధ్యవర్తి సంతకాలు పెట్టవద్దు. స్పెక్యులేషన్‌కి దూరంగా ఉండండి. బంధువులలో ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి విధిలేని పరిస్థితులలో మీరు మధ్యవర్తిత్వం వహించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఒక శుభకార్యానికి మీరు పెద్దమనిషిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఇందువల్ల ప్రయోజనం లేకపోగా, మీపైన అనవసరపు నిందలు పడతాయి. స్త్రీ సంతానం పట్ల విశేషమైన శ్రద్ధ కనబరుస్తారు. వాళ్ళ ఉన్నతి కోసం పాటుపడుతున్నాను అనే భావనతో మీరు పడ్డ శ్రమను కూడా మర్చిపోతారు. సువర్ణాభరణాలు, విలువైన ఆస్తులు కొనుగోలు చేసే సమయంలో మోసానికి గురికాకుండా జాగ్రత్త వహించండి. అడుగడుగునా నమ్మకద్రోహులు ఎదురవుతారు. వీళ్ళు ఎక్కడ తారస పడతారో అని ఆలోచిస్తారు. వీళ్ళు స్నేహితులలోనూ, ఆత్మీయులలోనూ, బంధువులలోనూ ఉంటారు. దీని గురించి రెండవ ఆలోచన వద్దు జాగ్రత్త వహించండి. సంవత్సర ప్రారంభంలో ప్రారంభించిన వ్యాపారం బాగా విస్తరిస్తుంది, రొటేషన్‌లలో లాభాలు బాగుంటాయి. అధికారులకు శక్తికి మించిన లంచాలు ఇవ్వవలసిన పరిస్థితి మీకు ఇబ్బంది కలిగిస్తుంది. వ్యాపారంలో స్త్రీల భాగస్వామ్యం లాభిస్తుంది. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం. ఉద్యోగం నుండి రిటైర్డ్ అయినవారికి వేరే చోట మంచి ఉద్యోగం లభిస్తుంది, మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు వస్తాయి. మీలో ఉన్న క్రియేటివిటీ వల్ల ఎక్కువగా లబ్ధి పొందుతారు. మీకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం లభిస్తుంది. కాంట్రాక్ట్‌లు, సబ్‌కాంట్రాక్ట్‌లు, ప్రభుత్వ లీజులు అనుకూలిస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా మీరు చేసిన ఆర్థిక సహాయం కొందరి తప్పుల వల్ల బయటపడుతుంది. ఈ కారణం వల్ల గృహంలో అశాంతి ఏర్పడుతుంది. చేతగాని వాళ్ళకు, ఎందుకూ పనికిరాని వాళ్ళకి, సోమరిపోతులకు మీరు వివరణ ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్నేహితులతో కలిసి

చేసే చిన్నచిన్న వ్యాపారాలు చక్కగా కలిసివస్తాయి. స్నేహబంధాల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. విందువినోదాలు అధికం అవుతాయి. కొన్ని రాజకీయ పైరవీలకు మధ్యవర్తిత్వం వహించి మాటపడతారు. మీ స్వంత పలుకుబడితో ఆ కార్యక్రమాలను పూర్తి చేసి మంచి పేరు సంపాదించుకోగలుగుతారు. ముద్రణ, ప్రచురణ, వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, ఫ్యాన్సీ షాపులు సాధారణంగా ఉంటాయి. మిల్లు, పిండిమరలు, ధాన్యం, వ్యాపారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం బాగుంటాయి. వృత్తిఉద్యోగాలపరంగా మంచి పరిణామాలు ఎదురవుతాయి, మానసిక సంతోషం కలుగుతుంది. సినీ, కళాపరిశ్రమలో ఉన్నవారికి పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. ఒకచోట భూమి అమ్మి వేరేచోట భూమిని కొంటారు, ఇది మీకు లాభించే అంశంగా మారుతుంది. న్యాయబద్ధంగా మీకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను కోర్టు ద్వారానే సంపాదించుకోగలుగుతారు. కుటుంబసభ్యులకు బంగారు ఆభరణాలు కొని ఇవ్వాలనే మీ కోరిక నెరవేరుతుంది. తనఖాలో ఉన్న డాక్యుమెంట్స్ విడిపిస్తారు. సమాజంలో అఖండ ఖ్యాతి లభిస్తుంది. ఈ సంతోష సంబరాలను మీరు ఆస్వాదించలేరు. “నా ఉన్నతిని చూసి గర్వపడే నా ఆత్మీయుడు, సన్నిహితుడు నాకు శాశ్వతంగా దూరమైనప్పుడు ఈ విజయోత్సవాలు, విందులు, వినోదాలు దేనికి ? ఎవరు చూసి సంతోషించడానికి ? అనే వేదన మనసులో చెలరేగుతుంది. “నా స్థితిని చూసి కృత్రిమంగా ఆత్మీయతలు చూపే వారు నా హితులా ? కాదు అధికారం చుట్టూ తిరిగే ఈ భజనపరులు ఎన్నటికీ నా వారు కాదు. నావాడు పోయాడు, నాకు శాశ్వత దుఃఖాన్ని మిగిల్చాడు” ఇలాంటి ఆలోచనలు తీవ్రమైన మనోవేదనకు కారణం అవుతాయి. ముఖ్యులతో పరిచయాలు పెరుగుతాయి. సమాజంలో ఉన్నతవర్గాన్ని శాసించే స్థాయికి ఎదుగుతారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఎక్కడైతే ఆస్తుల విలువ తగ్గుతుందో, దానిని పట్టుకుని వేలాడకుండా వదిలివేస్తారు. నష్టాల ఖాతాలోకి నెట్టివేస్తారు. ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ అనుకూలంగా ఉన్నాయి.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ కుంభరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. శని ఏకాదశంలో సంచరిస్తున్న కారణం చేత ఆరు (6) సంవత్సరాల పాటు మంచి యోగం నడుస్తుంది. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. పేరుప్రఖ్యాతులు గొప్ప ఉద్యోగం లభిస్తాయి. స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో మంచి లాభాలు ఉంటాయి. అనారోగ్యం ఉన్నా పెద్దగా బాధించదు. సంతానం సంబంధమైన విషయంలో పురోగతి బాగుంటుంది. విదేశాలలో చదువుకునే అవకాశం, ఉద్యోగం చేసే అవకాశం లభిస్తాయి. ఐఐటి, మెడిసిన్ సీటు లభిస్తాయి. పీజి సీటు కూడా లభిస్తుంది. రాజకీయంగా చాలా బాగుంది. ప్రజలలో మంచి ప్రఖ్యాతిని ఏర్పరచుకోగలుగుతారు. మీ శత్రువర్గం మీద ఆధిక్యత లభిస్తుంది. నూతన వ్యాపారాలు, టెండర్లు, లీజులు, లైసెన్స్‌లు, కోర్టుతీర్పులు మొదలైనవి కలిసివస్తాయి. సంతానాన్ని క్రమశిక్షణలో పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు. వాళ్ళు ఎలాంటి దురలవాట్లకు లోనవకుండా మీ శక్తివంచన లేకుండా శ్రమిస్తారు. పాత రుణాలు తీర్చివేస్తారు. నూతన కంపెనీ ఏర్పాటు కోసం మీ దగ్గర డబ్బులు ఉన్నప్పటికీ బ్యాంక్ రుణాలు చేస్తారు. వ్యాపార విస్తరణ బాగుంటుంది.

విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. ఉద్యోగసంబంధమైన విషయాలూ, ప్రమోషన్లు కూడా అనుకూలంగా ఉన్నాయి. పైఅధికారుల అభిమానాన్ని పొందగలుగుతారు, కార్యాలయంలో, వ్యాపారప్రదేశంలో, గృహంలో మీదే అంతిమ నిర్ణయమవుతుంది. అవివాహితులైన స్త్రీలకి వివాహం కుదురుతుంది, మంచి సంబంధం వస్తుంది. దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. మీరు ఆస్తులు అమ్మిన తరువాత వాటి విలువ పడిపోతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒడిదుడుకులు ఉన్నా నష్టాలు రాకుండా అధిగమించగలుగుతారు. నిర్మాణసంబంధమైన విషయాల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తారు. లాభాలు తగ్గినా పర్వాలేదని భావిస్తారు. ఇందుకు విరుద్ధంగా మీ భాగస్వాముల నిర్ణయాలు మీకంతగా రుచించవు. సంస్థ గుడ్‌విల్‌ను పెంచుకుంటే శాశ్వతమైనటువంటి దీర్ఘకాలికమైనటువంటి ఫలితాలను పొందగలుగుతామని మీ అంచనా. క్వాలిటీతో పనిలేకుండా అయినంతవరకు డబ్బులు దండుకుందాము అని భావించే మీ భాగస్వాములను దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకుంటారు. ఎవరూ మీ మాటకు ఎదురు చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. మీ పలుకుబడి, గుడ్‌విల్ సమాజంలో మంచి వ్యక్తిగా నమ్మకాన్ని ఏర్పరుస్తుంది. ఆ నమ్మకమే అనేక విషయాల్లో మీ విజయానికి, లాభాలకు కారణమవుతుంది. ప్రతిరోజూ, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన, సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుడికి గానీ, దేవతకుగానీ చేసే పూజలో ఉపయోగించండి. లక్ష్మీ చందనంతో, ఆరావళి కుంకుమతో, సుమంగళి పసుపుతో అమ్మవారిని పూజించండి. మంచి ఫలితాలు లభించే అవకాశం ఉంది. సుగంధ సిద్ధ గంధాక్షితలతో పూజలు నిర్వహిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. ప్రేమవివాహాల పట్ల మీకున్న సదాభిప్రాయం పూర్తిగా పోతుంది. జీవితభాగస్వామి నిరంకుశ ధోరణి, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం, శాడిస్ట్‌లాగా ప్రవర్తించడం, బానిసలాగా చూడటం, మీకు ఏ మాత్రం విలువ ఇవ్వకపోవడం, డబ్బుల కోసం పీడించుకు తినడం, ఎన్ని చేసినా సంతృప్తి పడకపోవడం, మీ కాపురంలో ఇతరుల జోక్యం ఇవన్నీ మీ మానసిక వేదనకు కారణమవుతాయి. మానసిక వేదనకే కాదు కఠినమైన నిర్ణయాలకు కూడా కారణమవుతుంది. చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. మీరంటే ఏమిటో తెలుసుకునేలా చేస్తారు. శాశ్వతంగా విడిపోవడానికి నిర్ణయించుకుంటారు, **(ఇది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది,** అందరికీ కాదు.) ఇలాంటి కష్ట సమయం వచ్చినపుడు నన్ను ఆదరించి, అభిమానించి, ఓదార్చే మీ రక్తబంధువు, ఆత్మీయుడు శాశ్వతంగా తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోవడం మీ దుఃఖానికి కారణమవుతుంది. ఆప్యాయంగా పలకరించే ఆ గొంతు ఏది ? బాధలు తుడిచివేసే ఆ అమృత హస్తాలు ఏవి ? రక్తసంబంధిత ఆ ఆప్యాయతలు, నిష్కల్మషమైన ప్రేమ ఏమైపోయాయి ? నేను చేసిన మంచి పనులకు, దానధర్మాలకు, చేసిన పూజలకు భగవంతుడు ఇచ్చే ప్రతిఫలం ఇదా ? పూర్వజన్మకృతం ఇంత బలమైనదా ? ఈశ్వరేచ్ఛ ఇంత కఠినంగా ఉంటుందా ? అని పరిపరి విధాలుగా బాధపడతారు. మీ మనసులో బాధలు ఇతరులకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. మనం కన్నీళ్ళు పెడితే సమాజం మరింతగా వేధిస్తుందని మీ భావన. అన్ని విషయాల్లో విజయం సాధించి, శక్తిసామర్థ్యాలతో, ఐశ్వర్యంతో, అధికారంతో, పొలిటికల్ పవర్‌తో ఈ సమాజానికి సమాధానం చెప్పాలని నిశ్చయించుకుంటారు. అదే కోణంలో మీరు విజయం సాధిస్తారు. పొగిడినవాళ్ళని దూరంగా పెడతారు, విమర్శించినవాళ్ళని దగ్గరగా తీసుకుంటారు. అనంత కాలచక్రం ఎవ్వరి

కోసం ఆగదని గ్రహిస్తారు. కొంతమంది వివాహసంబంధమైన విషయాల్లో పెద్దవాళ్ళను ఎదిరించి, స్వంత నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఉద్యోగం, మీ సంపాదన చాలామందికి మీకంటే ఎక్కువ ఇష్టాన్ని కలిగిస్తాయి. వాళ్ళ చూపులు మీ హ్యాండ్ బ్యాగ్ మీదనే ఉన్నాయని గ్రహించండి. మీ తెలివితేటల్ని, ధైర్యాన్ని, శక్తిసామర్థ్యాలను చాలా దర్పంగా, హుందాగా ప్రదర్శించండి. అప్పుడే సమాజం మీకు లొంగుతుంది, వంగి నమస్కారాలు చేస్తుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మీ చేతుల మీదుగా శుభకార్యాలు చేస్తారు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు శనిగ్రహ అనుగ్రహానికి అఘోరపాశుపత హోమం చేయాలి.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.
ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489

అష్టమూలికా గుగ్గిలం

పూజా కార్యక్రమాలలోనూ, శుక్ర, శని, మంగళవారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయటం ఉత్తమము. ఇది దుష్టశక్తుల ఉద్వాసన, అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా తెలిపారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపారసంస్థలలోనూ, వాస్తుదోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో ఆవుపేడ మిశ్రితం కలుస్తుంది. ఇందువల్ల రేడియేషన్ నుండి రక్షణ లభిస్తుంది. ఇందులో విశిష్టత ఇది.


ఆరావళి కుంకుమ

ఆరావళీ కుంకుమ లక్ష్మీదేవి పూజకు ప్రత్యేకమైనది. ఆరావళి పర్వత శ్రేణులలో లభించే ప్రత్యేకమైన పూలతో ఈ కుంకుమ తయారు చేయబడుతుంది. కలువ పూలతో మహాలక్ష్మీ దేవికి చేసిన హోమ భస్మం కూడా ఇందులో కలుస్తుంది. లక్ష్మీదేవి పూజకు ఈ కుంకుమ శ్రేష్ఠమైనది.

పరిమళ గంధము

ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మీదేవి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింప చేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించ వచ్చు. అక్షింతలతో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము.

పూజా సామాగ్రి షాపుల వారు సంప్రదించగలరు.



2018-2019 లో మీనరాశి ఫలితములు

ఆదాయం - 5	వ్యయం - 5	రాజ - 3	అవ - 1

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు, రేవతి 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "ది, దు, శ్యం, ఝా, దా, దే, చా, చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.

2018- 2019 సంవత్సర ఫలితములు

మీనరాశి :- ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. దశమంలో శనిగ్రహ సంచారం, అష్టమ భాగ్యాలలో గురుగ్రహ సంచారం, ఏకాదశలో కేతుగ్రహ సంచారం, పంచమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, భూమి సంబంధమైన విషయాలు, గృహనిర్మాణ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి. ఈ రాశికి చెందిన భార్యాభర్తల మధ్య ఓర్పు, సహనం చాలా అవసరం, వివాదాలకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. పరస్పరం అర్థం చేసుకునే పరిస్థితి నెలకొల్పుకోవాలి. భార్యాభర్తల మధ్య సంబంధాలను తెగతెంపులు చేసేవారు ఉంటారు. అలాంటి వాళ్ళ పట్ల జాగ్రత్త వహించండి. ఉన్నతస్థానాలలో ఉన్నవాళ్ళు, స్నేహితులు, మీరు నమ్మినవాళ్ళు మీకు నమ్మకద్రోహం చేస్తారు. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో ! బేరీజు వేసుకోవడం కష్టతరం అవుతుంది. అత్యున్నత సాంకేతిక విద్యకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. (ఐ.ఐ.టి) విదేశాలలో ఉద్యోగయత్నాలు చేసేవారికి అనుకూలమైన కాలం. స్త్రీలతో ఏర్పడ్డ విభేదాలు చాలా విషయాలలో వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. విభేదాలు సమసిపోవడానికి మీరు చేసే యత్నాలు ఫలించవు. స్టేషనరీ, రవాణా సంబంధమైన, ఆహార సంబంధమైన, అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. అలాగే లాయర్లకు, పోలీసు అధికారులకు వృత్తిపరంగా మంచి పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. వ్యాపారంలో భాగస్వాములు మోసం చేస్తారు, నష్టాలు అంటగట్టకపోయినా లాభాలు మొత్తం తుడిచి వేస్తారు. సామాజిక పరిస్థితుల దృష్ట్యా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుంటారు. లోహపు వ్యాపారులకు, ఆహారధాన్యాల వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు కాలం కలిసి వచ్చే విధంగా ఉంది. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం బాగుంటుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఈ సంవత్సరము ఈ రాశివారు పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. అందుకు సంబంధించిన చిక్కులు, వేధింపులు కొంతకాలం బాధపెడతాయి.

గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. వివాహాది శుభకార్యాలకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు విసుగు పుట్టిస్తాయి. చిన్న చిన్న కారణాలతో సంబంధాలు తప్పిపోయినా దైవానుగ్రహం వల్ల మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా పెళ్ళి సంబంధం కుదురుతుంది. 10 రూపాయల ఖర్చు అయ్యే చోట 20 రూపాయలు ఖర్చు పెట్టి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సనాతన ధర్మసూత్రాల పట్ల ఆకర్షితులు అవుతారు, వాటిని ఆచరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా, క్రమశిక్షణాయుతమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని నిశ్చయించుకుంటారు. అత్యంత సన్నిహితులతో తప్ప విందువినోదాలు తగ్గిపోతాయి. మీలో వచ్చిన ఈ మార్పునకు కుటుంబసభ్యులు సంతోషిస్తారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. చార్టెడ్ అకౌంటెంట్స్ వారికి ఈ సంవత్సరము బాగుంది. అయితే క్లయింట్స్ నిబద్ధత గురించి ఒకటికి నాలుగుసార్లు ఆలోచన చేయండి. విద్యార్థినీవిద్యార్థులకు ప్రొఫెసర్స్ వల్ల అన్యాయం జరుగుతుంది. రివాల్యుయేషన్స్, రికౌంటింగ్ లాభిస్తాయి. వీసా, స్టాంపింగ్‌కు వెళ్ళే వారికి అనుకూలమైన కాలం. సమాజంలో పేరుప్రతిష్టలు కలిగిన రాజకీయనాయకులతో సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్ల కానీ, మతం వల్ల కానీ, వర్గం వల్ల కానీ, ప్రాంతీయతత్వ భావాల వల్ల కానీ మీరు లబ్ధి పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన అన్యాయాన్ని పూడ్చుకోగలుగుతారు. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. పూల మొక్కల పెంపకం పట్ల, తోటల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు కలిసివస్తాయి. నరదృష్టి అధికంగా ఉంటుంది. గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ "అష్టమూలికా గుగ్గిలంతో" ధూపం వేయటం చెప్పదగిన సూచన. గతంలో మీ జీవితభాగస్వామి పేరు మీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరేచోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి కొంత ఆందోళన ఎదురవుతుంది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో మానసికమైన ఒత్తిడి తరుచుగా విసుగు కలిగించవచ్చు. జాగ్రత్త వహించండి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థిక సంబంధిత అంశాలపైన, ఖరీదైన వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డాక్యుమెంట్స్ బిల్లులు, డైరీలు లిఖితపూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలు ఉన్నాయి, నిపుణులను సంప్రదించి కొనుగోలు చేయండి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ తేల్చమని కుటుంబసభ్యులు గొంతుమీద కూర్చుంటారు. అవివాహితులైనవారికి వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ఉద్యోగప్రాప్తి. ఈ రాశివారు సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయుట అన్నివిధాలా మంచిది. ఏ విషయంలోనూ మీ

అభిప్రాయాలు తెలియకుండా ఎదుటివాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పైఎత్తులు వేస్తారు, మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. ప్రతికూల గ్రహస్థితి కారణం చేత శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తారు. వీళ్ళలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. ఆశ్చర్యపోవడం మీ వంతు అవుతుంది. అయితే విమర్శలను పట్టించుకోకుండా నడుచుకుంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది. మీపై దుష్ప్రచారం చేసేవారికి రావాల్సిన రాజకీయపదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వాళ్ళందరికీ తెలిసివస్తుంది. నిష్కారణమైన ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదు అనుకొని మీ ప్రతాపం చూపిస్తారు. రాజకీయపరమైన జీవితం బాగుంటుంది. వ్యకిగత, కుటుంబ ప్రతిష్టలను పెంచుకోగలుగుతారు. స్థాయి తక్కువ మనుషులతో సంబంధబాంధవ్యాలు తెంచుకుంటారు. మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. సామాజిక సేవాకార్యక్రమాలలో, యూనియన్ కార్యక్రమాలలో మంచి పేరుప్రఖ్యాతులు వస్తాయి. కారణాలు ఏమైనా కొంతమంది సన్నిహితులు దూరం అవుతారు, మరి కొంతమంది సన్నిహితులు అవుతారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. వృత్తిఉద్యోగాల విషయంలో కఠినంగా ప్రవర్తిస్తారు. న్యాయబద్ధంగా మీరు వ్యవహరించే తీరు చాలామందికి నచ్చదు. కార్యాలయంలో రాజకీయాలు అధికం అవుతాయి. వర్గ సంబంధమైన రాజకీయాలు చోటు చేసుకుంటాయి. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. ఇతరులు సలహాలు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలతో పాటు పట్టువిడుపులు కూడా మంచికి దారితీస్తాయి. సంతానం విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం అవుతాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. విదేశాలలో ఉన్న మీ సన్నిహితులు పురోగతిలో ఉంటారు. అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటారు. ఆధునిక వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంటారు. మీ అభిరుచికి తగిన విధంగా ఒక గార్డెన్ హౌస్ ఏర్పాటు చేసుకుంటారు. మీ వ్యక్తిగత, వ్యాపార, ఆర్థికసంబంధ విషయాలు ఎంత గుట్టుగా ఉంటే అంత మంచిది. ఈ రాశిలో జన్మించినవారికి ప్రేమవివాహాలు చెప్పదగినవి కావు, తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టాలపాలు చేసుకోవద్దు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ప్రాధాన్యత లేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. వృత్తిఉద్యోగాలలో ఎదురవుతున్న రాజకీయాలను, రాజకీయ పలుకుబడితోనే అధిగమిస్తారు. కుటుంబ వ్యవహారాలలో కొంత అప్రశాంతత

ఏర్పడుతుంది. ఎవరినీ ఏమీ అనకుండా తలవంచుకుని వెళ్తే గొడవలు ఉండవు. ఇదేమిటనీ ప్రశ్నిస్తే గొడవలు, తగాదాలు చిన్నపిల్లలకు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబంలో సమీప బంధువుల జోక్యం ఈ అప్రశాంత వాతావరణానికి కారణం అవుతాయి. యుక్తిగా వ్యవహరించి వాళ్ళని కుటుంబ వ్యవహారాలకు దూరంగా ఉంచుతారు. పోటీపరీక్షలలో ఘనవిజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ఒకానొక సందర్భంలో మీ ఉద్యోగానికి సంబంధం లేని చదువుని ప్రారంభిస్తారు. కొన్ని అమ్మకాలకు సంబంధించిన విషయాలలో విశేషంగా లాభపడతారు, ఋణాలు తీరుస్తారు, తనఖాలు విడిపిస్తారు. విలువైన వస్తువులని, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. అనుకూలమైన ఫలితాలు మొత్తం మీకే దక్కవు. విషయ వ్యవహారాలలో ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులకు వాటాలు పంచవలసి వస్తుంది. ఇన్సురెన్స్ విషయంలో జాగ్రత్త వహించండి. అందుకు సంబంధించిన పత్రాలను కూడా భద్రంగా ఉంచండి. మేలు చేస్తారని మీరు భావించిన వ్యక్తులు ముఖం చాటేస్తారు, కీడు చేస్తారని మీరు భయపడిన వ్యక్తులు మేలు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. అనంతమైన వారి కోరికలను తీర్చడానికి మిక్కిలి శ్రమించాల్సి వస్తుంది. కొన్ని సందర్భాలలో సంతానం మీద ప్రేమకొద్దీ ఇలా ప్రవర్తిస్తున్నానో లేక వాళ్ళ బెదిరింపులకు భయపడి ఇలా ప్రవరిస్తున్నానా ? అనే మీమాంస ఏర్పడుతుంది. మోకాళ్ళకు సంబంధించిన నొప్పులు, కాళ్ళకి సంబంధించిన నొప్పులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అంశంగా గోచరిస్తుంది. వ్యాపారసంబంధమైన విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి, వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల లబ్ధి పొందుతారు. స్త్రీ సంతానానికి సంబంధించిన విషయాలు సంతోష పెడతాయి. వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల రూపంలో ధనాన్ని పొదుపు చేస్తారు. జీవితంలో ఇది మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగించాలని ఆశిస్తారు. ఇతరుల బలవంతం మీద ఫైనాన్షియల్ స్కీంలో చేరుతారు. అందువల్ల కొన్ని చేదు అనుభవాలు ఏర్పడతాయి. కుటుంబంలో ఐకమత్యం లోపించడం వల్ల రెండు నెలలు మానసిక ప్రశాంతత కరవు అవుతుంది. పూర్వీకుల ఆస్తిపాస్తులు న్యాయపరంగా మీకు చెందవలసిన ఆస్తి మూడు వంతులు మీ చేతికి అందుతాయి. మిగిలిన ఒక వంతు మొత్తం కాజేయాలని సంకల్పించిన వారు దక్కించుకుంటారు. ఆస్తికోసం, ధనం కోసం తల్లిదండ్రులతో కూడా విరోధం కల్పించే ప్రయత్నం చేస్తారు. మీకు లేని ఉద్దేశ్యాలను మీపై ఆపాదించి రక్తసంబంధీకులకు దూరం చేయాలని బంధువులలో ఒక కూటమి విశేషంగా ప్రయత్నాలు చేస్తుంది. అయితే సహోదర వర్గం మీకు అండగా నిలిచి దుష్పరిణామాలు సంభవించకుండా మీకు అండగా నిలబడతారు. లాటరీలు, జూదాలు, క్రికెట్ బెట్టింగ్‌లు పనికిరావు. మోసపూరిత డాక్యుమెంట్ల వల్ల, దొంగ స్వామీజీల వల్ల, నకిలీ వస్తువుల వల్ల నష్టపోయే అవకాశం ఉంది, మీరు నిర్ణయం తీసుకుని సంతకం చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి సంతకం చేయండి. "నిత్యం నాగసింధూరం" ధరించండి. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులకు విద్యాయోగం బాగుంది. ఫర్నిచర్ వ్యాపారం, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారం, బేకరీలు, హాస్టల్ మొదలైనవి అనుకూలంగా ఉంటాయి. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంటుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

వారు మెరిట్ మార్కులు సాధిస్తారు. ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పైఅధికారుల మెప్పు పొందుతారు. సన్నిహితుల పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. వ్యాపారం సక్రమంగా సాగడానికి అవసరమైన బలం, బలగం, రాజకీయ పలుకుబడి ఉపయోగపడతాయి. లైసెన్సులు, లీజులు పొడిగించ బడతాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థలు, అనాథాశ్రమాలు సానుకూలంగా ఉంటాయి, మంచి పేరు వస్తుంది. కొద్దిపాటి పెట్టుబడితో వ్యాపారంలో ఎక్కువ లాభాలు సాధిస్తారు. ధనాన్ని ఆచితూచి ఖర్చుపెడతారు. నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం చేస్తారు. మీరు చేసిన పోరాటం వల్ల కొంతమంది వృద్ధులకు, వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఉద్యోగంలో స్థానచలనం తప్పకపోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకో గలుగుతారు. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో చాలా నేర్పుగా వ్యవహరిస్తారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూస్తారు, విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. నూతన గృహం, వాహన యోగ్యత గోచరిస్తుంది. వ్యక్తిగత జాతకం ప్రధానమైనది. వాస్తు విషయాలు అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని గ్రహించండి. భార్యవైపు బంధువులతో విభేదం ఏర్పడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఇంట్లో మరియు వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయటం, నిత్యం కాలభైరవాష్టకం పఠించడం చెప్పదగిన సూచన.

స్త్రీలకు ప్రత్యేకం :

ఈ మీనరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. రాబోయే ఆరు (6) సంవత్సరాల వరకు కూడా గ్రహగతులు బాగున్నాయి. ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారం మీ అంచనాలను మించి ఎదుగుతుంది. లాభాలు బాగుంటాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నం చేస్తున్న వారికి ఈ సంవత్సరం గ్రీన్‌కార్డు లభిస్తుంది. ఐఐటి, మెడిసిన్, సాంకేతికరంగం, సివిల్ సర్వీస్‌లు, గ్రూప్ సర్వీస్‌లు మొదలైనవి మీకు అనుకూలిస్తాయి. ప్రతి విషయంలోను బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్, జ్యోతిష్యం పట్ల ఆసక్తి పెరుగుతుంది. నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు వస్తాయి. ఉద్యోగం చేస్తారు. అయితే మానసిక సంతృప్తి ఉండదు. సంతానపరమైన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. అయితే వాళ్ళ అలవాట్ల గురించి, క్రమశిక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం. బంధువర్గం, కుటుంబ స్నేహితులు పిల్లలకు లేనిపోనివి నూరిపోయటం, మీకెంతో చికాకు కలిగిస్తుంది. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. ప్రతీకార చర్యలు చేయకుండా అందరిని కలుపుకొనిపోయి మీ వ్యక్తిత్వాన్ని మంచిగా నిరూపించుకుంటారు. ప్రజాస్వామ్య బద్ధంగా లభించిన పదవి సంతోషం కలిగించదు. పిల్లల చదువుకోసం అధికంగా ఖర్చు చేస్తారు. యోగా, మెడిటేషన్ ప్రకృతివైద్యాల వల్ల అనుకున్న ఫలితాలు రావు. దొంగస్వామీజీలు, దొంగబాబాలు, దొంగగురువులు ఇలాంటి వాళ్ళను నమ్మి మోసపోతారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. మరో గృహయోగం

ఏర్పడుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగం మారాలని నిర్ణయించుకుంటారు. మీ అభిప్రాయానికి విలువ లేని చోట పనిచేయడం అనవసరమని భావిస్తారు. మ్యారేజ్ బ్యూరోలు నడిపేవారికి కాలం అనుకూలంగా వుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. గైనిక్‌కి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బందిపెడతాయి. చిట్టీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారాల వల్ల నష్టపోతారు. కళా, సాహిత్యరంగాలలో మంచిగా రాణిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. విలువైన బహుమతులు లభిస్తాయి. అనుకూలమైన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. ప్రతిష్టాత్మకమైన చదువులు చదువుకోవడానికి ఎంపికవుతారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. స్వయం సంపాదన ప్రారంభమవుతుంది. కొన్ని సందర్భాలలో గతాన్ని మరిచి మాట్లాడడం వలన విమర్శలకు గురవుతారు. భార్యాభర్తల మధ్య స్నేహపూరిత వాతావరణం, అభిమాన ఆప్యాయతలతో కూడిన వాతావరణం ఉంటుంది (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). పుత్ర సంతానం కోసం ఎదురుచూస్తున్న వారికి పుత్రసంతానం కలుగుతుంది. ఆడపిల్ల కోసం ఎదురుచూసే వారికి ఆడపిల్లే పుడుతుంది. ఆర్థిక విషయాలు చాలా బాగున్నాయి. పెద్దల ఆశిస్సులే కాకుండా మంచి సలహాలు, సంప్రదింపులు, ఆర్థిక ప్రయోజనాలు మీ జీవితానికి ఉపయోగపడే విషయాలు అన్నీ లభిస్తాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు, సేవాకార్యక్రమాలకు విరాళాలు ఎక్కువగా ఇస్తారు. మిమ్మల్ని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తారు. వాళ్ళు ఎలాంటి చిక్కులో ఉన్నా మీ పలుకుబడిని విష్ణుచక్రంలాగా అడ్డువేస్తారు. ప్రతిరోజూ ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. లక్ష్మీచందనం, ఆరావళి కుంకుమతో అమ్మవారికి పూజలు చేయండి. సుమంగళి పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవతా విగ్రహానికి అభిషేకం చేయండి. ఇందువల్ల సంతానానికి మంచి జరుగుతుంది. ఈ సుమంగళి పసుపులో విశిష్టమైన తెల్లఈశ్వరీ వేరు పొడి కలుస్తుంది. నాగసింధూరాన్ని ధరించండి, సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణాన్ని కలిపి స్నానం చేయండి (తలస్నానం కాదు). ఇందువల్ల అనేక సర్పదోషాలు పోతాయి. ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో ఉన్నవారికి, అడ్మినిస్ట్రేషన్ పోస్టుల్లో ఉన్నవారికి, జ్యుడిషియల్ ఆఫీసర్లకు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. కుటుంబ విషయాలు అంతగా పట్టించుకోలేరు. ఈ పోటీ ప్రపంచంలో రాణించడానికి కుల, మత, వర్గ, ప్రాంతీయ రాగభావద్వేషాలకు అతీతంగా శక్తిసామర్థ్యాలను వృద్ధి చేసుకోవడమే ఏకైక మార్గమని గ్రహిస్తారు. మెరిట్ ఒక్కటే సర్వదా శ్రీరామరక్ష అని భావిస్తారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని ధరించాలి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అఘోరపాశుపత హోమం చేయాలి (శనిగ్రహ అనుగ్రహానికి). ఆత్మీయుల ముసుగులో ఉన్న వ్యక్తుల నిజస్వరూపం ఆలస్యంగా తెలుసుకుంటారు. మీపై వచ్చిన నిందారోపణలు నిజం కాదని నిరూపించుకోగలుగుతారు. ప్రముఖ వ్యక్తుల చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తారు. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది, వివాహం జరుగుతుంది. క్రీడారంగంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతివిషయానికి ఇతరులపై అధికంగా ఆధారపడటం మంచిది కాదని గ్రహిస్తారు. మీరు మంచిదారిలో వెళ్తుంటే స్నేహితులు పక్కదారి పట్టించే

ప్రయత్నాలు చేస్తారు. దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా బయటపడతారు. రహస్య సమాలోచనలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ఇతర భాషలో ప్రావీణ్యం కొరకు కష్టపడతారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆకర్షితులు అవుతారు. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి.

మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.
ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489

నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ ! స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములలోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమాన పూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భజపత్రి రతపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.

యజ్ఞభస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీ కృష్ణపరమాత్మ యాగాది క్రతువులు శుభ ఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. ఇటీవల కాలంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత గారు కోర్టు కేసుల నుండి బయటపడాలని తిరిగి ముఖ్యమంత్రి కావాలని క్రతువులు చేయించడం జరిగింది. అది ఫలించి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మహాపుణ్యక్షేత్రంలో 16 మహా క్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించిన శుభ ఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

శంభోమహాదేవ

రవిగ్రహ ఫలితాలు

రవిమహర్దశ నడుస్తున్నప్పుడు జాతకుడికి లేదా జాతకురాలికి ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ధైర్యం, కోపం, పౌరుషం, అహంభావం కూడా ఉంటాయి. వేణుగోపాల్ అనే వ్యక్తి నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో బి.ఎ. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అతనికి ముగ్గురు స్నేహితులు. రామచంద్ర, కోటేశ్వరరావు, హరిబాబు. వీళ్ళందరిలో వేణుగోపాల్ చాలా ధైర్యంగా ఉండేవాడు. ప్రతి విషయంలోనూ, ప్రతివాళ్ళతో పందాలు కాసేవాడు. అది క్రికెట్ కావచ్చు, రాజకీయాలు కావచ్చు మరేదైనా కావచ్చు. ఎన్నికల్లో క్లాస్ లీడర్‌గా ఎన్నికయ్యాడు. ప్రతివాళ్ళతో విరుద్ధమైన వక్రసంభాషణ, నాకు తెలియని విషయం ఏమీ లేదు అనే అహంభావం కలిగి ఉండేవాడు. అతని జాతకంలో రవిమహర్దశ నడుస్తుంది, లగ్నం సింహలగ్నం. పైగా రవి ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఓ రోజు మాటల్లో స్మశానాలలో దెయ్యాలుంటాయని చెప్పారు. దెయ్యాలు, భూతాలు ఏమీ ఉండవు, మీరంతా పిరికి సన్నాసులు అన్నాడు వేణుగోపాల్. సరే స్మశానంలోకి వెళ్లి రాత్రిపూట ఒక ఎముక తీసుకు రారా చూద్దాము అన్నాడు కోటేశ్వరరావు. సరేనన్నాడు వేణుగోపాల్. రామచంద్రరావు అనే స్నేహితుడు నువ్వు అమావాస్య నాడు 12 గంటలకు స్మశానంలోకి వెళ్ళి అక్కడ ఏదైనా ఎముక చిన్నదైనా, పెద్దదైనా నువ్వు తీసుకురావాలి. అలా తీసుకువస్తే నీకు నెలరోజుల పాటు టిఫిన్, సినిమాలు ఫ్రీ, ఆ డబ్బులన్నీ మేమే పెట్టుకుంటాము. నువ్వు తీసుకురాకపోతే మా ముగ్గురికి టిఫిన్, సినిమాలు నీ డబ్బులతో ఖర్చుపెట్టాలి. సరే అన్నాడు వేణుగోపాల్. అమావాస్య రానేవచ్చింది. వీళ్ళు ముగ్గురు స్మశానానికి దగ్గరగా సినిమాహాలు దగ్గర ఉన్నారు. వేణుగోపాల్ ఒక్కడే 11 గంటలకు బయలుదేరి స్మశానంవైపు వెళ్తున్నాడు. స్మశానంలో ప్రవేశించాడు. ఎముకల కోసం వెతుకుతున్నాడు, టార్చిలైట్ ఉపయోగించకూడదని షరతు. అందుచేత ఎముకల కోసం జాగ్రత్తగా గాలిస్తున్నాడు. కొంచెం దూరంగా ఆరిపోతున్న చితిమంట కనబడింది. ఆ రోజే ఎవరినో దహనం చేసినట్టున్నారు. అక్కడ ఏమైనా ఎముకలు దొరుకుతాయన్న ఉద్దేశ్యంతో ఆ చితిమంటల దగ్గరకు వెళ్ళాడు. ఆ చితిమంటల దగ్గర నాలుగైదు ఎముకలు పడి ఉన్నాయి. తెల్లగా ఉండడంతో దగ్గరగా చూసి ఇవి ఎముకలే అని నిర్ధారించుకున్నాడు. కుడిచేత్తో ఎముకని పట్టుకున్నాడు. వెంటనే ఒక ఆకారం వెనుక కాలు పట్టుకుని లాగింది. వామ్మో దెయ్యం అని కేకపెట్టి స్పృహతప్పి పడిపోయాడు వేణుగోపాల్. వీడు ఎంతకీ రాకపోవడంతో వీళ్ళు ముగ్గురు పరిచయమున్న ఎస్.ఐ. గారికి విషయమంతా చెప్పారు. చక్కగా చదువుకోకుండా మీకెందుకురా ఈ పనులు అని విసుక్కున్నాడు ఎస్.ఐ. రామక్రిష్ణ. వెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్‌ని పంపించి, ఆ స్మశానంలో చూసి రమ్మన్నాడు. కానిస్టేబుల్స్‌తో పాటు వేణుగోపాల్ మిత్రులు కూడా భయపడుతూ స్మశానంలోకి అడుగుపెట్టారు. ఓ సమాధి దగ్గర స్పృహతప్పి పడిపోయిన వేణుగోపాల్‌ని చూశారు. కానిస్టేబుల్స్ టార్చిలైట్ వేణుగోపాల్ మొహానికి వేసి చూసారు. స్పృహ తప్పాడని గ్రహించారు. హాస్పటల్‌కి తరలించారు. రెండు రోజుల తరువాత వేణుగోపాల్ మామూలు మనిషి అయ్యాడు. స్మశానంలో జరిగిందంతా చెప్పాడు. "దెయ్యం కాలు పట్టుకుని కొరికిందని చెప్పాడు". ఆ మాట విన్న డాక్టర్ గారు సరే ఎక్కడ కొరికిందో చూద్దామని

పరీక్షించాడు. ఆయన అనుభవం ఉన్న డాక్టర్. కాలు వెనుక వైపు ఉన్న గాట్లు పరిశీలించి కుక్క కరిచిందని చెప్పాడు. డాక్టర్ గారు కాటికాపరిని పిలిపించి ఎంక్వైరీ చేశారు. కాటికాపరి స్పష్టంగా చెప్పాడు ఈ అబ్బాయి చితిమంటల దగ్గరకి వెళ్తున్నప్పుడు నేను చూశాను, ఈ సమయంలో స్మశానికి ఎవరొచ్చారని నేను గమనిస్తున్నాను, ఇంతలో కుక్క రావడం, కాలు పట్టుకుని కరవడం, వెంటనే ఇతను కేకపెట్టి పడిపోవడం చూసానని చెప్పాడు. కుక్క కాటుకి ఇవ్వాల్సిన ఇంజక్షన్స్ ఇచ్చారు. బొడ్డు చుట్టు మొత్తం 32 ఇంజక్షన్స్ పూర్తయ్యాయి.

సాహసం సర్వవేళల శ్రేయస్కరం కాదు నాయన !

శంభోమహాదేవ

కేతు గ్రహము (ఛాయా గ్రహము) అర్ధప్రహార ఉపగ్రహం ప్రతికూలంగా ఉంటే వచ్చే ఫలితాలు

చాలా కాలం క్రితం మా గురువుగారి దగ్గరకు సూర్యనారాయణ మూర్తి – దమయంతి అనే దంపతులు వచ్చారు. దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. అబ్బాయి పేరు రామ్‌మోహన్‌రావు, అమ్మాయి పేరు లీలావతి. తండ్రి ద్వారా సంప్రాప్తమైన డబ్బులతో ఐదు ఎకరాల మామిడి తోటను కొనుక్కున్నాడు. పిల్లవాడు రామ్‌మోహన్ బి.ఎ. పాసై ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. అమ్మాయి 7వ తరగతి చదువుతుంది. అబ్బాయి పెళ్ళి గురించి, ఉద్యోగం గురించి అడుగుదామని మా గురువు గారి దగ్గరకు వచ్చారు. సూర్యనారాయణ మూర్తిగారు. గురువుగారు జాతకం వేయమన్నారు. జాతకం నేనే వేసి ఇచ్చాను. అప్పట్లో జాతకం వేయడానికి ఒక్క రూపాయి. పూర్తి జాతకం వ్రాయడానికి రెండు రూపాయలు దక్షిణగా ఇచ్చేవారు. మా గురువు గారు జాతకం పరిశీలించి ప్రస్తుతం నడుస్తున్న కేతు దశ బాగాలేదు, అర్ధప్రహార అనే ఉపగ్రహం వల్ల ఇబ్బందులు వస్తాయి, ప్రతిరోజూ ఇంట్లో రుద్రాభిషేకం చేయండి, పిల్లవాడికి ఆ తీర్థం ఇవ్వండి. ఓ నాలుగు నెలలు గడిచిన తరువాత పెళ్ళి గురించి ఆలోచిద్దామని చెప్పారు. ప్రశాంతంగా సాగిపోతున్న వాళ్ళ కుటుంబంలో సమస్యలు మొదలయ్యాయి. అర్ధరాత్రి 12 గంటలు కాగానే పూజగదిలో గంటలు వాయిస్తున్న శబ్దం వినబడింది. రెండు రోజులు పట్టించుకోలేదు. మూడవ రోజు గంటల శబ్దం పెరిగింది. ఏమిటా ఇది అని పూజగదిలోకి వెళ్తే అక్కడ ఎవరూ లేరు. మళ్ళీ మరుసటి రోజు షరామామూలే. అర్ధరాత్రి 12 గంటలకు గంటలు మోగాయి. ఇంట్లో అందరూ కలిసి ఓ నిర్ణయానికి వచ్చి, పూజగది ప్రక్కన వంట గదికి తలుపు వేసి, గడి బిగించి, తాళం వేశారు. అర్ధరాత్రి 12 గంటలు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. 12 గంటలు అయ్యింది. వేసిన తలుపులు బలంగా వచ్చి రామ్‌మోహన్ ముఖం మీద కొట్టింది. ఆ తలుపుల దెబ్బతో మొహం పగిలి కిందపడ్డాడు రామ్‌మోహన్. గంటలు గణగణమని మోగుతూనే ఉన్నాయి. రామ్‌మోహన్‌ను అందరూ కలిసి మంచంమీద పడుకోబెట్టి ముఖాన నీళ్ళు చల్లితే మెల్లగా లేచాడు. మరుసటి రోజు నుండి రామ్‌మోహన్ ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఎలాంటి అలవాట్లు లేనివాడు సిగరెట్లు కాలుస్తున్నాడు. తనలో తానే నవ్వుకుంటున్నాడు, మాట్లాడుకుంటున్నాడు. స్మశానంలో పడుకోవడం – అక్కడే స్నానం– అక్కడే తెచ్చుకున్నది తినేవాడు. అందరూ భయపడుతున్నారు, బాధపడుతున్నారు, ఏడుస్తున్నారు. డాక్టర్లు ఏ రోగం లేదని చెప్పారు. గంటలు మాత్రం ఆగలేదు. మోగుతూనే ఉన్నాయి.

రామ్‌మోహన్ అంతకుముందే ఎ.పి.పి.ఎస్.సి. ప్రిలిమినరీ పాస్ అయ్యాడు. ఫైనల్ ఎగ్జామినేషన్‌కు హాల్‌టికెట్ వచ్చింది. అప్పటికే ఊరంతా రామ్‌మోహన్‌కి పిచ్చిపట్టిందని తెలిసిపోయింది. అయితే రామ్‌మోహన్ ఫైనల్ ఎగ్జామినేషన్ వ్రాసి, మంచి మార్కులతో పాస్ అయ్యాడు. అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఇంతలో మా గురువుగారు సంచారం ముగించుకుని వచ్చారు. ఈలోపు సూర్యనారాయణమూర్తిగారు చాలామంది సిద్ధాంతులను, పండితులను, భూతవైద్యులను, మంత్ర శాస్త్రవేత్తలను కలిశారు. తరుణోపాయం లభించలేదు. రామ్‌మోహన్‌లో ఏ మార్పు లేదు. ఏ మంత్రాలూ పనిచేయలేదు. ఫైనల్స్ పాస్ అయిన రామ్‌మోహన్‌కు ఇంటర్వ్యూ కాల్‌లెటర్ వచ్చింది. బిచ్చగాడి మాదిరిగా ఇంటర్వ్యూకి వెళ్ళాడు. ఇంటర్వ్యూ చేస్తున్న ఆఫీసర్స్ ఇతడిని చూసి ఆశ్చర్యపోయారు. రామ్‌మోహన్ నువ్విక్కడికి రావడానికి ఎన్నిమెట్లు ఎక్కివచ్చావు ? అని అడిగారు. రామ్‌మోహన్ 36 మెట్లు అని చెప్పాడు. వాళ్ళు ఆశ్చర్యపోయారు. గంటకు పైగా ఇంటర్వ్యూ చేశారు, అనేక ప్రశ్నలు అడిగారు. అన్నింటికి ఇంగ్లీష్‌లో అద్భుతమైన సమాధానాలు ఇచ్చాడు. సూర్యనారాయణమూర్తిగారు మా గురువుగారి దగ్గరకు వచ్చి జరిగిన కథంతా వివరంగా చెప్పారు. మా గురువుగారు అంతా విన్నారు. నన్ను పిలిచి రామ్‌మోహన్ జాతకంలో విదశలు ఏం నడుస్తున్నాయో వ్రాయి అన్నారు. విదశలు ఎందుకండీ గురువుగారు అన్నాను, ముందు చెప్పింది చెయ్యిరా అని విసుక్కున్నారు. విదశలు వ్రాసి ఇచ్చాను, గురువుగారు పరిశీలించారు. రేపు మీ ఇంటికి వస్తాను, ఈ సమస్య ఏమిటో తేల్చివేద్దాము అన్నారు గురువుగారు. సూర్యనారాయణమూర్తిగారు గురువుగారికి నమస్కారం చేసి సంతోషంగా ఇంటికి వెళ్ళారు. మరుసటి రోజు గురువుగారు వాళ్ళింటికి వెళ్ళి పూజగది ముందు ముగ్గుతో చక్రబంధం వేశారు. రామ్‌మోహన్‌ని తీసుకురమ్మని చెప్పారు. ఎవరి బలవంతం లేకుండానే రామ్‌మోహన్ వచ్చి చక్రబంధంలో కూర్చున్నాడు. భయంగానీ, కంగారుకానీ ఏమీలేకుండా దర్జాగా కూర్చున్నాడు. గురువుగారు మంత్రాలు చదివి చేతిలో ఉన్న రుద్రాక్ష మాల పట్టుకుని నువ్వు ఎవరు ? నీకు ఏం కావాలి ? నువ్వు ఎక్కడి నుండి వచ్చావు ? చెప్పు అని మెల్లిగా అడిగారు. దాంతో రామ్‌మోహన్ నీకన్నా నాకు మంత్రాలు బాగా తెలుసు, నేను వేదం చదువుకున్నాను. నువ్వు నన్నేమీ చేయలేవు, సరే ఇంతకి నువ్వు ఏం చేయాలనుకుంటున్నావు ? ఈ శరీరంలో ఉండి నా కోరికలన్నీ తీర్చుకుని, స్మశానంలో చితి పేర్చుకుని ఈ శరీరంతో సహా దగ్ధమైపోతాను. రామ్‌మోహన్‌ను చంపేసిన తరువాత ఈ దేహాన్ని వదులుతాను. నన్ను ఆపడం నీ తరంకాదు. నీ మెడలో శివలింగం ఉంది కాబట్టి గౌరవంతో ఈ విషయాలైనా చెప్పాను అని అన్నాడు. గురువుగారు చాలాసేపు ఆలోచన చేసి సూర్యనారాయణమూర్తిగారికి చెప్పారు. ఇది మామూలు పిశాచి కాదు, చాలా శక్తివంతమైనది, రేపు మీ అబ్బాయిని తీసుకుని మా ఇంటికి 10 గంటలకు రండి అని చెప్పారు. మా గురువుగారు నాగబంధం అనే ఎర్రని పొడితో చక్రబంధం వేశారు. రామ్‌మోహన్‌ను తీసుకుని వాళ్ళింటిల్లిపాది వచ్చారు. ఏ జంకూబొంకూ లేకుండా రామ్‌మోహన్ చక్రబంధంలో కూర్చున్నాడు. నిన్న చెప్పానుగా అంతా మళ్ళీ ఏమిటి ? నేను ఈ శరీరాన్ని వదలను, నువ్వు నన్నేమీ చేయలేవు, ఎందుకొచ్చిన అనవసరపు శ్రమ అన్నాడు నిర్లక్ష్యంగా. గురువుగారు ఐదు నిమిషాలు జపించి పడమటి గదిలో ఉన్న వీరభద్ర ఖడ్గం తెచ్చి రామ్‌మోహన్ నెత్తిన పెట్టారు. అంతే రామ్‌మోహన్ గడగడలాడిపోయాడు. ఒళ్ళంతా చెమటలు పడుతున్నాయి. అంతకు ముందున్న ధైర్యం, నిర్లక్ష్యం మొత్తం పోయాయి. అయ్యా నాకు ఒళ్ళంతా మంటలు ఈ బాధ నేను భరించలేను, నన్ను ఏమీ చేయవద్దు అని గురువుగారి పాదాలు పట్టుకుని ఏడుస్తున్నాడు. ఇప్పటికైనా చెబుతావా ? నా మాట వింటావా ? లేదా ? చెప్పు అని గట్టిగా అన్నారు. అయ్యా ముందు కత్తి తీయండి, అన్నీ చెబుతాను, మొత్తం చెబుతాను నా మాట నమ్మండి అన్నాడు. గురువు

గారు కత్తి పక్కనపెట్టి చెప్పు అన్నారు. నా పేరు రామశర్మ. నేను చదువులో మెరిట్ స్టూడెంట్‌ని. కలెక్టర్ కావాలని కష్టపడి చదువుకుంటున్నాను. నేను బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాను. బ్రాహ్మణ క్రతువులు నాకు బాగా తెలుసు. నేను కలెక్టర్ అవుతానన్న అసూయతో నా స్నేహితులు ఐదుగురు నన్ను చంపి, మామిడితోటలో పాతిపెట్టారు. ఆ తోట సూర్యనారాయణమూర్తి గారు కొన్నారు, అందుకే ఇలా చేశాను. ఆ మామిడితోటలో నా శవం ఉంది. తవ్వి ఎముకలను గంగానదిలో కలపాలి, నా పేరు మీద గయలో పిండం పెట్టండి చాలు, నా ఆత్మ శాంతిస్తుంది. నేను ఈ శరీరాన్ని వదిలిపెట్టి వెళ్ళిపోతాను. నువ్వు రామ్‌మోహన్‌నే ఎందుకు ఆవహించావు అని అడిగారు గురువుగారు. ఇతని జాతకంలో గ్రహగతులు బలహీనంగా ఉన్నాయి. పాపగ్రహమైనటువంటి కేతువు, ఆత్మలను ఆకర్షించే అర్ధప్రహర ఉపగ్రహము వ్యతిరేకంగా ఉన్నాయి కనుక ఇతడిని ఆవహించడానికి నాకు అవకాశం లభించింది. నాకు తర్పణాలు ఇవ్వాలన్నా, తిలోదకాలు ఇవ్వాలన్నా, గంగానదిలో నా ఎముకలు కలపాలన్నా, గయలో పిండం పెట్టాలన్నా సగోత్రికులు మాత్రమే చేయాలి. వీళ్ళది భరద్వాజ గోత్రం, నాదీ భరద్వాజ గోత్రమే, అందుకనే రామ్‌మోహన్‌ని పట్టాను. మాది నెల్లూరు దగ్గర జొన్నవాడ. మా నాన్న కృష్ణమూర్తి, అమ్మ సావిత్రమ్మ, నేను ఒక్కడినే వాళ్ళకు సంతానం. ఇంకొక ముఖ్య విషయం నేను గుంటూరు హిందూ కాలేజీలో చదివాను. ఏ-సెక్షన్ విద్యార్థిని, రూల్ నెంబర్ 38. గుంటూరు ఎ.టి అగ్రహారంలో బోసు బొమ్మ దగ్గర గది అద్దెకు తీసుకుని చదువుకున్నాను. కావాలంటే మీరు అన్నీ కనుక్కోండి. నన్ను చంపిన ఐదుగురు స్నేహితులు కారు యాక్సిడెంట్ అయ్యి కావలి దగ్గర 1978 అక్టోబర్ 14న మరణించారు. వాళ్ళకు యాక్సిడెంట్ అయ్యి చనిపోయే విధంగా చేసింది నేనే. ఇప్పుడు చెప్పండి ధర్మం నా వైపు ఉందా ? లేదా ? నేను అడిగింది చేస్తారా ? చెయ్యరా ? తప్పకుండా చేయిస్తాను అన్నారు గురువు గారు. గురువుగారి సలహా మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసారు. మామిడితోటలో మనిషి అస్తిపంజరం కూడా దొరికింది. గురువుగారు ఇంకా ఏ భయంలేదని చెప్పారు. చేతికి రక్షాబంధం కట్టారు. రామ్‌మోహన్ ఎపిపిఎస్‌సి ఇంటర్వ్యూలో కూడా మంచి మార్కులు సాధించాడు. సబ్-కలెక్టర్ ఉద్యోగం వచ్చింది. మన మహర్షులు వాళ్ళ తపోశక్తి దారపోసి అందించినటువంటి జ్యోతిష్య శాస్త్రం, మంత్ర శాస్త్రం, ఆధ్యాత్మిక సాంప్రదాయాలు, ఆచారాలు తెలియజేశారు. వీటిని ఆచరించి అందరూ మంచి ప్రయోజనాలు పొందాలని పరమేశ్వరుడి ఆశీస్సులు అందరికీ లభించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

వీరభద్ర ఖడ్గము - మహాత్యము

ఒక్కొక్క వంశానికి, ఇంటికి కులదైవం ఉంటాడు. కొంతమందికి గణపతి కులదైవం, కొంతమందికి వేంకటేశ్వర స్వామి కులదైవం, కొంతమందికి శివుడు కులదైవం, కొంతమందికి నరసింహస్వామి కులదైవం, కొంతమందికి శ్రీరామచంద్రుడు కులదైవం, కొంతమందికి కనకదుర్గాంబ కులదైవం అలాగే కొన్ని వంశాలకు కులదైవం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి. ముఖ్యంగా పండితారాజ్యులకు, ఆరాధ్యులకు, నియోగి లింగధారులకు, శివార్చకులకు వీరభద్రస్వామి కులదైవం. వీరభద్రస్వామిని ఆరాధించి, వీరభద్ర ఖడ్గాన్ని పూజిస్తుంటారు. ఇది చాలా విశిష్టమైనటువంటి, కఠినమైనటువంటి నియమాలతో కూడిన పూజ. ఈ ఖడ్గం వంశపారంపర్యంగా వస్తుంది. వీరభద్ర పళ్ళెం పెట్టడం కూడా వంశపారంపర్యంగా వచ్చే ఆచారం. వీరభద్రుడికి పెట్టకుండా ఆరాధ్యులు (బ్రాహ్మణులలో ఒక తెగ) ఏ పనీ చేయరు. ఈ వీరభద్ర ఖడ్గం పడమటి గదిలో ఉంటుంది. ముఖ్యమైనటువంటి సందర్భాలలో ఈ ఖడ్గాన్ని పూజించి, ఉపయోగిస్తారు. ములుగు వారి కులదైవం కూడా వీరభద్రుడే.

శంభోమహాదేవ

అంత్యక్రియలు - కేతుగ్రహ నియంత్రణ ప్రభావము

ప్రాణినాం నిత్యం సన్నిహితో మృత్యు:
రుద్ర పిండ సముత్పన్నా:
రుద్ర భూమౌ లయంగతా:

రుద్ర పిండమునందు పుట్టిన మానవుడు రుద్ర భూమియందే లయమగుచున్నాడు. మానవునికే గాక సమస్త జీవరాశికి తప్పనిదీ మృత్యువు. వారివారి పురాకృత విశేషముచేత, స్థాన బలిమిచేత అండదండలు, రక్షణ ఏర్పడును, తల్లిదండ్రులు, హితులు, పురోహితులు, స్నేహితులు, భార్య, సంతానము, జీవునికి సంబంధించిన వారు వానిని అనుసరించియే ఉండెదరు. అత్యున్నత అధికారములోనున్నవానికీ, రాజు లేక చక్రవర్తికి, మంత్రికి అనేకమంది రక్షణ వలయముగా ఏర్పడి సర్వకాల సర్వావస్థలయందు అట్టి ఉన్నతపదవిలోనున్న జీవుడిని అనుసరించియే ఉండెదరు. వాని రక్షణ కొరకు దివారాత్రములు అనేక కష్టములకోర్చి పహారాకాయుచుండెదరు. అత్యున్నత శ్రేణి రక్షణ వలయము లేక రక్షణాధికారులు కొందరి జీవుల స్థితిని అనుసరించి, పదవిని అనుసరించి అట్టి రక్షణ సాన్నిహిత్యము ఏర్పడును. వీరందరికంటే ఎక్కువగా ఏమాత్రము ఏమరుపాటు లేక పదవులతో నిమిత్తము లేక సమస్త జీవకోటిని వెన్నాడి ఉండేది మృత్యువు. ఆరాధిస్తే దైవం కనికరించి వెన్నాడుతూ.... ఉండవచ్చు ప్రేమతో భార్యబిడ్డలు, స్నేహితులు వెన్నాడి ఉండవచ్చు. ఉన్నతపదవి, స్థితిని అనుసరించి రక్షణభటులు నిత్యం వెన్నాడియే ఉండెదరు. కాని ఆరాధనతో సంబంధములేక, పిలిచినా పిలవకపోయినా జీవుని కనిపెట్టుకొని ఉండేది ఎల్లప్పుడు మృత్యువు ఒక్కటే. ఈ ప్రామాణికం జలచర, ఖేచర, భూచర ప్రాణులకు వర్తించును.

మానవుడు తన ఆశయ సిద్ధికోసం అనేక త్యాగాలు చేయవచ్చు. విద్య, ఉద్యోగం, వివాహం, సంసారబంధం మహోపద్రవములు తప్పించుకొనవచ్చు లేక భగవత్ సంప్రాప్తితమైన శక్తితో తప్పుకొనవచ్చు. తనకు ఇష్టం కాని ప్రదేశములు వెళ్ళుట వర్జించవచ్చు. దేశ దేశములయందు బహువిధములైన ప్రకృతి రమణీయ ప్రదేశములను చూచుట, వెళ్ళుట, సంచరించుట వర్జించవచ్చు. స్మశానమునందు జీవునకు నిర్వర్తింపబడు కర్మలనే అపకర్మలని, అంత్యక్రియలని అందురు. పాంచభౌతిక దేహమును వీడిన జీవునకు నిర్వర్తించు సమస్త కర్మలను అపకర్మలని, అంత్యక్రియలని అందురు. మరణించిన తదుపరి మృతశరీరముపై గ్రహప్రభావము కలిగివుండు గ్రహము కేతువు. మరణించిన తదుపరి కూడా కేతుగ్రహ నియంత్రణ ప్రభావ పరిధి సుస్పష్టము. మరుజన్మ ఏర్పడు వరకూ కేతుగ్రహ నియంత్రణ ప్రభావము జీవునకు తప్పదు.

అంత్యక్రియలపై - మృతశరీరముపై నియంత్రణ కలిగిన కేతుగ్రహ ప్రభావము అసమాన్యము. అంత్యక్రియలు విధివిధానమును జన్మలగ్న, చంద్ర లగ్నవశాత్ కేతువు తానున్న స్థానమునునుసరించి సమస్త కర్మలను స్వతంత్రించి నియంత్రించగలడు. 1. ఉత్తమ అంత్యక్రియలు, 2. మహోత్తమ అంత్యక్రియలు, 3. చక్రవర్తి సమాన అంత్యక్రియలు,

4. సాధారణ అంత్యక్రియలు, 5. మధ్యమ అంత్యక్రియలు, 6. అధమాధమ అంత్యక్రియలు, 7. అనాధ ప్రేత సంస్కారము వీటిలో జీవునకు ఏది ప్రాప్తించవలెనో నిర్ణయించునది కేతువు మాత్రమే.

మరణించిన తదుపరి సూర్యాస్తమయములోపు (అదేరోజు) అంత్యక్రియలు జరుగుట, సాధికారము గలిగినవాడు చితికి నిప్పంటించుట, మరణించిన తదుపరి రెండు లేక మూడు రోజులకు అంత్యక్రియలు జరుగుట, బంధుమిత్ర సన్నిహిత పరివారములు అంత్యక్రియలకు హాజరగుట. తుదిశ్వాస విడుచు సమయమందు ఆప్తులు ప్రక్కనుండుట, మరణించిన తదుపరి శవమును మోయుటకు నలుగురు వాహకులు లేకపోవుట, మరణానంతరము దేహము ముక్కచెక్కలగుట (పోస్ట్‌మార్టం), శవమును మోయుటకు ముగ్గురు లభించుట, ఎత్తు తక్కువ గలిగి భూప్రమాణమునకు కొద్దిపాటి ఎత్తు గలిగిన బండిపై మృత శరీరమును (ఒక్కడే లాగుకొని వెళ్ళుట) తరలించుట, ఎవ్వరునూ లేక సామూహిక శవదహన సంస్కారము (ఖననము అని అర్థము.) అయినవారు, ఆప్తులు ఒక్కరును లేక పరదేశమునందు, లేక అన్యదేశమునందు అపరిచితులు అంత్యక్రియలు చేయుట, హంసతూలికా తల్పమును మరిపించు శయన భోగము దివ్య భగవంతులలో నానావిధ పరిమళగంధసౌందర్య అలంకారప్రియత్వ ముద్దీప్త మొనరించెడి లేపనములతో భోగము పొందిన శరీరము, తీక్షణమైన సూర్యకాంతిని ఏ రోజైనను భరింపని శరీరము, బహువిధ అలంకార నిత్యనూతన వస్త్రములు, అధునాతన అలంకార సహిత వస్త్రములు, నవరత్నముల కన్నా మిక్కిలి విలువైన హారములను, సువర్ణాభరణ అలంకారములు, అప్సరసలను తలదన్ను రమణీమణులతో, మల్లెపూలను మించిన మిక్కిలి సుకుమారమైన వారి హస్తములతో, నానావిధ ఆభరణములు ధరింప నొప్పిన శరీరము, అట్టి శరీరమును కలిగిన చక్రవర్తి సమానమైన భోగవిలాసుడైన జీవుడు స్వప్నములో సహితము సందర్శించని ఘోరారణ్యములో, నిర్జన ప్రదేశములో, కొండ్రాళ్ళు, బండ్రాళ్ళతో నొప్పెడు ప్రాంతమునందు, కత్తుల కంటే మిక్కిలి పదునైన కర్కశమైన ముండ్ల కంపలపై, భోగవంతమైన ఈ శరీరము మిక్కిలి దయనీయ స్థితిలో కడుదీనముగా కరకు రాబందుల కర్కశకూతలతో నొప్పు స్థితి నిశ్చయంగా సంప్రాప్తమగుచున్నది. చండ్ర సమిధలతో చెవులను కాల్చున్నట్టి ఇట్టి విషయములు నిజమయే తీరవలెను. వాస్తవంలో సరితూగుచున్నది. కేతుగ్రహ అధీకృత నియంత్రణా సరళిని మానవుడు తప్పించుకొనజాలడు.

ఇష్టాఇష్టములతో సంబంధము లేక జీవుడు రుద్రభూమికి చేరక తప్పదు. రుద్రభూమికి చేరు జీవుని యాత్రయే అంతిమయాత్ర. పాంచభౌతిక దేహానంతరము మృత శరీరముపై కేతుగ్రహమునకు మాత్రమే నియంత్రణ కలదు. జీవుడు బొందిలో నుండి పోయిన తదుపరి వాని పాంచభౌతిక దేహమునకు జరుగు సమస్త ఉత్తర క్రియలు, ప్రేత కర్మలు సమస్తము కేతుగ్రహ అధీనమే. వాని అంత్యక్రియలు ఏ విధముగా జరుగునో కేతుగ్రహ నియంత్రణా స్థితిని అనుసరించి ఉండును. మోక్షకారకుడైన కేతుగ్రహ నియంత్రణ చక్రవర్తికైననూ మరణించిన పిదప కేతుగ్రహ విస్తృత నియంత్రణా పరిధి తిరుగులేనిది.

అత్యుత్తమ అంత్యక్రియలు : శాస్త్రోక్తముగా జరుగు ప్రేత కర్మలు – ధనిష్ఠ పంచకములలో మృతి, ద్విపాది, త్రిపాది, చతుష్పాది నక్షత్రములయందు మరణము శుక్రవారం స్త్రీ అంత్యక్రియలు కేతుగ్రహ అధీనములు, కేతువు తన స్థితిని అనుసరించి జాతకులకు అంత్యక్రియల యోగముల స్థాయిని కేతుగ్రహము కల్పించవచ్చును.

అత్యున్నత అంత్యక్రియలు : జన్మలగ్నవశాత్, చంద్రలగ్నవశాత్ కేతుగ్రహ అనుగ్రహ సంపన్నుడైన ఓ జీవుడా, నీవు మృతి చెందియూ జీవించినవాడవే. అత్యున్నతస్థాయిలో నీ అంత్యక్రియలు నీవు గడిపిన జీవితమునకు తగినట్లుగానే యున్నవి.

పాంచభౌతిక దేహము ఉంచిన పచ్చబద్దీలతో కట్టిన పాడెను మోయుటకు అత్యున్నతస్థాయి అధికారులు వేచియుండిరి. మహోన్నత శరీరము ఉంచిన పాడెను పుష్ప వర్షములు కురియుచున్నవి. పాంచభౌతిక దేహముపై నానా విధములైన పుష్పహారములు తొలగించిన వెనువెంటనే నీ మృతశరీరమున తిరిగి రంగురంగుల పుష్పహారములతో నిండిపోవుచున్నవి. తొలగించిన పుష్పహారములు గుట్టలుగుట్టలుగా పడి పూలపర్వతమువలె గోచరించుచున్నది. ఆప్తులు, బంధువులు, స్నేహితులు సాధికారము కలిగిన కుమారులు సమస్త బంధువర్గము, అశేష జనులు నీకై మిక్కిలి విలపించుచుండిరి. దిక్కులు పిక్కటిల్లుచున్నవి. జనుల రోదనవేదనలతో భూమ్యాకాశములు ఏకమగుచున్నవి. నాలుగు తెరంగుల జనసంద్రము నీ పాంచభౌతిక దేహమును దగ్గరగా చూచుటకై పరుగులెత్తుచుండిరి, త్రొక్కిడి పడుచుండిరి. స్త్రీ, పురుష వయో–వృద్ధ భేదము లేక అందరును నీకై విలపించుచుండిరి. చంకలోనున్న బిడ్డల ఆక్రందనలకన్నా తల్లి ఆక్రందనలు అధికమైన బిడ్డలు బిక్కమోముతో ఆశ్చర్యముతో స్థాణువులైరి. దేశజన ప్రవాహకడలి హాహాకారములు విషణ్ణ ఘోష – ప్రస్తుతి నినాదములు దశదిశలా వాద్య, వేదన ధ్వనులతో నిండినవి.

ఋగ్యజుసామవేదనాదములను విధి విధిజ్ఞుల ఉచ్చస్వరాలతో, జనరోదన మిళితమై వినిపించుచున్నవి. సాయుధులైన సైనికులు తమ ఆయుధములను అధోముఖము త్రిప్పియుంచిరి. అధికారచిహ్నముల స్థానములో సైన్యాధికారులు నీలివర్ణము గల్గిన విషాదకేతనములు ధరించిరి. శిరోభాగము నలంకరించిన అధికార కిరీటములుదించి చేతబట్టిరి. వివిధ దేశాధినేతలు విపుల విషాదముగా చేతులు ముడిచి ఖిన్నులై నీ మృత శరీరము చెంత వరుసలలో నిలుపరించిరి. సైనికుల ఆయుధములు ఆకాశములో గర్జించెను.

వేదనాదములు మిన్ను ముట్టినవి. జనోద్వేగము పొంగి పొరలుచుండె. చందన గురుఖండ క్షామపనసకస్తూరికాకుంకుమ, ఘృతతైలాదులతో ఘనముగానే మృత శరీరము నొప్పె. కర్మసాక్షి సాక్ష్యముగా సాధికారము కలిగిన నీ కుమారుడు అగ్నిని చేతబట్టే ముమ్మారు శాస్త్రబద్ధముగా శరీరమునుంచిన కట్టెల మండపమును చుట్టివచ్చె. కుండ క్రిందబడి భళ్ళున శబ్దము చేయ, సైనికుల ఆయుధ గర్జనలు ఆకసమున ముమ్మారు గర్జించె. పాంచభౌతిక

దేహ శిరోభాగమున సాధికారియైన కుమారుడు అగ్నిని అంటించె. వేదనాదములు, రోదనాధ్వనులు భూమ్యాకాశముల నిండెను. పొగ దశదిశల వ్యాపించె. చేతన, భూతనములు స్తంభించె విషాదమావరించె. అగ్నిజ్వాలలు ఆకాశమున కెగిసి పడగా, సర్వత్రా మృతుని కీర్తిజ్వాలలకు మిగుల నభిమానపడి నాదిత్యుడు పశ్చిమాద్రికి గ్రుంకె. జనతరంగ విషాదఘోష దశదిశల పాయలైపారె. కన్నీటితో పుడమి తడిసె. దశదిశలు వ్యాపించిన పొగలతో దిక్కులు ఏకమయ్యే. నింగికెగిసి పడుచున్న అగ్నికీలలు మృతుని కీర్తిస్థాయిని మించినవై పశ్చిమమున అస్తమించిన సూర్యుని ఈ అగ్నికీలలు మరపించుచున్నవి. అగ్నిపర్వతములను గర్భమున దాల్చిన సముద్రము నిశ్చలమై, తరంగరహితమై గంభీరమై నొప్పువిధంబున అశేష జనవాహిని దశదిశలాఖిన్నులై శిరములు దించి, అశ్రువులు భూపతనము చెందుచుండా, కాళ్ళుపట్టుదప్పి తూలుడుపాటు నడకలతో జనులు తిరోగములగుచుండిరి. రమణీమణుల రోదనలు పాషండ మనస్కుల సహితముగా కదలింపచేయుచున్నవి. ఓ జీవుడా నీవు మృతి చెందియూ జీవించినవాడివే ఈ అంత్యక్రియా పర్వము అంతిమయాత్ర నీ కీర్తిని మరింత ఉద్దీప్తము చేసినవి. కేతుగ్రహ అనుగ్రహ జీవుడా నీవు ధన్యుడవు, చరితార్థుడవు.

సాధారణ అంత్యక్రియలు : శుభనక్షత్రమున పాంచభౌతిక దేహమును విడిచిన ఓ జీవుడా, కేతుగ్రహ అనుగ్రహ సంప్రాప్తము నీ గ్రహస్థితి ననుసరించియే నడుచుచున్నది. అంత్యకాలమునందు ఆత్మీయులు నిన్ను వెన్నంటి యుండిరి. పరుల సహకారము లేక నీ కుమారులే పాంచభౌతిక దేహమును స్మశానమునకు గొనిపోవుచుండిరి. సాధికారియైన నీ కుమారుడు అగ్నికుండను చేతబట్టి నడుచుచుండె. బంధుకోటి, హిత, సన్నిహిత, మిత్రగణము నీ అంతిమయాత్రకై తరలివచ్చిరి. నిర్మలమైన ఆకాశము, పశ్చిమాద్రికి గ్రుంకని సూర్యుడు నీ పుణ్యఫలమునకు విఘ్నము వాటిల్లకుండా కాపాడుచుండె.

సంసారయాత్రా బంధమును తెంచుకొని పరలోకమునకేగుచున్న జీవుడా నీ అంతిమయాత్రకు జనఘోష, చక్రవర్తులరాక లేకపోయిననూ సామాన్యమైన నీ జీవితస్థితికి మించియే కేతుగ్రహ అనుకూల, అనుగ్రహ స్థితిననుసరించియే శాస్త్రవిహితముగా నీ ఉత్తరక్రియలు జరుగుచున్నవి. అపకర్మలను శ్రద్ధవహించి చేయు నీ కుమారులు అమోఘమైన మంత్రోచ్చాటనతో విధివిధానముగా దశదాన, షోడశ మహాదానముల లోపములేక జరుగుతున్న ఉత్తరక్రియలు, నీకు ఊర్ధ్వలోకములను సంప్రాప్తింప చేయగలవులే. తారకాగ్రహమస్తకా మోక్షకారకా కేతుగ్రహాధిపా నీ అనుగ్రహం పొందిన ఆ జీవుడు ధన్యుడు.

అధమాంత్యక్రియలు : కేతుగ్రహ విషయోగ సంప్రాప్తితమయిన ఓ జీవుడా, నీ మరణము అంత్యక్రియలు నీ జీవన భోగము తెలిసిన జనులకు, చూపరులకు మిక్కిలి దయనీయ స్థితిగా జాలింగొల్పుచున్నది. స్వయం సముపార్జనచే, పితృ పితామహాది వారసత్వముచే అపర కుబేరుడవై, బహువాహన సౌఖ్యములననుభవించి, గృహములు, భూములు, సువర్ణము, ధన, వజ్ర, వైఢూర్య, వస్తువాహనాదులతో విశేష విద్యావంతులైన నీ కుమారులు విదేశములలో

విరాజిల్లుతూ నీకు ఘనకీర్తిని సముపార్జింపజేసితిరే. నీ వంశ ప్రతిష్ఠకు ఆకాశమే హద్దు. ఘనమైన జీవితమును గడిపిన ఓ జీవుడా నేటి నీ దుస్థితి గ్రహ ప్రభావమును ప్రస్ఫుటము చేయుచున్నదే ! నా అన్నవారులేక నిర్జీవుడవై పరుండిన నీ చెంత నీ కుమారులు, భృత్యులు నెవ్వరును కానరారే. పాంచభౌతిక శరీరము నుండి వెలువడుచున్న స్వల్పముగా భయముగొల్పు దుర్వాసన నెవ్వరూ పట్టించుకొనరే. మితిమీరి భోజనము కన్న మిక్కుటముగా అల్పాహార ఉపాహారములు భుజించుచున్న నీ బంధువులు, దాయాదులు, జామాతలు నీ స్థిరచరాస్తుల విషయములు సంగ్రహించు సంగతులు, సంభాషించుచుంటిరి. పరస్పర కలహములతో, స్పర్థలతో వైరముకల్గి నీ ఉత్తరక్రియలు చేయుట మరచినట్లున్నారు. విదేశములలోనున్న నీ కుమారులు ఇంకనూ రాలేదు. హతవిధీ ! వారికి సమాచారము ఇంకనూ చేరలేదని నీ బంధువులు, సన్నిహితులు రహస్యముగా తగ్గు స్వరముతో పరిహాసముగా చర్చించు కొనుచున్నారే? నీ వెదురైనపుడు వినయముతో నక్కియుండి, నీ పాదరక్షలు స్పృశించుటకైననూ సాహసము, చనువూలేని ఒకానొక భృత్యుడు నీ అంత్యక్రియలకు నియమితుడయినాడు. మ్రొక్కుబడిగా స్మశానము బయట వాహనములలో కూర్చుండి నీ బంధువుల ఆదేశానుసారము కాటికాపరితో చేరి ఆ భృత్యుడు నీ అంత్యక్రియలు నిర్వహించుట మిక్కిలి దయనీయము. కొడుకుల కన్నా మిన్నగా నీవు అభిమానించిన నీ జామాతలు (అల్లుళ్ళు) నీ ఉత్తర క్రియలకై శ్రద్ధ వహింపక అంత్యక్రియలకే తిలోదకములిచ్చిరి. కడు దుర్భరమైన ఇట్టి ఘటన నీ ఉత్తర క్రియలలో సంభవించుట విధి బలీయము. తిరుగులేని కేతుగ్రహ నియంత్రణా ప్రభావము ప్రస్ఫుటము, దయనీయము, దు:ఖభరితము. ఆస్తులకై నీ శవముకాడ కలహించుకొను నీ బంధువుల వర్తనము దురదృష్టకర ఘటనము.

జాతకరీత్యా కేతుగ్రహ స్థితి జన్మలగ్నాత్తే, చంద్రలగ్నాత్ విషయోగంలో ఉన్నప్పుడు ఇట్టి అధమాంత్యక్రియలు సంప్రాప్తించును. మృతశరీరమును స్మశానమునకు తరలించడానికి నలుగురు కరువగుదురు. ఇద్దరైననూ లేక తోపుడుబండిపై నెట్టుకొనిపోవు దుస్థితి, అపరిచితుడు అంత్యక్రియలు చేయుట, పూర్తిగా అగ్నికి ఆహుతి కాని శరీరమును ఆవలికి నెట్టివేయుట, కోట్లు గడించిననూ దశదానములకు పదిరూకలు సహితము వెచ్చించని సంతానము, పన్నెండవరోజు సహితము జీవుని పరలోక యాత్రకు, ఉత్తమలోక ప్రాప్తికి ప్రతిబంధకములయ్యెదరు. ఇంతకన్నా ఘోరమైన, దయనీయమైన దు:ఖభరితమయిన అంత్యక్రియలకు అవయోగంలో నున్న కేతువే కారణమగుచున్నాడు.

జాతస్యహిధ్రువో మృత్యు: ధ్రువంజన్మ మృతస్యచ ।

కోరికలు మనసును ఆశ్రయించియుండును గానీ ఆత్మను గాదు. బ్రహ్మజ్ఞానము కలుగని వార్కి మరుజన్మ నిశ్చయము.

శంభోమహాదేవ

శనిగ్రహ ఫలితం

దశరథ రామయ్య గారు చాలా పెద్దమనిషి. మంచి భక్తుడు. కోటీశ్వరుడు. 1981వ సంవత్సరంలో ఆయన కాశీ వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో రైలు యాక్సిడెంట్ అయ్యి చాలా మంది చనిపోయారు. ఈయన శవం కానీ, బ్రతికున్నట్లుగా ఆనవాలుకానీ కనిపించలేదు. పోలీసులను గట్టిగా అడిగితే నదిలో పడి చాలా శవాలు కొట్టుకుపోయాయి, అందులో ఈయన కూడా కొట్టుకుపోయి ఉంటాడని డెత్ సర్టిఫికెట్ ఇచ్చేసి, పంపారు. ఇంట్లో వాళ్ళందరూ చాలా బాధపడ్డారు. ఖర్మకాండలు పూర్తిచేశారు. అన్నిరకాల దానాలు ఇచ్చారు. ఈయన పేరు మీద కీ॥శే॥ దశరథ రామయ్యగారి జ్ఞాపకార్థం కట్టించిన అన్నదాన సత్రం అని వ్రాసి ఆయన పేరుమీద సత్రం నడుపుతున్నారు. ఓ రోజు పొద్దున్నే లేచి చనిపోయిన దశరథ రామయ్యగారి అమ్మాయి సదాలక్ష్మీ ఎవరో తలుపు కొడుతుంటే తలుపు తీసింది. తలుపు తీసి చూస్తే ఎదురుగుండా దశరథ రామయ్యగారు నిలబడి ఉన్నాడు. అమ్మో దెయ్యం అని కేకపెట్టి కిందపడిపోయింది. బంధువులు, చుట్టుప్రక్కల వాళ్ళందరూ వచ్చారు. దశరథ రామయ్య గారు సోఫాలో కూర్చున్నారు. అందరికీ ఓ పక్క సంతోషంగా ఉన్నా భయంభయంగా చూస్తున్నారు. దశరథ రామయ్యగారు జరిగిందంతా వివరంగా చెప్పారు, రైలు యాక్సిడెంట్‌లో తలకు దెబ్బ తగిలిందని, మాతాజీ సామాజిక సమితి వారు శవాల గుట్టల్లో పడి ఉన్న నన్ను చూసి ప్రాణంతో ఉన్నాడు బ్రతికిద్దామన్న ఉద్దేశ్యంతో ఓ పెద్ద హాస్పటల్‌లో చేర్పించారు. ఒక సంవత్సరం కోమాలో ఉన్నాను. వారం క్రితమే కోమా నుండి బయటకు వచ్చాను. అదీ జరిగిన సంగతి. నేను కాశీ వెళ్ళబోయే ముందు సూచనల కోసం ములుగు సిద్ధాంతిగారిని కలిశాను, ఆయన నా జాతకం చూసి, ఆయుష్ కారకుడైన శని బలంగా ఉన్నాడు, 85 సం॥రాల వరకు మీకు ఎలాంటి దిగులు లేదు, మీరు నిశ్చింతగా కాశీ వెళ్ళండి అని చెప్పారు. విషయాలు పరిశీలిస్తే ములుగు సిద్ధాంతిగారు చెప్పిందే నిజమైంది.

రాహువు - కుజుడు - ధూమ్రకేతు అను ఉపగ్రహము

ప్రతికూలంగా ఉన్నప్పడు ఇలాంటి ఫలితాలు సంభవిస్తాయి.

ధనుంజయ్ రెడ్డి, గౌతమి భార్యాభర్తలు. ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగం చేస్తున్నారు. అమెరికాలో పదేళ్ళపాటు ఉండి బాగా సంపాదించారు. కాలిఫోర్నియాలో ఇల్లు కొనుక్కున్నారు. చాలాకాలమైంది ఇండియా వెళ్ళివద్దామని మన దేశానికి వచ్చారు. ఓ నెలరోజుల పాటు అన్ని ప్రదేశాలు తిరిగారు. ముఖ్యమైన పుణ్యక్షేత్రాలను సందర్శించారు. వాళ్ళ కుటుంబం ఒంగోలులో ఉండేది. వాళ్ళ నాన్నగారు పేరున్న రాజకీయనాయకుడు - తల్లి సుగుణమ్మ గృహిణి. ఒంగోలులో 15 రోజులు ఉన్నారు. తల్లిదండ్రులతో, బంధువులతో సంతోషంగా కాలం గడుపుతున్నారు. వాళ్ళకు ఇద్దరు పిల్లలు. అబ్బాయి తేజ, అమ్మాయి రమ్య. వాళ్ళనాన్నగారు చక్రపాణ గారు చెప్పడంతో నన్ను వచ్చి కలిశారు. ధనుంజయ్ రెడ్డి జాతకంలో కుజ మహర్దశ నడుస్తోంది, కుజుడు నీచస్థితిలో బలహీనంగా ఉన్నాడు. దానికి తోడు ధూమ్రకేతు అనే ఉపగ్రహం ప్రతికూల ఫలితాలను ఇస్తుంది. భార్య గౌతమి జాతకంలో రాహువు మహర్దశ నడుస్తోంది, రాహువు సప్తమాంశంలో నీచబడి ఉన్నాడు. అమెరికా నుండి తెచ్చిన చాక్లెట్స్ ఇచ్చారు. అందరి జాతకాలు పరిశీలించాను. ప్రళయకాలభైరవ మహాపాశుపత హోమం చేయమని చెప్పాను. మేము వారం రోజులలో యు.ఎస్. వెళ్ళాలి, ఇప్పుడు చేయించలేము, అమెరికా వెళ్ళాక చేయిస్తామని చెప్పారు. వేదకర్మలు భారతదేశానికిగాని అమెరికాకు లేవు. ఇక్కడే చేయించాలి, మనది కర్మభూమి, భరతఖండం, వేదభూమి అంటారు. మీరు నిర్లక్ష్యం చేయకుండా ఈ కార్యక్రమం చేయండి కేవలం రెండు గంటలు మాత్రమే దీనికి సమయం పడుతుందని చెప్పాను. ఒంగోలు వెళ్ళి ఫోన్ చేసి చెప్తామని చెప్పి వెళ్ళిపోయారు. వాళ్ళ నాన్నగారు చక్రపాణిగారు ఫోన్ చేసి అడిగారు. నేను వివరంగా అన్నీ చెప్పాను. ఆయన శ్రద్ధగా విన్నారు. పిల్లలు ప్రయాణం హడావుడిలో ఉన్నారు. కార్యక్రమం చేసే విధంగా లేరు - మరేదో ఒకరకం ప్రత్యామ్నాయం ఆలోచన చేయమని అన్నారు. నేనేమీ సమాధానం చెప్పలేదు. కాలం గడుస్తుంది. కాలిఫోర్నియాలో వీళ్ళు కొనుక్కున్న ఇంట్లోనే ఉంటున్నారు. అలా ఓ నెల రోజులు గడిచింది. వాళ్ళ ఇంటి పక్కనే ఉన్న ఇంట్లో ఉంటున్న డానియెల్ ఓ రోజు ధనుంజయ్ రెడ్డిని పిలిచి, మీ ఇంటిముందు గడ్డి పెరిగింది, గార్డెన్ ట్రిమ్ చేయాలని తెలీదా ? మీ ఇంటిముందు గడ్డి పెరిగి మా ఇంట్లోకి దోమలు వస్తున్నాయి, ఏమిటీ న్యూసెన్స్ రెండు రోజుల్లో గార్డెన్ బాగు చేసుకో, ఇదే లాస్ట్ వార్నింగ్ అన్నాడు. ధనుంజయ్ రెడ్డి వాడి మాటలు పట్టించుకోలేదు. రెండు రోజుల తరువాత మూడో రోజు సాయంత్రం డానియెల్ ధనుంజయ్ రెడ్డి ఇంటికొచ్చి ధనుంజయ్‌ని రివాల్వర్‌తో కాల్చి చంపాడు.

శంభోమహాదేవ !

శనైశ్చరుడు, కుజుడు – మహారాజయోగం

గణపతి బాబు వివాహం చేసుకున్నాడు. భార్య పేరు విమల. గణపతి బాబు ఒక కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో డి.టి.పి నేర్పిస్తున్నాడు. ఇతను అమాయకుడు. సంపాదన అంతంతమాత్రంగానే ఉంది. భార్య విమల మంచి తెలివిగలది, గుణవంతురాలు. గణపతి పేరు మీద ఐదెకరాల మాగాణి భూమి ఉంది. ఆనందరావు విమల వాళ్ళ అన్నయ్య. వీళ్ళ ఇంటిపరిస్థితి చూసి చాలిచాలని జీతంతో బ్రతకటం కష్టం. ఏదైనా వ్యాపారం చేసుకుంటే బాగుంటుంది. నేను నా స్నేహితుడు సీతారామ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాము. స్థలాలు, పొలాలు కొనడం అందులో అపార్ట్‌మెంట్స్ నిర్మించడం, వాటిని అమ్మడం ఇందులో బాగా లాభాలు ఉన్నాయి. గణపతిని కూడా భాగస్వామిగా తీసుకుంటాము అని చెల్లెలు విమలతో చెప్పాడు. భార్య మాటలు విని గణపతి ఉన్న ఐదు ఎకరాల పొలాన్ని అమ్మేసి ఆ వచ్చిన డబ్బులతో భాగస్వామిగా చేరాడు. సృజనా రియల్ ఎస్టేట్స్, భాగస్వాములు వీళ్ళు ముగ్గురే, ఆనంద రావు, సీతారామ్, గణపతి బాబు. గణపతి బాబుది శతభిష నక్షత్రం, గురు మహర్దశలో, రాహువు అంతర్దశ నడుస్తోంది. భార్య విమల జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తోంది. ఆమెది కన్యాలగ్నం, మేషరాశి. ఆనంద్ రావు, సీతారామ్ ఇద్దరి జాతకాల్లో రాహువు మహర్దశ నడుస్తోంది. నమ్మిన వాళ్ళను ముంచడమే వీళ్ళ పని. రియల్ ఎస్టేట్ వ్యాపారం గురించి గణపతి బాబు చాలా కష్టపడ్డాడు. ఎన్నో అపార్ట్‌మెంట్‌లు కొనిపించాడు. కష్టమర్స్‌కి గణపతి బాబు పద్ధతులు నచ్చేవి. రియల్ ఎస్టేట్ ఓ సంవత్సరంపాటు బ్రహ్మాండంగా నడిచింది. లాభాల్లో గణపతి బాబుకి వాటా ఇవ్వాల్సి వస్తుందని కంపెనీ దివాళ తీసిందని చెప్పారు. ఆ విధంగా లెక్కలు రాసి చూపించారు. గణపతి బాబు కళ్ళనీళ్ళు పెట్టుకుని ఏడ్చాడు. లాభాలు రానందుకు కాదు, ఐదెకరాల మాగాణిని అమ్ముకున్నందుకు. కంపెనీ ఆస్తులన్నీ అప్పులు పోను మిగిలినవి పంచుకుందామని ఆనంద్ రావు, సీతాపతి ఇద్దరు మాస్టర్ ప్లాన్ వేశారు. దాని ప్రకారం ఆనంద్‌రావుకు పట్టణం నడిబొడ్డున ఉన్న ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్, సీతాపతికి తిరుపతిలో ఉన్న పెద్ద షాపింగ్ కాంప్లెక్స్, గణపతి బాబుకి మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ గ్రామంలో ఉన్న యాభై ఎకరాలు ఎందుకు పనికిరాని భూమిని పంపకాల క్రింద నిర్ణయం చేశారు. ఆ భూమిలో గడ్డి కూడా మొలవదు. విమల అన్నయ్య చేసిన మోసాన్ని గ్రహించింది. భగవంతుడే దిక్కు అని ఆయన మీదే భారం వేసింది. ఆ యాభై ఎకరాల భూమిలోనే గుడిసె వేసుకుని, కూరగాయలు, ఆకుకూరలు పండించి జీవితం గడపాలని నిశ్చయించుకున్నారు. వాటాలు పంచేటప్పుడు ఆనంద్‌రావు, సీతాపతి అతితెలివికి పోయి గణపతి బాబుని పాతాళానికి తొక్కాలని, కోర్టుకు వెళ్ళే అవకాశం కూడా లేకుండా చేయాలని యాభై ఎకరాల భూమిని ఏదైతే గణపతి బాబుకి కేటాయించారో దానిని గణపతి బాబుకి వీళ్ళదగ్గర కొనుక్కున్నట్లుగా డాక్యుమెంట్స్ వ్రాయించి, రిజిష్టర్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్

చేయించాడు. గణపతి బాబుకి పెద్దగా తెలివితేటలు లేవు కాబట్టి దేనికీ అడ్డుచెప్పలేదు. విమల, గణపతి బాబు బాగా ఆలోచించి స్థలంలో ఒక బోర్‌వెల్ వేయించి తద్వారా కూరగాయలు పండించాలని నిర్ణయించుకున్నాడు. చుట్టుప్రక్కల ఎక్కడా నీటి వసతి లేదు. గణపతి బాబు జాతకంలో గురు మహర్దశలో రాహువు అంతర్దశ అయిపోయి శనిమహర్దశ ప్రారంభమైంది. విమల జాతకంలో శుక్రమహర్దశలో కుజుడి అంతర్దశ ప్రారంభమైంది. అక్కడ ఇక్కడ అప్పుచేసి తెచ్చిన డబ్బులతో బోర్‌వెల్ వేయిస్తున్నాడు. వంద అడుగులు వేసిన నీళ్ళు పడలేదు. ఇంకో ప్రదేశంలో బోర్‌వెల్ 75 అడుగులు వేశారు, నీళ్ళు పడలేదు. ఆ ప్రదేశంలో పెద్ద బండరాయి పడింది. కూలీలను పెట్టి తవ్వించారు. అక్కడ మొత్తం బండరాయి తప్ప ఇంకేమీ లేదు. ఇంతలోకి విషయాలన్నీ తెలుసుకున్న గణపతి బాబు అన్నయ్య విజయ్‌బాబు వీళ్ళు ఉంటున్న ప్రదేశానికి వచ్చాడు.

జరిగిందంతా చెప్పి గణపతి బాబు అన్నయ్యని కౌగిలించుకుని ఏడ్చాడు. నువ్వేమి భయపడకు గణపతి, నిన్ను అన్నివిధాలా నేను ఆదుకుంటాను అని ఓదార్చాడు. ఆ మరుసటి రోజు ఉదయాన్నే ఆ బోర్లు తవ్విన ప్రదేశాల్ని విజయ్‌బాబు పరిశీలించాడు. రెండోచోట పడ్డ బండరాయిని చూసి ఆశ్చర్యపోయాడు. అది అత్యంత ఖరీదైన గెలాక్సీ రాయి. తమ్ముడికి విషయమంతా చెప్పాడు. ప్రభుత్వసంబంధమైన ఫార్మాల్టిస్ అన్నీ దగ్గరుండి పూర్తి చేయించాడు విజయ్‌బాబు. అప్పుడు చెప్పాడు తమ్ముడికి అరెయ్ అది రాయి కాదురా బంగారు కొండ, అత్యంత ఖరీదైన గెలాక్సీ రాయి, యాభై ఎకరాలలో గెలాక్సీ రాయి ఉందంటే నువ్వు ఎన్నికోట్లు సంపాదిస్తావో నీకే తెలియదు. అంతగొప్ప సంపద నీకు భగవంతుడు ఇచ్చాడురా అని వివరంగా చెప్పాడు. విమల, గణపతి బాబు చాలా సంతోషంగా ఉన్నారు. గెలాక్సీ రాయి మైనింగ్ ప్రొప్రైటర్‌గా గణపతి బాబు కోట్లు సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి పట్టణంలోను ఇల్లు, అపార్ట్‌మెంట్స్ కట్టుకున్నాడు. వందలాది ఎకరాల మామిడి తోటల్ని, కొబ్బరి తోటల్ని, మాగాణిని కొనుగోలు చేశాడు. విమల విజయ్‌బాబుకి కొంత వాటా ఇద్దామని భావించింది. బావగారు మీక్కూడా కొంత వాటా ఇవ్వాలనుకుంటున్నాము అని విజయ్‌బాబుతో చెప్పారు. అమ్మ మీ అభిమానానికి సంతోషం నాకు ఎలాంటి వాటా అక్కర్లేదు, మీరిచ్చినా నేను తీసుకోను, మీరు బాగున్నారు నాకు అంతేచాలు అన్నాడు. గణపతి అన్నయ్య ఇదంతా నీ దయ వల్లే కదా జరిగింది. నువ్వు వాటా తీసుకోకపోతే ఎలా, నాకు ఎలాంటి వాటా వద్దురా. అమ్మానాన్న పేరు మీద ఒక అన్నదాన సత్రం కట్టు. మనకి జన్మనిచ్చిన వారిని మనం మర్చిపోకూడదు. నాకు ఇదే సంతోషం అన్నాడు. అమ్మానాన్న పేరు మీద గణపతి బాబు పెద్ద అన్నదాన సత్రాన్ని కట్టాడు.

మాతృదేవోభవ – పితృదేవోభవ.

శంభోమహాదేవ !

రవి - వైద్యవిద్య - పరిశోధకుడు

ప్రఖ్యాతి చెందిన ఒక దేశంలో ఠాకూర్ అనే ఒక డాక్టర్ ఉన్నాడు. ఆయన డాక్టరే కాదు, వైద్యవిద్య పరిశోధకుడు. ఎక్కువ సమయం ప్రయోగాల కోసమే వెచ్చించేవాడు. ప్రయోగాలకు అవసరమైన డబ్బు కోసం ఎన్నో ఆస్తులు అమ్మేశాడు. ఎన్నోరకాల మందులను కనుగొన్నాడు, మానవాళికి సేవ చేశాడు. అతను కీర్తిప్రతిష్టలు కోరుకుంటాడు కానీ డబ్బులు కోరుకోడు. తన పరిశోధనా ఫలితాల వల్ల కనుగొన్న మందులను, వాటి ఫార్ములాను ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చేవాడు. ఆయన ఎంతోకాలంగా అనుకుంటున్న ఒక ప్రయోగం విజయవంతమైంది. నేను కూడా వెళ్ళి పరిశీలించి వచ్చాను. సిగరెట్టు, మద్యం మాన్పించే ప్రత్యామ్నాయాన్ని డాక్టర్ ఠాకూర్ కనుగొన్నాడు. అందరికీ సిగరెట్లు ఇచ్చారు, అందరూ సిగరెట్లు తాగారు. కొంతమంది నాలుగైదు సిగరెట్లు కాల్చారు. సిగరెట్టు కాలుస్తున్న అనుభూతి కలిగిందే కానీ మరో రకమైన అనుభూతి ఏదీ కలగలేదు. తర్వాత మద్యం గ్లాసులో పోసుకొని తను తాగుతూ అందరికీ మద్యం బాటిల్స్ ఇచ్చాడు. అందరూ మద్యం తాగుతున్నారు. మద్యం తాగుతున్న ఫీలింగ్ కలిగేది. ఏమాత్రం తేడా కొద్దిగా కూడా లేదు. మత్తు కూడా వచ్చింది. మద్యం వాసన ఎలా ఉంటుందో ఇది అలాగే ఉంది. దీని రంగు, రుచి కూడా మద్యంలాగే ఉంది. ఇది ఈ నోట, ఆ నోట అందరికీ తెలిసింది. అయితే ఇతను తయారు చేసిన సిగరెట్ల వల్ల కానీ, మద్యం వల్లకానీ ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు. అనుభూతి మాత్రం సిగరెట్ కాల్చినట్లే ఉంటుంది. మద్యం తాగినట్లే ఉంటుంది. దీనిని ప్రభుత్వానికి అందజేసి ప్రజలకు సేవ చేయాలి, సిగరెట్లు, మద్యం వల్ల ఎలాంటి దుష్ఫలితాలు ఏర్పడకుండా తాను తయారు చేసిన వాటిని ప్రభుత్వం మార్కెట్‌లోకి పంపిస్తే, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ప్రజల ఆరోగ్యం కూడా చెడిపోదు. ఈ రకమైన ప్రయోగం విజయవంతం కావడం మద్యం తయారు చేసే కంపెనీలకు, సిగరెట్లు తయారు చేసే కంపెనీలకు గొడ్డలివేటు అవుతుంది. వాళ్ళందరు ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈయన మీద నిఘా పెట్టారు. ఈయన ఫార్ములా అందజేయడానికి హెల్త్ మినిస్టర్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. అన్నీ సర్దుకొని హెల్త్ మినిస్టర్ దగ్గరకి కారులో బయలుదేరాడు. సిండికేట్ వాళ్ళకి అమ్ముడుపోయిన డ్రైవర్ కారు డ్రైవ్ చేస్తున్నాడు. ఎదురుగుండా వేగంగా లారీ వస్తుంది. కారు స్పీడ్ పెంచి తను కిందకి దూకేశాడు. కారు వెళ్ళి లారిని గుద్దుకుంది, డా॥ ఠాకూర్ అక్కడికక్కడే మరణించాడు. సిండికేట్ వాళ్ళు నియమించిన గుండాలు హడావుడిగా కారు దగ్గరకు వెళ్ళి, ఆయన సూట్‌కేసుని తీసుకుని, సిండికేట్ వాళ్ళకి అందించారు. ఇది చాలా పెద్ద విషయం కాబట్టి డ్రైవర్ తాగి యాక్సిడెంట్ చేశాడని ఒక అబద్ధం కల్పించి, దానిని నిజమని పత్రికల్లో వ్రాయించారు. ఏ వ్యక్తి అయినా, ఏ నాయకుడైనా, ఏ వృత్తిలో ఉన్నవాడైనా ప్రజలకు సహాయం చేయాలని గట్టి సంకల్పంతో ఉంటే ప్రజల జాతకాలు బాగాలేనప్పుడు ఆ వ్యక్తి శాశ్వతంగా దూరమైపోతాడు. దీనిని సామూహిక దరిద్ర్యం అంటారు.

శంభోమహాదేవ

సామూహిక దుష్టగ్రహ దశలు – ప్రభావాలు.

పూణెలోని ఒక కాలనీలో సదాశివ్ దేశ్‌ముఖ్ అని ఒక ఆయన ఉండేవాడు. ఆయన భార్య పేరు భవాని. సదాశివ్ దేశ్‌ముఖ్ ఇన్‌కంటాక్స్ అధికారిగా పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. ఆయనకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల, అమ్మాయి పేరు లక్ష్మీబాయి. అమ్మాయికి పెళ్ళి చేయాలన్న ఉద్దేశ్యంతో జాతకం చూపించడానికి నా దగ్గరకు వచ్చారు. నేను అమ్మాయి జాతకం పరిశీలించాను. నాకు మీ ఇంట్లో అందరి జాతకాలు కావాలండి, అప్పుడు కానీ నేను ఏ విషయం చెప్పలేను అన్నాను. ఓ పదిరోజుల తర్వాత ఆయన మగపిల్లలు ఇద్దరి జాతకాలు, ఆయన జాతకం, భార్య జాతకం తీసుకుని వచ్చాడు. అన్ని జాతకాలు జాగ్రత్తగా పరిశీలించాను. ఈ అమ్మాయికి పెళ్ళి జరిగే అవకాశం లేదు, జరగకపోవడానికి కూడా కారణాలు ఏమీ లేవు, అమ్మాయి చదువుకుంది, అందగత్తె, ఉద్యోగం చేస్తుంది, పెళ్ళి అయ్యే సూచనలు మాత్రం కనబడడం లేదు. ఓ పదినిమిషాల పాటు నాకేమీ అర్థం కాలేదు. ఇంట్లో అందరికీ నడుస్తున్న దశ చూద్దామని చూశాను, అలా ఇరువై నిమిషాల సేపు జాతకాలు పరిశీలించాను. సాధారణంగా నేను ఏ జాతకమైనా చూస్తే రెండు నిమిషాల్లో నాకర్థమైపోతుంది మూడవ నిమిషంలో ఫలితం చెప్పేస్తాను కానీ ఇక్కడి పరిస్థితి వేరుగా ఉంది. నేను దేశ్‌ముఖ్ గారికి ఒకే మాట చెప్పాను. మీ ఇంటిల్లిపాది అందరి పేరుమీద అఘోరపాశుపత హోమం, అమృతమహాపాశుపత హోమం, మృత్యుంజయ హోమం చేయించండి, తర్వాత పెళ్లి విషయం మాట్లాడదామని చెప్పాను. ఆయన కొంత అసంతృప్తికి లోనయ్యారు. నేను అడుగుతున్నదేమిటి? మీరు చెప్తున్నదేమిటి ? సిద్ధాంతిగారు అన్నాడు. ఇంతకంటే వివరంగా నేను చెప్పలేను. కుటుంబం మొత్తానికి అరిష్టం సూచిస్తుంది, అందరికి పాపగ్రహాల దశలే నడుస్తున్నాయి. నేను చెప్పిన పరిహారాలు చేయించండి అన్నాను. ఆ పరిహార క్రతువులు చేసే విధానం వివరంగా వ్రాసిచ్చి పంపాను. ఏం జరిగిందో, ఎలా జరిగిందో కానీ వాళ్ళు ఓ బాబాగారిని కలిసి అమ్మాయికి పెళ్ళి నిశ్చయం చేసుకున్నారు. నిశ్చితార్థం కూడా జరిగిపోయింది. వీళ్ళ ఇంట్లో ఒక పోర్షన్‌లో నలుగురు విద్యార్థులు అద్దెకు ఉంటున్నారు. వాళ్ళు దాదాపు ఐదు సంవత్సరాల నుండి అక్కడ అద్దెకు ఉంటున్నారు. ఆ కాలనీలో జరిగే ప్రతి మంచి పనికి, ఉత్సవాలకు, ఊరేగింపులకు, అన్నదానానికి ఇలాంటి కార్యక్రమాలన్నింటికీ సహకరించేవాళ్ళు, ముందుండేవాళ్ళు. ఎవ్వరికీ ఎలాంటి అలవాట్లు లేవు. కాలేజీ నుండి సాయంత్రం ఏడింటికి వస్తారు. భోజనం వండుకుని తిని తొమ్మిది గంటలకల్లా పడుకునేవాళ్ళు. చాలా బుద్ధిమంతులైన పిల్లలుగా ఆ కాలనీలో వాళ్ళకు మంచి పేరు ఉంది. కాలం నడుస్తోంది. నేటివ్ ప్లేస్‌కి వెళ్ళివస్తామని దేశ్‌ముఖ్ గారికి చెప్పి ముఖ్యమైన కాగితాలు ఉన్న పెట్టెలు రెండు వాళ్ళింట్లో భద్రపరచమన్నారు. నేటివ్ ప్లేస్‌కి వెళ్లినప్పుడల్లా ఇలా దాచడం మామూలే గనక ఆ రెండు పెట్టెల్ని తీసుకువెళ్ళి వాళ్ళింట్లో భద్రపరిచారు, వెళ్ళొస్తామని సెలవు తీసుకుని వెళ్ళిపోయారు. ఓ వారం రోజుల తరువాత ఢిల్లీలో ఓ ముఖ్యమైన ప్రాంతంలో ఆత్మాహుతి దాడి జరిగింది.

చాలామంది చనిపోయారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధానమంత్రి పాకిస్తాన్‌ని గట్టిగా హెచ్చరించాడు. పోలీసులు రంగంలోకి దిగారు, ఈ ఆత్మాహుతి దాడి చేసిన వాళ్ళ వివరాలు సేకరించడానికి ప్రయత్నం చేశారు. అందరి దేహాలు రక్తపు ముద్దల్లాగా ఉన్నాయి, ఎవరి మొహం గుర్తు పట్టేదిగా లేదు, పైగా సగానికి పైగా కాలిపోయి ఉన్నాయి. శవాల జేబులు వెదికారు, బూట్లు వెతికారు. ఏ రకమైన ఆధారం దొరకలేదు. హోమ్ మంత్రి పోలీసుల మీద మండిపడ్డాడు. దాంతో సిబిఐ వాళ్ళు రంగంలోకి దిగారు. ఆ ప్రదేశం మొత్తాన్ని నిశితంగా ఇరువై గంటలు పరిశీలించారు. 90% తగలబడిపోయిన ఒక రేషన్ కార్డు కనబడింది. కార్డు మొత్తం తగలబడిపోయింది. పైన రేషన్‌కార్డు నెంబర్ మాత్రం కనబడుతుంది. నెంబర్ ప్రక్కన రాష్ట్రం పేరు కొద్దిగా కనబడుతుంది. నానా చావు చచ్చి ఆ రేషన్ కార్డు నెంబర్, అది ఏ రాష్ట్రానికి సంబంధించినది తెలుసుకున్నారు. ఇక పరిశోధన వేగం చేశారు. ఆ రేషన్ కార్డు ఎవరిదో వాళ్ళు ఎక్కడుంటారో, ఇతరాత్ర వివరాలు అన్నీ మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర పోలీసులు సిబిఐ వాళ్ళకి సమాచారం ఇచ్చారు.

పోలీస్ బలగం మొత్తం దేశ్‌ముఖ్ గారి ఇంటిని చుట్టుముట్టింది. పాతికమంది పోలీసులు లోపలికి వెళ్ళారు. దేశ్‌ముఖ్ గారు ఎదురొచ్చారు. ఇక్కడ ఎవరెవరు ఉంటారని అడిగాడు, మా కుటుంబం ఉంటుంది, పక్క పోర్షన్‌లో నలుగురు విద్యార్థులు ఐదేళ్ళుగా అద్దెకు ఉంటున్నారు అని వివరంగా అన్ని విషయాలు చెప్పారు. పోలీసులు తాళం పగలకొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ వాళ్ళకు ఉగ్రవాద సాహిత్యం, జీహాద్ గురించిన కాగితాలు అవన్నీ కనబడ్డాయి. ఇళ్ళంతా గాలించారు ఇవి తప్ప ఏమీ దొరకలేదు. వెంటనే పోలీస్ కమీషనర్ దేశ్‌ముఖ్ ఇంటిని సోదా చేయమని చెప్పాడు. ఇరువై మంది పోలీసులు ఇంట్లోకి ప్రవేశించి అనువణువు గాలించారు. వాళ్ళకు రెండు పెట్టెలు కనబడ్డాయి. ఆ పెట్టెలు పక్క పోర్షన్‌లో ఉన్న స్టూడెంట్స్‌వి, అదే చెప్పాడు దేశమ్‌ముఖ్. పెట్టెలు పగలగొట్టి చూశారు. అందులో రివాల్వర్‌లు, బాంబులు, ఏకె 47 తుపాకులు, కత్తులు ఇలాంటివన్నీ కనబడ్డాయి. తీవ్రవాదులకు అశ్రయం కల్పించారన్న నేరంతో దేశ్‌ముఖ్ కుటుంబం మొత్తాన్ని స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ కోర్టు పద్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. ఎన్నిసార్లు, ఎన్నినెలలు ప్రయత్నించినా కోర్టులో బెయిల్ రాలేదు. సామూహికమైన దుష్టదశలు నడుస్తున్నప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతాయి. సామూహిక దుష్టదశలు నడుస్తున్నవారు ఒకేకారులో ప్రయాణం చేయడం, విహారయాత్రాలకు వెళ్ళడం, పెళ్ళిళ్ళకు వెళ్ళడం, బోటు షికారుకు వెళ్ళడం ఇలాంటివి మానుకోవాలి. రైలు, బస్సు ప్రయాణాలు చేయవచ్చు తప్పదు గనుక. అదికూడా తప్పనిపరిస్థితిలో.

శంభోమహాదేవ

శుక్రగ్రహ అనుగ్రహం - ఫలితాలు

ఇది చాలాకాలం క్రితం జరిగిన సంఘటన. మా ఊళ్ళో వడ్రంగి సాంబయ్య అనే మేస్త్రీ ఉండేవాడు. అతను వడ్రంగి పని చేస్తాడు కాబట్టి, అందరూ వడ్రంగి సాంబయ్య అని పిలిచేవారు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి సుమలత, రెండవ అమ్మాయి లక్ష్మీలత. పెద్దమ్మాయి పెళ్ళిచేసి అప్పుల పాలయ్యాడు. ఇల్లు గడవడం కష్టంగా ఉంది. ఒక రోజు నేను కబురుపెడితే నా దగ్గరకు వచ్చాడు. నేను దేవదారు గంధపు చెక్కలతో చిన్న పూజామందిరం తయారు చేయమని చెప్పాను. దేవదారు గంధపు చెక్కలు నేనే ఇచ్చాను. రోజూ వరండాలో కూర్చొని పనిచేసేవాడు. ఓ రోజు మాటల్లో తన బాధలన్నీ చెప్పాడు. అమ్మాయి పెళ్ళిచేసి అప్పుల పాలయ్యాను, ఇల్లు గడవడం కష్టంగా ఉందని, రెండవ అమ్మాయికి అసలు పెళ్ళే చేయలేను, నా బ్రతుకు ఇలా తయారైంది అని బాధపడ్డాడు. నేను సాంబయ్య నీ జాతకం ఉందా అని అడిగాను. అంటే నువ్వు పుట్టిన తేది, సమయం, పుట్టిన ఊరు కావాలి అన్నాను. అవన్నీ ఏవీలేవు సిద్ధాంతిగారు, అమావాస్య నాడు పుట్టానని మా అమ్మ అంటుండేది, అంతకుమించి నాకేమీ తెలియదు. మీ రెండవ అమ్మాయి లక్ష్మీలత జాతకం ఉందా అని అడిగాను. అమ్మాయి పుట్టిన వివరాలన్నీ ఇంట్లో పుస్తకంలో వ్రాసి ఉన్నాయండి అని చెప్పాడు. మరుసటి రోజు తీసుకురమ్మన్నాను, తీసుకువచ్చాడు. జాతకం చూసాను, జాతకం చాలా బాగుంది. పితృస్థానాధిపతి అయిన శుక్రుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. పైగా మిత్రగ్రహం అయిన బుధుడితో కలిసి ఉన్నాడు. ఆ అమ్మాయికి శుక్ర మహర్దశ నడుస్తుంది. నీకేమీ పర్వాలేదు సాంబయ్య, నీకు మంచి భవిష్యత్తు ఉంది అని చెప్పి **"ఐశ్వర్యనాగిని"** డబ్బా ఒకటి చేతికి ఇచ్చాను. అది ఉపయోగించుకునే విధానం చెప్పాను. పూజామందిరం పూర్తయ్యింది. డబ్బులు ఇచ్చి పంపించేశాను. మా ఊరి బయట భవంతిలో వడ్రంగి పని చేయడానికి ఒప్పుకున్నాడు సాంబయ్య, ఆ భవంతి యజమాని ఎంతమందిని అడిగినా ఊరు బయట కదా అంత దూరం రాలేము కదా అన్నారు. సాంబయ్య మాత్రం ఒప్పుకున్నాడు. అక్కడ చెదలు పట్టిన దర్వాజాలను తొలగించి కొత్త దర్వాజాలు అమరుస్తున్నారు. పాత దర్వాజాలు బాగా చెదలు పట్టి ఉన్నాయి. యథాప్రకారం మూడవ రోజు కూడా పనికి వెళ్ళాడు. ఓ దర్వాజాను సుత్తెతో కొడుతున్నాడు. అది పాత దర్వాజ. అంతా చెదలు పట్టిపోయి ఉంది. రెండు దెబ్బలు కొట్టగానే అది కిందపడిపోయింది. వెంటనే గోడలో నుండి వజ్రాలు కింద పడ్డాయి. సాంబయ్య అవన్నీ ఏరుకుని చేతిలో పెట్టుకుని చూశాడు, మొత్తం 12 వజ్రాలు. వాటిని భద్రపరుచుకుని ఇంకో నాలుగు దర్వాజాలు పగలకొట్టాడు. అన్నిచోట్ల చెదలు తప్ప ఏమీ బయటపడలేదు. ఇంకో దర్వాజ పగలకొట్టాడు, దాని గోడలో నుండి వజ్రాలు కిందపడ్డాయి. అవి మొత్తం ఏరుకుని లెక్కపెట్టాడు. ఇరువై వజ్రాలు, అందులో మూడు వజ్రాలు చాలాపెద్దవి. వాటిని కూడా భద్రపరుచుకుని ఇంట్లో దాచిపెట్టి, భవంతి పని పూర్తిచేశాడు. తరువాత కొంతకాలం గడిచాక ఒక్కొక్క వజ్రం అమ్ముకుంటూ వచ్చాడు. ఓ సినిమా హాలు కట్టాడు. నాలుగు అంతస్తుల బిల్డింగ్ కట్టాడు. వంద ఎకరాల నిమ్మతోట కొన్నాడు. అతని జీవితమే మారిపోయింది. దొరికిన వజ్రాల విలువ ఎంతో ఎన్ని వజ్రాలు అమ్మాడో, ఎన్ని దాచాడో, ఎంత డబ్బు వచ్చిందో సాంబయ్యకి తప్ప మరెవరికీ తెలియదు. ఇదే ఆకస్మిక అదృష్టం. శుక్రగ్రహం ఇచ్చే ఫలితం.



శంభోమహాదేవ

షిరిడీ మహాసమాధి
సమస్త సౌఖ్యాలకు వారధి

రుద్రాంశ సంభూతుడు పరమేశ్వర మానసపుత్రుడు కోట్లాది జనుల భక్తికి, తపస్సుకు మెచ్చి సామూహికంగా భక్తులందరికీ పరమేశ్వరుడు ఇచ్చిన వర దర్శనం, అభయహస్తం శ్రీ షిరిడీ సాయిబాబా అవతారం. రుద్రావతి–ఇతిరుద్ర: దు:ఖములను నివారించువాడు అని అర్థము. శుభంకరోతి ఇతి శంకర: (శంకరోతి) శుభములు, శక్తి కలుగజేయువాడు అని అర్థము. శంకరుడు దు:ఖములను నివారించి భక్తులు కోరిన వెంటనే శుభములు కలుగజేస్తున్న శ్రీ బాబావారు రుద్రాంశసంభూతులే. ఇట్టి కారణజన్ములు ఉత్తమ గ్రహస్థితిని ఎంచుకొని ఆ సమయమందు భూమిపై అవతారాన్ని దాల్చెదరు. తమ కార్యక్రమాలు నిర్వర్తించి దేహత్యాగానంతరము బ్రహ్మాండములో విలీనమగుట ఇది సృష్టిక్రమంలో ఒక భాగమని భగవద్గీత ప్రమాణము. దేహ త్యాగానంతరము తమ మహిమల్ని ఉద్దీప్తింపచేసి పన్నులను కాపాడుతారా, లేక మరోమానవ జన్మను పొంది ఉద్ధరిస్తారా ? రెండింటికి వారు సమర్థులేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శ్రీ షిరిడీ సాయిబాబావారి సూక్తులలో సమాధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అట్టి సమాధిస్థితి చెందుటకు వారు దేహత్యాగము చేసిన సమయము గ్రహస్థితి గురించి పరిశీలనా ప్రస్తావన. విశిష్ట గ్రహస్థితిలో తాను నిర్ణయించుకున్న సమయమునందు శ్రీ షిరిడీ సాయిబాబా దేహత్యాగము చేశారన్నది జగద్వితము. అనంతమైన ఈ ప్రపంచంలో అనన్య సామాన్యమైన మహిమలు నేటికీ కనిపిస్తున్నాయి, వినిపిస్తున్నాయి. సమాధి నుండే సర్వకార్యాలు నిర్వర్తించగలనని వారు చెప్పిన – విషయంలో ఆచరణలో సుస్పష్టం. తమ సమాధి ఎక్కడ ఏ విధంగా ఉండాలో సాయిబాబా భక్తులకు స్పష్టంగానే సూచించారు. ప్రస్తుత మందిరంలోనే తన సమాధి నిర్మితమౌతుందని బాబావారు అంతర్లీనంగా తన భక్తలకు సూచించారు. దేహత్యాగ ముహూర్తము కూడా వారి నిర్ణయమే. తత్ ముహూర్త గ్రహస్థితి వారికి విదితమే అవధూతలు నిర్యాణ సమయంలో సైతం నిర్వర్తించవలసిన కార్యములను దృష్టిలో ఉంచుకొని తదనుగుణమైన గ్రహస్థితిని అనుసరించే దేహత్యాగము చేయుట జరుగుతుంది. శ్రీ బాబావారి మహిమలు, చరిత్ర వారి నిర్యాణ ఘడియలు, గ్రహస్థితిపై విషయాల్ని ధృవీకరిస్తున్నాయి. 1918 అక్టోబర్ 15వ తేదీన మంగళవారము మధ్యాహ్నము 2.23 ని॥ దశమి వెళ్ళి ఏకాదశి ఘడియలు ప్రారంభమైన మకరలగ్న, మకరరాశిలో పాంచ భౌతిక దేహాన్ని విడిచారు. ఆయుఃకారకుడైన శని లగ్నాధిపతినిగా గల ఈ లగ్నము పట్టుదల, నైతిక ధర్మచింతన, సన్యాసయోగము, అతీంద్రీయశక్తులు, దీర్ఘకాలిక ఆయుర్భావము దీర్ఘకాల

శ్రీబాబావారి పాంతభౌతిక దేహ త్యాగము చేసినప్పటి గ్రహస్థితి

		కే	గు
	15-10-		
ల చం	1918		శ
	కు రా		ర శు బు

స్థిరత్వము కలిగియుండుట మొదలగు భావాలను సూచించునది. పాపగ్రహములు బలహీనములై శుభ గ్రహములు బలవత్తరమై లగ్నాధిపతి అష్టమ స్థితిలో నుండగా బాబావారు పాంచభౌతిక దేహాన్ని విడిచారు. ద్వాదశరాశులలో మొదటిది మేషము. మకరం పదవ స్థానం. ఈ స్థానమునకు కర్మస్థానమని పేరు. భక్తజనుల కర్మపరిపక్వతకు జీవనమునకు తాను గురువునై ఉద్ధరించగలనని దీని పరమార్థము. ప్రారబ్ధకర్మననుసరించి సంభవించే ఎట్టి కష్టముల నుండైనా రక్షించగలనని, వాటికి కారకుడూ, నాయకుడూ తానేనని, శాస్త్రార్థము మకర నక్షత్రమునకు ఓ ప్రత్యేకత గలదు. ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యభగవానుడు మకరరాశిలో ప్రవేశించినప్పుడే మకర సంక్రమణము ప్రారంభమగును. వేదాంత సంబంధమైన యోగాలు పరిశీలించునపుడు మకరలగ్నాధిపతి మకరరాశి స్థితి గ్రహములను పరిశీలించి ఫలితములు చెప్పడం జరుగుతుంది. జనవశ్యమునకు జన ఆకర్షణకు మకర రాశ్యాధిపతి శనే కారకుడు సర్వజన పాలన రక్షణ ధ్యేయంగా శ్రీ షిరిడీ సాయిబాబా కలియుగాంతము వరకూ తన కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈ మకరలగ్న, మకరరాశియందు నిర్యాణం చెందారని గ్రహశాస్త్ర పరిశీలనాంశములో తెలియజేయదగినది. ఒక్కొక్క విషయాన్ని ఒక్కొక్క వేరు వేరు విధములుగా, వారి శాస్త్రసంబంధమైన జ్ఞానాన్ని అనుసరించి పరిశీలిస్తారు. పరమేశ్వర దయాలబ్ధమైన జ్యోతిష్య పరిజ్ఞానాన్ని అనుసరించి నేను పరిశీలించిన అంశాలు మనవి చేశాను.



శంభోమహాదేవ

శనిగ్రహ ప్రభావం - ఫలితాలు

శనైశ్చరుడు ధర్మానికే పట్టం కడతాడు.

అది 1984వ సంవత్సరంలో ఒరిస్సాలో జరిగిన ఓ సంఘటన. రణధీర్ వర్మ ఐ.జి, యాంటి కరెప్షన్ బ్యూరో. ఇతను మంచి పోలీస్ అధికారి. న్యాయంకోసం, ధర్మంకోసం పోరాడుతాడు. ఎవరైనా, ఏదైనా తప్పు చేస్తే అది తనకే జరిగిందని భావిస్తాడు. నేరస్థులను చిత్రహింసలకు గురిచేస్తాడు. ఎటువంటి నిజాన్నైనా కక్కిస్తాడు. ఇతనికి శని మహర్దశ నడుస్తుంది. శని ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఇతను చాలా నిజాయితీపరుడు. వృత్తిధర్మం పట్ల అంకితభావం కలవాడు. ఇంకో కోణంలో అందరికీ చేతనైన సహాయం చేస్తాడు. తాను పెద్దపోలీస్ ఆఫీసర్ అయినా డ్రైవర్లతో, కానిస్టేబుల్స్‌తో కూడా కలిసి సరదాగా ఉంటాడు. వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకుంటాడు. వాళ్ళకు వీలైనంత వరకు సహాయం చేస్తాడు. ప్రతి మంచిపనికి ముందుంటాడు. వృత్తిసంబంధమైన విషయాల్లో ఇతను ఎవరి మాటా వినడు. నేరము–శిక్ష ఇదే ఇతని సిద్ధాంతం. ఒకసారి అతని డ్రైవర్ ప్రకాష్‌కు యాక్సిడెంట్ జరిగి చాలా రక్తం పోయింది. ఇతనికి అర్జెంటుగా రక్తం ఎక్కించకపోతే బ్రతకడని డాక్టర్లు నిర్ణయించుకున్నారు. ప్రకాష్‌కు కావల్సింది 'వో' నెగిటివ్ రక్తం. ఆ రక్తం హాస్పటల్‌లో అందుబాటులో లేదు. ప్రకాష్ మృత్యువుతో పోరాడుతున్నాడు. అక్కడున్నవాళ్ళలో ఎవరికీ కూడాను ఇతని గ్రూపు రక్తం లేదు. ఇంతలో డ్రైవర్ ప్రకాష్‌ని చూడడానికి రణధీర్ వర్మ హాస్పటల్‌కి వచ్చాడు. డాక్టర్లు పరిస్థితి వివరించారు. అర్జెంటుగా వో నెగిటివ్ రక్తం కావాలని చెప్పారు. రణధీర్ వర్మ నాది కూడా వో నెగిటివ్ రక్తమే, నా రక్తం తీసి అతనికి ఎక్కించండి అన్నాడు. డాక్టర్లు అదే చేసారు. ప్రకాష్ ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రకాష్ భార్య రాధిక గర్భవతిగా ఉంది, ఎనిమిదవ నెల. ఆమె కూడా హాస్పటల్‌కి రావడంతో రణధీర్ వర్మకు ఈ విషయాలు తెలిసాయి. వారం రోజులు గడిచాక డ్రైవర్ ప్రకాష్ ఆఫీస్‌కు వచ్చాడు. డ్యూటీలో చేరుతున్నాను సార్ అన్నాడు. దాంతో రణధీర్ వర్మ నువ్వు డ్యూటీ ఏమీ చెయ్యక్కర్లేదు, ముందు నీ భార్యను జాగ్రత్తగా చూసుకో, నీకు నెలరోజులు మెడికల్ లీవ్ శాంక్షన్ చేస్తున్నాను అని పదివేలు చేతిలో పెట్టి ఇంటికెళ్ళమన్నాడు. ప్రకాష్ నేను బాగానే ఉన్నాను, డ్యూటీ చేస్తాను సార్ అన్నాడు. నాకన్నీ తెలుసు నెలరోజులు తరువాత డ్యూటీలోకి రా, ముందు ఇంట్లో నీ భార్యను చూసుకో అని అభిమానంగా అన్నాడు. ప్రకాష్ సెల్యూట్ చేసి బయటకు వచ్చాడు. నెలరోజులపాటు భార్యను చక్కగా చూసుకున్నాడు. ఆయనిచ్చిన పదివేలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. పుట్టిన పిల్లవాడికి రణధీర్ వర్మ పేరే పెట్టుకున్నాడు ప్రకాష్. డ్యూటీలో చేరాడు. కాలం అలా గడుస్తూ ఉంది. ఎ.సి.బి. ఐ.జి గా రణధీర్ వర్మకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దపేరు వచ్చింది. ఎంతోమంది లంచగొండుల్ని పట్టుకున్నాడు. కేసులు పెట్టి జైళ్ళకు పంపించాడు. ఆఫీస్‌లలో లంచాలు తీసుకోవాలంటే ఉద్యోగస్థులు భయపడే పరిస్థితి వచ్చింది. చాలాకాలంగా రణధీర్ వర్మ ఆదిత్య పట్నాయక్ అనే అధికారి మీద నిఘా పెట్టాడు. ఆదిత్య రాష్ట్రస్థాయి అధికారి. ఇతని జాతకంలో రాహు మహర్దశ నడుస్తోంది. నీటిపారుదల శాఖకు చీఫ్ ఇంజనీర్. అతని అవినీతి గురించి

పేపర్లో వ్రాసింది అని మాలిక అనే లేడి జర్నలిస్టుని రేప్ చేసి చంపేశాడు. రాష్ట్రవ్యాప్తంగా ఆదిత్య పట్నాయక్ తన అనుచరులను నియమించుకున్నాడు. ఏ పనైనా సరే లంచం ఇస్తేనే చెయ్యడం, లేకపోతే చేసేది లేదు. గట్టిగా ఎవరైనా ఎదురు తిరిగితే కొట్టడం, కొన్ని సందర్భాలలో చంపేయడం చేసేవాడు. ఓ చోట డ్యామ్ కడుతున్న ప్రదేశంలో ముంపు బారిన పడిన గ్రామాలకు కేంద్రప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. ముంపు గ్రామాలు మొత్తం 39. రమారమి 5 వేల మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రెండువేల కోట్ల రూపాయల్ని ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం కింద ఇచ్చింది. దానిని చెల్లించడానికి ఆదిత్య పట్నాయక్ అడ్డుపడ్డాడు. రైతు నాయకులతో మాట్లాడి నామమాత్రపు నష్టపరిహారం ఇస్తాము, రైతులందరినీ మీరు ఒప్పించండి అని చెప్పాడు. లక్ష రూపాయలు ఇవ్వాల్సిన చోట పదివేలు మాత్రమే ఇస్తానని సంతకం మాత్రం లక్షరూపాయలు తీసుకున్నట్లు ఉండాలని తేల్చి చెప్పాడు. రైతు నాయకులు అంగీకరించలేదు. ఉద్యమం లేవదీశారు. ప్రతిపక్షాలు మండిపడ్డాయి. మొత్తం రైతు నాయకులు ఎంతమంది ఉన్నారో కనుక్కోమని ఆదిత్య పట్నాయక్ తన అనుచరులకు చెప్పాడు. మొత్తం తొమ్మిది మంది. ఆ తొమ్మిది మందిని పిలిచి నేను చెప్పిన దానికి ఒప్పుకోండి, ఒక్కొక్కరికి పదిలక్షలు ఇస్తాను అన్నాడు. అందులో ఐదుగురు రైతు నాయకులు ఒప్పుకోలేదు. మేము కోర్టులోనే తేల్చుకుంటామని వెళ్ళిపోయారు. మిగిలిన నలుగురు రైతు నాయకులు ఆదిత్య పట్నాయక్‌తో లాలూచిపడి తలా ఇరువై లక్షలు తీసుకునేందుకు అంగీకరించారు. రైతులతో మేము సంతకాలు చేయిస్తామని హామీ ఇచ్చారు. వాళ్ళు ఇంకొక మాట కూడా చెప్పారు, మిగిలిన ఐదుగురు రైతు నాయకులు రైతులను రెచ్చగొడతారని వాళ్ళను అదుపుచేసే బాధ్యత మీదేనని స్పష్టంగా చెప్పారు. సరే అవన్నీ నేను చూసుకుంటానని చెప్పాడు ఆదిత్య పట్నాయక్. ఆదిత్య పట్నాయక్ తన సన్నిహితులలో ముఖ్యమైన వాళ్లని పిలిపించాడు. ఐదుగురు రైతునాయకుల గురించి వివరంగా చెప్పాడు. వారంరోజుల తరువాత వీళ్ళెవరూ బతికి ఉండకూడదు. వాళ్ళు బ్రతికారంటే మీరు చచ్చారే అని ఆదేశాలు జారీ చేశాడు. ఇతని అనుచరవర్గం రంగంలోకి దిగింది. ఐదుగురు రైతునాయకులని మూడు రోజుల్లో పట్టుకున్నారు. వాళ్ళను కిడ్నాప్ చేసి ఒరిస్సాలోని ఒక మారుమూల అటవీ ప్రాంతంలో చెట్లకు కట్టి కాల్చిపారేశారు. శవాలు గుర్తుపట్టకుండా పెట్రోలు పోసి తగలబెట్టారు. ఆ తరువాత అడ్డుచెప్పేవాళ్ళు లేకపోవడంతో కేంద్రప్రభుత్వం ఇచ్చిన రెండువేల కోట్లలో ఐదువందల కోట్లు రైతులకు పంచి 1500 కోట్లు మింగేశాడు ఆదిత్య పట్నాయక్. ఈ విషయం ఎలాగో బయటపడింది. పత్రికల్లో వ్రాయడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. ముఖ్యమంత్రికి జరిగిన విషయమంతా ఇంటలిజెన్స్ వర్గాలద్వారా తెలిసింది. ఆయన వెంటనే ఎసిబి విచారణకు ఆదేశించాడు. రణధీర్ వర్మ రంగంలోకి దిగాడు. అన్నిరకాల వివరాలు సేకరించాడు. చెల్లించినవి ఐదువందల కోట్లేనని రుజువులు, సాక్షాలతో సహా పట్టుకున్నాడు. నిద్రాహారాలు మాని ఈ కేసు కోసం శ్రమించాడు. అతని పక్కనే ఉన్న డ్రైవర్ ప్రకాష్ అన్నీ గమనిస్తూనే

ఉన్నాడు. రైతులను కాల్చి చంపిన ప్రదేశానికి వెళ్ళి అక్కడ ఆధారాలు సంపాదించాడు రణధీర్ వర్మ. చనిపోయిన ఐదుగురు రైతునాయకుల కుటుంబాలు విపరీతంగా ఏడ్చారు. వాళ్ళ వేదనరోదనలు రణధీర్‌ను ఎంతగానో ప్రభావితం చేశాయి. 1500 కోట్లు ఎక్కడెక్కడ దాచింది తెలుసుకున్నాడు. కరెన్సీ, బంగారం, వజ్రాలు, రత్నాలు – ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు అనేక పట్టణాలలో ఉన్న ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్, ఖాళీస్థలాలు, కమర్షియల్ కాంప్లెక్సులు, సినిమాహాళ్ళు, వేల ఎకరాల భూమి అన్నీ పట్టుకున్నాడు. వెయ్యికోట్లు ఇస్తాను వదిలెయ్యి అన్నాడు ఆదిత్య పట్నాయక్, నన్ను కొనే డబ్బులు నీ దగ్గర లేవులే అన్నాడు రణధీర్ వర్మ. రాష్ట్రమంతా సంచలనమైంది ఈ వార్త. ఎ.సి.బి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు, ఆదిత్య పట్నాయక్‌కు 14 రోజులు రిమాండ్ విధించారు, తరువాత బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఇతనికి తప్పకుండా శిక్షపడుతుందని నమ్మకంతో ఉన్నాడు రణధీర్ వర్మ. ఏం జరిగిందో ? ఏమో ఆదిత్య పట్నాయక్ మీద ఉన్న కేసుని ఉపసంహరిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఆ జీవో తీసుకుని ముఖ్యమంత్రిని కలిశాడు, ఆదిత్య పట్నాయక్ చేసిన హత్యలతో సహా అన్ని విషయాలు రుజువులతో సహా ముఖ్యమంత్రికి చూపించాడు. కేసు ఉపసంహరించడం సరికాదు, ఈ కేసు విచారణ జరగాలి అని పట్టుబట్టాడు. ఈ కేసు విచారించడానికి మంత్రిమండలి అంగీకరించడం లేదు ఈ విషయంలో నేనేమీ చేయలేను అని తేల్చిచెప్పాడు ముఖ్యమంత్రి. రణధీర్ వర్మ రాజీనామా చేసి బరంపూర్ వెళ్ళిపోయాడు. వెయ్యి రూపాయలు, రెండు వేలు, ఐదు వేలు, వంద రూపాయలు లంచాలు తీసుకున్నవాళ్ళు జైళ్ళలో మగ్గుతున్నారు, వాళ్ళ భార్యాబిడ్డలు అడుక్కుతింటున్నారు, వేల కోట్లు కొల్లగొట్టిన ఆదిత్య పట్నాయక్ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు. అన్నిటికంటే రణధీర్ వర్మను బాధించింది ఐదుగురు రైతు నాయకులను చంపించిన సంఘటన. డ్రైవర్ ప్రకాష్ వచ్చి రణధీర్ బరంపూర్‌లో కలిసాడు. రకరకాల విషయాలు ఓ వారంపాటు మాట్లాడుకున్నారు. రణధీర్ తనప్లాన్ చెప్పాడు ప్రకాష్‌కు, ప్రకాష్ మీరు వద్దు నేనే చేస్తాను అన్నాడు. అంతటితో సంభాషణ ముగిసింది. అది భువనేశ్వర్ ఒరిస్సా రాజధాని. మధ్యాహ్నం 12 గంటలకు రోడ్డుమీద పెద్దగా జనసంచారం లేదు. ఆదిత్య పట్నాయక్ కారు డ్రైవ్‌చేసుకుంటూ ఒక చేత్తో సిగరెట్ కాలుస్తూ మెల్లిగా డ్రైవ్ చేస్తున్నాడు. ఇక ఎదురుగుండా చాలా దూరంలో ఓ లారీ వస్తుంది. ఆ లారీలో డ్రైవింగ్ సీట్‌లో ప్రకాష్ కూర్చొని డ్రైవ్ చేస్తున్నాడు. పక్కనే రణధీర్ వర్మ నల్లచొక్కా, నల్లప్యాంటు వేసుకుని కూర్చున్నాడు. ప్రకాష్ బాగా తాగి ఉన్నాడు, అయినా కంట్రోల్‌లోనే ఉన్నాడు. అశోక్‌లైలాండ్ లారీ వేగం పుంజకుంది. వేగం మరింత ఎక్కువైంది. అక్కడెవరో వ్యక్తి ప్రకాష్‌కి సిగ్నల్ ఇచ్చాడు. ప్రకాష్ లారీని ఇంకా స్పీడ్‌గా నడుపుతున్నాడు. నడుపుతూ నడుపుతూ రాంగ్ రూట్లోకి వెళ్ళి ఆదిత్య పట్నాయక్ నడుపుతున్న కార్‌ని బలంగా గుద్దేశాడు. పట్నాయక్ కారు మూడు పల్టీలు కొట్టి కిందపడింది. కారు ధ్వంసమైంది. ఆదిత్య పట్నాయక్ చితికిపోయిన రక్తపుముద్దలగా అయిపోయాడు. అతని ప్రాణాలు పోయాయని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పోలీసులు వచ్చారు, తాగి డ్రైవ్ చేసిన ప్రకాష్‌ని అరెస్టు చేశారు, ఆదిత్య పట్నాయక్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శని ఎప్పుడూ ధర్మం వైపే ఉంటాడు. ఆ ధర్మాన్ని రక్షించడానికి కొన్ని సందర్భాలలో అధర్మమార్గంలో కూడా వెళ్తాడు. ఆయనకు కావల్సింది సత్యమేవ జయతే.



నడిచే దైవం
జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి

జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి (మే 20, 1894 – జనవరి 8, 1994) కంచి కామకోటి పీఠం యొక్క జగద్గురు పరంపరలో 68వ వారు. పరమాచార్య మహాస్వామి మున్నగు పేర్లతో భక్తులు పిలిచేవాళ్ళు, ప్రార్థించేవాళ్ళు. “ధర్మాచరణకు ముఖ్యంగా కావల్సింది శ్రద్ధ” అంటారు స్వామి. మహాస్వామి సంకల్ప బలంతో ఈ పని ఫలాన సమయానికి పూర్తి కావాలంటే అయి తీరుతుంది. స్వామి దక్షిణ తమిళనాడులోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని విల్లుపురం గ్రామం నందు ఒక స్మార్థహోయసాల కర్ణాటక బ్రాహ్మణ కుటుంబంలో మే 20, 1894 నాడు అనూరాధ నక్షత్రంలో, సింహలగ్నంలో జన్మించాడు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి మహాలక్ష్మి – శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిగార్లు. వీరికి చిన్నతనంలో పెట్టబడిన పేరు స్వామినాథన్. జిల్లా విద్యాధికారిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్య శాస్త్రిగారికి స్వామివారు రెండవ అబ్బాయి. వారి ఇలవేల్పు కుంభకోణం దగ్గరలోనున్న స్వామిమలై ఆలయం. ప్రధాన దేవత స్వామినాథుని పేరుమీదుగా బాలుడికి స్వామినాథన్ అని నామకరణం చేశారు. ఆర్కాట్ అమెరికన్ మిషన్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం ఆరంభించారు. చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. స్వామి వారికి 1905లో ఉపనయనం జరిగింది. ఆ బాలుడు 13వ ఏటనే సన్యాస దీక్ష పుచ్చుకుని, కంచి కామకోటి పీఠం అధిష్ఠించారు. చంద్రశేఖర సరస్వతి కేవలం పీఠాధిపతులే కాక వారిలో ఒక రాజకీయవేత్త, చారిత్రక పరిశోధకుడు, ఒక శాస్త్ర ప్రభోదకుడు, జ్యోతిష్య శాస్త్రవేత్త, ఆధ్యాత్మికతరంగాన్ని ఎన్నింటినో దర్శించవచ్చు. నిండు నూరేళ్ళు విలక్షణమైన జీవితాన్ని గడిపి పాదచారియై, దేశమంతా సంచరిస్తూ ధర్మ ప్రభోదాలు చెప్పి, అనేక దివ్యశక్తులను ప్రదర్శించి, సనాతన ధర్మ పునరుద్ధరణకై జీవితాన్ని అంకితం చేసిన మహాపురుషులు స్వామి. ఈయన “నడిచే దేవుడి”గా ప్రసిద్ధికెక్కారు. స్వామి ఓ సారి తమిళనాడులోని చిదంబరం సమీపంలో ఆనందతాండవ పురంలో ఒక మూగబాలుడికి మాటలు రప్పించారు. స్వామి మతాతీతుడు. 1926లో కారంబుక్కుడు నుండి కుదుక్కోటకు వెళ్ళే దారిలో గుంపులు గుంపులుగా ప్రజలు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. వారిలో మహ్మదీయులూ ఉన్నారు. అలా ఓ మహ్మదీయుడు స్వామి పల్లకి మోశాడు. స్వామి అతనిని దగ్గరకు పిలిచి క్షేమం అడిగాడు. ఆ భక్తుడు ఆచార్యులవారి రూపంలో నా కళ్ళకు ‘అల్లా’ కనిపించాడన్నాడు. మహాపురుషులు మతాతీతులు కదా, భారతరాజ్యాంగం మతాన్ని “ప్రాథమిక హక్కు”గా గుర్తించడానికి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారే కారణమని ఆ దేశంలో చాలామందికి తెలియదు. ఈ దైవాంశసంభూతుడు అపరమహేశ్వరుడు తాను అనుకున్న కార్యక్రమాన్ని నెరవేర్చడానికి అనుకూలమైన సమయాన్ని, గ్రహగతులను ఎన్నుకొన్నారు. స్వామివారిది

రా శు		బు ర గు	
కు	రాశిచక్రము		
			ల
	చం	గు	కే శ

సింహలగ్నం. సింహలగ్న వశాత్తు ద్వితీయంలో శనికేతువులు ఉన్నారు. ఈ రెండు గ్రహములు సన్యాస ఆశ్రమానికి కారణమైనవి. మూడవ స్థానంలో ఉన్న గురుగ్రహం వల్ల భగవంతున్ని పిలిచే శక్తి కలిగి ఉన్న మంత్రానుష్టానపరుడుగా తెలియజేస్తుంది.

సప్తమంలో ఉన్న కుజుడు సన్యాస ఆశ్రమానికి బలాన్ని చేకూరుస్తూ పట్టుదల, సంకల్పం, ప్రజాకర్షణ, ఎదురులేని ఆధ్యాత్మికశక్తికి అనేక విషయాలపట్ల వాదప్రతివాదలకు సమర్థుడైన వ్యక్తిగా నిలబడటానికి కారకుడయ్యాడు. అష్టమంలో ఉచ్చస్థితిలో ఉన్న శుక్రుడు రాహువుతో కలిసి యుండి ప్రపంచప్రఖ్యాతికి కారణమయ్యాడు. మంత్రకారకుడైన రాహువు మంత్రసిద్ధికి కారకుడైన కేతువు ఈయన జాతకంలో సంపూర్ణ బలం కలిగి ఉన్నాడు. దశమ స్థానంలో ఉన్న లగ్నాధిపతి అయిన రవి, అష్టమాధిపతి అయిన గురువుతో కలిసి ద్వితీయ లాభాధిపతి అయిన బుధుడుతో కూడా కలిసి చంద్రగ్రహ వీక్షణ కలిగి యున్నాడు. రవిచంద్రుల సమసప్తక స్థితి, చంద్రలగ్నవశాత్తు సప్తమంలో గురువు, సప్తమంలో బుధుడు, సప్తమంలో రవి ఈ గ్రహస్థితి కారణజన్ముడని జ్యోతిష్యశాస్త్రంలో ఓనమాలు నేర్చుకున్నవారు కూడా చెప్తారు. ఈ రకమైన గ్రహస్థితి వల్ల అపారమైనటువంటి మేధస్సు, ఛతుస్సాగరపర్యంత ప్రఖ్యాతి, రవిచంద్రులు ఉన్నంత వరకూ ఈయన చరిత్ర వెలిగిపోతుందని, మహోజ్వలంగా ప్రకాశిస్తుందని గ్రహగతులు స్పష్టం చేస్తున్నాయి. స్వామి భారత స్వాతంత్ర్యాన్ని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. ఉద్యమాన్ని సమర్థించారు. గాంధీజీ విదేశీ వస్త్ర బహిష్కరణకు పిలుపునిచ్చిన నాటినుండి స్వామి స్వయంగా ఖద్దర్‌నే ధరించారు. భారతరాజ్యాంగం ద్వారా మన మతాన్ని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యం. ఇది ఎంతమాత్రం ఉపేక్షించవలసిన విషయం కాదు అని స్వామి తన భక్తులను హెచ్చరించాడు. రాజ్యాంగ నిర్మాణానికి, బ్రిటిష్ ప్రభుత్వం రాయబారీ వర్గాన్ని భారత్‌కు పంపింది. తాతాచారి అనే పెద్దకు బ్రిటిష్ వాళ్ళ నుండి ఆహ్వానం వచ్చింది. మతసంస్థలకు రాజ్యాంగ రక్షణ అవసరమన్న స్వామివారి ఆశయాన్ని రాయబారీవర్గంలో ప్రముఖుడైన సోరెన్‌సన్‌కు వివరించారు. స్వామి ఒక్క క్షణం ధ్యానంలో మునిగి ఆ తర్వాత మతాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ చట్టం చేయాలని కోరుతూ వినతిపత్రం తయారుచేయమని భక్తులను ఆదేశించారు. తరువాత భక్తులు ఢిల్లీ వెళ్ళి సోరెన్‌సన్‌కు విజ్ఞాపణ పత్రం అందించడం జరిగింది. ఆ విధంగా స్వామికృషి వల్ల, ఆశీస్సుల వల్ల మతాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ చట్టం చేయటం జరిగింది. జనవరి 8 1994న స్వామి శివసాన్నిధ్యం చెందారు.

సుగంధసిద్ధ గంధాక్షితలు

ఇవి సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలలో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్టమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలు కన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతావృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారు చేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

దశాబలం – రాజయోగం 9977412

గురుదశలో తిరస్కరించబడిన ఆ గాయకుడు శని మహర్దశలో ఎలా అవకాశాలు వచ్చాయి ? రవి మహర్దశలో రికార్డింగ్‌కి సూట్ కాని ఆమె గొంతు శుక్ర మహర్దశలో అదే గొంతు కోట్లమందికి ఎలా నచ్చింది ? స్టూడియోలో అడుగుపెడితే కాళ్ళు విరగ్గొడతామని తిరస్కరించబడ్డ ఆ అమర్‌నాథ్ కెమెరాకు ఫేస్ సూట్ కాదని అవమానించబడ్డ అమర్‌నాథ్, గురు మహర్దశలో నానా కష్టాలు పడి శని మహర్దశ రాగానే స్టార్ హీరో ఎలా అయ్యాడు ? హీరోయిన్‌గా పనికిరావని గ్రూప్ డ్యాన్సర్‌గా పనికొస్తావని కేతు మహర్దశలో అవమానించబడ్డ అనుష్క కేతు మహర్దశలో బుధుడి అంతర్దశ రాగానే మూడు భాషల్లో హీరోయిన్‌గా ఎలా రాణించింది ? స్టార్ హీరోయిన్ ఎలా అయ్యింది ? ఇవన్నీ గ్రహగతులు ఇచ్చేటటువంటి ప్రతికూల, అనుకూల ఫలితాలు.

నిఖిల్ ఓ పేదకుటుంబంలో పుట్టాడు, చదువులేదు. చిన్నప్పటి నుండి సినిమా పిచ్చి. నాటకాలు డైరెక్ట్ చేశాడు. అందరి మెప్పు పొందాడు. సినిమా డైరెక్టర్‌గా ప్రయత్నాలు చేశాడు. ఐదు సంవత్సరాలు డైరెక్టర్లందరి దగ్గరికీ తిరిగాడు. నన్ను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పెట్టుకోమని. శని మహర్దశలో రాహు అంతరంలో మాటల రచయితగా పరిచయమయ్యాడు. అందరితో మాటలు పడ్డాడు. తిరస్కరించబడ్డాడు, అవమానింపబడ్డాడు. ఉపవాసాలు ఉన్నాడు. పార్కుల్లో పడుకున్నాడు. నానాకష్టాలు పడ్డాడు. బుధ మహర్దశ రాగానే అర్జున్‌రావు అనే పెద్ద డైరెక్టర్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాడు. సినిమాకి చాలా కష్టపడి పనిచేస్తున్నాడు. జీవితమంతా ఈ సినిమాపైనే ఆధారపడి ఉందని సర్వశక్తులు దారపోస్తున్నాడు. ఇంతలో స్టార్ డైరెక్టర్ అర్జున్‌రావుకి జీర్ణకోశ వ్యాధి వచ్చింది. లివర్ తీసెయ్యాలన్నారు. వైద్యం నిమిత్తం అమెరికా వెళ్ళాడు. అక్కడ రెండు నెలలు హాస్పటల్‌లో ఉండి మరణించాడు. నిర్మాత పాండురంగారావు కష్టాల్లోపడ్డాడు. అన్నివైపుల నుండి డబ్బులకోసం ఒత్తిడి ప్రారంభమైంది. అంతకుముందు తీసిన సినిమా హిట్ అయ్యింది. డబ్బులు బాగానే వచ్చాయి. ఏం చెయ్యాలో తోచక అసిస్టెంట్ డైరెక్టర్ నిఖిల్‌ని తీసుకుని వాళ్ళ భార్యతో సహా నా దగ్గరకు వచ్చాడు. నాతో మాట్లాడడానికి కొంచెం మొహమాట పడుతున్నాడు. ఎందుకంటే అంతకుముందు తీసిన సినిమాకు నేనే ముహూర్తం పెట్టి విజయ హోమం చేశాను. సినిమా హిట్ అయిన తర్వాత నాకు ఫోన్ చేయలేదు, సినిమా హిట్ అయ్యిందని చెప్పలేదు. కనీసం సినిమా చూశారా ? అని కూడా అడుగలేదు. సినిమా ప్రివ్యూ షోకి నన్ను ఆహ్వానించలేదు. ఎంతోమంది జాతకాల కోసం వస్తుంటారు, పోతుంటారు. ఇలాంటివి నేనసలు పట్టించుకోను. నాకు సినిమాలు చూసే ఓపికా లేదు, సినిమాకు వెళ్ళే వయసూ కాదు. జరిగిందంతా పాండురంగారావు చెప్పాడు. పాండురంగారావు జాతకం పరిశీలించాను, పక్కన పెట్టాను. వాళ్ళ ఆవిడ జాతకం చూశాను, జాతకం చాలా బాగుంది. అసిస్టెంట్ డైరెక్టర్ నిఖిల్ జాతకం కూడా చూశాను, అతడి జాతకంలో బ్రహ్మాయోగం ఉంది. బుధుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఇతనికి గొప్ప భవిష్యత్తు ఉందని గ్రహించాను. అదే విషయం చెప్పాను. మీ ఆవిడ నిర్మాతగా, నిఖిల్ డైరెక్టర్‌గా సినిమా తీస్తే బాగుంటుంది అని చెప్పాను. ఇంతలో వాళ్ళ ఆవిడ పరమ్‌జ్యోతి లక్ష్మీ గారు తన మనసులో

ముహూర్తానికి లక్ష రూపాయలు, తొమ్మిది లక్షలు పెట్టి హోమం చేశాడు. ఆ తరువాత స్వామీజీ పారిపోయాడు. తర్వాత ఇదిగో ఈ గతి పట్టిందండి. అన్నీ విన్నాను, ముహూర్తం నిర్ణయించాను. కొత్త టైటిల్, కొత్త ప్రొడక్షన్, కొత్త ముహూర్తం నిర్ణయించడం చకచక జరిగిపోయాయి. డైరెక్టర్‌గా నిఖిల్ రాణించగలడంటారా ? అన్నాడు పాండురంగారావు గారు. ఈ సినిమా తరువాత నిఖిల్ కాల్షీట్లు నీకు దొరకవు. దీనిని బట్టి అర్థం చేసుకో అని చెప్పాను. చిన్న చిన్న స్టార్స్‌తో పెద్దఖర్చు లేకుండా నిఖిల్ డైరెక్షన్‌లో సినిమా పూర్తయ్యింది. సినిమా సూపర్ హిట్ అయ్యింది. టీవీ ఛానల్స్ వాళ్ళు ఈ సినిమా రైట్స్ కొనుక్కోవడానికి ఆరు కోట్లు ఖర్చు పెట్టారు. డైరెక్టర్ ప్రతిభ సినిమాలో ప్రతి కోణంలో కనబడిందని ప్రజలు ఆకాశానికి ఎత్తారు. అప్పటినుండి నిఖిల్ వెనక్కి తిరిగి చూసుకోలేదు. సూపర్‌డైరెక్టర్‌గా కొనసాగిపోతున్నాడు. మంచి ఫలితాలు రావాలంటే మంచి పనులు చేయాలి. నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎదుటివాళ్ళ ట్రాక్ రికార్డు తెలుసుకోవాలి. అవకాశవాద మనస్తత్వంతో ప్రవర్తిస్తే తప్పకుండా చేదు అనుభవాలు ఎదురవుతాయి.

శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం । రూపేణ ప్రతిమం బుధం ।

సౌమ్యం సత్వ గుణోపేతం । తం బుధం ప్రణమామ్యహమ్ ॥



శంభోమహాదేవ

శుక్రుడు, శని అనుకూలంగా లేకపోతే ఇలాంటి సంఘటనలు జరుగుతాయి

ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు నలుగురు స్నేహితులు. ఆ నలుగురు రాగిణి, ప్రవీణ్, ప్రసాద్‌రావు, మాణిక్యబాబు. రాగిణిని ఒక్క ప్రవీణ్ తప్ప మిగిలిన ఇద్దరు ప్రసాద్‌రావు, మాణిక్యబాబు అంటిపెట్టుకుని ఉండేవాళ్ళు. అలా కాలక్రమంలో ప్రసాద్‌రావు ఓ రోజు రాగిణితో తన మనసులో మాట చెప్పాడు. మన పెళ్ళికి ఇంట్లోవాళ్ళను ఒప్పించాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు లేనిదే బ్రతకలేనని చెప్పాడు. రాగిణి ఒకే మాట చెప్పింది మనది పవిత్రమైన స్నేహం, స్నేహాన్ని స్నేహంగానే చూడు. పెళ్ళికీ, స్నేహానికి లింకు పెట్టకు అని చెప్పింది. అయినా ప్రసాద్‌రావు వినలేదు. ప్రతిరోజు మెసెజ్‌లు పంపేవాడు, ఫోన్ చేసి విసిగించేవాడు. ఇలా కొంతకాలం గడిచింది. ప్రసాద్‌రావు జాతకంలో శని మహర్దశ నడుస్తోంది. రాగిణి జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తోంది. మాణిక్యబాబుకు రాహు మహర్దశ నడుస్తోంది. ప్రవీణ్ జాతకంలో రవి మహర్దశ నడుస్తోంది. ఓ రోజు మాణిక్యబాబు అమాంతంగా వచ్చి రాగిణి చేతులు పట్టుకున్నాడు. చాలా కష్టపడి మా ఇంట్లోవాళ్ళను ఒప్పించాను, మనిద్దరం పెళ్ళి చేసుకుందాము, నేను కోటీశ్వరుడిని ఆ విషయం నీకు కూడా తెలుసు. నీవు నా జీవితంలోకి రా. ఇద్దరం కలిసి పెళ్ళి చేసుకుని హాయిగా జీవనం గడుపుదాము. రాగిణి మళ్ళీ అదే మాట చెప్పింది. స్నేహానికి పెళ్ళికి లింకు చేయద్దు, పవిత్రమైన స్నేహాన్ని పవిత్రంగానే ఉంచుదాము, ఇంకెప్పుడు నా ముందు ఇలాంటి మాటలు మాట్లాడకు అని స్పష్టంగా చెప్పింది. ప్రవీణ్, మాణిక్యబాబుకి, ప్రసాద్ రావుకి హితబోధ చేశాడు. రాగిణి ఎంతో ఉన్నతమైన మనిషి, మనతో స్నేహం చేస్తుంది కానీ మనల్ని ప్రేమించడం లేదు. ఇప్పటికైనా గతం మరిచిపోయి రాగిణిని స్వంత చెల్లెలుగా భావిద్దాము, రాగిణి ఎక్కడున్నా, ఎలాగున్నా సంతోషంగా ఉండాలని మనం కోరుకుందాము అన్నాడు ప్రవీణ్. వీళ్ళు కూడా సరేనన్నారు. ఆ మరుసటి రోజు రాగిణి టీవీ చూస్తుంటే అమెరికాలో ఒక ఉన్మాది కాల్పుల వల్ల తన బావ వేణు చనిపోయాడని తెలిసింది. ఆ వార్త విన్నవెంటనే రాగిణి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు ఆత్మహత్యకు కారణాలు వెతికారు. ప్రసాద్‌రావు, మాణిక్యబాబు పంపించిన మెసెజ్‌లు చూశారు. వీళ్ళ ప్రేమ పోరు వల్లనే రాగిణి ఆత్మహత్య చేసుకుందని భావించి కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. కోర్టువారు 14 రోజుల రిమాండ్ విధించారు. కేసు నడుస్తుంది. గ్రహగతులు బాగాలేనప్పుడు జాతకాన్ని పరిశీలించుకొని ఏ పనైనా చేయాలి. లేకపోతే ఫలితాలు ఇదేవిధంగా ఉంటాయి.

ధనయోగం

గ్రహగతులు బాగుంటే రాత్రికి రాత్రి కోటీశ్వరులు అయినవారు ఉన్నారు, రాత్రికి రాత్రి బిచ్చగాళ్ళు అయినవాళ్ళూ ఉన్నారు. ఓ రోజు నా సన్నిహిత మిత్రుడు ధనుంజయ్ రెడ్డి, సుజాత అనే దంపతులను తీసుకుని వచ్చాడు. వాళ్ళ పరిస్థితి చెప్పి వాళ్ళకు ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడిగాడు. నేను జాతకాలు చూసి చెప్పాను. ఉద్యోగం ఇప్పించడం పెద్ద పనేమీ కాదు, మా ఇంట్లోనే కంప్యూటర్ జాతకాలు వేస్తే చాలు, విషయం ఏమిటంటే ఆరు నెలల తరువాత సుజాత జాతకంలో ఏకాదశంలో ఉన్న కుజ దశ రాబోతుంది. ధనుంజయ్ రెడ్డి జాతకంలో వ్యాపార కారకుడైన కుజుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. పైగా వర్గోత్తమాంశలో ఉన్నాడు. వీళ్ళకు ఉద్యోగ అవసరం రానేరాదు. ఈ ఆరు నెలల్లో ముఖ్య నిర్ణయాలు ఏవీ తీసుకోవద్దని చెప్పాను. కాలం మెల్లిగా గడుస్తోంది. మార్పులు వస్తున్నాయి. ఓ రోజు ముఖ్య ప్రకటన వచ్చింది. హోమ్‌మంత్రి గారి ఆఫీస్ కోసం పెద్దమార్కెట్ సెంటర్‌లోని దుకాణాలను, మార్కెట్‌ను, మిర్చిబండి, ఇడ్లీ స్టాండు, అట్లు, పుణుగులు, దోశలు రోడ్డు ప్రక్కన ఉన్న అన్నీ బంకులను, కొట్లను తీసేస్తున్నామని జిల్లా కలెక్టర్ రణవీర్ ప్రకటన చేశారు. ట్రాఫిక్ అంతా వెనుకబజారు నుండే వెళ్ళాలని ఆదేశాలు ఇచ్చాడు. ఆ వెనుక బజారులోనే ధనుంజయ్ రెడ్డి స్వగృహం. ఇలా ఒక నెల గడిచింది. అన్నట్టుగానే అక్కడున్న షాపులన్నీ పీకేశారు. టిఫిన్ తినాలంటే ఐదు కిలోమీటర్లు వెళ్ళాలి. సుజాత అన్ని విషయాలు పేపర్‌లో చదివింది. తను స్వయంగా చూసి తెలుసుకుంది. ధనుంజయ్ రెడ్డికి ఓ రోజు జ్వరం వచ్చింది. కడుపులో మంటగా ఉంది సుజాత, రెండు ఇడ్లీలు తెచ్చిపెట్టవా? అని అడిగాడు. అలాగేనని సుజాత పదిమైళ్ళు తిరిగి రెండు ఇడ్లీలు తెచ్చిపెట్టింది. ధనుంజయ్ రెడ్డి ఇడ్లీ తిని నిద్రపోయాడు. నాలుగు రోజుల తర్వాత సుజాత భర్తకు తన మనసులోని మాట చెప్పింది, తన ఆలోచనా విధానం కూడా చెప్పింది. ఇద్దరూ సరేననుకున్నారు. ఇంటిముందు బజ్జీలు, పునుగుల దుకాణం పెట్టారు. జనం క్యూలో నిల్చున్నారు. చుట్టుప్రక్కల దుకాణాలు లేవు, పెట్టుకోవడానికి వీలు లేదు. బజ్జీల బండి హోటల్ అయ్యింది. ఇంటి వరండాలో ఇడ్లీలు, అట్లు, పుల్లట్లు, సాంబర్ ఇడ్లీ ప్లేట్ 25 రూ. రోజువారి ఖర్చులు పోనూ కనీసం రోజుకు ముప్పది వేలు మిగిలేవి. వాళ్ళ అదృష్టానికి, ఆనందానికి హద్దేమి ఉంది. గ్రహగతులు బాగుంటే ఇలాంటి అవకాశాలు కలిసివస్తాయి.

ఐశ్వర్యనాగిని

మూడు చెంచాల పొడిని రాత్రిపూట నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసి కోటలో గాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో గాని పోయాలి. ప్రతిరోజు ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజాల దగ్గర, ప్రతిగదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతిరుమాలులో ఈ పొడిని వేసి, పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. వారానికి ఒకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. పూజలలో కూడా దీనిని ఉపయోగించుకోవచ్చును. ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.

వివాహ కారకో శుక్రః

శుక్రుడు బాగుంటేనే ప్రేమ సఫలమయ్యేది. వివాహానికి కూడా కారకుడు శుక్రుడే. రాజు, చక్రపాణి, సరళ ఒకే కాలేజీలో చదువుకుంటున్నారు. చాలా స్నేహంగా ఉండేవాళ్ళు. ఒక రోజు మోహన్‌చంద్ అనే కోటీశ్వరుడు వీళ్ళ కాలేజీకి కోటి రూపాయలు విరాళం ఇచ్చాడు. ఆ సందర్భంగా కాలేజీ యాజమాన్యం మోహన్ చంద్‌ని పిలిచి సన్మానం చేశారు. విద్యార్థినీ విద్యార్థుల తరుపున ఒక మెమోంటోని సరళతో ఇప్పించారు. సరళను చూసినప్పటినుండి మనసు మనసులో లేదు. ఎలాగైనా ఈ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. వారం రోజుల తర్వాత సకుటుంబంగా సరళ వాళ్ళ ఇంటికి వచ్చేశారు. వాళ్ళ నాన్న శరత్‌చంద్ కూడా వచ్చాడు. శరత్‌చంద్ అంటే ఆ ఊళ్లో తెలియని వారు లేరు. ఆయనకు అన్నిరకాల వ్యాపారాలు ఉన్నాయి. అమెరికాలో రెండు సాఫ్ట్‌వేర్ కంపెనీలు, లండన్‌లో రెండు సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయి. మీతో సంబంధం కలుపుకోవాలని అనుకుంటున్నాము. మా అబ్బాయి మోహన్‌చంద్‌కి మీ అమ్మాయి సరళని ఇవ్వండి అన్నాడు శరత్‌చంద్. పెళ్ళి చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అమ్మాయితో కూడా ఒక మాట చెప్పి మీకు ఫోన్ చేస్తామని చెప్పారు. సరళతో ఈ సంబంధం గురించి చెప్పారు. నేను పెళ్ళంటూ చేసుకుంటే రాజునే చేసుకుంటాను అని స్పష్టంగా చెప్పింది. అదే మాట మోహన్ చంద్‌కు చెప్పారు. మోహన్‌చంద్ రాజుని పిలిపించి సరళను మరిచిపోవాలని చెప్పాడు. ఎందుకు మరిచిపోవాలి అన్నాడు రాజు ఆవేశంగా. గతంలో నీ మీద, చక్రపాణి మీద ర్యాగింగ్ కంప్లైంట్ ఇచ్చారు పోలీస్ స్టేషన్‌లో. నేను చెప్పినట్లు వినకపోతే కేసు మళ్ళీ రీ ఓపెన్ అవుతుంది. నువ్వు జైలుకి వెళ్ళేవిధంగా నేను పరపతిని ఉపయోగిస్తాను. నా మాట వింటే అమెరికాలో మంచి ఉద్యోగం ఇస్తాను, మంచి సంబంధం కూడా వస్తుంది – ఆలోచించు అన్నాడు. రాజు జాతకంలో గురు మహర్దశలో రాహువు అంతర్దశ నడుస్తోంది. మోహన్‌చంద్ చెప్పిన విషయాలకు రాజు ఒప్పుకున్నాడు. మీ ఇష్టం సార్ మీరు చెప్పినట్లే చేస్తాను. మోహన్‌చంద్ లక్ష రూపాయలు రాజు చేతిలో పెట్టి టూ వీలర్ కొనుక్కోమన్నాడు. మూడు నెలల్లో వీసా, పాస్‌పోర్ట్, అపాయింట్‌మెంట్ ఆర్డరు చేతికి వచ్చాయి. రాజు అమెరికా వెళ్ళిపోయాడు. చక్రపాణి కూడా సరళను ప్రేమిస్తున్నాడని మోహన్‌చంద్‌కు అనుమానం వచ్చింది. ఏది ఏమైనా చక్రపాణి ఇక్కడ ఉండటం మంచిది కాదని నిర్ణయించుకున్నాడు. ఓ రోజు చక్రపాణిని పిలిపించి రాజుకు చెప్పినట్లే చెప్పాడు. చక్రపాణి ఎదురు తిరిగాడు. సరళను పెళ్ళి చేసుకుంటానని చెప్పి వెళ్ళాడు. వారం తరువాత చక్రపాణిని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి అమ్ముతున్నాడని అతని మీద అభియోగం. పోలీసు లాకప్‌లో ఉన్నాడు చక్రపాణి. మోహన్‌చంద్ వచ్చాడు. సరళను మరిచిపో నీకు లండన్‌లో ఉద్యోగం రెడీగా ఉంది. నీ చెల్లెలికి పెళ్ళి గ్రాండ్‌గా చెయ్యి, ఇరువై లక్షలు ఇస్తాను. మీ అమ్మకు ఆపరేషన్ చేయిస్తాను, సుఖంగా బ్రతుకు, లేకపోతే ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష పడుతుంది అన్నాడు. చక్రపాణి జాతకంలో కుజ దశ నడుస్తోంది. మోహన్‌చంద్ జాతకంలో కేతు దశ నడుస్తోంది. తల్లికోసం, చెల్లి కోసం ఒప్పుకున్నాడు. తల్లి ఆపరేషన్ పూర్తయ్యింది. చెల్లెలి పెళ్ళి ఘనంగా జరిగింది. అనుకున్న పత్రాలన్నీ చేతికి వచ్చాయి. చక్రపాణి లండన్ వెళ్ళి ఉద్యోగంలో చేరాడు.

వీళ్ళిద్దరూ లండన్, అమెరికాలకు వెళ్ళారని సరళకు తెలిసింది. చక్రపాణిని పెళ్ళి చేసుకునే ఉద్దేశం సరళకు లేనే లేదన్న సంగతి మోహన్‌చంద్‌కు తెలియదు. రాజు మోసం చేశాడని సరళ గ్రహించింది. మోహన్‌చంద్‌తో వివాహం గురించి ఇంట్లో ఒత్తిడి ఎక్కువైపోయింది. రాజు ఫోన్ కూడా చేయడం లేదు. తను ఫోన్ చేద్దామంటే రాజు నెంబర్ లేదు. ఒక నెల తర్వాత వాళ్ళింట్లో వాళ్ళతో మాట్లాడి రాజు ఫోన్ నెంబర్ సంపాదించింది. ముందుగా రాజుకి ఫోన్ చేసింది. పెళ్ళి సంగతి ఏమిటి అని అడిగింది. నేను జీవితాంతం పెళ్ళి చేసుకోను, బ్రహ్మచారిగా ఉండిపోతానని చెప్పాడు రాజు. విధిలేని పరిస్థితిలో మోహన్‌చంద్‌తో వివాహానికి ఒప్పుకుంది సరళ. శుభలేఖలు వేయించారు, పంచుతున్నారు. శుభలేఖ ఇద్దామని రాజు ఇంటికి వెళ్ళింది. ఇంట్లో వాళ్ళ చెల్లెలు సుభద్ర తెప్ప ఇంకెవరూ లేరు. సుభద్రకు శుభలేఖ ఇచ్చింది. శుభలేఖ చూసి సుభద్ర బాధపడింది. మోహన్‌చంద్ చేసిన పనిని వివరంగా చెప్పింది. రాజు విషయం కూడా చెప్పింది. సరళ ఎంతగానో బాధపడింది. సరళ జాతకంలో శుక్ర మహర్దశలో శని అంతర్దశ నడుస్తోంది. “నా శరీర సౌందర్యాన్ని పొందడానికి మోహన్‌చంద్ ఇంత నీచానికి తెగిస్తావా” గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి. ఎంతో బాధపడింది, వెక్కివెక్కి ఏడ్చింది. మోహన్‌చంద్‌కు గట్టిగా గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకుంది. పెళ్ళి ఏర్పాట్లు గ్రాండ్‌గా చేశారు మోహన్‌చంద్ తల్లిదండ్రులు. పెళ్ళి ఘనంగా జరుగుతుంది. చాలామంది ప్రముఖులు వచ్చారు. పెళ్ళి కూతురికి లక్ష రూపాయల చీర, పదిహేను లక్షల విలువైన వజ్రాల నెక్లెస్ ఇచ్చాడు మోహన్‌చంద్. అన్నింటినీ ధరించి అపర సౌందర్యంతో సరళ పెళ్ళిపీటల మీద వెలిగిపోతుంది. మోహన్‌చంద్ మొహం పౌర్ణమినాటి చంద్రునిలా వెలిగిపోతుంది. మంగలసూత్రధారణ జరిగింది. సరళ అంతకుముందే ఏర్పాటు చేసుకున్న గ్లాసులోని పాలను తాగేసింది. పెళ్ళి కార్యక్రమంలో అక్షింతల కార్యక్రమం జరుగుతుంది. ఇంతలో సరళ రక్తపు వాంతి చేసుకుని స్పృహ తప్పింది. ఒక్కసారిగా అక్కడి వాతావరణం మారిపోయింది. ఆగమేఘాల మీద వచ్చిన డాక్టర్ల బృందం సరళను పరీక్షించారు, చనిపోయిందని చెప్పారు. విషాద వాతావరణం ఏర్పడింది. సరళ చేతిలో కాగితాన్ని ఓ డాక్టర్ తీసి మోహన్‌చంద్‌కి ఇచ్చాడు. ఆతృతగా చదువుతున్నాడు మోహన్‌చంద్. నా శరీరం మీద ప్రేమ పెంచుకుని చెయ్యకూడని పని చేశావు. నువ్వు అభిమానించిన, మనసుపడ్డ ఈ శరీరాన్ని నువ్వే బూడిద చేయాలి. ఎంతైనా నువ్వు వ్యామోహపడ్డ శరీరం కదా. చందనపు చెక్కలతో తగలబెట్టు. అందరూ ఒత్తిడి చేశారు. మోహన్‌చంద్ అన్యమనస్కంగా అంత్యక్రియలు చేశాడు. చందనపు చెక్కలతో సహా సరళ శరీరం బూడిదయ్యింది. మోహన్‌చంద్ ఏడుస్తున్నాడు. మోహన్‌చంద్ జాతకంలో కేతు దశ నడుస్తోంది.

ఆయుర్దాయానికి కారకుడైన 'శని' గ్రహం వలన ఇలాంటి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

నలభై సంవత్సరాల క్రితం గుంటూరు మెడికల్ కాలేజీలో జరిగిన సంఘటన. ఐదుగురు విద్యార్థులు ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరం చదువుతున్నారు. వాళ్ళు మంచి మిత్రులు. చక్కగా చదువుకునేవాళ్ళు. ప్రతిరోజు అరండల్‌పేటలో పార్కుకు వచ్చి కులాసాగా కాలం గడిపేవాళ్ళు, అనేకరకాలైన విషయాలు చర్చించుకునేవాళ్ళు. సినిమాలు, క్రీడలు, రాజకీయాలు ఇలా చాలా విషయాల గురించి చర్చించుకునేవాళ్ళు. వీళ్ళలో మెడికో రాజేంద్రప్రసాద్ చాలా తెలివిగలవాడు, ధైర్యవంతుడు, మంచి వాక్చాతుర్యం ఉన్నవాడు. ఓ రోజు దెయ్యాల గురించి టాపిక్ వచ్చింది. అందరూ రకరకాలుగా మాట్లాడుతున్నారు, రాజేంద్రప్రసాద్ మౌనంగా వినేవాడు. దయ్యాలున్నాయని స్నేహితులందరు ఒప్పుకుంటే రాజేంద్రప్రసాద్ ఒప్పుకునేవాడు కాదు. మెడికల్ విద్యార్థులైన మనం దయ్యాలున్నాయని అనుకుంటే మనం చదువుకున్న చదువే దండగ. దయ్యాలు, భూతాలు ఏమీలేవు, ఇలాంటి దిక్కుమాలిన విషయాల గురించి మాట్లాడకండి అని గట్టిగా చెప్పాడు. దయ్యాలున్నాయని మేము నిరూపిస్తాము, నువ్వు ఏ పందెం కాస్తావు ? ఎంత పందెం కాస్తావు ? అని రాజేంద్రప్రసాద్‌ను రెచ్చగొట్టారు. సరే దయ్యాలు లేవని నేను నిరూపిస్తాను. అది ఎలా చెయ్యాలో మీరే చెప్పండి, అన్నాడు. రాత్రి 12 గంటలకు నువ్వు ఒక్కడివే మార్చురి (శవాలు భద్రపరిచే గది) రూమ్‌కి వెళ్ళి రావాలి. అక్కడ ఏదైనా ఒక శవం చేతికి మేకు కొట్టి రావాలి. సరే అన్నాడు రాజేంద్రప్రసాద్. అమావాస్య రోజునే వెళ్ళాలని కూడా తీర్మానించారు. అనుకున్నదాని ప్రకారం టార్చ్‌లైట్ గానీ, అగ్గిపెట్టె లేకుండా చీకటిలో మార్చురి రూమ్‌లోకి వెళ్ళిరావాలి. దానికీ సరేనన్నాడు రాజేంద్రప్రసాద్. అమావాస్య రానేవచ్చింది. అనుకున్న ప్రకారం రాజేంద్రప్రసాద్ వైట్ కోట్ వేసుకుని, కోట్ జేబులో ఒక చిన్న సుత్తె, ఇంకో జేబులో మేకు పెట్టుకుని శవాల గదిలోకి ప్రవేశించాడు. అంతా చిమ్మచీకటిగా ఉంది, భరించలేని దుర్వాసన, మెల్లిగా వెళ్ళి ఓ చోట చేతితో తడిమాడు, అది శవం తలకాయ అని తెలిసిపోయింది. ఆ పక్కనే శవం చేతిని పట్టుకుని అరిచెయ్యి ఎక్కడుందో గ్రహించాడు. చీకట్లో కూడా స్పర్శవల్ల అది చేయి అని తెలిసిపోయింది. జేబులో నుండి ముందుగా మేకు తీసాడు. శవం చేతిపైన ఉంచాడు. కుడివైపు జేబులో నుండి ఒక సుత్తి తీసాడు. సుత్తెతో మేకును మెల్లిగా కొడుతున్నాడు. ఎందుకంటే చీకట్లో ఏమీ కనబడదు కనుక. అలా పదిహేను నిమిషాలు కష్టపడి ఆ మేకుని పూర్తిగా కొట్టేశాడు. మేకు శవం చేతిగుండా లోపలికి వెళ్ళిపోయింది. సుత్తె తీసి జేబులో పెట్టుకుని బయటకు వెళ్దామని వెనక్కి తిరిగాడు. వెంటనే శవం లేచివచ్చి వీపు మీద పడింది. దాంతో భయం కలిగి గుండె ఆగి చనిపోయాడు.

అసలు విషయం :- రాజేంద్రప్రసాద్ శవం చేతికి మేకు కొడుతున్న సమయంలో శవం చేతిమీద ఇతని కోటు పడింది. చీకట్లో కనబడక శవం చేతిపైన ఉన్న కోటు మీదుగా మేకు కొట్టాడు. దాని వలన కోటు శవం చేతిలో ఇరుక్కుపోయింది. ఎప్పుడైతే వెనక్కి తిరిగాడో కోటుకి మేకు కొట్టిన కారణం చేత కోటుతో పాటు శవం కూడా లేచింది. దాంతో భయపడి గుండె ఆగి మరణించాడు.

అనవసరమైన సాహసాలు కొన్ని సందర్భాలలో విషాదాన్ని మిగుల్చుతాయి. చిన్న పొరపాటుకు పెద్ద మూల్యం చెల్లించవలసి వచ్చింది.

గృహంలో అశాంతి
గ్రహగతులు బాగాలేనప్పడు, గ్రహాలు బలహీనంగా ఉన్నప్పడు రకరకాల దుష్టశక్తుల వల్ల ఇబ్బందులు పడుతూ ఉంటారు.

వెంకటరాజు మున్సిపల్ ఆఫీస్‌లో సూపరింటెండెంట్. పెద్ద గొప్పగా కాకపోయినా కొద్దోగొప్పో ఆస్తులు కూడా ఉన్నాయి. పది ఎకరాల మామిడితోట కూడా ఉంది. ఇతని జాతకంలో చంద్రగ్రహం బలహీనంగా ఉంది. ఇతనికి ఇంట్లో మనశ్శాంతి లేదు. భార్యతో సఖ్యత లేదు. భార్యతో నిత్యం తగాదాలు, లేకపోతే ఆమెకు అనారోగ్యం. ఆయనకు నలుగురు పిల్లలు. ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. పెద్దపిల్లలు ఇద్దరూ చదువుకోరు, చెప్పినమాట వినరు. వద్దన్న పనే చేస్తారు. మిగిలిన ఇద్దరు పిల్లలు బాగా చదువుకున్నా వాళ్ళకు మార్కులు రావు. ఇతనికి ఆఫీస్‌లో నిత్యం ఎవరో ఒకరితో తగదాలు, ఇతను చేయని తప్పులకు కూడా ఇతనే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇతని మీద ఆకాశరామన్న ఉత్తరాలు, పిటిషన్‌లు పెట్టడం, లంచాలు తీసుకుంటున్నాడని ప్రచారం చేయటం, పైఅధికారులతోటి వెంకటరాజు ఇబ్బందులు పడటం, ఈ ఒత్తిడికి షుగరు కూడా వచ్చింది. ఇంట్లో ఎవరికో ఒకరికి అనారోగ్యం, నెలకోసారి ఆస్పత్రిలో చేరవలసిందే, రావలసిందే. పెద్దపిల్లకు పెళ్ళి చేద్దామని సంబంధం చూస్తుంటే, సంబంధాలు దగ్గరగా రావడం దూరంగా వెళ్ళిపోవడం, ఒక్క సంబంధం కుదరడం లేదు. పిల్లకు పెళ్ళిచేయలేని చాతకాని దద్దమ్మవి అని భార్య తిట్ల పురాణం మొదలుపెడుతుంది. ఎంత డబ్బులిచ్చినా చేతిలో నిల్వ డబ్బులు ఉండవు. వీళ్ళు చాలా బాగున్నారని ఇరుగుపొరుగు వాళ్ళకి అసూయ. బంధువులకి కూడా అసూయ. స్నేహితులకు కూడా అసూయ. ఎవరికైనా డబ్బులిస్తే అవి తిరిగిరాకపోగా తగాదాలు, వివాదాలు. ఏదో ఒక కారణంతో భార్యతో ప్రతిరోజు తగాదాలు. ఇవిగాక పిల్లలు తెచ్చే సమస్యలు. వీళ్ళ ఇంటిముందు ఎప్పుడూ ఎండు మిరపకాయలు ఉండేవి. అది ఎవరు పోశారో తెలియదు. మరోసారి నిమ్మకాయల దండ ఉండేది, ఇంటి ముందు అది ఎవరు పెట్టారో తెలియదు, ఇంకోరోజు ఇంటిముందు గుమ్మడికాయ పగలగొట్టి ఉండేది. పిల్లలకు రాత్రిపూట నిద్రపట్టేది కాదు. దెయ్యాలు కనబడుతున్నాయని గోల చేసేవాళ్ళు. జ్వరం వచ్చింది. ఒకరోజు వెంకటరాజుకి విపరీతమైన తలనొప్పి వచ్చింది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. డాక్టర్లు రోగం ఏమీ లేదని అంటారు. అర్ధరాత్రిపూట ఇంట్లో ఎవరో వంట చేస్తున్నట్లు, శబ్దాలు వినబడేవి, తాలింపు వాసన వచ్చేది, గజ్జెల శబ్దం వినబడేది. ఎవరో ఒక స్త్రీ నడుస్తున్నట్లుగా. ఈ రకంగా నానా అవస్థలు పడుతున్నాడు వెంకటరాజు. ఓ రోజు మా గురువుగారి దగ్గరకు వచ్చారు. జాతకాలన్నీ పరిశీలించారు మా గురువుగారు. గ్రహగతులు బాగాలేవు, కొంతమంది శత్రువులు చేసిన పనుల వల్ల ఇంట్లో దుష్టశక్తులు ఆవహిస్తున్నాయి. అందుకే ఇంట్లో గృహశాంతి లేకుండా పోయింది అని చెప్పారు. నేను శ్రద్ధగా వింటున్నాను, ఏం చెప్తారో గురువుగారు అని. గురువుగారు ఒకటే మాట అన్నారు. వెంకటరాజు నువ్వేమి భయపడకు, ఇదిగో నీకు ఈ **నాగబంధాన్ని** ఇస్తున్నాను. ఇది ఎర్రని పొడిలాగా ఉంటుంది అని దానిని ఎలా ఉపయోగించాలో చెప్పారు. వెంకటరాజుగారు దక్షిణ ఇవ్వబోతే మా గురువుగారు వద్దన్నారు. కేవలం నెలరోజుల్లో వెంకటరాజు కుటుంబం ప్రశాంతంగా ఉంది. అమ్మాయికి పెళ్ళి కూడా కుదిరింది. ఎవరికీ అనారోగ్యాలు లేవు. ఉల్లాసవంతమైన వాతావరణం ఏర్పడింది. మా గురువుగారి దగ్గరకు వచ్చి మీ దయవల్ల బాగున్నానని చెప్పి, నమస్కారం చేసి అరటిపండ్లు ఇచ్చి వెళ్ళారు.

ప్రతి సమస్యకు ఒక పరిష్కారమార్గం ఉంటుంది. సమస్యలు వచ్చినప్పుడు భయపడకూడదు. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలి. అందుకే అన్నారు మన పెద్దలు శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అని.

దైవానుగ్రహం ఉంటే గ్రహగతులు కూడా కష్టాల నుండి రక్షిస్తాయి.

గురు, బుధ గ్రహాల వల్ల వైష్ణవ దేవుని అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. రాహుగ్రహ అనుగ్రహం వల్ల స్త్రీ దేవతా అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. రామయ్య, సుబ్బలక్ష్మీ దంపతులకు సౌభాగ్యలక్ష్మి ఒక్కతే కూతురు. వీళ్ళు రాజఉమ్మంగిలో ఉంటారు. అక్కడ చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీళ్ళు చాలా పేదవాళ్ళు. మధ్యవర్తుల ద్వారా సౌభాగ్యలక్ష్మికి ఓ సంబంధం వచ్చింది. రామాపురం అనే గ్రామంలో సర్పంచ్ కొండబాబు తమ్ముడు సత్తిబాబుకి సౌభాగ్యలక్ష్మిని అడిగారు. కొండబాబు గారిది చాలా సంపన్న కుటుంబం. ఆ చుట్టు ప్రక్కల పది ఊళ్ళలో ఆయనే పెద్ద ఆసామి. ప్రజలలో పలుకుబడి, ధనం కలిగినవాడు. సత్తిబాబుకి సౌభాగ్యలక్ష్మిని ఇచ్చి పెళ్ళి చేయడానికి వాళ్ళ అమ్మానాన్న సంతోషంగా ఒప్పుకున్నారు. సౌభాగ్యలక్ష్మి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి భక్తురాలు. ఆమెకు గురుమహర్దశలో బుధ అంతర్దశ నడుస్తుంది. అమ్మాయిది స్వాతి నక్షత్రం. పెళ్ళి ఖర్చులన్నీ కొండబాబుగారే పెట్టుకుని పెళ్ళి ఘనంగా చేశారు. సౌభాగ్యలక్ష్మి కాపురానికి వచ్చింది. రామాపురంలో ఓ పెద్ద ఇల్లు వాళ్ళది. కొండబాబు లైసెన్స్డ్ రేపిస్టు. తాగుడు, పేకాట, స్త్రీ వ్యసనం ఇవన్నీ మామూలే. ఆ ప్రాంతంలో అతనంటే అందరికీ భయం. ఎందుకంటే అతనితో వైరం పెట్టుకున్నవాళ్ళను ఎంతోమందిని చంపించాడు. పోలీసులు ఆ గ్రామానికి రారు, కేసు నమోదు చేయరు. సత్తిబాబు చాలా అమాయకుడు. మానసిక పరిపక్వత లేనివాడు. పొద్దున్నే తొమ్మిది గంటలకు అన్నం తిని గొడ్డలి భుజాన వేసుకుని అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి తెచ్చేవాడు. అతనికి అది తప్ప ఇంకా ఏదీ తెలీయదు. కట్టెలు ఇంట్లో కుప్పలు కుప్పలుగా ఉన్నా, అవసరం లేకపోయినా ఆ గొడ్డలి భుజాన వేసుకుని కట్టెలు కొడుతుండేవాడు. ఎక్కడికి వెళ్ళినా ఆ గొడ్డలి భుజాన వేసుకుని వెళ్ళేవాడు. ఒక నెలరోజులు గడిచిన తర్వాత కొండబాబుకి సౌభాగ్యలక్ష్మి మీద కన్నుబడింది. దగ్గరికి పిలిచేవాడు, కాళ్ళు పిసకమనేవాడు, ఒళ్ళు పట్టమనేవాడు, వెకిలి చేష్టలు చేసేవాడు. భర్త అమాయకుడు కావడంతో సౌభాగ్యలక్ష్మి మౌనంగా భరిస్తూ వస్తుంది. కొండబాబు రెండు మూడు సార్లు చేయి పట్టుకుని దగ్గరకు లాక్కుంటే ఈసడించి కొట్టింది. భర్త సత్తిబాబుకి చెప్పింది. అతను పేరుకి సత్తిబాబు కానీ అందరు పిలిచేది గొడ్డలిబాబు అని. ఎన్నిసార్లు గొడ్డలిబాబుకి వాళ్ళ అన్నయ్య గురించి చెప్పినా వెకిలి నవ్వు నవ్వేవాడు. అతనికి ఏమీ తెలిసేది కాదు. చంద్రశేఖరయ్య, దమయంతి దంపతులకు మొదటి సంతానం కొండబాబు. మొదటి భార్య దమయంతి చనిపోయింది. రెండోభార్య రామలక్ష్మి కొడుకు సత్తిబాబు. రామలక్ష్మి కూడా చనిపోయింది. ఆమె చనిపోయిన నెలలోపే చంద్రశేఖర్ చనిపోయాడు. చనిపోయిన దమయంతి అక్క రంగమ్మ ఇంటి బాధ్యతలు తీసుకుంది. కొండబాబుని బాగా చూసుకుంది, చదివించింది. ఆస్తిలో వాటా అడుగుతాడన్న ఉద్దేశ్యంతో ఈ సత్తిబాబుకి చిన్నప్పటి నుండి నల్లమందు వేసేవాళ్ళు. నల్లమందు ప్రభావం వల్ల మానసిక రోగి అయిపోయాడు. కొండబాబుకు ఈ సత్తిబాబు వల్ల ఏ రకమైన సమస్యలు లేవు, రావు. సినిమాకు వెళ్ళినా, గుడికి వెళ్ళినా ఎక్కడికి వెళ్ళినా గొడ్డలి బాబు అంటే సత్తిబాబు గొడ్డలిని వెంటనే తీసుకువెళ్ళేవాడు. ఓ రోజు సాయంత్రం కొండబాబు బాగా తాగి వచ్చి, ఇవ్వాళ నీ సంగతి చూస్తాను అని సౌభాగ్యలక్ష్మి వెంటపడ్డాడు. చీర లాగేసాడు, సౌభాగ్యలక్ష్మి పరుగెత్తుకుంటూ వచ్చింది, కిందపడింది. కొండబాబు వదిలిపెట్టలేదు. జుట్టు పట్టుకుని లాక్కొని వెళ్తున్నాడు. సౌభాగ్యలక్ష్మి జుట్టు విడిపించుకుని రక్షించండి, రక్షించండి అని కేకలు పెట్టింది. నిన్నెవరూ రక్షించలేరు, నేను చెప్పినట్లు చెయ్యి, నాకు లొంగిపో అన్నాడు కొండబాబు మదమెక్కిన

అహంకారంతో అక్కడే పాకలో కూర్చొని అన్నం తింటున్నాడు సత్తిబాబు. పరుగెత్తుకుంటూ వచ్చి సత్తిబాబు కాళ్ళుపట్టుకుని రక్షించండి, రక్షించండి అని ఏడ్చింది. సత్తిబాబు ఇదేమి పట్టనట్లు మెల్లిగా భోజనం చేస్తున్నాడు. తినడంలోనే నిమగ్నమయ్యాడు. పక్కన జరుగుతున్న విషయేమిటో అసలే తెలియదు, దాంతో కొండబాబు మరింత రెచ్చిపోయాడు. సౌభాగ్యలక్ష్మి జుట్టు పట్టుకుని లాగాడు. సౌభాగ్యలక్ష్మి కాలితో ఒక తన్ను తన్నింది. దాంతో కొండబాబు బోర్లాపడ్డాడు. సౌభాగ్యలక్ష్మి అన్నిశక్తులు కూడదీసుకుని వేంకటేశ్వర స్వామీ నన్ను రక్షించు, కనకదుర్గమ్మ తల్లి నన్ను రక్షించు లేదంటే చంపెయ్యి అని పెద్దగా కేకపెట్టింది. కొండబాబు దెబ్బతిన్న బెబ్బులి లాగా ఎవరే నిన్ను రక్షించేది అంటూ సౌభాగ్యలక్ష్మీ మీద పడి గొంతు పిసుకుతున్నాడు. ఇంతలో ఏమయ్యిందో ఏమిటో సత్తిబాబు పక్కనే ఉన్న గొడ్డలి తీసుకుని కొండబాబు మెడకాయ మీద ఒక్కవేటు వేశాడు. తలకాయ తెగి అవతల పడింది. క్షణంలో చచ్చిపోయాడు కొండబాబు. ఇదంతా ఏమీ పట్టించుకోకుండా సత్తిబాబు యథాప్రకారం భోజనం చేస్తూనే ఉన్నాడు. తర్వాత పెద్దమనుషులు, పోలీసులు అందరూ వచ్చారు, జరిగింది తెలుసుకున్నారు, రంగమ్మ కూడా జరిగిన వాస్తవాలు చెప్పింది. పిచ్చివాడు తన భార్యను రేప్ చేస్తుంటే గొడ్డలితో నరికాడు. పోలీసులు కేసు కూడా రాసుకోలేదు. ఆ ఊళ్ళో పెద్దమనుషులు సత్తిబాబుని హాస్పిటల్‌లో చేర్పించారు, సత్తిబాబు జాతకంలో రాహువులో కుజుడి అంతర్దశ పూర్తయ్యింది, గురు మహర్దశ ప్రారంభమైంది. మానసికంగా ఆరోగ్యవంతుడయ్యాడు. ఉన్న సంపదను అనుభవిస్తూ భార్య సౌభాగ్యలక్ష్మీని ప్రేమగా చూసుకుంటూ పదిమందికి అంతో ఇంతో సహాయం చేస్తూ జీవితం గడుపుతున్నాడు.

ఓం నమో వేంకటేశాయనమః

చంద్ర, కుజ గ్రహములు మరియు ఉపగ్రహమైన ఉపకేతు వలన ఇలాంటి ఫలితాలు కలుగుతాయి

నేను ఊళ్ళో లేను. నా మేనకోడలు పెళ్ళికి కుటుంబంతో సహా శ్రీకాకుళం వెళ్ళాను. శ్రీకాకుళంలో దాదాపు నెలరోజులు ఉన్నాను. స్వామినాథన్ గారి భార్య సువర్ణాదేవి, వాళ్ళ అబ్బాయి పేరు దుర్గాప్రసాద్. నీరజ అనే అమ్మాయితో దుర్గాప్రసాద్ పెళ్ళి నిశ్చయమైంది. స్వామినాథన్ గారు నా దగ్గరకు వచ్చారు. మీరు ఊళ్ళోలేని సమయంలో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. మా అబ్బాయి దుర్గాప్రసాద్ పెళ్ళి నిశ్చయం చేశాము. తప్పని పరిస్థితిలో అవతలి వాళ్ళు తొందరపెడితే నిశ్చితార్థం చెయ్యక తప్పలేదు అని అన్నాడు. సరే ఇంతకి విషయం ఏమిటని అడిగాను. ఆయన భార్య సువర్ణాదేవి, దుర్గాప్రసాద్ జాతకం పెళ్ళి నిశ్చయమైన నీరజ జాతకం చూపించారు. నేను రెండు జాతకాలు జాగ్రత్తగా పరిశీలించాను. వీళ్ళిద్దరు కలిసి ఉండలేరు. మీ అబ్బాయి జాతకంలో వివాహపరమైన దోషం ఉంది. ఆ అమ్మాయి నీరజ జాతకం ఏ మాత్రం బాగాలేదు. ఈ పెళ్ళి చేయడం వలన మీరు చాలా ఇబ్బందులు పడతారు. ఆపైన మీ ఇష్టం అన్నాను. నేను వద్దని చెప్పడంతో వాళ్ళు అంగీకరించారు. ఆడపిల్ల తరుపువాళ్ళు ఒప్పుకోలేదు. మాకు మంచి సంబంధాలు పోయాయి, నిశ్చితార్థం అయిన పిల్లని ఎవరు చేసుకుంటారు. ఇద్దరూ దండలు మార్చుకున్నారు, ఉంగరాలు మార్చుకున్నారు, ఫోటోలు తీశారు, వీడియో తీశారు, నిశ్చితార్థం అయిన తరువాత మీరు ఇలా మాట్లాడడం ఏమాత్రం పద్ధతి కాదన్నారు. ఇక చేసేది లేక భగవంతుని మీద భారం వేసి

దుర్గాప్రసాద్‌కు నీరజకు పెళ్ళి చేశారు. అమ్మాయి కాపురానికి వచ్చింది. ఇంట్లో ఎవరితో మాట్లాడేది కాదు. పొద్దునే ఏడుగంటలకు అన్నం తినడం, సాయంత్రం 6 గంటల వరకు నిద్రపోవడం, తరువాత లేచి స్నానం చేసి అన్నం తినడం, పడుకొని మరుసటి రోజు ఉదయం 7 గంటలకు లేచేది. భర్తతో ఒక మాటా లేదు, పలుకూ లేదు. భార్యాభర్తల మధ్య సంసారం అసలే లేదు. ఇదేమిట్రా ఇదేమి ఖర్మ మాకు అని ఇంట్లోవాళ్ళు బాధపడ్డారు. ఓ రోజు ఉదయం పదిగంటల ప్రాంతంలో స్వామినాథన్ గారు ఆయన భార్య సువర్ణాదేవి వాళ్ళ అబ్బాయి దుర్గాప్రసాద్ వరండాలో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో తలుపు భళ్ళున తెరిచిన శబ్దం అయ్యింది. ఏమిటా అని తలుపు వైపు చూసారు. దుర్గాప్రసాద్ భార్య నీరజ జుట్టు విరబోసుకుని, మొహం మీద పెద్ద బొట్టుపెట్టుకుని ఏం జేస్తున్నార్రా ఇక్కడ – నేనే చంద్రముఖిని– నువ్వు బాహుబలివా – భళ్ళాలదేవున్ని ఒంటిచేతితో చంపా – నా వెనుక కాటమరాయుడు ఉన్నాడు, నా ముందు గబ్బర్‌సింగ్ ఉన్నాడు – మగధీర నా దెబ్బకు పారిపోయాడు – అత్తారింటికి దారేదిరా – శతమానంభవతి అన్న వెధవ ఎవడురా – మిమ్మల్ని ఇప్పుడే చంపుతాను– నేను దేశముదురుని – అర్జున్‌రెడ్డి ఎక్కడరా – అని పెద్దపెద్దగా కేకలు పెడుతూ అక్కడున్న బెల్టు తీసుకుని ముగ్గురిని చావబాదింది. చెప్పులతో కొట్టింది. చాంతాడు రెండు చేతులతో పట్టుకుని పనిమనిషి, పనిమనిషి కూతురిని కూడా పిచ్చికొట్టుడు కొట్టింది. వీళ్ళకు మతిపోయింది. ఒంటినిండా దెబ్బలు, వరండా నిండా రక్తం. ఇక ఆ అమ్మాయి గురించి ఎంక్వైరీ చేస్తే ఆ అమ్మాయికి హిస్టీరియా ఉందని, మెంటల్ డిజార్డర్ ఉందని, ట్రీట్‌మెంట్ నడుస్తుందని తెలిసింది. ఏనాడు ఏం పాపం చేశానురా బాబు అని బాధపడి ఆ రాత్రి ఎలాగో పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం మళ్ళీ పది గంటలకు ఒరేయ్ పిచ్చివెధవల్లారా విరాట్ కోహ్లీకి బ్యాటింగ్ నేర్పింది నేనేరా – పి.వి. సింధూకి నేనేరా కోచింగ్ ఇచ్చింది – రాజమౌళి నా దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడురా – బోయపాటి శీనుకి డైరెక్షన్ నేర్పింది నేనేరా – డైరెక్టర్ రాఘవేంద్రరావుకి పాటలు ఎలా తియ్యాలో నేర్పింది కూడా నేనేరా – నేను చంద్రముఖిని అర్థమైందా – రేపు రుద్రమదేవి అవతారంలో వస్తా జాగ్రత్త. స్వామినాథన్ దంపతులు వాళ్ళ అమ్మానాన్నకు కబురుపెట్టి విషయమంతా చెప్పారు. పెద్దమనుషులు రాజీప్రయత్నాలు చేశారు. మ్యూచువల్ డైవర్స్ తీసుకునేట్లు, అమ్మాయికి భరణం కింద యాభై లక్షలు, పెళ్ళికైనా ఖర్చు యాభై లక్షలు మొత్తం కోటి రూపాయలు ఇచ్చి విడాకుల ఒప్పందం చేసుకున్నారు. విడాకులు మంజూరయ్యాయి. పాపం వీళ్ళకు మిగిలింది ఆ అమ్మాయి కొట్టిన దెబ్బలు, ఎంతోకాలంగా దాచుకున్న కోటిరూపాయలు పోయాయన్న బాధలు తప్ప.

శనైశ్చరుని (శనేశ్వరుని) అనుగ్రహం ఉన్నవాళ్ళు ఎలాంటి సమస్య వచ్చినా బయటపడతారు.

ఈశ్వర కుమార్, జయలక్ష్మీ వీళ్ళిద్దరికీ పెళ్ళి చేద్దామని అందరూ నిర్ణయించుకున్నారు. జయలక్ష్మీ తండ్రికి ఈ సంబంధం అంతగా నచ్చకపోయినా వాళ్ళు కోటీశ్వరులు కావడంతో ఈ సంబంధం ఒప్పుకున్నాడు. పరంధామయ్యగారు ఈశ్వర్‌కుమార్, జయలక్ష్మీ జాతకాలు నాకు చూపించారు. ఆయన నాకు బాగా సన్నిహితుడు, ఇద్దరి జాతకాలు పరిశీలించి, జాతకాలు కలవలేదు, బాగాలేవు, పైగా ఇద్దరి జాతకాలలో గండాలున్నాయి. ఈ వివాహం చేయవద్దు, కాదుకూడదు చేయాలనుకుంటే ఒక సంవత్సరం ఆగి వివాహం చేయండి అని చెప్పాను. మరుసటి రోజు వచ్చి పరంధామయ్యగారు ఇంట్లోవాళ్ళు, బంధువులు ఒప్పుకోవడం

లేదండి, పెళ్ళి చేయాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు, నేను ఏమీచేయలేని స్థితిలో ఉన్నాను. ఈ రోజుల్లో కూడా జాతకాలు ఏమిటి ? అని నా మీద విరుచుకుపడ్డారు. మరి నన్ను ఏం చేయమంటారో చెప్పండి. మానవ ప్రయత్నం తప్ప మనం చేయగలిగింది ఏమీ లేదు, ఇద్దరి జాతకాలు కలవలేదు, దశలు అస్సలు బాగుండలేదు. అమృతమహాపాశుపత హోమం, మృత్యుంజయ హోమం చేయించి ఈ వివాహం చేయండి, కొంతలో కొంత మేలు జరుగుతుందేమో చూద్దాము. ఇది తప్పనిసరి పరిస్థితిలో మీకు ఇస్తున్నటువంటి సలహా, ఇంతకంటే నేను ఏమీ చేయలేను. అమ్మాయి తరుపువాళ్ళు ఈ పూజలు, యజ్ఞయాగాల మీద మాకు నమ్మకం లేదు అని తేల్చిచెప్పారు. ఇక చేసేది లేక తన కుమారుడు ఈశ్వర్‌కుమార్ పేరుమీద నేను చెప్పిన పూజలు చేయించాడు. వివాహం ఘనంగా చేశారు, పెళ్ళికి నేను వెళ్ళలేదు. పెళ్ళైన తరువాత ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీ సింగపూర్, హాంకాంగ్, అండమాన్, గోవా అన్ని ప్రదేశాలు తిరిగి, హిమాచల్ ప్రదేశ్ వచ్చారు. మూడు రోజులపాటు బాగా సంతోషంగా గడిపారు. జయలక్ష్మీకి స్కేటింగ్ పిచ్చి, గతంలో చాలాసార్లు స్కేటింగ్ చేసింది. నాలుగవ రోజున ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీ స్కేటింగ్ చేస్తున్నారు. జయలక్ష్మీ చాలా స్పీడ్‌గా ముందుకెళ్ళిపోతుంది. ఆ ఎదురుగుండా ఒక లోయ ఉంది, ఈశ్వర్‌కుమార్ భయపడ్డాడు, జయ జయ అని నాలుగుసార్లు పిలిచాడు. ఆ అమ్మాయి స్కేటింగ్ చేసే ఉత్సాహంలో ఉంది, ఈశ్వర్‌కుమార్ మాటలకు రెస్పాండ్ కాలేదు. అదే సమయంలో ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు మఫ్టీలో వీళ్ళకు ఒక వందగజాల దూరంలో నిలబడ్డారు. ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అతని ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. జయలక్ష్మీ స్పీడుగా స్కేటింగ్ చేస్తూ ఆ వేగానికి ఎదురుగా ఉన్న లోయలో పడిపోయింది. ఈశ్వర్ లోయ దగ్గరకు వచ్చి లబో దిబోమని ఏడుస్తున్నాడు. పెద్దవాళ్ళకు ఫోన్ చేశారు, తెలిసిన వాళ్ళందరికీ ఫోన్ చేసి చెప్పాడు. బంధువులంతా హిమాచల్‌ప్రదేశ్ వచ్చారు. అక్కడ స్థానిక ప్రభుత్వ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విన్నపంతో అక్కడివాళ్ళు చాలాకష్టపడి లోయలో ఉన్న జయలక్ష్మీ శవాన్ని పైకి తీశారు. హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టం చేశారు. కాళ్ళు, చేతులు అన్ని విరిగిపోయి ఉన్నాయి అని ఆసుపత్రి వర్గాలు చెప్పాయి. అందరూ శోకసముద్రంలో ఉన్నారు. ఈశ్వర్‌కుమార్ పరిస్థితి చెప్పక్కర్లేదు. జయలక్ష్మీ తండ్రి జానకిరామయ్య, జయలక్ష్మీ అన్నయ్య రామక్రిష్ణ ఇద్దరు కలిసి ఏం మాట్లాడుకున్నారో కానీ ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని లోయలోకి తోసి చంపాడని పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. పోలీస్‌లు విచారణ నిమిత్తం ఈశ్వర్‌కుమార్‌ను స్టేషన్‌కి తరలించారు. బంధువులలో అలజడి ఏర్పడింది. ఈశ్వర్‌కుమార్ అలా ఎందుకు చేస్తాడు అని బంధువులందరూ ఈశ్వర్‌కుమార్‌కి అనుకూలంగా మాట్లాడారు. వాదోపవాదాలు చాలాసేపు జరిగాయి, చివరికి జానకిరామయ్య (జయలక్ష్మీ తండ్రి) రామకృష్ణ (జయలక్ష్మీ అన్న) వాళ్ళ మనసులో మాట బయటపెట్టారు. ఓ యాభైలక్షలు ఇస్తే కేసు విత్‌డ్రా చేసుకుంటామని చెప్పారు. ఈలోపు పోలీస్‌స్టేషన్‌లో ఈశ్వర్‌కుమార్‌ని పోలీస్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈశ్వర్‌కుమార్ జరిగిందంతా చెప్పాడు. అంతలో ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు వచ్చారు, వాళ్ళు ఈశ్వర్‌కుమార్‌ని చూడడంతోనే నువ్విక్కడికి ఎందుకు వచ్చావు ? అని అడిగారు. నా భార్యను నేను చంపానని నన్ను ఇక్కడికి తీసుకువచ్చారు. నేను ఏ తప్పు చేయలేదు. ఆ అమ్మాయే స్పీడ్‌గా స్కేటింగ్ చేసుకుంటూ వెళ్ళి లోయలో పడిపోయింది అని చెప్పాడు. వెంటనే ఆ

పోలీస్ ఆఫీసర్లు అవును నువ్వు చెప్పింది నిజమే కదా, ఆ అమ్మాయి లోయలో పడటం మా కళ్ళారా చూసాము, ఇంతలో డి.ఎస్.పి గారు వచ్చారు.

ఈ పోలీస్ ఆఫీసర్లు ఇద్దరూ ఈశ్వర్‌కుమార్ తప్పేమి లేదు, ఆ సమయంలో మేము కూడా అక్కడే ఉన్నాము, ఈశ్వర్‌కుమార్‌కి ఆ అమ్మాయికి నాలుగు వందల మీటర్ల పైగానే దూరం ఉంటుంది, ఇతను అమాయకుడు ఇతని తప్పేమీ లేదు ఆ అమ్మాయే అతివేగం వల్ల లోయలో పడిపోయింది. ఆ అమ్మాయి చావుకి ఇతనికి ఏమాత్రం సంబంధం లేదు అని చెప్పారు, స్టేట్‌మెంట్‌లో కూడా వ్రాసి ఇచ్చారు. డి.ఎస్.పి.గారికి అంతా అర్థమైంది. ఈశ్వర్‌కుమార్‌కి ఏ సంబంధం లేదని పంపించేశాడు. జానకిరామయ్య, రామక్రిష్ణ ఇద్దరూ వెళ్ళి ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని హత్యచేశాడని పదేపదే చెప్పినా వినిపించుకోలేదు. ఇద్దరు సి.ఐ.డి. ఆఫీసర్స్ చెప్పారు. ఇది యాక్సిడెంటల్‌గా జరిగిందే, కావాలని చేసింది కాదు, ఈశ్వర్‌కుమార్ ఆ అమ్మాయిని చంపనే లేదు, మీకేమైనా సందేహాలు ఉంటే వెళ్ళి ఎస్.పి. గారికి చెప్పుకోండి, లేదంటే కోర్టుకెళ్ళండి, నేను తెలిసి తెలిసి ఒక అమాయకుడిని అరెస్టు చేయను, శిక్షించను. ఇక మీరు బయలుదేరండి అని స్పష్టంగా చెప్పాడు. తరువాత జరగవలసిన కార్యక్రమాలన్ని చకచకా జరిగిపోయాయి. ఈశ్వర్‌కుమార్ క్షేమంగా బయటపడ్డాడు. పరంధామయ్యగారు చేసిన పూజలు ఫలించాయని భగవంతుడికి నమస్కారం పెట్టుకున్నాడు. లేకపోతే ఉరిశిక్షకానీ, యావజ్జీవ కారాగార శిక్ష కానీ పడి ఉండేది అని అనుకున్నాడు. జ్యోతిష్యం నమ్మకం కాదు, ఇది ఒక శాస్త్రం. వేద పురుషులు, మునులు, మహానుభావులు, తమ తపోశక్తిని ధారపోసి, లోకానికి మేలు జరగాలనే ఉద్దేశ్యంతో ఈ జ్యోతిష్య శాస్త్రాన్ని మనకు అందించారు. అందరికీ పేరుపేరున నా నమస్కారాలు.

ఆయుర్ధాయానికి శని కారకుడు

జీవితంలో జాతకంలో ఎన్ని యోగాలు ఉన్నా అనుభవించడానికి ఆయుర్ధాయం లేకపోతే ఉన్న యోగాలన్నీ వ్యర్థమే. ఆయుర్ధాయానికి శని కారకుడు, అందుకే ఈయనకు ఎంతో ప్రాధాన్యత ఉంది. సోమయ్య అనే రైతు వ్యవసాయంలో బాగా నష్టపోయాడు. అప్పుల బాధ ఎక్కువైంది. ఆదుకునేవాళ్ళు ఎవరూ లేరు. అప్పుల బాధ భరించలేక జీవితం మీద విరక్తి పుట్టి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్పృహతప్పిన సోమయ్యని ఊళ్ళోవాళ్ళు హాస్పటల్‌కి తీసుకువెళ్ళారు. హాస్పటల్ చాలా దూరం. వెంటనే వైద్యం చేయించకపోతే బ్రతకడు. చివరికి నాలుగు గంటల తర్వాత హాస్పటల్‌కి చేర్చారు. వైద్యులు వైద్యం ప్రారంభించారు. వైద్యం చేసిన 15 నిమిషాల్లోనే సోమయ్య లేచి కూర్చున్నాడు, మామూలు మనిషయ్యాడు. కాకపోతే రెండుసార్లు వాంతులు చేసుకున్నాడు. అందరూ ఆశ్చర్యపోయారు. శక్తివంతమైన పురుగుల మందు లీటర్ తాగినా, చావకుండా ఎలా బయటపడ్డాడు. నిదానంగా ఎంక్వైరీ చేస్తే అతను తాగింది డూప్లికేట్ పురుగుల మందు, అందుకే బ్రతికాడు. జాతకంలో ఆయుర్ధాయం ఉంటే సముద్రం మధ్యలో పడేసినా ఈదుకుంటూ ఒడ్డుకు వస్తారు.

పంచాంగము (2018-2019)

శ్రీ విళంబినామ సంవత్సరం మార్చి 18 ఆదివారం నుండి ఏప్రిల్ 16 సోమవారం వరకు, చైత్రమాసము, వసంతఋతువు, ఉత్తరాయనం

మార్చి - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
18	ఆదివారం	శు.పాడ్యమి సా 6.31	ఉ.భా. రా 8.10	--	సా 4.35-5.26వ	ఉ 7.30-8.30 సా 6.30-7.30
19	సోమవారం	విదియ సా 5.53	రేవతి రా 8.09	ఉ 8.09-9.45	1) మ 12.39-1.27వ 2) మ 3.03-3.50 వ	ఉ 6.15-7.20 సా 5.45-7.20
20	మంగళవారం	తదియ సా 4.50 వ	అశ్వని రా 7.45 వ	1) మ 3.49-5.23 2) తె 5.03 లు॥	1) ఉ 8.39-9.27 వ 2) రా 11.02-11.50వ	ఉ 8.00-8.20 సా 4.50-5.20
21	బుధవారం	చవితి మ 3.28 వ	భరణి రా 7.02 వ	--	ఉ 11.50-12.38వ	ఉ 9.25-10.15 సా 4.00-4.30
22	గురువారం	పంచమి మ 1.31 వ	కృత్తిక సా 6.05	ఉ 6.33-8.06	1) ఉ 10.14-11.02వ 2) మ 3.02-3.50వ	ఉ 8.15-9.00 సా 4.10-5.30
23	శుక్రవారం	షష్ఠి మ 12.02	రోహిణి సా 4.58వ	1) ఉ 9.20-10.52 2) రా 10.16-11.47	1) ఉ 8.37-9.25వ 2) మ 12.38-1.26వ	ఉ 8.00-8.20 సా 4.45-5.20
24	శనివారం	సప్తమి ఉ 10.05	మృగశిర మ 3.42	రా 11.38-1.08	ఉ 6.12-7.00వ	ఉ 7.35-8.30 సా 5.15-6.10
25	ఆదివారం	అష్టమి ఉ 8.02 నవమి రా 5.54	ఆరుద్ర మ 2.21వ	రా 1.38-3.08వ	సా 4.39-5.27వ	ఉ 11.40-12.00 సా 6.20-7.20
26	సోమవారం	దశమి రా 3.43	పునర్వసు మ12.55	రా 11.30-1.00	1) ఉ 8.35-9.23 2) రా 11.01-11.48వ	ఉ 6.00-7.15 సా 4.15-5.00

మార్చి - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
27	మంగళవారం	ఏకాదశి రా 1.31	పుష్యమి ఉ 11.28	రా 11.30-1.00	1) ఉ 8.35-9.23 2) రా 11.01-11.48వ	ఉ 7.30-8.15 సా 4.55-5.15
28	బుధవారం	ద్వాదశి రా 11.23	ఆశ్లేష ఉ 10.01	రా 9.20-10.51	ఉ 11.48-12.36వ	ఉ 9.20-10.15 సా 5.25-6.15
29	గురువారం	త్రయోదశి రా 9.22	మఖ ఉ 8.39	సా 4.15-5.47	1) ఉ 10.11-10.59 2) మ 3.02-3.50 వ	ఉ 7.45-8.40 సా 6.20-7.00
30	శుక్రవారం	చతుర్దశి రా 7.35	పుబ్బ ఉ 7.27	మ 2.22-3.55వ	1) ఉ 8.33-9.22 2) 12.36-1.24వ	ఉ 6.10-7.15 సా 4.50-5.20
31	శనివారం	○ పౌర్ణమి సా 6.06 వ	ఉత్తర ఉ 6.31 హస్త తె 5.57	మ 2.43-4.17వ	ఉ 6.06-6.55వ	ఉ 7.55-8.20 సా 4.25-5.10

ఏప్రిల్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	ఆదివారం	బ.పాడ్యమి సా 5.04	చిత్త తె 5.52వ	మ 1.55-3.31	సా 4.39-5.27వ	ఉ 7.30-8.15 సా 5.35-7.15వ
2	సోమవారం	విదియ సా 4.35వ	స్వాతి రోజంతా	ఉ 11.35-1.13వ	1) మ 12.35-1.24 2) మ 3.01-3.50వ	ఉ 9.15-10.20వ సా 4.10-5.10వ
3	మంగళవారం	తదియ సా 4.43	స్వాతి ఉ 6.22వ	మ 12.14-1.55వ	1) ఉ 8.31-9.19 2) రా 10.59-11.46వ	ఉ 7.20-8.15 సా 4.50-5.20వ
4	బుధవారం	చవితి సా 5.32 వ	విశాఖ ఉ 7.31వ	ఉ 11.49-1.32వ	ఉ 11.46-12.34	ఉ 7.00-7.30 మ 3.15-4.00వ
5	గురువారం	పంచమి రా 7.01	అనూరాధ ఉ 9.19	మ 3.29-5.15	1) ఉ 10.07-10.56 2) మ 3.01-3.50వ	ఉ 7.40-8.50 సా 5.25-6.15

ఏప్రిల్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
6	శుక్రవారం	షష్ఠి రా 9.03వ	జ్యేష్ఠ ఉ 11.43వ	1) ఉ 9.57-11.43 2) రా 8.40-10.27	1) ఉ 8.29-9.18వ 2) మ 12.34-1.23వ	ఉ 6.20-7.15 సా 5.15-6.20వ
7	శనివారం	సప్తమి రా 11.29	మూల మ 2.33వ	1) మ 12.46-2.33 2) రా 1.23-3.11వ	ఉ 6.01-6.50వ	ఉ 7.50-8.15 సా 5.20-6.10వ
8	ఆదివారం	అష్టమి రా 2.05	పూర్వాషాఢ సా 5.37	రా 2.38-3.58వ	సా 4.39-5.28వ	ఉ 7.00-8.00 సా 6.40-7.10వ
9	సోమవారం	నవమి తె 4.33	ఉత్తరాషాఢ రా 8.40	రా 1.07-2.54వ	1) మ 12.33-1.22వ 2) మ 3.01-3.50వ	ఉ 7.00-7.20 సా 4.15-5.00
10	మంగళవారం	దశమి రోజంతా	శ్రవణం రా 11.25	రా 3.48-5.33వ	1) ఉ 8.27-9.16వ 2) రా 10.58-11.45వ	ఉ 7.00-8.15 సా 5.00-5.30వ
11	బుధవారం	దశమి ఉ 6.40వ	ధనిష్ఠ రా 1.41వ	-	ఉ 11.43-12.33వ	ఉ 9.20-10.15 సా 4.00-5.00వ
12	గురువారం	ఏకాదశి ఉ 8.12	శతభిష రా 3.18	ఉ 9.22-11.05	1) ఉ 10.04-10.54 2) మ 3.01-3.50వ	ఉ 7.40-8.15వ సా 7.37-8.20వ
13	శుక్రవారం	ద్వాదశి ఉ 9.04	పూర్వాభాద్ర తె 4.14	ఉ 9.57-11.37	1) ఉ 8.25-9.15వ 2) మ 12.32-1.22వ	ఉ 6.30-7.15వ రా 7.55-8.30వ
14	శనివారం	త్రయోదశి ఉ 9.11వ	ఉత్తరాభాద్ర తె 4.28	మ 1.56-3.32	ఉ 5.56-6.46వ	ఉ 7.45-8.05 సా 4.20-5.15వ
15	ఆదివారం	చతుర్దశి ఉ 8.37వ	రేవతి తె 4.05వ	సా 4.17-5.51వ	సా 4.40-5.29వ	ఉ 9.00-10.00 సా 6.45-7.20వ
16	సోమవారం	● అమావాస్య ఉ 7.26 శు.పాడ్యమి తె 5.46	అశ్వని రా 3.12వ	రా 11.21-12.54	1) మ 12.32-1.21వ 2) మ 3.00-3.50వ	--

ఏప్రిల్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
శ్రీ విళంబినామ సంవత్సరం ఏప్రిల్ 17 మంగళవారం నుండి మే 15 మంగళవారం వరకు, వైశాఖమాసము, వసంతఋతువు, ఉత్తరాయనం						
17	మంగళవారం	విదియ రా 3.45వ	భరణి రా 1.57వ	మ 12.18-1.49వ	1) ఉ 8.28-9.13వ 2) రా 10.57-11.43వ	ఉ 7.15-8.15వ సా 5.00-6.00
18	బుధవారం	తదియ రా 1.29వ	కృత్తిక రా 12.28	మ 1.12-2.42వ	ఉ 11.42-12.31వ	ఉ 6.00-7.15 సా 5.00-5.30
19	గురువారం	చవితి రా 11.07	రోహిణి రా 10.52	1) మ 3.24-4.53 2) తె 4.05-5.35	1) ఉ 10.02-10.51వ 2) మ 3.00-3.50వ	ఉ 7.40-8.15 సా 5.15-6.20
20	శుక్రవారం	పంచమి రా 8.45వ	మృగశిర రా 9.15	తె 5.07-6.36వ	1) ఉ 8.22-9.12 2) మ 12.31-1.21వ	ఉ 6.40-7.15 మ 1.30-2.15వ
21	శనివారం	షష్ఠి సా 6.27వ	ఆరుద్ర రా 7.43వ	-	ఉ 5.52 - 6.41వ	ఉ 7.40-8.15 ఉ 10.40-11.15వ
22	ఆదివారం	సప్తమి సా 4.17	పునర్వసు సా 6.18	1) ఉ 7.00-8.31 2) రా 1.53-3.24	సా 4.40-5.30వ	ఉ 8.40-9.00 సా 6.30-7.30వ
23	సోమవారం	అష్టమి మ 2.16	పుష్యమి సా 5.03	తె 5.17-6.49వ	1) మ 12.30-1.20వ 2) మ 3.00-3.50వ	ఉ 6.50-7.20 సా 4.15-5.20వ
24	మంగళవారం	నవమి మ 12.25	ఆశ్లేష మ 3.59వ	రా 3.33-5.05వ	1) ఉ 8.20-9.10వ 2) రా 10.56-11.42వ	ఉ 7.00-8.00 సా 5.00-5.30వ
25	బుధవారం	దశమి ఉ 10.46	మఖ మ 3.06	రా 10.53-12.26	ఉ 11.40-12.30వ	ఉ 9.15-10.10 సా 4.30-5.00

ఏప్రిల్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
26	గురువారం	ఏకాదశి ఉ 9.19	పుబ్బ మ 2.26	రా 9.31-11.05	1) ఉ 9.59-10.50 2) మ 3.00-3.51వ	ఉ 7.40-8.15 సా 5.20-6.15వ
27	శుక్రవారం	ద్వాదశి ఉ 8.07	ఉత్తర మ 2.01	రా 10.22-11.58	1) ఉ 8.19-9.09 2) మ 12.30-1.20వ	ఉ 6.30-7.15 సా 5.00-5.30వ
28	శనివారం	త్రయోదశి ఉ 7.12	హస్త మ 1.53	రా 9.58-11.35	ఉ 5.47-6.38వ	ఉ 7.40-8.15 ఉ 11.30-12.00వ
29	ఆదివారం	చతుర్దశి ఉ 6.37	చిత్త మ 2.07వ	రా 7.52-9.31	సా 4.41-5.32వ	ఉ 7.30-9.00 సా 6.30-7.10వ
30	సోమవారం	○ పౌర్ణమి ఉ 6.27	స్వాతి మ 2.47వ	రా 8.39-10.20	1) మ 12.29-1.20 2) మ 3.01-3.51వ	ఉ 6.00-7.15వ సా 4.15-5.20వ

మే - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	మంగళవారం	బ.పాడ్యమి ఉ 6.47	విశాఖ మ 3.57	రా 8.14-9.56వ	1) ఉ 8.17-9.08వ 2) రా 10.56-11.41వ	ఉ 6.50-8.00 సా 5.00-5.30వ
2	బుధవారం	విదియ ఉ 7.39	అనూరాధ సా 5.39	రా 11.46-1.31వ	ఉ 11.39-12.29	ఉ 9.05-10.00 సా 4.35-5.00
3	గురువారం	తదియ ఉ 9.05	జ్యేష్ఠ రా 7.52	1) తె 4.46-6.33 2) సా 6.07-7.52	1) ఉ 9.58-10.48 2) మ 3.01-3.51వ	ఉ 7.40-8.20 సా 4.20-5.10వ
4	శుక్రవారం	చవితి ఉ 11.01వ	మూల రా 10.33	రా 8.47-10.33	1) ఉ 8.16-9.07 2) మ 12.29-1.20వ	ఉ 6.30-7.10 సా 5.00-5.45వ
5	శనివారం	పంచమి మ 1.22	పూర్వాషాఢ రా 1.34	ఉ 9.21-11.09	ఉ 5.44-6.35వ	ఉ 7.30-8.20 సా 3.30-4.20వ

మే - 2018

తేదీ	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
6	ఆదివారం	షష్ఠి మ 3.55వ	ఉత్తరాషాఢ తె 4.40	ఉ 10.36-12.24	సా 4.42-5.33వ	ఉ 7.30-8.20 రా 8.00-9.00వ
7	సోమవారం	సప్తమి సా 6.27వ	శ్రవణం పూర్తి	ఉ 9.10-10.58వ	1) మ 12.29-1.20వ 2) మ 3.01-3.52వ	ఉ 6.00-7.15 సా 4.15-5.15వ
8	మంగళవారం	అష్టమి రా 8.42	శ్రవణం ఉ 7.38వ	మ 12.04-1.51వ	1) ఉ 8.15-9.06వ 2) రా 10.56-11.41వ	ఉ 7.00-8.05 సా 5.10-5.50వ
9	బుధవారం	నవమి రా 10.26వ	ధనిష్ఠ ఉ 10.13వ	సా 6.01-7.45వ	ఉ 11.38-12.29వ	ఉ 9.10-10.15వ సా 5.10-5.50వ
10	గురువారం	దశమి రా 11.28వ	శతభిష మ 12.12	సా 6.55-8.36వ	1) ఉ 9.56-10.47వ 2) మ 3.01-3.52వ	ఉ 7.30-8.10 సా 4.10-5.20వ
11	శుక్రవారం	ఏకాదశి రా 11.41వ	పూర్వాభాద్ర మ 1.26వ	రా 11.12-12.50వ	1) ఉ 8.14-9.05వ 2) మ 12.29-1.20వ	ఉ 6.00-7.05 సా 5.10-5.45వ
12	శనివారం	ద్వాదశి రా 11.06	ఉత్తరాభాద్ర మ 1.52వ	రా 1.42-3.17వ	ఉ 5.41-6.32వ	ఉ 7.35-8.20వ సా 3.30-4.10వ
13	ఆదివారం	త్రయోదశి రా 9.45వ	రేవతి మ 1.32వ	--	సా 4.44-5.35వ	ఉ 11.00-11.20 సా 6.35-7.10వ
14	సోమవారం	చతుర్దశి రా 7.46వ	అశ్వని మ 12.31వ	1) ఉ 8.41-10.13 2) రా 9.29-10.59	1) మ 12.29-1.20 2) మ 3.02-3.53వ	ఉ 6.10-7.00వ సా 4.30-5.05వ
15	మంగళవారం	● అమావాస్య సా 5.17	భరణి ఉ 10.57వ	రా 9.58-11.26వ	1) ఉ 8.13-9.05వ 2) రా 10.56-11.41వ	--

మే - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
శ్రీ విళంబినామ సంవత్సరం మే 16 బుధవారం నుండి జూన్ 13 బుధవారం వరకు, అధిక జ్యేష్ఠమాసము, గ్రీష్మఋతువు, ఉత్తరాయనం						
16	బుధవారం	అధిక జ్యేష్ఠ శు.పాడ్యమి మ 2.28	కృత్తిక ఉ 8.59వ	రా 11.32-12.59వ	ఉ 11.38-12.29వ	ఉ 6.10-7.05వ సా 5.30-6.10వ
17	గురువారం	విదియ ఉ 11.27వ	రోహిణి ఉ 6.49వ మృగశిర తె 4.34వ	ఉ 11.53-1.20వ	1) ఉ 9.55-10.47వ 2) మ 3.03-3.54వ	ఉ 7.20-8.10వ సా 4.30-5.10వ
18	శుక్రవారం	తదియ ఉ 8.24వ చవితి తె 5.27వ	ఆరుద్ర రా 2.24వ	మ 12.12-1.40వ	1) ఉ 8.13-9.04వ 2) మ 12.29-1.20వ	ఉ 6.00-7.00 సా 5.00-6.10వ
19	శనివారం	పంచమి రా 2.44వ	పునర్వసు రా12.26	మ 1.25-2.53వ	ఉ 5.39-6.30వ	ఉ 7.40-8.15వ సా 4.45-5.20వ
20	ఆదివారం	షష్ఠి రా 12.17వ	పుష్యమి రా10.45వ	ఉ 7.52-9.21వ	సా 4.46-5.37వ	ఉ 6.00-7.15వ సా 6.45-7.10వ
21	సోమవారం	సప్తమి రా 10.12వ	ఆశ్లేష రా 9.25వ	ఉ 10.50-12.21వ	1) మ 12.29-1.21వ 2) మ 3.03-3.55వ	ఉ 6.10-7.05 సా 4.20-5.20
22	మంగళవారం	అష్టమి రా 8.30వ	మఖ రా 8.28	1) ఉ 8.57-10.29 2) తె 4.17-5.51వ	1) ఉ 8.12-9.04 2) రా 10.57-11.41వ	ఉ 7.00-8.00 సా 5.10-6.20వ
23	బుధవారం	నవమి రా 7.12వ	పుబ్బ రా 7.55వ	రా 3.04-4.40వ	ఉ 11.38-12.29వ	ఉ 6.00-7.05వ మ 1.45-3.00వ
24	గురువారం	దశమి సా 6.18వ	ఉత్తర రా 7.46వ	తె 4.12-5.51వ	1) ఉ 9.55-10.47వ 2) మ 3.04-3.55వ	ఉ 7.20-8.10వ సా 4.10-5.00వ
25	శుక్రవారం	ఏకాదశి సా 5.47వ	హస్త రా 7.59వ	వ.తె 4.12-5.50	1) ఉ 8.12-9.04వ 2) మ 12.30-1.21వ	ఉ 6.20-7.05వ సా 5.10-6.20వ

మే - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
26	శనివారం	ద్వాదశి సా 5.40వ	చిత్త రా 8.37వ	రా 2.27-4.07వ	ఉ 5.38-6.29వ	ఉ 7.30-8.15వ సా 5.15-6.20వ
27	ఆదివారం	శు.త్రయోదశి సా 5.57వ	స్వాతి రా 9.38	తె 3.34-5.16వ	సా 4.48-5.39వ	ఉ 7.00-8.00 సా 6.40-7.20వ
28	సోమవారం	చతుర్దశి సా 6.40	విశాఖ రా 11.04వ	రా 3.23-5.06వ	1) మ 12.30-1.22వ 2) మ 3.05-3.56వ	ఉ 6.00-7.00వ సా 4.10-5.30వ
29	మంగళవారం	○ పౌర్ణమి రా 7.49	అనూరాధ రా 12.56	--	1) ఉ 8.12-9.04వ 2) రా 10.58-11.42వ	ఉ 7.00-8.05వ సా 5.10-6.00వ
30	బుధవారం	బ.పాడ్యమి రా 9.24	జ్యేష్ఠ రా 3.13వ	1) ఉ 7.04-8.49 2) రా 12.28-3.13	ఉ 11.39-12.30వ	ఉ 6.00-7.00వ సా 4.20-5.20వ
31	గురువారం	విదియ రా 11.24	మూల పూర్తి	1) మ 12.06-1.53 2) రా 4.06-5.53	1) ఉ 9.56-10.47వ 2) మ 3.05-3.57వ	ఉ 7.20-8.15వ సా 4.30-5.10వ

జూన్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	శుక్రవారం	బ.తదియ రా 1.44	మూల తె 5.53వ	సా 4.40-6.28వ	1) ఉ 8.12-9.04వ 2) మ 12.31-1.22వ	ఉ 6.00-7.00 సా 5.40-6.20వ
2	శనివారం	చవితి తె 4.17	పూర్వాషాఢ ఉ 8.51వ	సా 5.54-7.42వ	ఉ 5.37-6.29వ	ఉ 7.30-8.15 సా 4.30-5.20వ
3	ఆదివారం	పంచమి పూర్తి	ఉత్తరాషాఢ ఉ 11.59	సా 4.30-6.19వ	సా 4.50-5.41వ	ఉ 8.00-9.00 సా 6.40-7.20వ
4	సోమవారం	పంచమి ఉ 6.52	శ్రవణం మ 3.06వ	రా 7.34-9.22వ	1) మ 12.31-1.23 2) మ 3.06-3.58వ	ఉ 6.10-7.10వ సా 4.10-5.40వ
5	మంగళవారం	షష్ఠి ఉ 9.16వ	ధనిష్ఠ సా 5.57వ	రా 1.52-3.38వ	1) ఉ 8.12-9.04 వ 2) రా 10.59-11.43వ	ఉ 7.00-8.05వ సా 5.20-6.15

జూన్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
6	బుధవారం	సప్తమి ఉ 11.15వ	శతభిష రా 8.21వ	రా 3.13-4.56	ఉ 11.40-12.32వ	ఉ 6.10-7.05వ సా 5.10-6.10
7	గురువారం	అష్టమి మ 12.37	పూర్వాభాద్ర రా 11.05వ	--	1) ఉ 9.56-10.48వ 2) మ 3.07-3.59వ	ఉ 7.20-8.20వ మ 1.00-1.20వ
8	శుక్రవారం	నవమి మ 1.13వ	ఉత్తరాభాద్ర రా 11.03	ఉ 8.04-9.44వ	1) ఉ 8.13-9.05వ 2) మ 12.32-1.24వ	ఉ 9.50-10.15వ సా 5.10-6.20వ
9	శనివారం	దశమి మ 12.58	రేవతి రా 11.10వ	ఉ 11.06-12.43వ	ఉ 5.37-6.29వ	ఉ 7.30-8.15వ రా 9.40-10.20వ
10	ఆదివారం	ఏకాదశి ఉ 11.54	అశ్వని రా 11.30వ	సా 6.36-8.10	సా 4.52-5.44వ	ఉ 7.15-8.10వ మ 3.00-3.15
11	సోమవారం	ద్వాదశి ఉ 10.03	భరణి రా 9.06	ఉ 7.32-9.03	1) మ 12.33-1.24వ 2) మ 3.08-4.00వ	ఉ 6.10-7.05వ సా 5.00-5.40వ
12	మంగళవారం	బ.త్రయోదశి ఉ 7.34 చతుర్దశి తె 4.33	కృత్తిక రా 7.07వ	ఉ 8.07-9.35వ	1) ఉ 8.13-9.05వ 2) రా 11.01-11.45వ	ఉ 7.20-8.00వ సా 5.10-5.30వ
13	బుధవారం	● అమావాస్య రా 1.13	రోహిణి సా 4.43వ	1) ఉ 9.31-10.58 2) రా 9.42-11.08	ఉ 11.41-12.33వ	ఉ 6.30-7.10వ సా 4.20-5.15వ
శ్రీ విళంబినామ సంవత్సరం జూన్ 14 గురువారం నుండి జూలై 13 శుక్రవారం వరకు, నిజ జ్యేష్ఠమాసము, గ్రీష్మఋతువు, దక్షిణాయనం						
14	గురువారం	నిజజ్యేష్ఠ శు.పాడ్యమి రా9.41	మృగశిర మ 2.05	రా 9.32-10.57	1) ఉ 9.57-10.49వ 2) మ 3.09-4.01వ	ఉ 7.20-8.10వ సా 4.20-5.15వ

జూన్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
15	శుక్రవారం	విదియ సా 6.09	ఆరుద్ర ఉ 11.21వ	రా 10.03-11.28వ	1) ఉ 8.14-9.06వ 2) మ 12.33-1.25వ	ఉ 9.15-10.15వ సా 5.30-7.00వ
16	శనివారం	తదియ మ 2.45	పునర్వసు ఉ 8.44	మ 3.56-5.22వ	ఉ 5.38-6.30వ	ఉ 7.30-8.20వ సా 5.40-6.30వ
17	ఆదివారం	శు.చవితి ఉ 11.38	పుష్యమి ఉ 6.21వ ఆశ్లేష తె 4.20వ	సా 6.04-7.32వ	సా 4.53-5.45వ	ఉ 7.10-8.20 మ 3.00-3.20వ
18	సోమవారం	పంచమి ఉ 8.55	మఖ రా 2.47వ	మ 3.33-5.03	1) మ 12.34-1.26 2) మ 3.10-4.02వ	ఉ 9.10-10.15 సా 5.20-6.10వ
19	మంగళవారం	షష్ఠి ఉ 6.40వ సప్తమి తె 4.58వ	పుబ్బ రా 1.46వ	ఉ 10.26-11.58	1) ఉ 8.15-9.06వ 2) రా 11.02-11.46వ	ఉ 7.10-8.00 సా 5.15-6.00వ
20	బుధవారం	అష్టమి రా 3.51వ	ఉత్తర రా 1.19వ	ఉ 8.50-10.24వ	ఉ 11.43-12.34వ	ఉ 6.00-7.05 సా 5.30-6.10వ
21	గురువారం	నవమి మ 3.18వ	హస్త రా 1.27వ	ఉ 9.46-11.23వ	1) ఉ 9.59-10.51వ 2) మ 3.11-4.02వ	ఉ 7.30-8.10 సా 4.20-5.10వ
22	శుక్ర	దశమి రా 3.19వ	చిత్త రా 2.08వ	ఉ 9.41-11.20వ	1) ఉ 8.15-9.07వ 2) మ 12.35-1.27వ	ఉ 6.15-7.00 సా 5.30-6.15వ
23	శనివారం	ఏకాదశి రా 3.52వ	స్వాతి రా 3.21వ	ఉ 8.01-9.42వ	ఉ 5.40-6.32వ	ఉ 7.30-8.00వ సా 5.20-6.10వ
24	ఆదివారం	ద్వాదశి తె 4.54వ	విశాఖ తె 5.02వ	ఉ 9.20-11.03	సా 4.55-5.47వ	ఉ 8.00-9.10వ సా 6.45-7.20వ
25	సోమవారం	త్రయోదశి పూర్తి	అనూరాధ పూర్తి	ఉ 9.23-11.07	1) మ 12.36-1.27వ 2) మ 3.11-4.03వ	ఉ 9.00-9.15వ సా 4.30-5.20వ

జూన్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
26	మంగళవారం	త్రయోదశి ఉ 6.22	అనూరాధ ఉ 7.07	మ 1.18-3.04	1) ఉ 8.16-9.08 2) రా 11.04-11.48వ	ఉ 7.15-8.10వ సా 5.20-6.00వ
27	బుధవారం	చతుర్దశి ఉ 8.12	జ్యేష్ఠ ఉ 9.35	1) ఉ 7.50-9.35 2) సా 6.31-8.18వ	ఉ 11.44-12.31వ	ఉ 9.40-10.15వ సా 5.00-5.30వ
28	గురువారం	○ పౌర్ణమి ఉ 10.22	మూల మ 12.22	1) ఉ 10.35-12.22 2) రా 11.10-12.58	1) ఉ 10.00-10.52 2) మ 3.12-4.04వ	ఉ 7.30-8.15వ సా 4.45-5.25వ
29	శుక్రవారం	బ.పాడ్యమి మ 12.47	పూర్వాషాఢ మ 3.22వ	రా 12.24-2.13	1) ఉ 8.17-9.09వ 2) మ 12.36-1.28వ	ఉ 9.15-9.40వ సా 5.15-6.00వ
30	శనివారం	విదియ మ 3.20	ఉత్తరాషాఢ సా 6.29	రా 11.01-12.49	ఉ 5.41-6.33వ	ఉ 7.30-8.15వ సా 4.30-5.10వ

జూలై - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	ఆదివారం	బ.తదియ సా 5.54	శ్రవణం రా 9.37వ	రా 2.07-3.55వ	సా 4.56-5.48వ	ఉ 9.50-11.00 సా 6.45-7.20వ
2	సోమవారం	చవితి రా 8.20	ధనిష్ఠ రా 12.35	--	1) మ 12.37-1.29వ 2) మ 3.12-4.04వ	ఉ 6.00-7.15వ సా 5.10-6.00వ
3	మంగళవారం	పంచమి రా 10.27	శతభిష రా 3.14	ఉ 8.35-10.22	1) ఉ 8.18-9.10వ 2) రా 11.05-11.49వ	ఉ 6.00-7.15వ సా 5.30-6.00వ
4	బుధవారం	షష్ఠి రా 12.06	పూర్వాభాద్ర తె 5.23	ఉ 10.13-11.57	ఉ 11.45-12.37	ఉ 6.00-7.10 సా 5.10-6.20వ
5	గురువారం	సప్తమి రా 1.06	ఉత్తరాభాద్ర పూర్తి	మ 3.36-5.18	1) ఉ 10.02-10.54వ 2) మ 3.13-4.05వ	ఉ 7.30-8.15వ సా 4.45-5.15వ

జూలై - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
6	శుక్రవారం	అష్టమి రా 1.22	ఉత్తరాభాద్ర ఉ 6.54	రా 7.17–8.56	1) ఉ 8.19–9.10వ 2) మ 12.38–1.29వ	ఉ 7.00–7.15వ సా 5.30–6.20వ
7	శనివారం	నవమి రా 12.50	రేవతి ఉ 7.40వ	రా 3.39–5.15వ	ఉ 5.43–6.35	ఉ 7.40–8.15వ సా 6.00–6.25వ
8	ఆదివారం	దశమి రా 11.30	అశ్వని ఉ 7.39	సా 4.56–6.28	సా 4.57–5.48వ	ఉ 8.00–9.00 సా 6.00–6.25వ
9	సోమవారం	ఏకాదశి రా 9.27	భరణి ఉ 6.51వ కృత్తిక తె 5.21వ	సా 6.06–7.36వ	1) మ 12.38–1.30వ 2) మ 3.13–4.05వ	ఉ 9.00–10.15వ సా 4.30–5.15వ
10	మంగళవారం	ద్వాదశి సా 6.45వ	రోహిణి రా 3.16వ	రా 7.57–9.25	1) ఉ 8.20–9.11 2) రా 11.06–11.50వ	ఉ 7.15–7.45వ సా 5.30–6.10వ
11	బుధవారం	త్రయోదశి మ 3.34	మృగశిర రా 12.44	ఉ 8.16–9.42వ	ఉ 11.47–12.38వ	ఉ 9.45–10.15వ సా 5.40–6.25వ
12	గురువారం	చతుర్దశి మ 12.01	ఆరుద్ర రా 9.55వ	ఉ 8.08–9.33వ	1) ఉ 10.03–10.55 2) మ 3.13–4.05	ఉ 7.30–8.05వ సా 4.25–5.20వ
13	శుక్రవారం	● అమావాస్య ఉ 8.17 శు.పాడ్యమి తె 4.32	పునర్వసు సా 6.59	1) ఉ 8.27–9.51వ 2) రా 2.02–3.26వ	1) ఉ 8.20–9.12 2) మ 12.38–1.30వ	ఉ 9.40–10.15వ సా 5.25–6.15వ
శ్రీ విళంబినామ సంవత్సరం జూలై 14 శనివారం నుండి ఆగస్టు 11 శనివారం వరకు, ఆషాఢమాసము, గ్రీష్మఋతువు, దక్షిణాయనం						
14	శనివారం	ఆషాఢమాస విదియ రా 12.55	పుష్యమి సా 4.07	రా 3.30–4.56	ఉ 5.46–6.37	ఉ 7.48–8.15 సా 5.15–6.10వ

జూలై - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
15	ఆదివారం	తదియ రా 9.35	ఆశ్లేష మ 1.28	రా 12.21-1.48వ	సా 4.57-5.48వ	ఉ 8.00-9.00వ సా 6.45-7.30వ
16	సోమవారం	చవితి సా 6.40	మఖ ఉ 11.13వ	సా 6.38-8.07	1) మ 12.39-1.30 2) మ 3.13-4.05	ఉ 9.15-10.15 సా 4.30-6.15
17	మంగళవారం	పంచమి సా 4.19	పుబ్బ ఉ 9.28వ	సా 4.20-5.51వ	1) ఉ 8.21-9.13వ 2) రా 11.06-11.51వ	ఉ 7.25-8.13వ సా 4.30-6.15వ
18	బుధవారం	షష్ఠి మ 2.36	ఉత్తర ఉ 8.20వ	సా 4.35-6.09	ఉ 11.47-12.39	ఉ 9.30-10.15 సా 6.25-7.10వ
19	గురువారం	సప్తమి మ 1.35	హస్త ఉ 7.53వ	మ 3.59-5.36వ	1) ఉ 10.05-10.56 2) మ 3.13-4.05	ఉ 7.30-8.40వ సా 5.45-6.25వ
20	శుక్రవారం	అష్టమి మ 1.18	చిత్త ఉ 8.10వ	మ 1.59-3.39	1) ఉ 8.22-9.13 2) మ 12.39-1.30	ఉ 9.15-10.15 సా 5.30-6.10వ
21	శనివారం	నవమి మ 1.44	స్వాతి ఉ 9.08వ	మ 3.06-4.49	ఉ 5.48-6.39వ	ఉ 7.45-8.45వ సా 4.50-6.00వ
22	ఆదివారం	దశమి మ 2.47	విశాఖ ఉ 10.44వ	మ 3.06-4.51వ	సా 4.56-5.47వ	ఉ 8.00-9.00 సా 6.40-7.40వ
23	సోమవారం	ఏకాదశి సా 4.23	అనూరాధ మ 12.54	రా 7.06-8.52	1) మ 12.39-1.30వ 2) మ 3.13-4.04వ	ఉ 9.15-10.15 సా 5.15-6.15వ
24	మంగళవారం	ద్వాదశి సా 6.25	జ్యేష్ఠ మ 3.29	1) మ 1.42-3.29 2) రా 12.26-2.14వ	1) ఉ 8.23-9.14 2) రా 11.06-11.51వ	ఉ 7.10-7.40 సా 5.40-6.40వ
25	బుధవారం	త్రయోదశి రా 8.45	మూల సా 6.22	1) సా 4.34-6.22 2) తె 5.11 లు॥	ఉ 11.48-12.39వ	ఉ 9.15-10.15 సా 6.30-7.30వ

జూలై - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
26	గురువారం	చతుర్దశి రా 11.16వ	పూర్వాషాఢ రా 9.26	వ.శే. ఉ 7.00వ	1) ఉ 10.05-10.57 2) మ 3.13-4.04	ఉ 7.40-8.40వ సా 4.40-5.40వ
27	శుక్రవారం	○ పౌర్ణమి రా 1.50	ఉత్తరాషాఢ రా 12.33	1) ఉ 6.28-8.17 2) తె 5.04 లు	1) ఉ 8.23-9.14 2) మ 12.39-1.30	ఉ 9.15-10.00 సా 5.30-6.15వ
28	శనివారం	బ.పాడ్యమి తె 4.20వ	శ్రవణం రా 3.38	వ.శే. ఉ 6.52	ఉ 5.50-6.41	ఉ 9.15-10.15వ సా 5.30-6.15వ
29	ఆదివారం	బ.విదియ పూర్తి	ధనిష్ఠ పూర్తి	ఉ 8.07-9.54	సా 4.54-5.45	ఉ 8.00-9.00 సా 6.40-7.15వ
30	సోమవారం	విదియ ఉ 6.40	ధనిష్ఠ ఉ 6.32	మ 2.32-4.18	1) మ 12.39-1.30 2) మ 3.12-4.03వ	ఉ 9.15-10.15వ సా 4.45-5.15వ
31	మంగళవారం	తదియ ఉ 8.43	శతభిష ఉ 9.10	సా 4.11-5.56	1) ఉ 8.24-9.15వ 2) రా 11.06-11.51వ	ఉ 7.30-8.10 సా 5.30-6.30వ

ఆగస్టు - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	బుధవారం	బ.చవితి ఉ 10.22	పూర్వాభాద్ర ఉ 11.26	రా 9.45-11.28	ఉ 11.48-12.39	ఉ 9.15-10.15 సా 5.30-6.10వ
2	గురువారం	పంచమి ఉ 11.32	ఉత్తరాభాద్ర మ 1.13	రా 1.49-3.30	1) ఉ 10.06-10.57 2) మ 3.11-4.02వ	ఉ 7.30-8.15వ సా 4.45-5.15వ
3	శుక్రవారం	షష్ఠి మ 12.08	రేవతి మ 2.25	--	1) ఉ 8.24-9.15వ 2) మ 12.38-1.29వ	ఉ 9.30-10.15వ సా 5.15-6.20వ
4	శనివారం	సప్తమి మ 12.04	అశ్వని మ 3.00	ఉ 10.54-12.32	ఉ 5.52-6.43	ఉ 7.45-8.45వ సా 4.30-5.30వ

ఆగస్టు - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
5	ఆదివారం	బ.అష్టమి ఉ 11.20	భరణి మ 2.54	రా 2.31-4.04వ	సా 4.52-5.43వ	ఉ 10.00-11.00 సా 5.50-6.15వ
6	సోమవారం	నవమి ఉ 9.55వ	కృత్తిక మ 2.08వ	తె 5.12 లు	1) మ 12.38-1.29వ 2) మ 3.10-4.01వ	ఉ 9.30-10.15 సా 4.40-5.15వ
7	మంగళవారం	దశమి ఉ 7.52 ఏకాదశి తె 5.15	రోహిణి మ 12.44	1) శే.ఉ. 6.43 2) సా 5.53-7.21	1) ఉ 8.25-9.15 2) రా 11.05-11.50	ఉ 7.30-8.10వ సా 5.05-5.30వ
8	బుధవారం	ద్వాదశి రా 2.10వ	మృగశిర ఉ 10.48	సా 6.22-7.48వ	ఉ 11.47-12.38వ	ఉ 9.30-10.15వ సా 5.00-5.30వ
9	గురువారం	త్రయోదశి రా 10.45	ఆరుద్ర ఉ 8.25వ పునర్వసు తె 5.44	రా 7.05-8.30వ	1) ఉ 10.06-10.56 2) మ 3.09-4.00వ	ఉ 7.40-8.30వ సా 5.20-6.10వ
10	శుక్రవారం	చతుర్దశి రా 7.07వ	పునర్వసు రా 2.54	మ 12.48-2.12	1) ఉ 8.25-9.15వ 2) మ 12.37-1.28వ	ఉ 9.30-10.15వ సా 5.20-6.10వ
11	శనివారం	● అమావాస్య మ 3.27	ఆశ్లేష రా 12.05వ	మ 2.12-3.37	ఉ 5.54-6.44వ	--
శ్రీ విళంబినామ సంవత్సరం ఆగస్టు 12 ఆదివారం నుండి సెప్టెంబర్ 9 ఆదివారం వరకు, శ్రావణమాసము, వర్ష ఋతువు, దక్షిణాయనం						
12	ఆదివారం	శ్రావణ శు.పాడ్యమి ఉ 11.54	మఖ రా 9.27	1) ఉ 10.46-12.12 2) రా 4.41-6.08వ	సా 4.49-5.40వ	ఉ 8.00-9.00వ సా 6.40-7.20వ
13	సోమవారం	విదియ ఉ 8.36 తదియ తె 5.45	పుబ్బ రా 7.10వ	రా 1.49-3.18వ	1) మ 12.37-1.27వ 2) మ 3.08-3.58వ	ఉ 9.15-10.00వ సా 4.15-5.15వ

ఆగస్టు - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
14	మంగళవారం	చవితి రా 3.27	ఉత్తర సా 5.22వ	రా 1.22-2.54వ	1) ఉ 8.25-9.15వ 2) రా 11.03-11.49వ	ఉ 7.00-8.10వ సా 5.20-6.20వ
15	బుధవారం	పంచమి రా 1.51	హస్త సా 4.13వ	రా 12.05-1.40వ	ఉ 11.46-12.36వ	ఉ 9.15-10.15వ సా 5.00-6.00వ
16	గురువారం	షష్ఠి రా 1.02	చిత్త మ 3.49	రా 9.30-11.08	1) ఉ 10.06-10.56 2) మ 3.07-3.57వ	ఉ 7.40-8.40వ సా 4.20-5.15వ
17	శుక్రవారం	సప్తమి రా 1.00	స్వాతి సా 4.11	రా 10.04-11.44	1) ఉ 8.25-9.15వ 2) మ 12.36-1.26వ	ఉ 9.30-10.15వ సా 5.13-6.15వ
18	శనివారం	అష్టమి రా 1.47	విశాఖ సా 5.21	రా 9.40-11.24	ఉ 5.55-6.45వ	ఉ 8.00-8.40వ సా 4.30-5.30వ
19	ఆదివారం	నవమి రా 3.15వ	అనూరాధ రా 7.14	రా 1.24-3.10వ	సా 4.46-5.36వ	ఉ 7.30-8.30వ సా 6.40-7.30వ
20	సోమవారం	దశమి తె 5.16	జ్యేష్ఠ రా 9.42	రా 7.56-9.42వ	1) మ 12.38-1.25వ 2) మ 3.05-3.55వ	ఉ 9.20-10.15వ సా 4.10-4.40వ
21	మంగళవారం	ఏకాదశి రోజంతా	మూల రా 12.34	1) ఉ 6.39-8.27 2) రా 10.46-12.34	1) ఉ 8.25-9.15వ 2) రా 11.01-11.47వ	ఉ 6.00-6.20వ సా 5.15-5.40వ
22	బుధవారం	ఏకాదశి ఉ 7.40	పూర్వాషాఢ రా 3.40	ఉ 11.24-1.13వ	ఉ 11.45-12.35వ	ఉ 6.40-7.15వ సా 5.00-6.00వ
23	గురువారం	ద్వాదశి ఉ 10.15	ఉత్తరాషాఢ పూర్తి	మ 12.43-2.31	1) ఉ 10.05-10.55 2) మ 3.04-3.54వ	ఉ 7.40-8.15వ సా 4.15-5.00వ
24	శుక్రవారం	త్రయోదశి మ 12.50	ఉత్తరాషాఢ ఉ 6.48	ఉ 11.18-1.06వ	1) ఉ 8.25-9.15వ 2) మ 12.34-1.24వ	ఉ 6.00-7.15వ సా 5.15-6.00వ

ఆగస్టు - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
25	శనివారం	చతుర్దశి మ 3.16	శ్రవణం ఉ 9.49	మ 2.17-4.04	ఉ 5.56-6.46	ఉ 7.50-8.15వ సా 4.30-5.30వ
26	ఆదివారం	○ పౌర్ణమి సా 5.25	ధనిష్ఠ మ 12.36	రా 8.38-10.19	సా 4.42-5.31వ	ఉ 7.00-8.00వ రా 7.00-7.30వ
27	సోమవారం	బ.పాడ్యమి రా 7.14	శతభిష మ 3.04	రా 10.01-11.46	1) మ 12.33-1.23 2) మ 3.02-3.52వ	ఉ 9.15-10.15వ సా 6.00-7.00వ
28	మంగళవారం	విదియ రా 8.39	పూర్వాభాద్ర సా 5.09	రా 3.25-5.07	1) ఉ 8.25-9.15వ 2) రా 10.58-11.45వ	ఉ 7.00-8.15వ సా 4.30-5.30వ
29	బుధవారం	తదియ రా 9.38	ఉత్తరాభాద్ర సా 6.48	--	ఉ 11.43-12.32వ	ఉ 6.00-7.15వ సా 5.00-6.00వ
30	గురువారం	చవితి రా 10.09	రేవతి రా 8.01	ఉ 7.25-9.06	1) ఉ 10.04-10.53 2) మ 3.00-3.50వ	ఉ 11.15-12.00వ సా 4.00-5.00వ
31	శుక్రవారం	పంచమి రా 10.11	అశ్వని రా 8.47వ	సా 4.39-6.18	1) ఉ 8.25-9.14 2) మ 12.32-1.21వ	ఉ 9.30-10.15వ సా 6.40-7.15వ

సెప్టెంబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	శనివారం	బ.షష్ఠి రా 9.44	భరణి రా 9.03	ఉ 6.29-8.06	ఉ 5.57-6.46వ	ఉ 8.10-9.00వ సా 4.30-5.30వ
2	ఆదివారం	సప్తమి ఉ 8.47	కృత్తిక రా 8.49	ఉ 8.56-10.31	సా 4.37-5.27	ఉ 7.30-8.15వ సా 6.30-7.20వ
3	సోమవారం	అష్టమి రా 7.19	రోహిణి రా 8.05	1) మ 12.20-1.53 2) రా 1.25-2.56	1) మ 12.31-1.20 2) మ 2.58-3.48	ఉ 6.40-7.10వ సా 4.30-5.30వ

సెప్టెంబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
4	మంగళవారం	నవమి సా 5.23	మృగశిర సా 6.53	రా 2.43-4.12	1) ఉ 8.25-9.14వ 2) రా 10.56-11.42	ఉ 7.30-8.10 సా 4.45-5.30వ
5	బుధవారం	దశమి మ 3.00	ఆరుద్ర సా 5.15	తె 4.14-5.42	ఉ 11.41-12.30వ	ఉ 9.15-10.15వ సా 5.30-6.15వ
6	గురువారం	ఏకాదశి మ 12.15	పునర్వసు మ 3.14	రా 10.28-11.55	1) ఉ 10.03-10.52 2) మ 2.57-3.46వ	ఉ 7.40-8.15 సా 4.30-5.15వ
7	శుక్రవారం	ద్వాదశి ఉ 9.12వ	పుష్యమి మ 12.57	రా 12.26-1.52వ	1) ఉ 8.25-9.14వ 2) మ 12.29-1.18వ	ఉ 9.30-10.15 సా 4.45-5.20వ
8	శనివారం	త్రయోదశి తె 5.58 చతుర్దశి రా 2.42	ఆశ్లేష ఉ 10.30	రా 9.15-10.42	ఉ 5.58-6.47	ఉ 7.40-8.40 సా 4.00-5.00వ
9	ఆదివారం	● అమావాస్య రా 11.31వ	మఖ ఉ 8.01వ పుబ్బ తె 5.41	మ 3.15-4.41వ	సా 4.33-5.22వ	ఉ 7.00-8.00 సా 6.30-7.10వ
శ్రీ విళంబినామ సంవత్సరం సెప్టెంబర్ 10 సోమవారం నుండి అక్టోబర్ 9 మంగళవారం వరకు, భాద్రపదమాసము, వర్ష ఋతువు, దక్షిణాయనం						
10	సోమవారం	భాద్రపద శు.పాడ్యమి రా 8.35	ఉత్తర రా 3.39	మ 12.17-1.45	1) మ 12.28-1.17వ 2) మ 2.55-3.43వ	ఉ 9.30-10.00 సా 4.40-5.20వ
11	మంగళవారం	విదియ సా 6.04	హస్త రా 2.05	ఉ 11.30-1.00వ	1) ఉ 8.24-9.13వ 2) రా 10.53-11.40వ	ఉ 7.00-8.00 సా 5.00-6.00వ
12	బుధవారం	తదియ సా 4.07	చిత్త రా 1.08వ	ఉ 9.46-11.18	ఉ 11.39-12.27	ఉ 6.00-7.15 సా 5.30-6.15వ

సెప్టెంబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
13	గురువారం	చవితి మ 2.51	స్వాతి రా 12.54	ఉ 6.40-8.15	1) ఉ 10.01-10.50 2) మ 2.53-3.41	ఉ 8.20-9.00 సా 4.00-4.30వ
14	శుక్రవారం	పంచమి మ 2.23	విశాఖ రా 1.28	1) ఉ 6.38-8.16 2) తె 5.42 లు॥	1) ఉ 8.24-9.13 2) మ 12.27-1.15వ	ఉ 9.20-10.10 సా 4.40-5.20వ
15	శనివారం	షష్ఠి మ 2.45వ	అనూరాధ రా 2.50	వ.శే. ఉ 7.23వ	ఉ 5.59-6.47	ఉ 7.40-8.20వ సా 4.40-5.15వ
16	ఆదివారం	సప్తమి మ 3.54	జ్యేష్ఠ రా 4.55వ	ఉ 8.55-10.40	సా 4.28-5.16	ఉ 7.00-8.00 సా 6.15-7.00వ
17	సోమవారం	అష్టమి సా 5.44	మూల రోజంతా	1) మ 1.49-3.35 2) తె 5.48 లు॥	1) మ 12.26-1.14వ 2) మ 2.51-3.39వ	ఉ 6.00-7.15 సా 4.15-5.00వ
18	మంగళవారం	నవమి రా 8.04	మూల ఉ 7.35	వ.శే.ఉ. 7.35 2) సా 6.23-8.12వ	1) ఉ 8.24-9.12వ 2) రా 10.49-11.37	ఉ 7.00-8.00 సా 4.45-5.15వ
19	బుధవారం	దశమి రా 10.39	పూర్వాషాఢ ఉ 10.36	రా 7.39-9.27	ఉ 11.37-12.25	ఉ 9.30-10.15వ సా 4.15-5.00వ
20	గురువారం	ఏకాదశి రా 1.16	ఉత్తరాషాఢ మ 1.44	సా 6.15-8.03వ	1) ఉ 10.00-10.48వ 2) మ 2.49-3.37వ	ఉ 7.45-8.10వ సా 5.00-6.00వ
21	శుక్రవారం	ద్వాదశి రా 3.40	శ్రవణం సా 4.46	రా 9.14-11.01	1) ఉ 8.23-9.12వ 2) మ 12.24-1.12వ	ఉ 9.15-10.10వ సా 4.45-5.20వ
22	శనివారం	త్రయోదశి తె 5.43	ధనిష్ఠ రా 7.31	ఉ 3.25-5.10	ఉ 5.59-6.47	ఉ 7.40-8.15వ సా 5.00-6.00వ
23	ఆదివారం	చతుర్దశి రోజంతా	శతభిష రా 9.50	తె 4.44 లు॥	సా 4.23-5.11వ	ఉ 8.00-9.00 సా 6.00-7.00వ

సెప్టెంబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
24	సోమవారం	చతుర్దశి ఉ 7.17	పూర్వాభాద్ర రా 11.41	వ.శే. ఉ 6.27వ	1) మ 12.23-1.11వ 2) మ 2.47-3.34వ	ఉ 9.00-10.15 సా 4.00-5.00వ
25	మంగళవారం	○ పౌర్ణమి ఉ 8.22	ఉత్తరాభాద్ర రా 1.02	ఉ 9.49-11.31	1) ఉ 8.23-9.11 2) రా 10.46-11.34వ	ఉ 9.20-9.30వ సా 4.45-5.10వ
26	బుధవారం	బ.పాడ్యమి ఉ 8.56	రేవతి రా 1.55	మ 1.28-3.08వ	ఉ 11.34-12.22	ఉ 9.00-10.20వ సా 5.00-6.00వ
27	గురువారం	విదియ ఉ 9.02	అశ్వని రా 2.23	రా 10.18-11.56	1) ఉ 9.58-10.46 2) మ 2.45-3.33వ	ఉ 7.40-8.15వ సా 4.40-5.10వ
28	శుక్రవారం	తదియ ఉ 8.44వ	భరణి రా 2.29	మ 12.01-1.38	1) ఉ 8.23-9.11వ 2) మ 12.21-1.09వ	ఉ 7.00-7.20వ సా 5.15-6.10వ
29	శనివారం	చవితి ఉ 8.03	కృత్తిక రా 2.14వ	మ 2.21-3.56	ఉ 6.00-6.48వ	ఉ 7.40-8.15 సా 5.30-6.30వ
30	ఆదివారం	బ.పంచమి ఉ 7.03 షష్ఠి తె 5.44	రోహిణి రా 1.42	సా 5.52-7.26	సా 4.18-5.06వ	ఉ 7.00-8.00 రా 7.30-8.30వ

అక్టోబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
1	సోమవారం	సప్తమి తె 4.09	మృగశిర రా 12.52	ఉ 7.06-8.39	1) మ 12.20-1.08 2) మ 2.43-3.30వ	ఉ 6.00-7.15వ సా 4.45-5.45వ
2	మంగళవారం	అష్టమి రా 2.17	ఆరుద్ర రా 11.46	ఉ 8.53-10.24	1) ఉ 8.23-9.10 2) రా 10.43-11.32వ	ఉ 7.00-8.00 సా 5.00-6.00వ
3	బుధవారం	నవమి రా 12.10	పునర్వసు రా 10.24	1) ఉ 11.05-12.36 2) తె 5.52 లు॥	ఉ 11.32-12.20	ఉ 6.00-7.10వ సా 6.00-7.00వ

అక్టోబర్ - 2018

తేది	వారము	తిథి	నక్షత్రము	వర్జ్యము	దుర్ముహూర్తము	శుభసమయం
4	గురువారం	దశమి రా 9.49	పుష్యమి రా 8.49	వ.శే. ఉ 7.22వ	1) ఉ 9.57-10.45 2) మ 2.21-3.28వ	ఉ 7.30-8.00వ సా 4.00-5.00వ
5	శుక్రవారం	ఏకాదశి రా 7.17	ఆశ్లేష రా 7.03	ఉ 8.41-10.09	1) ఉ 8.23-9.10వ 2) మ 12.19-1.06వ	ఉ 6.00-7.20 సా 5.15-6.00వ
6	శనివారం	ద్వాదశి సా 4.40	మఖ సా 5.11	1) ఉ 6.07-7.35 2) రా 12.33-2.02	ఉ 6.01-6.48	ఉ 7.45-8.15వ సా 6.00-6.30వ
7	ఆదివారం	త్రయోదశి మ 2.02	పుబ్బ మ 3.19	రా 9.59-11.28వ	సా 4.14-5.01వ	ఉ 7.30-8.30 సా 5.30-6.15వ
8	సోమవారం	చతుర్దశి ఉ 11.31	ఉత్తర మ 1.34	రా 9.27-10.57	1) మ 12.18-1.05 2) మ 2.39-3.26వ	ఉ 9.15-10.15వ రా 7.00-8.00వ
9	మంగళవారం	● అమావాస్య ఉ 9.16	హస్త మ 12.05	రా 7.44-9.16	1) ఉ 8.23-9.10 2) రా 10.41-11.30వ	ఉ 7.30-8.15వ సా 4.45-5.15వ
శ్రీ విళంబినామ సంవత్సరం అక్టోబర్ 10 బుధవారం నుండి నవంబర్ 7 బుధవారం వరకు, ఆశ్వీయుజమాసము, శరదృతువు, దక్షిణాయనం						
సింహరాశి :– ఈ రాశివారికి శని పంచమస్థానంలో సంచరిస్తున్నాడు. మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల, సంతానం వల్ల ఇబ్బందికరమైన పరిణామాలు ఏర్పడతాయి. తలనొప్పి, ఇ.ఎన్.టి. ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి విషయం మీ ఆలోచనలకు, మీ ఊహలకు వ్యతిరేకంగా జరుగుతాయి. మీరు అనుకున్న విషయాలు ఏవీ ముందుకు సాగవు. స్త్రీలతో విభేదాలు తారాస్థాయికి చేరుతాయి. వివాహాది శుభకార్యాలు సానుకూలపడతాయి. సహోదరసహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి. ఏకాంతంగా ఆలోచించి మీరు తీసుకున్న నిర్ణయాల కన్నా నలుగురితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మేలు పొందుతారు. ఎన్ని డబ్బులు వచ్చినా చేతిలో నిలవని పరిస్థితి. పది రూపాయలు ఆదాయం రావలసిన చోట ఐదు రూపాయలే వస్తాయి. ఐదు రూపాయలు ఖర్చు పెట్టవలసిన చోట పది రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశపత హోమం చేయాలి.

కన్యారాశి :– ఈ రాశివారికి శని 4వ స్థానంలో సంచరిస్తున్నాడు. దీనినే 'అర్ధాష్టమ' శని అంటారు. కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు బాధించవచ్చు. వివాదాలు, తగాదాలు, కోర్టు వ్యవహారాలు ఇబ్బందిపెడతాయి. కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా విడిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్థిరచరాస్తులకు సంబంధించిన విషయ వ్యవహారాలలో ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. నా వస్తువు నాదేనని నిరూపించుకోవలసిన బాధ్యత మీ మీదే పడుతుంది. స్నేహితులు, బంధువులు ద్రోహం చేస్తారు. వాహనం నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్ఫ్ డ్రైవింగ్ పనికిరాదు. శుభకార్యాలు మాత్రం ముడిపడతాయి. ఓ మాదిరి ఉద్యోగం లభిస్తుంది. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశపత హోమం చేయాలి.

తులారాశి :– ఈ రాశివారికి శని మూడవ స్థానంలో సంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని మంచి ఫలితాలను ఇస్తాడు. రాజకీయ, ప్రజాసంబంధమైన విషయాలు బాగుంటాయి. శాస్త్ర పరిజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశాలలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి అవకాశాలు లభిస్తాయి. కొద్దిపాటి శ్రమకు పదిరెట్లు లాభం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా ప్రమోషన్, బదిలీ సూచిస్తున్నాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. అనురాగం, ఆత్మీయత పెంచుకున్న వ్యక్తులకు బహుశా దూరం కావాల్సి వస్తుంది. మనసుకు బాధ కలిగించే సంఘటనలు జరిగినా వాటిని మీకు అనుకూలంగా మలుచుకోగలుగుతారు. వివాహం కానటువంటి మగపిల్లలకు, ఆడపిల్లలకు వివాహం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశపత హోమం చేయాలి.

వృశ్చికరాశి :– ఈ రాశివారికి శని ద్వితీయంలో సంచరిస్తున్నాడు. దీనినే కంటక శని అంటారు. ప్రతి విషయంలోనూ ఇబ్బందులు, నిష్కారణమైన నిందలు ఎదురవుతాయి. ఆర్థికపరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుంది. డబ్బులు వచ్చినా అవి ఖర్చుల వరకే సరిపోతాయి. పెళ్ళి సంబంధాలు దగ్గరివరకు వచ్చి దూరంగా వెళ్ళిపోతాయి. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులతో కారణం లేకుండా విరోధం ఏర్పడుతుంది. నాగబంధం ఉపయోగించండి. రుణాలు చేయాల్సిన పరిస్థితి గోచరిస్తుంది. జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు అవసరం అవుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థానం నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది. చేయూతచ్చే వ్యక్తులు దూరం అవుతారు. గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాల వలన ఇప్పుడు విచారించవలసి వస్తుంది. వెన్నునొప్పి బాధించే అవకాశం ఉంది. “ఏలిననాటి శని ప్రభావం తీవ్రంగా ఉంది”. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

ధనుస్సురాశి :– ఈ రాశివారికి శని జన్మరాశిలో సంచరిస్తున్నాడు. వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి ఒకటికి నాలుగుసార్లు ఆలోచించండి. ఆరోగ్యపరమైన విషయంలో ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మీది అనుకున్నటువంటి ఒక స్త్రీ కానీ, పురుషుడు కానీ మీకు దక్కకుండా పోతారు. రుణాలు మీద వడ్డీలు బాగా పెరుగుతాయి. వ్యవసాయంలో మీ అంచనాలు తలకిందులవుతాయి. సంతాన సంబంధమైన విషయాల్లో కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. పునర్వివాహ సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. ఫైనాన్స్ కంపెనీలను నమ్మి కట్టిన సొమ్ము తిరిగిరావటం కష్టమవుతుందని తెలుసుకుంటారు. ఫైనాన్స్ వ్యాపారం కూడా లాభించదు. వీదేశీయాన సంబంధమైన విషయాలు, విదేశాలలో ఉద్యోగం చేసే అంశాలు కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అవుతాయి. మీరు కష్టపడి వ్రాసిన పరీక్షల తాలూకు ఫలితాలు పెండింగ్‌లో ఉంటాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. కోర్టుతీర్పులు అనుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలు సానుకూలపడతాయి. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

మకరరాశి :– ఈ రాశివారికి శని వ్యయంలో (12వ స్థానంలో) సంచరిస్తున్నాడు. వృత్తి, ఉద్యోగ, ఆర్థిక విషయాల్లో శని మంచి ఫలితాలను ఇస్తాడు. వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. సంతాన సంబంధమైన విషయాల్లో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. కుటుంబంలో

అన్యోన్యత, ఐకమత్యం చాలా ముఖ్యమని గ్రహించండి. మీకు సహాయం చేస్తానని వాగ్దానం చేసిన వ్యక్తులు కీలక సమయంలో తప్పుకుంటారు. అన్ని విషయాలు మీరే ఒంటరిగా సర్దుబాటు చేసుకోవలసి వస్తుంది. బంధుమిత్రులతో కారణం లేనటువంటి విభేదాలు ఏర్పడతాయి. మకరరాశి వారికి ఏలిననాటి శని నడుస్తున్నప్పటికీ మకరం శనికి స్వక్షేత్రం కనుక చెడు ఫలితాలు ఎక్కువగా ఉండవు. వీలైనంత వరకు మంచి చేయటానికే శని ప్రయత్నిస్తాడు. నాగబంధం ఉపయోగించండి. విదేశీయాన సంబంధమైన విషయాలు, ఐఐటి, మెడికల్ సీటు, ప్రభుత్వ ఉద్యోగం లభించే పరిస్థితి గోచరిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. విందువినోదాలు, విహారయాత్రలకు దూరంగా ఉండాలి. పిల్లలకు టూ వీలర్ వెహికల్ కొనిపెట్టవద్దు. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. రాజకీయ నిర్ణయాలు లాభిస్తాయి. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

కుంభరాశి :– ఈ రాశివారికి శని ఏకాదశం (11వ స్థానం)లో సంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని విశేషమైనటువంటి మంచి ఫలితాలను ఇస్తాడు. చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుంది. వ్యాపారం, ఆర్థికపరిస్థితి బాగుంటుంది. విదేశీయాన సంబంధమైన సమస్త విషయాలు లాభిస్తాయి. వ్యాపారంలో లాభాలు రెట్టింపు అవుతాయి. సంతాన సంబంధమైన విషయాల్లో కొంత మానసికమైన అశాంతి ఏర్పడుతుంది. రాజకీయ సంబంధమైన విషయాలు, వృత్తివ్యాపారాలకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. అధికారం కలిగిన ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. మంచి సంబంధం కుదురుతుంది. శుభకార్యాలు బ్రహ్మాండంగా చేస్తారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. సమాజంలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుకోగలుగుతారు. మీడియాపరంగా ప్రఖ్యాతి, శత్రువుల మీద విజయం లభిస్తుంది. ఆరు (6) సంవత్సరాల పాటు శని మంచి యోగాలను ఇస్తాడు. శని మరింత మంచి ఫలితాలను ఇవ్వడానికి 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

మీనరాశి :– ఈ రాశివారికి శని దశమ (10వ) స్థానంలో సంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని ఎక్కువగా మంచి ఫలితాలను ఇస్తాడు. ఆర్థిక, వ్యాపార, ఉద్యోగ విషయాలు బాగుంటాయి. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు, స్వగృహం ఏర్పర్చుకుంటారు. సమాజంలో మీ స్థాయిని, మీ స్థానాన్ని పెంచుకోగలుగుతారు. వ్యాపారంలో నూతనమైన పద్ధతులు అఖండమైన లాభాలను తెచ్చిపెడతాయి. సంతాన అభివృద్ధి విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. రాజకీయంగా బాగుంది. పలుకుబడి పెంచుకోగలుగుతారు. విదేశాలలో ఉద్యోగం వస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. శని ఆరు (6) సంవత్సరాల పాటు మీనరాశి వారికి మంచి యోగాలను ఇస్తాడు. ఎంతమంది అడ్డుపడినా మీ అదృష్టాన్ని ఎవరూ అడ్డుకోలేరు. శత్రువర్గం బలహీనపడుతుంది. మీ సన్నిహిత బృందం బలపడుతుంది. సాంప్రదాయ కార్యక్రమాలను, ఆచార కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తారు. నాగబంధం ఉపయోగించండి. శనైశ్చర స్వామిని భగవంతునిగా ఆరాధించి కొలవండి. ఈ ఆరు సంవత్సరాలలో జీవితంలో మీరు సెటిల్ అవుతారు. శని మరింతగా యోగించడానికి 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

వధూవరుల నక్షత్ర పొంతన

అశ్విని, మఖ, మూల నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	భరణి, పుబ్బ, పూర్వాషాఢ, రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి
భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, మఖ, మూల, అశ్విని.
కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల అశ్విని, పుబ్బ, పూర్వాషాఢ, భరణి.
రోహిణి, హస్త, శ్రవణం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, ఉత్తర, ఉత్తరాషాఢ, కృత్తిక.
మృగశిర, చిత్త, ధనిష్ఠ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాధ్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, హస్త, శ్రవణం, రోహిణి.
ఆరుద్ర, స్వాతి, శతభిషం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	పునర్వసు, విశాఖ, పూర్వాభాధ్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, చిత్త, ధనిష్ఠ, మృగశిర.
పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, మృగశిర, ధనిష్ఠ, స్వాతి, శతభిషం, ఆరుద్ర.
పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, స్వాతి, శతభిషం, ఆరుద్ర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు.
ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు	మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, ధనిష్ఠ, మృగశిర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు, అనూరాధ, పుష్యమి, ఉత్తరాభాద్ర.

తారాబలము చూచుకొనే క్రమము

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగా మిగిలిన శేషం. 1–జన్మతార, 2–సంపత్తార, 3–విపత్తార, 4–క్షేమతార, 5–ప్రత్యక్తార, 6–సాధనతార, 7–నైధనతార, 8–మిత్రతార, 9–పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2–4–6–8–9 తారలు మంచివి. 1–3–5–7 తారలు మంచివి కావు. కృష్ణపక్షంలో, స్త్రీలకు తారాబలము ముఖ్యము. 7వ తార మిక్కిలి దుష్టము.

దినాధిపతులను – అంకెలలోని తారాబలమును తెలిసికొను చక్రము – దిన నక్షత్రము మారగానే దినాధిపతి మారును.

పంచాంగములోని నక్షత్రము జన్మ లేక నామ నక్షత్రము			అశ్విని మఘ మూల	భరణి పూర్వఫల్గుణి పూ.షాఢ	కృత్తిక ఉత్తర ఉ.షాఢ	రోహిణి హస్త శ్రవణ	మృగశిర చిత్ర ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతతార	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనూరాధ ఉ.భాద్ర	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
అశ్వి	మఘ	మూల	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
భర	పుబ్బ	పూ.షా	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8
కృత్తి	ఉత్తర	ఉ.షా	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7
రోహి	హస్త	శ్రవణ	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
మృగ	చిత్ర	ధని	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
ఆర్ద్ర	స్వాతి	శత	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పున	విశాఖ	పూ.భా	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్య	అనూ	ఉ.భా	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్రే	జ్యేష్ఠ	రేవ	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

తారాబలము : 1) జన్మతార, 2) సంపత్తార, 3) విపత్తార, 4) క్షేమతార, 5) ప్రత్యక్తార, 6) సాధనతార, 7) నైధనతార, 8) మిత్రతార, 9) పరమమిత్రతార. ఈ తొమ్మిదింటిలో 1–3–5–7 మంచివికావు. 2–4–6–8–9 తారలు మంచివి.

చంద్రబలము చూచుకొనే విధము : తన జన్మరాశి లగాయతు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1–3–6–7–10–11 రాశులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాశులయందు మంచిది కాదు. విశేషమేమనగా శుక్ల పక్షమున 2–5–9 రాశులయందు, కృష్ణపక్షమున 4–8–12 రాశులయందు చంద్రుడుండగా తల్లి కుమారుని రక్షించునట్లు, చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములో పురుషులకు చంద్రబలము ముఖ్యము.

శంభో మహాదేవ

శ్రీ విళంబినామ సంవత్సర శుభ ముహూర్తాలు

2018 - 2019

చైత్రమాసం

18-03-2018	ఆదివారం, శు.పాడ్యమి	ఉత్తరాభాద్ర, మేషలగ్నం ఉ 8.45 ని.లకు వసంత నవరాత్రి కలశ స్థాపన - నూతన దస్త్రము కన్యాలగ్నం సా 7.02 ని.లకు నూతన వస్త్రము.
19-03-2018	సోమవారం, తదియ	రేవతి కన్యాలగ్నం సా 7.06 ని.లకు నూతన వస్త్రము, వ్యాపారము
23-03-2018	శుక్రవారం, షష్ఠి	రోహిణి, మేషలగ్నం ఉ 8.19 ని.లకు అన్నప్రాశన, నూతన దస్త్రము, కేశఖండన, అక్షరాభ్యాసం
25-03-2018	ఆదివారం, నవమి	ఆర్ద్రా, కర్కాటకం ఉ 11.30-12.30 ని.లకు రాములవారి కళ్యాణ ఉత్సవం
26-03-2018	సోమవారం, దశమి	పుష్యమి, సింహలగ్నం సా 4.45 ని.లకు నూతన దస్త్రము, వ్యాపారములకు
28-03-2018	బుధవారం, త్రయోదశి	మఘ, కుంభలగ్నం తె 5.00 గం.లకు వివాహము, గృహ ప్రవేశము, శంఖుస్థాపన
29-03-2018	గురువారం, త్రయోదశి	మఘ, మేషలగ్నం ఉ 8.09 ని.లకు దస్త్రము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన
30-03-2018	శుక్రవారం, చతుర్దశి	ఉత్తర సింహలగ్నం సా 4.37 ని.లకు దస్త్రము,
	పౌర్ణమి	ఉత్తర తులాలగ్నం రా 8.57 ని.లకు వివాహం, గర్భాదానం, గృహప్రవేశం వృశ్చికలగ్నం రా 9.53 ని.లకు వివాహం, గర్భాదానం, గృహప్రవేశం
31-03-2018	శనివారం, బ.పాడ్యమి	హస్త కుంభలగ్నం తె 4.48 ని.లకు వివాహం, దూర ప్రయాణాలు, బోరింగ్
01-04-2018	ఆదివారం, బ.పాడ్యమి	చిత్త మేషలగ్నం ఉ 7.52 ని.లకు శంకుస్థాపన, బోరింగ్, వ్యాపారం, దేవతా ప్రతిష్ఠ కుంభలగ్నం తె 4.36 శంకుస్థాపన, బోరింగ్, వ్యాపారం, విదేశీ ప్రయాణాలు
04-04-2018	బుధవారం, బ.చవితి	అనూరాధ సింహలగ్నం సా 4.13 ని.లకు సీమంతం, దస్త్రం, దూర ప్రయాణాలు

06-04-2018 శుక్రవారం, బ.సప్తమి	మూల, కుంభలగ్నం తె. 4.28 ని.లకు వివాహం, గృహప్రవేశం, ప్రయాణాలు, గృహారంభం.
08-04-2018 ఆదివారం, నవమి	ఉత్తరాషాఢ, కుంభలగ్నం తె 4.16 ని.లకు శంకుస్థాపన, వివాహం, గృహప్రవేశం, బోరింగ్, దూర ప్రయాణాలు
09-04-2018 సోమవారం, నవమి	ఉత్తరాషాఢ, మేషలగ్నం ఉ 7.22 ని.లకు దేవతా ప్రతిష్ట, నామకరణం, ఉపనయనం, శంకుస్థాపన.
11-04-2018 బుధవారం, ఏకాదశి	ధనిష్ఠ, మేషలగ్నం ఉ. 7.16 ని.లకు వివాహం, శంకుస్థాపన, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, బ.ఏకాదశి ధనిష్ఠ, సింహలగ్నం మ 3.50 సీమంతం, వ్యాపారం, దూరప్రయాణాలు.

వైశాఖమాసం

18-04-18 బుధవారం, శు. చవితి	రోహిణి, కుంభలగ్నం తె. 3.15 ని.లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, బోరింగ్, వ్యవసాయం, దూరప్రయాణాలు
చవితి	రోహిణి, మీనలగ్నం తె.4.19 వివాహం, గృహారంభం, గృహప్రవేశం, బోరింగ్ వ్యవసాయం, దూర ప్రయాణాలు
19-04-18 గురువారం, పంచమి	మృగశిర, కుంభలగ్నం తె. 3.32 ని.లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, బోరింగ్, వ్యవసాయం.
26-04-18 గురువారం, ద్వాదశి	ఉత్తర మీనలగ్నం తె. 3.59 ని.లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, బోరింగ్, వ్యవసాయం, దూరప్రయాణాలు.
27-04-18 శుక్రవారం, త్రయోదశి	హస్త, మీనలగ్నం తె. 3.43 ని.లకు వివాహం, గృహారంభం, బోరింగ్, దూరప్రయాణాలు.
29-04-2018 ఆదివారం, పౌర్ణమి	స్వాతి, కుంభలగ్నం రా 2.52 ని.లకు వివాహం, గృహారంభం, బోరింగ్, దూర ప్రయాణాలు.
03-05-2018 గురువారం, బ.చవితి	మూల కుంభలగ్నం రా 2.36 ని.లకు వివాహం, గృహప్రవేశం, గృహారంభం, బోరింగ్, దూర ప్రయాణాలు.
04-05-2018 శుక్రవారం	డొల్లు కర్తరీ ప్రారంభం.
05-05-2018 శనివారం, షష్ఠి	ఉత్తరాషాఢ, కుంభలగ్నం రా 2.28 ని.లకు వివాహం దూరప్రయాణాలు.

06-05-2018 ఆదివారం, సప్తమి	ఉత్తరాషాఢ, కుంభలగ్నం రా 2.28 ని.లకు వివాహం, దూరప్రయాణాలు.
11-05-2018 శుక్రవారం,	పెద్ద కర్తరీ ప్రారంభం.

అధిక జ్యేష్ఠ మాసము

17-05-18 గురువారం, శు.విదియ	మృగశిర సింహలగ్నం 12.10 ని.లకు అన్నప్రాశన, సీమంతం/రహితం కానిది
19-05-18 శనివారం, చవితి	పునర్వసు, సింహలగ్నం మ 12.10 ని.లకు అన్నప్రాశన, సీమంతం/రహితం కానిది
20-05-18 ఆదివారం, షష్ఠి	పుష్యమి, సింహలగ్నం మ 12.00 లకు అన్నప్రాశన, సీమంతం/రహితం కానిది
24-05-18 గురువారం, దశమి	ఉత్తర, సింహలగ్నం ఉ 11.56 ని.లకు అన్నప్రాశన, సీమంతాలు/రహితం కానిది.
	తులాలగ్నం సా 4.30 ని.లకు ఉయ్యాల, సీమంతం
25-05-18 శుక్రవారం, ఏకాదశి	హస్త, సింహలగ్నం ఉ 11.48 ని.లకు అన్నప్రాశన, సీమంతం
	తులాలగ్నం సా 5.00 లకు ఉయ్యాల, సీమంతం
27-05-18 ఆదివారం, త్రయోదశి	స్వాతి, సింహలగ్నం 11.40 ని.లకు ఉయ్యాల, సీమంతం.
31-05-18 గురువారం, బ.విదియ	మూల, తులాలగ్నం సా 4.26 ని.లకు అన్నప్రాశన, ఉయ్యాల, సీమంతం.
03-06-18 ఆదివారం, పంచమి	ఉత్తరాషాఢ, సింహలగ్నం ఉ 11.20 ని.లకు అన్నప్రాశన, ఉయ్యాల, సీమంతం
08-06-18 శుక్రవారం, దశమి	ఉత్తరాభాద్ర, సింహలగ్నం ఉ 11.00 లకు అన్నప్రాశన, ఉయ్యాల, సీమంతం.
	తులాలగ్నం సా 4.00 గం.లకు అన్నప్రాశన, ఉయ్యాల, సీమంతం
09-06-18 శనివారం, ఏకాదశి	రేవతి, సింహలగ్నం ఉ 10.54 ని.లకు అన్నప్రాశన, ఉయ్యాల, సీమంతం.
	తులాలగ్నం మ 3.56 ని.లకు ఉయ్యాల, సీమంతం.

నిజ జ్యేష్ఠ మాసము

16-06-18 శనివారం, శు.తదియ	పుష్యమి, సింహలగ్నం ఉ 11.18 ని.లకు ఉపనయనం, శంకుస్థాపన, దేవతా ప్రతిష్ఠ.

20-06-18 బుధవారం, శు.అష్టమి	హస్త, మేషలగ్నం రా 2.39 ని.లకు వివాహం, గృహారంభం, గర్భదానం, దూరప్రయాణాలు
21-06-18 గురువారం, దశమి	చిత్త, మేషలగ్నం రా 2.35 ని.లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, గర్భదానం, దూర ప్రయాణాలు.
22-06-18 శుక్రవారం, దశమి	చిత్త, కుంభలగ్నం రా 11.20 ని.లకు గర్భదానం, దూరప్రయాణాలు.
	మీనలగ్నం రా 12.26 ని.లకు గర్భదానం, దూర ప్రయాణాలు.
25-06-18 సోమవారం, త్రయోదశి	అనూరాధ, కుంభలగ్నం రా 11.04 గర్భదానం, దూర ప్రయాణాలు.
	మీనలగ్నం రా 11.55 ని.లకు వివాహం, గృహప్రవేశం, గర్భదానం, దూరప్రయాణాలు.
	మేషలగ్నం రా 2.15 ని.లకు వివాహం, గృహప్రవేశం, గర్భదానం, దూరప్రయాణాలు.
27-06-18 బుధవారం, పౌర్ణమి	మూల సింహలగ్నం ఉ 10.36 ని.లకు వివాహం, శంకుస్థాపన, అన్నప్రాశన, దేవతాప్రతిష్ఠ, సీమంతం. మీనలగ్నం రా 11.47 ని.లకు వివాహం, గృహప్రవేశం, గర్భదానం.
29-06-18 శుక్రవారం, బ.విదియ	ఉత్తరాషాఢ, మేషలగ్నం రా 2.03 ని.లకు వివాహం, గృహప్రవేశం, గర్భదానం.
30-06-18 శనివారం, విదియ	ఉత్తరాషాఢ, సింహలగ్నం ఉ 10.38 ని.లకు ఉపనయనం, గృహప్రవేశం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, బోరింగ్, దేవతాప్రతిష్ఠ, వ్యాపారం.
తదియ	శ్రవణ, మేషలగ్నం రా 1.59 ని.లకు వివాహం, గృహప్రవేశం, దూరప్రయాణాలు.
01-07-18 ఆదివారం, తదియ	శ్రవణ, సింహలగ్నం ఉ 10.20 ని.లకు ఉపనయనం, గృహారంభం, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, దేవతాప్రతిష్ఠ, బోరింగ్.
02-07-18 సోమవారం, చవితి	ధనిష్ఠ, సింహలగ్నం ఉ 10.16 ని.లకు ఉపనయనం, గృహారంభం, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, దేవతా ప్రతిష్ఠ, బోరింగ్.
05-07-18 గురువారం, సప్తమి	ఉత్తరాభాద్ర, సింహలగ్నం ఉ 10.09 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, నామకరణం, గృహారంభం, దేవతాప్రతిష్ఠ, వివాహం, ఉపనయనం.

06-07-18 శుక్రవారం, బ.అష్టమి	రేవతి, కుంభలగ్నం రా 10.22 ని.లకు వివాహం, గృహారంభం, గర్భదానం. మీనలగ్నం రా 11.09 ని.లకు వివాహం, గృహప్రవేశం, గర్భదానం, దూర ప్రయాణాలు.
07-07-18 శనివారం, బ.నవమి	అశ్విని, సింహలగ్నం ఉ 10.35 ని.లకు వివాహం, ఉపనయనం, గృహారంభం, విగ్రహప్రతిష్ఠ, నామకరణం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

ఆషాఢమాసం

రహిత సంబంధము లేని ముహూర్తాలు

14-07-18 శనివారం, శు.విదియ	పుష్యమి, కన్యాలగ్నం ఉ 10.35 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు. తులాలగ్నం మ 12.25 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
18-07-18 బుధవారం, షష్ఠి	ఉత్తర, కన్యాలగ్నం ఉ 10.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
19-07-18 గురువారం, సప్తమి	హస్త, కన్యాలగ్నం ఉ 10.26 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
23-07-18 సోమవారం, ఏకాదశి	అనూరాధ, కన్యాలగ్నం ఉ 11.10 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
25-07-18 బుధవారం, త్రయోదశి	మూల, కన్యాలగ్నం ఉ 10.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
29-07-18 ఆదివారం, బ.విదియ	ధనిష్ఠ, కన్యాలగ్నం 10.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
01-08-18 గురువారం, పంచమి	ఉత్తరాభాద్ర, కన్యాలగ్నం ఉ 10.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
03-08-18 శనివారం, సప్తమి	అశ్విని, తులాలగ్నం ఉ 11.50 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.
06-08-18 సోమవారం, దశమి	రోహిణి, తులాలగ్నం ఉ 11.50 ని.లకు అన్నప్రాశన, సీమంతం, ఉయ్యాల, ప్రయాణాలు.

శ్రావణమాసం

15-08-18 బుధవారం, శు.పంచమి	హస్త, కన్యాలగ్నం ఉ 9.01 ని.లకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, వ్యాపారం, సీమంతం, శంఖుస్థాపన.
పంచమి	చిత్త, కన్యాలగ్నం ఉ 9.01 గర్భాదానం

16-08-18 గురువారం, షష్ఠి	చిత్త, కన్యాలగ్నం ఉ. 9.01 శంఖుస్థాపన మేషలగ్నం రా 11.06 ని.లకు వివాహం, గర్భదానం
17-08-18 శుక్రవారం, సప్తమి	స్వాతి, కన్యాలగ్నం ఉ 9.30 ని.లకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, వ్యాపారం, సీమంతం. మీనలగ్నం రా 8.30 ని.లకు వివాహం, గర్భదానం.
18-08-18 శనివారం, అష్టమి	అనూరాధ, మేషలగ్నం రా 10.50 ని.లకు గర్భదానం.
19-08-18 ఆదివారం, నవమి	అనూరాధ, కన్యాలగ్నం ఉ 8.50 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, వ్యాపారం, శంఖుస్థాపన.
23-08-18 గురువారం, ద్వాదశి	ఉత్తరాషాఢ, కన్యాలగ్నం ఉ 8.38 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, వ్యాపారం, శంఖుస్థాపన
24-08-18 శుక్రవారం, త్రయోదశి	శ్రవణం, తులాలగ్నం ఉ 10.55 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, వ్యాపారం, శంఖుస్థాపన.
25-08-18 శనివారం, చతుర్దశి	శ్రవణం, తులాలగ్నం ఉ 11.13 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, వ్యాపారం, శంఖుస్థాపన.
27-08-18 సోమవారం, బ.పాడ్యమి	శతభిషం, తులాలగ్నం ఉ 11.10 ని.లకు శంఖుస్థాపన, వ్యాపారం, సీమంతం.
29-08-18 బుధవారం, తదియ	ఉత్తరాభాద్ర, తులాలగ్నం ఉ 10.57 ని.లకు శంఖుస్థాపన, వివాహం, గృహారంభం, వ్యాపారం, సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం
30-08-18 గురువారం, చవితి	రేవతి, తులాలగ్నం ఉ 10.53 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, గృహారంభం, వ్యాపారం, సీమంతం.
03-09-18 సోమవారం, నవమి	రోహిణి, తులాలగ్నం ఉ 10.39 ని.లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, గృహారంభం, వ్యాపారం, సీమంతం.

భాద్రపదమాసం

12-09-18 బుధవారం, శు.తదియ	చిత్త, తులాలగ్నం ఉ 9.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన
13-09-18 గురువారం, చవితి	స్వాతి, తులాలగ్నం ఉ 9.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన
20-09-18 గురువారం, ఏకాదశి	ఉత్తరాషాఢ, తులాలగ్నం ఉ 9.01 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన

21-09-18 శుక్రవారం, ద్వాదశి శ్రవణం, తులాలగ్నం ఉ 8.01 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన.

22-09-18 శనివారం, త్రయోదశి ధనిష్ఠ, తులాలగ్నం ఉ 8.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన.

23-09-18 ఆదివారం, చతుర్దశి శతభిషం, తులాలగ్నం ఉ 8.30 ని.లకు అన్నప్రాశన, సీమంతం, కేశఖండన.

మహాలయ పక్షములు కారణంగా ముహూర్తాలు లేవు.

ఆశ్వయుజ మాసం

10-10-2018 బుధవారం,శు.పాడ్యమి చిత్త కలశ స్థాపనలకు తుల ఉ 7.11 శుభం స్వాతీ కుంభం ప 4.10

11-10-2018 గురువారం, విదియ తత్కాల తదియ స్వాతి వ్యాపారాదులకు తుల ఉ 8.12

12-10-2018 శుక్రవారం, చవితి అనూరాధ వ్యాపారాదులకు మేషం రా 7.30

13-10-2018 శనివారం, పంచమి అనూరాధ తుల ప 8.01

14-10-2018 ఆదివారం, షష్ఠి మూల వ్యాపారాదులకు మేషం రా 7.01

15-10-2018 సోమవారం, షష్ఠి మూల అన్న/వ్యాపారములకు తుల ఉ 7.30

17-10-2018 బుధవారం, అష్టమి ఉ.షాఢ దుర్గాష్టమి పూజకు తుల ఉ 7.00 నుండి 8.00 యాత్ర పూజలకు కుంభం ప 3.30

18-10-2018 గురువారం, నవమి శ్రవణం మహర్నవమి యంత్ర పూజలకు తుల ఉ 7.00 నుండి 7.30 విజయ ముహూర్తకాలం కుంభం ప 2.45 గోధూళి సా 6.01

19-10-2018 శుక్రవారం, దశమి ధనిష్ఠ వ్యాపారాదులకు కుంభం ప 2.45. ఏకాదశి శుక్ర/శని శతభిషం సమస్త శుభాలకు కన్య తె 4.41.

20-10-2018 శనివారం, ఏకాదశి శతభిషం సమస్త శుభాలకు కుంభం ప 3.00

21 అక్టోబర్ నుండి 1 నవంబర్ వరకు శుక్రమూఢమి

05-11-2018 సోమవారం, త్రయోదశిహస్తా ధన్‌తేరస్ గాదీ ముహూర్తం ప 2.20

07-11-2018 బుధవారం, అమావాస్యస్వాతీ దీపావళి ముహూర్తం వృశ్చికం ఉ 7.30, కుంభం ప 2.01, గోధూళి మేషం సా 5.45 వృషభం రా 7.00

కార్తీకమాసం

మూఢమి కారణంగా రహిత సంబంధం లేకుండా అన్నప్రాశన, సీమంత ముహూర్తాలు యిచ్చాము

09-11-2018 శుక్రవారం, విదియ అనూరాధ వృశ్చికం ప 8.00

11-11-2018 ఆదివారం, చవితి మూల మీనం ప 3.00

14-11-2018 బుధవారం, సప్తమి శ్రవణం వృశ్చికం ఉ 8.00
19-11-2018 సోమవారం, ఏకాదశి ఉ.భా. వృశ్చికం ఉ 8.00
21-11-2018 బుధవారం, త్రయోదశిఅశ్వినీ వృశ్చికం ఉ 8.00
24-11-2018 శనివారం, పాడ్యమి రోహిణి మీనం ప 2.30
25-11-2018 ఆదివారం, విదియ మృగశిర వృశ్చికం ఉ 7.30
2-12-2018 ఆదివారం, దశమి హస్త వృశ్చికం ఉ 7.10

మార్గశిర మాసం

మూఢమి ముందు వెనుక బాల వృద్ధత్వ పరిశీలన చేయండి.

12-12-18 బుధవారం, పంచమి శ్రవణం, వ్యాపారాదులకు మీనం ప 1.00 షష్ఠి ధనిష్ఠ వివాహాదులకు కన్య రా 1.11 వివాహాది వాస్తుకర్మలు, బోరింగ్‌లకు తుల తె 4.02
13-12-18 గురువారం, షష్ఠి ధనిష్ఠ వ్యాపారం సీమంతం, వివాహం, శంఖు, గృహ ప్రవేశం, అన్న, అక్షర.
మీనం ప 12.55 సప్తమి గురు/శుక్ర శతభిష కన్య. వివాహం, గృహ ప్రవేశం రా 1.11 శంఖు, వివాహం, బోరింగ్ తుల తె 4.00.
14-12-18 శుక్రవారం, సప్తమి శతభిషం అన్న, అక్షర, వివాహ, శంఖు, గృహ ప్రవేశం, వ్యాపార, సీమంత, బోరింగ్‌లకు మీనం ప 12.45
15-12-18 శని/ఆది అష్టమి ఉ.భాద్ర వివాహం, గృహ ప్రవేశం, కన్య రా 1.01
నవమి ఉ.భాద్ర శంఖు, వివాహం, బోరింగ్ తుల తె 3.48
16-12-18 ఆదివారం, నవమి ఉ.భాద్ర అన్న, అక్షర, వివాహ, వ్యాపార, బోరింగ్ సీమంతం.
మీన ప 12.35, రేవతి కన్య వివాహం గృహ ప్రవేశం, కన్య రా 12.57 శంఖు, వివాహం, బోరింగ్ తుల రా 3.48.

ధనుర్మాసం పట్టింపు లేనివారికి

17-12-18 సోమవారం, దశమి రేవతి సమస్త శుభాలకు మీనం ప 12.30
20-12-18 గురువారం,
త్రయోదశి తత్కాల చతుర్దశి రోహిణీ సమస్త శుభాలకు తుల తె 3.33
21-12-18 శుక్రవారం, చతుర్దశి రోహిణి మీనం సమస్త శుభాలకు 12.31, వివాహం గృహ ప్రవేశం, కన్య రా 12.42, వివాహం శంఖు మృగశిర తుల రా 3.30, వృశ్చిక 5.01.
26-12-18 బుధ/గురువారం, పంచమి మఘ వివాహం తుల తె 3.10

27-12-18 గురువారం, పంచమి	మఘ వివాహం కుంభం ఉ 10.30
10-02-19 ఆదివారం, పంచమి	రేవతీ అన్న, అక్షర, ఉప, శంఖు, గృహ ప్రవేశం, బోరింగ్ వ్యాపార సీమంత వివాహాదులకు కుంభం ఉ 8.09, మీనోపి ప 8.51 వృశ్చికం ప 12.15
షష్ఠి	అశ్విని సింహం రా 7.41 వివాహం, గృహ ప్రవేశం, గర్భాదానం, వివాహం, గృహ ప్రవేశం, వృశ్చిక రా 1.25
11-02-19 సోమవారం, షష్ఠి	అశ్వినీ అన్న అక్షర, వివాహ, శంఖు, గృప్ర, ఉప, వ్యాపారం సీమంతం మీనం ఉ 8.44 వృషభం ప 12.01.
13-02-19 బుధవారం, నవమి	రోహిణి వివాహం, గర్భాదానం, గృహ ప్రవేశం, సింహం రా 7.29 వృశ్చికం రా 12.50
14-02-19 గురువారం, నవమి	రోహిణి అన్న అక్షర, ఉప, వివాహ, వ్యాపార, సీమంత, శంఖు, గృహ ప్రవేశం, బోరింగ్ దేవతా ప్రతిష్ట, మీనం ఉ 8.35 వృశ్చికం ప 12.15.
దశమి	మృగశిర వివాహం, గృహ ప్రవేశం సింహం రా 7.25
15-02-19 శుక్రవారం, ఏకాదశి	మృగ అన్న, అక్షర, ఉప, శంఖు, గృహ ప్రవేశం, వివాహం దేవతా ప్రతిష్ఠ సీమంతం, వ్యాపారం, బోరింగ్ మీనం ఉ 9.00 వృశ్చికం ప 12.00
17-02-19 ఆదివారం, త్రయోదశి	అన్న అక్షరం, ఉప, శంఖు వ్యాపార సీమంతాదులకు మీనం ఉ 8.23 పుష్యమి వృశ్చికం రా 12.30
20-02-19 బుధవారం, బ.పాడ్యమి	మఘ మీనం ఉ 8.10 వివాహం
21-02-19 గురువారం, విదియ	ఉత్తర అన్న అక్షర ఉప, గృహ ప్రవేశం, శంఖు, బోరింగ్, సీమంత, వివాహం, దేవతాప్రతిష్ఠ, వ్యాపారం మీనం ఉ 8.10, వృషభం ప 11.55.
తదియ	ఉత్తర వృశ్చికం వివాహం, గృహ ప్రవేశం తె 3.01
22-02-19 శుక్రవారం, తదియ	హస్త అన్న అక్షర ఉప శంఖు, గృహ ప్రవేశం, వివాహం బోరింగ్, సీమంత వ్యాపార, దేవతా ప్రతిష్ఠలకు మీనం ఉ 8.10. వృషభోపి ప 11.55.
శుక్రవారం, చవితి	వృశ్చికం వివాహం తె 2.57
23-02-19 శనివారం, చవితి	చిత్త సమస్త శుభాలకు వృషభం ప 11.55
24-02-19 ఆదివారం, పంచమి	స్వాతి అన్న, అక్షర, ఉప, శంఖు, గృహ ప్రవేశం, బోరింగ్ సీమంత వ్యాపార దేవతా ప్రతిష్ఠలకు మీనం ఉ 8.10 వృషభం ప 12.09
షష్ఠి	స్వాతి వృశ్చికం రా 2.49

28-02-19 గురువారం, నవమి	మూల సమస్త శుభాలకు మీనం ఉ 8.01 వృషభం ప 11.55
02-03-19 శనివారం, ఏకాదశి	ఉత్తరాషాఢ సమస్త శుభాలకు వృషభం ప 11.55

ఫాల్గుణమాసం

07-03-19 గురువారం, పాడ్యమి తత్కాల విదియ	ఉ.భాద్ర వివాహం, గృహ ప్రవేశం, గర్భాదానం వృశ్చికం రా 11.46 నెలపొడపు కాలేదు.
08-03-19 శుక్రవారం, విదియ	ఉ.భాద్ర సమస్త శుభాలకు వృషభం ఉ 11.04 నెలపొడుపు కాలేదు. వివాహం, గృహ ప్రవేశం రేవతి వృశ్చికం రా 11.30
09-03-19 శనివారం, తదియ	రేవతి వృశ్చికం సమస్త శుభాలకు వృశ్చికం బలి రా 11.10
10-03-19 ఆదివారం, చవితి	అశ్విని అన్న అక్షరాది సమస్త శుభాలకు మీనం ఉ 7.01 వృషభం ఉ 11.00 వృశ్చికం రా 11.30
13-03-19 బుధవారం, సప్తమి	రోహిణి అన్నప్రాశనాది సమస్త శుభాలకు మీనం ఉ 6.45 వృషభం ఉ.10.45 వివాహ, గృహ ప్రవేశం, గర్భాదానం వృశ్చిక రా 11.21
14-03-19 గురువారం, అష్టమి	మృగశిర వివాహం, గర్భాదానం వృశ్చికం రా 11.21
16-03-19 శనివారం, దశమి	పునర్వసు వృషభం ప 10.01 ఏకాదశి పుష్యమి గర్భాదానం, గృహ ప్రవేశం రా 11.30 వృశ్చికం
17-03-19 ఆదివారం, ఏకాదశి	పుష్యమి వృషభం ప 10.30 సమస్త శుభాలకు.

ఫాల్గుణ బహుళ పాడ్యమి నుండి సంవత్సర సంధి ప్రాచీనులు శుభాలు ఆచరించలేదు.

21-03-19 గురువారం, బ.పాడ్యమి	ఉత్తర వృషభం సమస్త శుభాలకు ప 11.01 హస్త కుంభం తె 5.35 శంఖు, బోరింగ్ వివాహం
22-03-19 శుక్రవారం, విదియ	హస్త మేషం ఉ 7.50 విదియ తత్కాల తదియ శని చిత్త కుంభం శంఖు, గృహ ప్రవేశం, బోరింగ్, తె 5.31.
23-03-19 శనివారం, తదియ	చిత్త మేషం ఉ 8.15 తత్కాల చవితి శని/ఆది స్వాతి కుంభం తె 5.21
24-03-19 ఆదివారం, చవితి	స్వాతి మేషం ఉ 8.01 వివాహం
29-03-19 శుక్ర/శనివారం, దశమి	ఉ.షాఢ కుంభం తె 4.30 వివాహం, శంఖు, గృహ ప్రవేశం.

30-03-19 శనివారం, దశమి, తత్కాల ఏకాదశి శ్రవణం కుంభం తె 4.40 శంఖు, బోరింగ్.

❀ ❀ ❀

నవనాయక ఫలితాలు

భవిష్య భారతం (2018-19)

1. రాజు-రవి:- రవికి రాజ్యాధిపత్యం రావడం వల్ల రాజకీయాల ప్రాముఖ్యత చాలా పెరుగుతుంది. కులమతవర్గ వైషమ్యాలు పెరుగుతాయి. ఎవరికివారు వాళ్ళ కులం గురించి, వాళ్ళ మతం గురించి తప్ప సామూహిక ప్రయోజనాల గురించి ఆలోచించరు. ప్రభుత్వ ఆస్తులు, ధనం, గనులు, భూగర్భ సంపద, నదీ సంపద దోచుకోబడుతుంది. దేశ ఆర్థికపరిస్థితి దివాలా తీస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల చేదు ఫలితాలు ఈ సంవత్సరం తెలుస్తాయి. సాంకేతిక పరిజ్ఞానం బాగా వృద్ధి చెందుతుంది. అది మానవ శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎన్నో చేదు అనుభవాలకు కారణం అవుతుంది. రాజ్యాధిపత్యం రవికి రావడం చేత యుద్ధం సంభవించే అవకాశం ఉంది. లేకపోతే యుద్ధవాతావరణం అలుముకుంటుంది. పట్టణాలలో తీవ్ర వర్ష బీభత్సం, వాయు బీభత్సం విషాదానికి కారణం అవుతుంది. ప్రపంచదేశాల మధ్య విభేదాలు ప్రపంచ శాంతికి ఆటంకమవుతాయి. ప్రతిచోట రౌడీయిజం, సైబర్ నేరాలు, దౌర్జన్యాలు ఎక్కువవుతాయి. అవయవదానానికి ముందుకు వచ్చే దాతలు ఎక్కువవుతారు. ప్రజాజీవితంలో కోర్టులు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.



2. మంత్రి-శని :- రాజ్యాంగ వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎక్కువవుతాయి. ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి స్వార్థం చూసుకునే అధికారులు ఎక్కువవుతారు. అధికారులు తమ బాధ్యతల్ని న్యాయబద్ధంగా నిర్వహించలేరు. నీచ రాజకీయాలు అధికమవుతాయి. నాయకులు హుందాగా ప్రవర్తించరు. వ్యవసాయదారులకు ఒడిదుడుకులు చోటుచేసుకుంటాయి. వన్యమృగ సంరక్షణకు వాతావరణ కాలుష్యం అరికట్టడానికి, పురాతన పశు సంపద కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరంగా గట్టిచర్యలు తీసుకోబడతాయి.



3. సేనాధిపతి-శుక్రుడు :- సేనాధిపత్యం శుక్రునికి వచ్చిన కారణం చేత రక్షణరంగం బలపడుతుంది. అద్భుతమైన వ్యూహాలు రచించి శత్రుదేశాలకు కొరకరాని కొయ్యగా తయారవుతుంది దేశం. సెక్యూరిటీ రంగంలో స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తారు. చాలామంది స్త్రీలు ఈ సంవత్సరం ఐ.పి.ఎస్.కు ఎంపికవుతారు. మార్షల్ ఆర్ట్స్, షూటింగ్, డ్రైవింగ్, స్విమ్మింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడారంగాలలో బాగా రాణిస్తారు. స్త్రీల మీద దౌర్జన్యాలు, దాడులు ఎక్కువవుతాయి. రక్షించవలసిన బాధ్యత కలిగినవారే స్త్రీలను మోసం చేస్తారు.



4. సస్యాధిపతి-చంద్రుడు :- భూముల ధరలు పెరుగుతాయి. కొన్నిచోట్ల వర్షాలు బాగా పడతాయి, కొన్నిచోట్ల పడవు. రైతుల ఆర్థిక బాధలు ఎక్కువవుతాయి. పొగాకు పరిశ్రమ దివాలా తీస్తుంది. వాణిజ్య పంటలకు మద్దతుధర లభించదు. తుపానుల వల్ల వచ్చే వర్షపాతం ఉపయోగపడినా నష్టం కూడా ఏర్పడుతుంది. వేరుశనగ మంచి దిగుబడి కలిగి ఉంటుంది. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు ఎక్కువవుతాయి. పాలు, వెన్న, నెయ్యి ధరలు పెరుగుతాయి. వ్యవసాయానికి తగిన ప్రతిఫలం ప్రశ్నార్థకమవుతుంది. భగవంతుని అనుగ్రహమే చాలా ముఖ్యమైనది. ఈ విషయాన్ని గ్రహించడం చెప్పదగిన సూచన.



5. ధాన్యాధిపతి-రవి :- అన్నదాన సత్రాలు చక్కగా నడుస్తాయి. చాలామంది గో పూజ పట్ల, అన్నదానాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. దుంప కూరలు, క్యాబేజీ, క్యారెట్, వేరుశనగ, వెల్లుల్లి, ఉల్లిపాయ, జీడిపప్పు, సుగంధద్రవ్యాలు, మెంతులు, మిరియాలు, కొత్తిమీర, గోంగూర, మామిడి, నువ్వుల నూనె, వేరుశనగ నూనె అధిక ధరలు కలిగి ఉంటాయి. మోసం చేసే వ్యాపారస్తుల్ని ప్రభుత్వం ఏమీ చేయలేక ప్రేక్షకపాత్ర వహిస్తుంది. ప్రకృతి సంపద కొల్లగొట్టి అమ్ముకునే గూండాలకు ముఖ్య రాజకీయ నాయకుల అండదండలు సంపూర్ణంగా లభిస్తాయి.



6. అర్ఘ్యాధిపతి-శుక్రుడు :- మద్యపాన వినియోగం అధికమవుతుంది. దేశ యువత ఏదో ఒక మత్తులో ఊగుతుంటారు. డ్రగ్స్ వాడకం గ్రామాలకు కూడా పాకుతుంది. 90% గంజాయి సిగరెట్లు విద్యార్థినీవిద్యార్థుల జీవితంలో ఒక భాగమవుతుంది. వ్యభిచారం, శృంగారం, స్వామీజీల బాగోతాలు అధికమవుతాయి. ప్రతి విషయంలోనూ స్త్రీల ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. దొంగ స్వామీజీల జాబితాల్లో స్త్రీలు కూడా చేరి ప్రముఖ పాత్ర వహిస్తారు. కాషాయ వస్త్రాలు ధరించిన కొంతమంది స్త్రీలు భగవంతుని అవతారంగా చెప్పుకుంటారు. అడ్డమైన దారుల్లో ప్రజలను దోచుకుంటారు. ఇదేమని ప్రశ్నించిన వారికి అమ్మ సేవకుల చేతిలో దేహశుద్ధి జరుగుతుంది. స్త్రీల వల్ల దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుంది. ఎంతో ప్రజాదరణ కలిగిన ఒక స్త్రీ శాశ్వతంగా కనుమరుగవటం విషాదానికి దారితీస్తుంది.



7. మేఘాధిపతి-శుక్రుడు :- పట్టణాలలో మేఘాలు బాగా వర్షిస్తాయి. పిడుగుపాట్ల వల్ల, వడగళ్ళ వానవల్ల ప్రాణనష్టం సంభవిస్తుంది. మద్యపాన వినియోగం అధికమవుతుంది. పట్టణాలలో తీవ్ర వర్ష బీభత్సం, వాయు బీభత్సం విషాదానికి కారణం అవుతుంది. ప్రజలలో వ్యసనాలు ఎక్కువవుతాయి. దేశానికి వెన్నెముకగా నిలబడాల్సిన యువత నిర్వీర్యం



అవుతుంది. వ్యసనాలకు బానిసలవుతారు. దీనికి కారణం శత్రు దేశాల వ్యూహమేనని చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు మనవాళ్ళు తెలుసుకుంటారు.

8. రసాధిపతి - బుధుడు :- రక్షణ వ్యవస్థ బలంగా ఉంటుంది. ఎటువంటి సవాళ్ళనైనా ధీటుగా ఎదుర్కోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. రక్షణవ్యయం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. అధునాతనమైన ఆయుధాలు, విమానాలు, వార్‌షిప్పులు, సబ్‌మెరియన్స్ అన్నీ సంపూర్ణంగా కలిగి ఉంటాము. దేశసేవకు అంకితమైన అధికారుల సేవలు అందరి ప్రశంసలు పొందుతాయి. రక్షణమంత్రిగా ఉన్న గౌరవనీయులు నిర్మలాసీతారామన్ మంచి పేరు తెచ్చుకుంటారు. ఈ విషయాన్ని గత సంవత్సర పంచాంగంలో తెలియజేశాము. కారణాలు ఏవైనా సైన్య నష్టం జరుగుతుంది. ఇంతకుమించి రక్షణవ్యవస్థ గురించి చర్చించకూడదు, చెప్పకూడదు. ఇది జ్యోతిష్య శాస్త్ర నిబంధన.



9. నీరసాధిపతి - చంద్రుడు :- యువతీయవకులు మంచి విజయాలు సాధిస్తారు. అంతర్జాతీయ ఖ్యాతి మేధారంగంలో వస్తుంది. నిరుద్యోగులు ఎక్కువవుతారు. ఐ.టి రంగం బాగుంటుంది. యువతీయవకులకు చాలా సందర్భాలలో నిరాశ ఎదురవుతుంది. కుల, మత, ప్రాంతీయ ద్వేషాలు, పేదరికం యువత అభివృద్ధికి అడ్డం వస్తాయి. మంచి అవకాశాలు వచ్చినవాళ్ళు వాటిని సద్వినియోగం చేసుకోలేరు. ఎర్రబారిన మబ్బులతో పడమటి సూర్యాస్తమయం కర్ణుని మరణానంతరం అస్తమించిన సూర్యుడిని గుర్తు చేస్తుంది.



ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

శ్వేతార్క గణపతి

తెల్లజిల్లేడు వేరుతో చేసిన గణపతినే శ్వేతార్క గణపతి అని అంటారు. ఈ శ్వేతార్క గణపతికి పసుపు పూసి గంధం బొట్టుపెట్టి కుంకుమ పెట్టవలెను. ప్రతినిత్యం శ్రీ గణపతి అష్టోత్తరం చదివి-గరిక, బెల్లం ముక్క నివేదన పెట్టవలెను. లేని యెడల పచ్చిపాలు పంచదార కలిపి కూడా నివేదన పెట్టవచ్చును. ఈ శ్వేతార్క గణపతిని పూజ గదిలో ఉంచడం వలన వాస్తుదోషం, గ్రహదోషం, పిల్లల చదువులు అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. అవకాశం ఉన్నవాళ్ళు బియ్యం పిండి, బెల్లం, పచ్చిపాలు కలిపి చిన్నచిన్న ఉండ్రాళ్ళు చేసి నివేదన పెట్టిన చాలా మేలు కలుగుతుంది.

హనుమాన్ వత్తులు

ఇది సుగంధ ద్రవ్యము. జువ్వాది వాసన చాలా బాగుంటుంది. పూజలలో ఉపయోగించదగినది. పసుపు, కుంకుమలతో జువ్వాదిని కలిపి పూజించవచ్చు. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది. జువ్వాది పొడితో కూడా కుంకుమార్చన చేసినట్లుగా చేయవచ్చు. భగవంతుని అనుగ్రహము లభిస్తుంది. అమ్మవారిని ఈ జువ్వాదితో పూజిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అభిషేకంలో ఈ జువ్వాది పొడిని ఉపయోగించవచ్చు. శక్తి కలిగినవారు కస్తూరి, పునుగు, జువ్వాది వీటన్నిటితో దేవతార్చన చేయవచ్చు.

ఎరుపు, పసుపు వత్తులు

ఎరుపు, పసుపు వత్తులతో దీపారాధన శ్రేష్ఠమైనది. ఎరుపు కుంకుమరాళ్ళతో ప్రత్తి మేళవించి రాట్నంతో వడికి వత్తులు చేయాలి. పసుపు చెట్టు ఆకులు, కొమ్మలతో ప్రత్తిని సాంగసాతలం చేసి తదుపరి వడకాలి. పసుపు చెట్టును పీకి ఈ పని చేయకూడదు. అన్ని రకముల దైవ కార్యక్రమములకు ఈ వత్తులు ఎంతో శ్రేష్ఠమైనవి.

సిద్ధగంధం

ఇది గంధములలో శ్రేష్ఠమైనది. సిద్ధగంధము పూజకు విశేషమైనది. ఇది ధరించుటకు ఉత్తమమైనది. ఈ సిద్ధ గంధములో విశేషమైన మూలికల మిశ్రమం కలుస్తుంది. కృత్రిమమైన సువాసన ద్రవ్యాలు కలువవు.

అష్టమూలికా గుగ్గిలం

పూజా కార్యక్రమాలలోనూ, శుక్ర, శని, మంగళవారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయటం ఉత్తమము. ఇది దుష్టశక్తుల ఉద్వాసన, అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా తెలిపారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపార సంస్థలలోనూ, వాస్తు దోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో ఆవుపేడ మిశ్రితం కలుస్తుంది. ఇందువల్ల రేడియేషన్ నుండి రక్షణ లభిస్తుంది. ఇందులో విశిష్టత ఇది.

నల్ల వత్తులు

శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్నవాళ్ళు ఈ వత్తులు ఉపయోగించవచ్చును. శనివారం పూజ, శని దగ్గర వెలిగించడం వలన మంచి ఫలితం ఉంటుంది. ఈ వత్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో, శ్రీ అయ్యప్ప స్వామివారి సన్నిధిలో కూడా వెలిగించవచ్చును. ఈ వత్తులు ఇంట్లో గానీ, దేవాలయాలలో గానీ ఉపయోగించ వచ్చును.

ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి

శంభోమహాదేవ

నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018

జరగబోవు సంఘటనలు

Gantala Panchangam,
2017 to 2018
Page No- 270, 272

❖ సైబర్‌నేరాలు సంచలనం
కోటానుకోట్లు దోపిడి.





ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి

శంభోమహాదేవ

నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018

జరగబోవు సంఘటనలు

Gantala Panchangam,
2017 to 2018 Page No- 251

❖ పి.వి. సింధూ విజయయాత్ర కొనసాగుతుంది.
(గత సంవత్సరం చెప్పిన
ఈ జోస్యంలో మార్పులేదు.)





శంభో మహాదేవ

నవగ్రహ సంచార భాష్యాలు 2018-2019

జరగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు

❖ శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమలు మరిన్ని చూడబోతున్నాము.
❖ వ్యవసాయం, వ్యాపారం రెండూ చేసుకునే పరిస్థితి లేదు.
❖. దేశ ఆర్థికపరిస్థితి పూర్తిగా దిగజారుతుంది.
❖ హిందువులపై దాడులు చర్చనీయాంశమవుతాయి. దాడులు మరింత ఎక్కువవుతాయి.
❖ చక్రబంధంలో భారతదేశం.
❖ 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుంది.
❖ బంగ్లాదేశ్ వల్ల ఇబ్బందులు తప్పవు.
❖ ఇంటింటికి మద్యం – కలి ప్రభావం.
❖ డేరాబాబాలాంటి దొంగస్వాములను ఎక్కువమంది అభిమానిస్తారు.
❖ ఈ సంవత్సరం దొంగస్వామీజీలకు మరింత గడ్డుకాలం.
❖ చాలామంది చరిత్ర బయటపడుతుంది.
❖ మసకబారనున్న మమతాబెనర్జీ ఇమేజ్.
❖ తెలుగుభాషకు మంచికాలం.
❖ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో (తెలంగాణ) టి.ఆర్.ఎస్.దే విజయం.
❖ మళ్ళీ శ్రీ కె.సి.ఆర్. గారే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.
❖ పార్లమెంటు స్థానాల్లో కూడా టి.ఆర్.ఎస్.దే ఆధిక్యం.
❖ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయం.
❖ వివాదాస్పద విషయాల్లో కేంద్రమంత్రులు.
❖ 2020 నుండి కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది.
❖ తమిళనాడులో పెత్తనం బి.జె.పి.దే.
❖ కమల్‌హాసన్ పార్టీ కొద్దిగా ప్రజాదరణకు నోచుకుంటుంది.
❖ కేజ్రీవాల్ గ్రహగతులు బాగున్నాయి.
❖ కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చేదు అనుభవాలు.
❖ విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, ఉమేష్‌యాదవ్, కులదీప్ యాదవ్, రహనే, శిఖర్‌ధావన్, పూజారా, అశ్విన్ కుమార్, రవీంద్ర జడేజా చక్కగా రాణిస్తారు, గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
❖ రవిశాస్త్రి టీమ్‌కు మంచి ప్రఖ్యాతి.
❖ ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ సమతుల్యత లోపిస్తుంది.
❖ రౌడీయిజానికి, దౌర్జన్యాలకు పునర్జన్మలు.
❖ వ్యవసాయం జూదంగా మారుతుంది.

- ❖ సక్రమంగా వ్యాపారం చేసేవారికి మంచిరోజులు లేవు.
- ❖ గవర్నర్ల వ్యవస్థకు పరువు పోతుంది.
- ❖ రక్షణ శాఖ విశేషంగా బలపడుతుంది.
- ❖ సైనికుల త్యాగాలు తప్పవు.
- ❖ నవాజ్‌షరీఫ్ జాతకం బాగాలేదని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పులేదు. ఈ సంవత్సరం నవాజ్ షరీఫ్ పరిస్థితి మరింత దరిద్రంగా ఉంది.
- ❖ అండర్‌వరల్డ్ డాన్‌లకు, తీవ్రవాద, ఉగ్రవాద నాయకులకు ప్రాణసంకటం.
- ❖ హెలికాప్టర్ లేక విమాన ప్రమాదంలో లేక ఇతరత్ర ప్రయాణాలలో ప్రముఖ వ్యక్తి దుర్మరణం.
- ❖ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే అవకాశం గ్రహగతుల రీత్య కనిపించడం లేదు. దొంగల సొమ్ము దొరల పాలు.
- ❖ దాదాపుగా అన్నిరంగాలలో ఆర్థికపరిస్థితి కటకటా.
- ❖ ఇస్రో ముప్వన్నెల విజయాలు కొనసాగుతాయి. చిన్న చిన్న అపశ్రుతులు జరిగే అవకాశం ఉంది.
- ❖ భారతసైన్యంపట్ల దేశప్రజలలో అభిమానం పెరుగుతుంది.
- ❖ ఉత్తరకొరియ పరువుపోతుంది, అమెరికా పరువు కూడా పోతుంది.
- ❖ డోనాల్డ్‌ట్రంప్ మైండ్‌సెట్ మారుతుంది. మనదేశంపట్ల గౌరవం పెరుగు తుంది.
- ❖ చైనా అధ్యక్షుడైన జిన్‌పింగ్ అంతటి పరమనీచుడు ముల్లోకాలలో లేడు.
- ❖ చైనా వస్తువులను బహిష్కరిస్తే కానీ మన దేశానికి మంచిరోజులు ఆరంభం కావు.
- ❖ అన్నివిధాలుగా పాకిస్థాన్ చరిత్ర పరిసమాప్తం. చైనా వేసే భిక్ష మాత్రమే దిక్కు.
- ❖ పి.వి. సింధూ రాణిస్తుందని గత రెండు సంవత్సరాల నుండి చెప్పిన జోస్యంలో మార్పు లేదు. ఈ సంవత్సరం కొన్ని చేదు అనుభవాలు ఎదురు కావచ్చు.
- ❖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్‌కు తిరిగి ప్రాధాన్యత పెరుగుతుంది.
- ❖ బి.సి.సి.ఐ కుళ్ళు రాజకీయాలకు సుప్రీమ్‌కోర్టు మొట్టికాయ.
- ❖ క్రికెట్‌తో సహా అన్నిరకాల క్రీడలలో భారత్ రాణిస్తుంది.
- ❖ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనాలకు కలిసిరాని కాలం.
- ❖ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో క్రీడాకారులకు ప్రోత్సాహం.
- ❖. మాజీమంత్రి చిదంబరం కుటుంబపరిస్థితి ఈ సంవత్సరం పెనం మీద నుండి పొయ్యిలోకి పడ్డట్లు అవుతుంది.
- ❖ ఉజ్వల భవిష్యత్తు కలిగిన ఓ ప్రజానాయకుడి మరణం.
- ❖ ప్రవాసభారతీయులకు అష్టకష్టాలు.
- ❖ సిరియాలో ఆగని హింస.
- ❖ ఉత్తరఅమెరికా, ఫిలిప్పీన్స్ దీవులకు ప్రకృతివైపరీత్యాలు. తీవ్రమైన తుపాను దాడి, జలబీభత్సం, భూకంపం.
- ❖ ఇజ్రాయిల్ చేతికి రక్తపుమరకలు (గాస్ట్రిప్).
- ❖ కుల సమీకరణలు, కుల ఉద్యమాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

- ❖ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీకి అపఖ్యాతి.
- ❖ కార్పొరేట్ హాస్పటల్స్ దోపిడికి అడ్డుకట్ట వేసే నాథుడే లేడు.
- ❖ కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలకు విద్యా వ్యాపారానికి పెద్దల ప్రోత్సాహకాలు.
- ❖ డూప్లికేట్ ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.లు ఎక్కువవుతారు.
- ❖ అరుణాచల్ ప్రదేశ్ వివాదం శృతిమించి రాగాన పడుతుంది.
- ❖ ఈ సంవత్సరం అకాలవర్షాల తాకిడి ఎక్కువ.
- ❖ దక్షిణాఫ్రికా అధినేత జాకబ్‌జుమా గ్రహగతులు బాగాలేవు.
- ❖ చైనాలో భారీభూకంపం.
- ❖ తైవాన్, యువాన్‌లలో కూడా భూకంప ప్రమాదం పొంచి ఉంది.
- ❖ లాలూప్రసాద్ యాదవ్ గ్రహస్థితి ఏమాత్రం బాగాలేదని గత సం॥రం చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- ❖ నిర్భయచట్టం ప్రశ్నార్థకం, మహిళలకు రక్షణ లేదు.
- ❖ బ్యాడ్మింటన్‌లో రాణించనున్న మరో తెలుగుతేజం.
- ❖ విజయవాడకు పొంచివున్న జలముప్పు.
- ❖ తెల్లనివి అన్ని పాలు కావు – కల్తీ పాలు ప్రజలపాలిట పెనుశాపం.
- ❖ వీధిపోరాటాలు ముమ్మరం అవుతాయి (ఆంధ్రప్రదేశ్).
- ❖ సంతోషం జనులకు దూరం కానుంది, దుఃఖం జనులకు సన్నిహితం కానుంది.
- ❖ ఈ సంవత్సరం విడాకుల సంఖ్య, కిడ్నాప్‌ల సంఖ్య, ఆత్మహత్యల సంఖ్య, ప్రకృతి బీభత్సాల సంఖ్య, నీటి ప్రమాదంలో చనిపోయే వారి సంఖ్య, డ్రంక్&డ్రైవ్‌లో మరణించే వారి సంఖ్య ఎక్కువవుతుంది.
- ❖ సనాతన వైదికధర్మాలను హిందూధర్మాన్ని అనుసరిస్తున్న వారికి గడ్డుకాలం.
- ❖ హిందూదేశంగా ప్రఖ్యాతిగాంచిన నేపాల్‌లో హిందువులకు రక్షణ కరువు.
- ❖ మద్యం కోసం రక్త వ్యాపారం ఎక్కువవుతుంది (రక్తం అమ్ముకునే వ్యాపారం).
- ❖ క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- ❖ ఈ సంవత్సరం ఏసిబికి మైండ్ దిమ్మతిరిగే అవినీతి తిమింగలాలు కనిపిస్తాయి.
- ❖ దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రతిష్ఠ పూర్తిగా దిగజారుతుంది.
- ❖ చర్మవ్యాధులు, మధుమేహం, ఊబకాయం, మానసికవ్యాధులు, కంటిరోగాలు, శ్వాసకోస వ్యాధులు అధికమవుతాయి.
- ❖ ఎ) భారతదేశంలో విషాద దినాలు. బి) పట్టపగలే దొంగల స్వైరవిహారం.
- ❖ మనీలాకు ప్రతికూల కాలం. చట్టసభలకు, న్యాయవ్యవస్థకు మధ్య విభేదాలు.
- ❖ ఎ) పసుపు ఉత్పత్తి బాగా పెరుగుతుంది. బి) ఆత్మహత్యలు, నిష్కారణ హత్యలు పెరుగుతాయి.
- ❖ పిల్లల మాట తల్లిదండ్రులకు శిరోధార్యం, క్షేమదాయకం.
- ❖ ఎ) రియల్ ఎస్టేట్ వ్యాపారానికి గడ్డుకాలం. బి) ప్రింటింగ్ కుంభకోణాలు బయటపడతాయి.
- ❖ ఎండాకాలం చండప్రచండంగా ఉంటుంది. సూర్యప్రతాపానికి హద్దులు ఉండవు.

❖ ఎ) కోల్‌కత్తాలో ప్రకృతి బీభత్సం. బి) ఉగ్రవాదుల మూలాలు (మూలం) జంటనగరాలే.
❖ డబ్బింగ్ సీరియల్స్‌కు జనాదరణ. తెలుగు సీరియల్స్‌కు గడ్డుకాలం.
❖ ఎ) కల్తీకి కాదేదీ అనర్హం. బి) న్యాయానికి గడ్డుకాలం దాపురించింది.
❖ సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో కామెంట్స్ ప్రధాన ప్రస్తావన అంశాలు అవుతాయి.
❖ తెలుగు చలనచిత్రపరిశ్రమకు గడ్డురోజులు, రకరకాల సమస్యలు.
❖ దేశ ఆర్థికపరిస్థితి దివాలా.
❖ ప్రభుత్వరంగ బ్యాంకులు దివాలా బాటలోనే ఉంటాయి.
❖ ఆర్థికసమస్యలకు సంబంధించి అంతర్గత విషయాలు ప్రజలకు తెలియకుండా మభ్యపెడతారు.
❖ ఇన్‌ఫోసిస్ బలం పుంజుకుంటుంది.
❖ టాటా మోటార్స్‌కి మంచి కాలం వస్తుంది.
❖ నినాదాల్లోనే అభివృద్ధి.
❖ రిలయన్స్ మధ్యస్థంగా ఉంటుంది. ఉనికికి ముప్పు లేదు.
❖ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రహగతులు బాగా లేవు.
❖ ఆటోమొబైల్, అనుబంధరంగాలు అభివృద్ధిలో ఉంటాయి.
❖ ఫార్మారంగం మరియు అనుబంధ రసాయన పదార్థాల కంపెనీలు బాగుంటాయి.
❖ వేరుశనగ అధికధర కలిగి ఉంటుంది.
❖ గోధుమలు, పసుపు, మిరియాలు, జీలకర్ర, తృణధాన్యాలు ధర కలిగి ఉంటాయి.
❖ నెలలు నిండకముందే పుట్టే బిడ్డల సంఖ్య అధికమవుతుంది.
❖ అల్యూమినియం, కాపర్, నికెల్, లెడ్, ఇనుము, గోల్డ్, సిల్వర్, క్రూడ్ ఆయిల్, గ్యాస్ ధర కలిగి ఉంటాయి.
❖ ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు అదుపు తప్పుతాయి, పరిపాలనపై విమర్శలు.
❖ పట్టణ ప్రాంతాలలో విపరీతమైన కుంభవృష్టి.
❖ భారత సైన్యానికి చేతినిండా పని (గ్రహగతులు సూచిస్తున్నాయి.)
❖ జి.ఎస్.టి. వల్ల చేదు అనుభవాలు.
❖ బ్యాంక్ వ్యవహారాలలో కస్టమర్లకు ఇబ్బందులు.
❖ ప్రతి వ్యాపారం కూడా ఎంతో కొంత అసంతృప్తితోటే నడుస్తుంది.
❖ తెలుగు సినీపరిశ్రమకు గడ్డుకాలం, చిన్న సినిమాలకు ఆదరణ ఉన్నా దానివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు.
❖ మొత్తమ్మీద చిన్న బడ్జెట్ సినిమాలకు అనుగుణంగా ఉంది.
❖ సినీ పరిశ్రమలో కూడా కొందరి నిర్యాణం విషాదంగా మారుతుంది.
❖ మెట్రో రైలు ప్రయాణం ప్రమాదమే.
❖ అర్జున్ టెండుల్కర్ బాగా రాణిస్తాడు.
❖ అమెరికాలో తీవ్ర ప్రకృతి బీభత్సాలు, జల బీభత్సాలు యథాతథం.

- ❖ భూముల కుంభకోణాలు సంచలనం.
- ❖ 58 డిగ్రీలతో వణికిపోనున్న భూమాత. (ఎండ తీవ్రత)
- ❖ హెలికాప్టర్ ప్రమాదాలు అధికం, ప్రముఖుల దుర్మరణం.
- ❖ దేశంలో హై అలర్ట్, ప్రకృతి బీభత్సాలు.
- ❖ సామాన్యుడికి – తిండి – వైద్యం – విద్య – అందని ద్రాక్షపళ్ళు.
- ❖ మత్తుకు బానిసై ఏ పనికైనా సిద్ధపడతారు (యువత).
- ❖ దేవాలయాల్లో అధర్మ సంఘటనలు – అవినీతి పనులు (కలికాలం).
- ❖ దొంగస్వామీజీల అరాచకాలు అధికమవుతాయి. కొంతమంది ఈ సంవత్సరం కూడా పట్టుబడతారు.
- ❖ ఆస్ట్రేలియాకు ఆర్థిక సంక్షోభం, విదేశీ వ్యాపారాల వలన నష్టం, కరువు పరిస్థితులు, చొరబాటుదారుల ప్రవేశం, ప్రకృతి వైపరీత్యాలు.
- ❖ ఎ) జర్మనీదేశ గ్రహస్థితి బాగాలేదు. బి) జపాన్ పరిస్థితి ఫరవాలేదు.
- ❖ ఈజిప్ట్ పరిస్థితి బాగాలేదు. గ్రహగతులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. దుస్సంఘటనలు సంప్రాప్తిస్తాయి.
- ❖ హవాయి దీవుల్లో బద్ధలుకానున్న అగ్నిపర్వతం.
- ❖ ఆంధ్రప్రదేశ్ (సీమాంధ్ర)లో నూతన రాజకీయపార్టీ ఆవిర్భావం. రాజకీయ సమీకరణాలు మారుతాయి.
- ❖ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లకు పొంచివున్న జలబీభత్సకాండ.
- ❖ నకిలీ రాళ్ళు – వజ్రాలు అమ్మేవాళ్ళు అధికం – ప్రజలు వీళ్ళనే నమ్ముతారు.
- ❖ థాయ్‌లాండ్, ఇండోనేషియా – సుమత్రా దీవులకు, ఫిలిప్పీన్స్ దీవులకు, ప్రకృతి వైపరీత్యాలు.
- ❖ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం పోయి యుద్ధమే సంభవిస్తుంది.
- ❖ శ్రీలంకతో చైనా చెలిమి, భవిష్యత్తులో భారత్‌కు సంకట కాలం.
- ❖ బయట ప్రపంచానికి తెలియకుండా విష సంస్కృతితో కూడిన సంపన్న సామ్రాజ్యం క్రమంగా విస్తరిస్తుంది.
- ❖ శత్రుదేశాలు పన్నిన ఈ వ్యూహం దేశంపాలిట పెనుసమస్యగా మారుతుంది. (డ్రగ్స్)
- ❖ కోడిగుడ్ల ధర పెరిగినా వ్యాపారస్తులకు లాభం రాదు.
- ❖ పశుధాన ఖరీదు విపరీతంగా పెరుగుతుంది.
- ❖ వాతావరణ వివరాలు – అంచనాలు – వాతావరణ కేంద్రాల పరువు తీస్తాయి.
- ❖ కోడిపందాలు ఆడినవాళ్ళకు కోడి ఈకలు, పట్టుకున్న పోలీసులకు నోట్ల కట్టలు.
- ❖ గంజాయి సాగులో అత్యంత పురోగతి – వాడకంలోనూ అధిక పురోగతి.
- ❖ అపారమైన భూనిక్షిప్త సంపద ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అగ్రస్థానం. ఇది కుజ–రాహువుల శుభయోగం – శనిగ్రహం ప్రసాదించిన సంపద.
- ❖ రక్షణ లేని స్మశానాలు – భద్రత లేని పిశాచాలు. (ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ లీలలు)

- ❖ బియ్యం ధర, అపరాల ధర పెరుగుతుంది.
- ❖ దోపిడీలో కార్పొరేట్ కాలేజీలకు ఏదీ సాటిరాదు – అంగట్లో సరుకు – విద్య.
- ❖ ఎ) కల్తీకి కాదేది అనర్హం. బి) పది పైసల మాత్రకు పదిరూపాయల దోపిడి.
- ❖ వైద్యో నారాయణో హరి.
- ❖ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడులకు ప్రకృతి కన్నెర్ర వల్ల నష్టం.
- ❖ సిరియాను ఏమీ చేయలేని అమెరికా.
- ❖ సిరియాలో పరిస్థితులు గతం లాగానే ఉంటాయి.
- ❖ బ్రిటన్ ఆర్థికస్థితి దెబ్బ తింటుంది.
- ❖ వివాదాలు, తగాదాలు – ప్రాంతీయ విద్వేషాలు – రౌడీయిజం – భౌతిక దాడులు ఇదే తెలుగువారి భవిష్యత్తు.
- ❖ కరెంట్ చార్జీల మోత, కూరగాయల ధర మరింత పెనుభారం.
- ❖ తెలుగు చిత్రపరిశ్రమలో వెల్లువెత్తనున్న చిన్నతరహా సినిమాలు.
- ❖ అవిభాజ్యం కానున్న ఉన్నత న్యాయస్థాన విభజన.
- ❖ ఆక్వారంగం బాగుంటుంది.
- ❖ ఎ) పాకిస్తాన్ రక్తసిక్తం. బి) హిమాలయ పర్వతాలకు ఈ సంవత్సరం కూడా ముప్పు పొంచి వుంది.
- ❖ ఆస్ట్రేలియా క్రికెట్ టీం జాతకం బాగుంది.
- ❖ ఎ) ఇసుక మాఫియా రెచ్చిపోతుంది.
  బి) పుణ్య నదులకు కానికాలం దాపురించింది.
- ❖ 90% సంతాన సాఫల్య కేంద్రాలు మోసానికి కేంద్రబిందువులు.
- ❖ ఎ) చైనా నీచమైన కుట్రలు మరిన్నీ బైటపడతాయి. బి) ఎయిర్ ఇండియా దివాలా.
- ❖ ఇసుక, ఇటుక వ్యాపారులకు బంగారు రోజులు.
- ❖ విడాకులు తీసుకునేవారి సంఖ్య అధికమవుతుంది.
- ❖ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పెద్ద రోగం పట్టింది – సామాన్యుడికి రోగం వస్తే చావడమే.
- ❖ భారత్‌కు ఆర్థిక అనారోగ్యం – పన్నులు ఎగవేతదారులు ఎక్కువవుతారు.
- ❖ పగబట్టిన ప్రకృతి మనుషుల పాలిట శాపం.
- ❖ ఇంత ఘోరమైన స్థితి మనతరం చూడలేదు. చేసిన పుణ్యాలు ఏమయ్యాయి? ఎక్కడికి పోయాయి ?
- ❖ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో కులసంఘాల జోరు.
- ❖ కోర్టుతీర్పులే ఊరట, ప్రభుత్వానికి ముక్కుతాడు.
- ❖ అధికారులపై రాజకీయనాయకుల దాడి. మానవహక్కుల ఉల్లంఘన.
- ❖ ఆంధ్రప్రదేశ్‌లో బోర్డు తిప్పేసిన ఫైనాన్స్ కంపెనీ. బాధితులకు ఊరట లభించదు.
- ❖ కరుడుగట్టిన తీవ్రవాదులు పట్టుబడతారు, ఓ అపశృతి తప్పుతుంది.
- ❖ మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల టీం ఇండియాకు చేదు అనుభవాలు.

- ❖ హైదరాబాద్‌లో నూతన పెట్టుబడులు – నూతన కంపెనీలు వస్తాయి.
- ❖ ప్రజలలో మానసిక బలహీనతలు ఎక్కువవుతాయి. దీని ఫలితంగా ఆత్మహత్యలు అధికమయ్యే అవకాశం ఉంది.
- ❖ టూరిజం ఓ సాహసకృత్యం – మానసిక ఉల్లాసం కాదు.
- ❖ నాగపూర్, ముంబయి, పూణె నగరాలలో విధ్వంసం, జననష్టం.
- ❖ బ్యాంకులలో అతిపెద్ద కుంభకోణాలు బయటపడతాయి.
- ❖ విద్యారంగంలో అవకతవకలు బయటపడతాయి.
- ❖ ఆశలు పెట్టుకున్న భారీ సినిమా ఫ్లాప్.
- ❖ క్రీడాకారుల భద్రతకు – ముప్పు – ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి.
- ❖ ఢిల్లీలో భూకంపం.
- ❖ సాఫ్ట్‌వేర్ రంగానికి మంచిరోజులు.
- ❖ ఉత్తరకొరియాకు ప్రతికూల కాలం.
- ❖ రాహుల్‌గాంధి వినూత్న వైఖరి ప్రజాకర్షణకు దారితీస్తుంది.
- ❖ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వింత పోకడలు, విమర్శలు – ప్రశంసలు.
- ❖ మగపిల్లల పెళ్ళిళ్ళు చాలా కష్టం – సంబంధాలు కుదరవు (90%).
- ❖ విద్యార్థినీవిద్యార్థులారా దయచేసి ఈతలకు వెళ్ళకండి – విహారయాత్రలు వద్దు, గ్రహగతులు బాగాలేవు.
- ❖ పౌల్ట్రీ రంగానికి చేదు అనుభవాలు.
- ❖ ప్రత్తి, మిర్చి, పొగాకు, మామిడికాయలు పండించే రైతులకు అగ్నిపరీక్షాకాలం.
- ❖ పశుపక్షి సంతతికి కానికాలం దాపురించింది.
- ❖ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఖ్యాతి అంతకంతకూ పెరుగుతుంది. స్వామి దీవెనలు ఇరు రాష్ట్రాల ప్రజలపై ఉంటాయి మరియు వేంకటేశ్వరుని ఆశీస్సులతో అమరావతి అభివృద్ధి చెందుతుంది.
- ❖ రహస్య కార్యకలాపాల వ్యాపారంలో బంగ్లాదేశ్ మయన్మార్ యువకులు.
- ❖ సింగపూర్, హాంకాంగ్, బ్యాంకాక్‌లలో పేలుళ్ళు, ప్రాణనష్టం.
- ❖ అండర్‌వరల్డ్ దాదాలకు ఈ సంవత్సరం కూడా చేటుకాలం.
- ❖ ఈ సంవత్సరం తగ్గనున్న ఆహారధాన్యాల సాగు.
- ❖ భాగ్యనగరంలో గన్‌కల్చర్ విస్తరిస్తుంది.
- ❖ వేలాదిగా తరలనున్న పశువులు, కబేళాలే ఆశ్రయాలు.
- ❖ బంగారాన్ని చులకన చేయకండి నెమ్మదించినా దాని పరుగు ముందుకే.
- ❖ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజ్యాంగపరమైన చిక్కులు, సమస్యలు.
- ❖ శ్రీమతి సోనియాగాంధి ఆరోగ్యపరిస్థితి ఆందోళన కలిగిస్తుంది.
- ❖ ఉత్తరకొరియా, అమెరికా మధ్య నెలకొన్న వాతావరణం శృతిమించి రాగాన పడుతుంది. యుద్ధం సంభవించే అవకాశం ఉంది.
- ❖ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి కట కట – తీవ్ర ఇబ్బంది.
- ❖ దొంగల సొమ్ము దొరల పాలు (అగ్రిగోల్డ్ ఆస్తులు)

- ❖ ప్రత్యేక ప్యాకేజీ ఏమీ లేదు – ప్రత్యేక మోసమే గతంలో చెప్పిన ఈ జోస్యంలో మార్పు లేదు.
- ❖ పంచదారకు పన్ను బాదుడు.
- ❖ యుజ్వేంద్ర చాహల్, కులదీప్ యాదవ్ అద్భుతంగా రాణిస్తారు.
- ❖ రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర రావు.
- ❖ బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందా? అనే భయం ఏర్పడుతుంది.
- ❖ చైనా డ్రాగన్, భారత్ ఎలిఫెంట్ల మధ్య నిత్యం హోరాహోరి.
- ❖ దేవాదాయ శాఖలో విచ్చలవిడి అవినీతి – పాపానికి పరాకాష్ట. 3 సంవత్సరాల క్రితమే ఈ విషయం చెప్పబడింది.
- ❖ వై.ఎస్.ఆర్.సి.పి.కి సువర్ణకాలం రానుంది.
- ❖ రాగులు, పెసళ్ళు, సజ్జలు, మినుములు, జొన్నలు, ఉలవలు, పసుపు పండించే రైతులకు గడ్డుకాలం.
- ❖ సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో.
- ❖ బ్యాంకింగ్ వ్యవస్థ చిన్నాభిన్నం.
- ❖ విరాట్ కోహ్లీ గొప్పగా రాణిస్తాడని గత సం॥ చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- ❖ ఈ సంవత్సరం పేకాట, జూదం అధికమవుతాయి.
- ❖ టీమిండియా వరల్డ్ నెంబర్ వన్.
- ❖ వీడియోగేమ్స్ ప్రాణం తీస్తాయి – ఇదొక మానసిక రోగం – యువతీయువకులు ఈ విషయం గ్రహించాలి.
- ❖ నవగ్రహాల రాళ్ళు అమ్మేవారికి బంగారు రోజులు.
- ❖ పన్నులు ఎగవేతదారులు ఎక్కువవుతారు.
- ❖ నాగ్‌పూర్, ముంబాయి, పూనె నగరాలకు ప్రతికూల కాలం.
- ❖ భయంకరమైన సూర్యప్రతాపం – భరించలేని వేడి. ఇంతకు ముందు ఎన్నడూ చూడని ఎండాకాలం.
- ❖ అధికారులపై రాజకీయనాయకుల దాడి, మానవహక్కుల ఉల్లంఘన.